# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

*Forty-third day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 26th July, 1967.*

The House met at Half-past-Eight of the Clock.

[ *Mr. Speaker in the Chair* ]

### ORAL ANSWERS TO QUESTIONS.

#### FINANCIAL HELP TO THE RACE COURSE IN HYDERABAD

581—

*415 (A) Q —Sri Y Venkatarao (Vemur) —Will the hon Minister for Home be pleased to state

(a) whether it is a fact that the Government has given financial help for the construction of a new race course in Hyderabad · and

(b) if so, how much and on what terms ?

The Chief Minister (Sri K. Brahmananda Reddy). —

(a) Yes, Sir

(b) On a representation made by them during November, 1960, the Secunderabad Race Club was permitted to retain the collections of Betting Tax under the Hyderabad Horse Racing and Betting Tax Regulation, 1358 F for the 4years 1961-65 (inclusive) as an interest free loan for development of Malakpet Race Course each year's collections being repayable after five years On a further representation the Club has been permitted to repay the above amount in five equal instalments commencing from 1967-68 instead of 1966-67

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :— ఎమౌంట్ ఎంతో మంత్రిగారు చెప్పలేదు.

Sri K Brahmananda Reddy.—The amount collected and retained by the Club under betting tax during 1961-62 to 1965-66 was Rs. 16,12,825-17 P

శ్రీ టి. సి. రాజన్ (పాలమనార్):— ప్రస్తుతం దానికి గ్రాంట్ చేసిన మొత్తం ఎంత ? ఈ రేస్ కోర్సుకు ప్రభుత్వం చేసిన సహాయం ఎంత ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి:— గవర్నమెంటు యివ్వడం కాదు. బెట్టింగ్ టాక్సు ప్రభుత్వానికి వచ్చేది అయిదు సంవత్సరాలవరకూ వారివద్దనే వుంచుకుని, తరువాత ఇన్‌స్టాల్‌మెంట్సువారిగా రీ పే చేయమని చెప్పాము

శ్రీ టి. సి. రాజన్:— ప్రతి సంవత్సరం బెట్టింగ్ టాక్సు ఎంత వస్తుంది ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—దాదాపు మూడున్నర లక్షలవరకూ వస్తుంది.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):—గుర్రపందాలుకూడా జూదంలాంటివే గదా, జూదాలను నిషేధించాలన్నప్పుడు దీనిని కూడా నిషేధించడానికి ప్రభుత్వం ముందు ఎటువంటి ప్రతిపాదన అయినా వుందా ; లేకపోతే యిప్పుడు ఆలోచిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి:—లేదండి.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) : — 'నిషేధిస్తారా ?' అంటే లేదన్నారు. నిషేధించకపోతే చాలా కుటుంబాలు చెడిపోతాయిగదా. సోషల్ జస్టిస్ దృష్ట్యా అయినా యిప్పుడు నిషేధించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— సోషల్ జస్టిస్‌కు, దీనికి సంబంధం లేదు. ఎవరయినా చెడిపోయేవారు వుంటే చెడిపోతారు కాని సోషల జస్టిస్‌కు, దీనికి సంబంధం లేదు.

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం) : — ఈ కలెక్షన్స్ వారు నిలుపుకుంటున్నారుగదా, దానిపై ఎంత వడ్డీ వసూలు చేస్తున్నారు; వడ్డీతో సహా వసూలు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—అయిదు సంవత్సరాలు వారు వుంచుకోవాలన్నది........ఇది ఇంటరెస్టు ఫ్రీ లోన్.

శ్రీ జి. శివయ్య (పుట్టూర్):— ఈ డబ్బును వుంచుకోమని వారికి ప్రభుత్వం ఏ రోజున ఆర్డర్ పాస్ చేసినది ? మన యిప్పటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దానిని కాన్సల్ చేసి, ఆ డబ్బును రాబట్టుకుని మన డెవలప్‌మెంటల్ స్కీముస్కు ఖర్చు పెట్టడానికిగాను ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి :—అయిదు సంవత్సరాలూ అయిపోయింది. ఈ సంవత్సరం నుండి వారు యిన్‌స్టాల్‌మెంట్సు పే చేయవలసి ఉంటుంది.

Sri C. V. K Rao (Kakinada) :—About what the Chief Minister was referring to -- Is it Horse Race Course or Political Race course, where collections are made ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — ఈ రేసెస్‌కు సంబంధించి బెట్టింగ్ చార్జెస్ తీసివేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా? అప్పుడు కొంత పరిస్థితి హెల్దీగా వుంటుందేమో

మిస్టర్ స్పీకర్ — బెట్టింగ్ తీసివేస్తే యింక రేస్‌కోర్సు ఏముంది (నవ్వులు)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — లేకపోతే గాంబ్లింగ్ ఆక్టు క్రిందకు వస్తుందిగదా.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దానికి స్పీకర్‌గారే సమాధానం చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అయితే గాంబ్లింగ్ ఆక్టు క్రింద దీనిని ఎందుకు నిషేధించలేదు

శ్రీ ప్రగడ కోటయ్య — చిన్నస్థాయిలో చేస్తున్నవాటిని జూదమని నిషేధిస్తున్నాము, పెద్ద స్థాయిలో చేస్తుంటే చేయడం లేదు పెద్దవారు నేరం చేస్తుంటే చూస్తూ వూరుకోవడం ప్రభుత్వ లక్ష్యమా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఇది చట్టప్రకారంగా జరుగుతున్నది. ఇల్లీగల్‌గా వుంటే పెద్దవారు చిన్నవారు అనేమీలేదు. పెద్దవారికి డబ్బుపోతే పోనివ్వండి మంచిదేగదా

శ్రీ ఎస్ రాములు (టెక్కలి) — ఆపు చేస్తారా? అంటే లేదన్నారు. అయితే విశాఖపట్నంలో కూడా యిలాంటిదొకటి ఏర్పాటుచేయడానికి ఆలోచన వుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — లేదు.

శ్రీ ఎం వీరరాఘవరావు (పత్తిపాడు) — ముఖ్యమంత్రిగారు చట్టాన్ని సవరించడానికి సర్వసమర్థులు కాబట్టి వెంటనే యీ చట్టాన్ని సవరించి యీ జూ దాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — చట్టాన్ని సవరించి ఏమి చేయమంటారు?

శ్రీ ఎం. వీరరాఘవరావు — రేసుకోర్సు అనేది జూదం గదా

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అది సాధ్యం కాదు.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల) — మన ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎక్కువ డబ్బు సంపాదించడం కొరకు యీ బెట్టింగ్ టాక్సును రెట్టింపు చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— ఆ ప్రపోజల్ లేదు. అది రెట్టింపు చేస్తే బ్లాకుమార్కెట్‌లోకి పోతుంది, బయట బెట్టింగ్స్ వుంటాయి, అందువలన

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) — గుర్రపందాలను అభివృద్ధి చేయడానికి అప్పులు యిస్తున్నారు. గ్రామ స్థాయిలో చాలా ఎక్కువగా పొట్టేళ్ల పందాలూ, కోడి పందాలూ జరుగుతూ వుంటాయి మేకపోతుల పందాలు

జరుగుతూ వుంటాయి లక్షలకొలది కష్టజీవుల డబ్బు అక్కడ దుర్వినియోగం అయిపోతున్నది. ఎలాగూ యిక్కడ లైసెన్సు యిచ్చారు అక్కడ కూడా లైసెన్సు యిచ్చి ప్రభుత్వానికి కొంత డబ్బు రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అది గాంబ్లింగ్ ఆక్టు క్రిందకు వస్తుంది.

REORGANISATION OF POLICE ADMINISTRATION IN THE CITY

582—

*1254 Q —Smt J. Eswari Bai [Put by Sri G. Siviah] —Will the hon. Minister for Home be please to state

(a) the detailed steps taken to reorganise the Police Administration in the City after the recent acts of violence in the City and the Districts to infuse confidence among the peace loving citizens that Law and Order will be maintained at all costs, and

(b) the action taken against erring police officials ?

Sri K. Brahmananda Reddy

(a) Necessary Administrative changes have been made to make the Police force effective

(b) Invariably departmental action is taken against erring Officials

శ్రీ జి శివయ్య.—ఈ హైదరాబాద్ సిటీ పోలీసు అడ్మినిస్ట్రేషన్ అనేది నాకు డిటెయిల్స్ తెలియకపోయినప్పటికీ, యితర సిటీస్, యితర రాష్ట్రాలతో చూసినప్పుడు యిక్కడ చాలా యినెఫిక్టివ్‌గా వున్నదని మాత్రం అర్థం చేసుకుంటున్నాం. ట్రాఫిక్ విషయాలు, యితరత్రా, పోలీసు స్టేషన్‌కు వెళ్ళినప్పుడు ఇమీడియేట్‌గా కేసు రిజిస్టర్ చేయడంలో చాలా లోపాలు వున్నవని నేను అనుకుంటున్నాను. వాటిని రెక్టిఫై చేసి, యితర ప్రాంతాలలో వున్న ఎఫిసియెన్సీని యిక్కడ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—మొదట, యితర చోట్ల ఎఫెక్టివ్‌గా వుంది యిక్కడ లేదు అనేదానితో నేను ఒప్పుకోను ఇక్కడ పాయింట్ ఏమిటంటే-- ఇక్కడ పోలీసు స్టేషన్స్ ఇంక్రీజ్ చేయాలని వారు చెబుతూవచ్చారు. మన ఆర్థిక యిబ్బందులవలన, ఇది నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అని మనం టర్న్‌డౌన్ చేస్తూ వస్తున్నాం కొన్ని సంవత్సరాలుగా. కాని, యీ మధ్య యిక్కడ జరిగిన కొన్ని గందరగోళాలవలన యిక్కడ అనేక సంవత్సరాలుగా పాతుకుపోయివున్న ఆఫీసర్లను అయితేనేమి, యింకా కొన్ని ఛేంజెస్ అయితేనేమి చెయడం జరిగింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.—ఈ పోలీసు అడ్మినిస్ట్రేషన్‌లో ఎఫిసియెన్సీ పెంచాలంటే, ప్రజలలో శాంతిభద్రతలగూర్చి విశ్వాసం రావాలంటే, ఏదయినా దుర్ఘటన జరిగినా, నేరం జరిగినా వెంటనే నేరస్థుడిని అరెస్టు చేయడం, వారిని కోర్టులో ప్రొడ్యూస్ చేయడం, తగిన శిక్షగా చర్యలు వెంటనే తీసుకోవడం

జరగాలి. ఇప్పుడు అలా జరగడంలేదు. ఎప్పుడైనా నేరం జరిగితే పోలీసు వారికి ఉద్యోగం దొరికినట్లుగా, రహస్యంగా జరిగిపోతున్నాయేగాని బహిరంగంగా రావడంలేదు అందువల్ల ప్రజలలో విశ్వాసం కుదరడం లేదు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అడ్మినిస్ట్రేషన్ నేనేమి ఐడియల్‌గా వుందని చెప్పడం లేదు పోలీసు అడ్మినిస్ట్రేషన్‌లో కొన్ని లోపాలు వున్నాయి. అయినప్పటికి, కంప్లెయింట్ యిచ్చిన వెంటనే అరెస్టు చేయాలంటే — ఆ తరువాత జరిగే ప్రొసీజర్ అంతా తమకు తెలుసు. ఫస్టు ఇన్‌వెస్టిగేషన్ కావాలి అదంతా జరగాలి ఆ తరువాతనే అరెస్టు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) — రీ ఆర్గనైజేషను అన్నారు. దాని ముఖ్య లక్షణాలు ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఎవరైనా అన్‌సోషల్ ఎలిమెంట్స్ వుంటే పర్సనల్ డ్రైవ్ తీసుకొని సబ్ ఇన్‌స్పెక్టర్సు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్సు, అసిస్టెంట్ కమీషనర్సు – ఇన్‌టెన్సీవ్‌గా పెట్రోల్ చేయాలని, కాన్‌స్టెంటు విజిలెన్సు వుండాలని, అన్‌డిజైరబుల్స్ వుంటే డిటెన్షన్స్, అరెస్టులు వగైరాలు చేయాలని వున్నాయి. ఇంకా కొంతమందిని ఒకచోటే చాలా సంవత్సరాలుగా వుంటే సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయేమోనని మార్పుచేసే పద్ధతికూడ వుంది.

శ్రీ పి. సుబ్బయ్య — 'నెససరీ యాక్షను' అంటే — పోలీసు పర్సొనెల్‌ను అక్కడనుంచి యిక్కడకు, యిక్కడనుంచి అక్కడకు ట్రాన్స్‌ఫరు చేయడమే నెససరీ యాక్షను కాదు. కాని క్వాలిటీ, క్వాంటిటీలో ఏమి భేదం వచ్చింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — కొంత ఉపయోగపడింది. క్వాంటిటీకిఇప్పుడు మనం చేయలేని పరిస్థితిలో వున్నాము. క్వాలిటి ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నములో వున్నాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఓల్డ్ హైదరాబాదు సిటీలో గవర్నమెంటు ఉద్యోగస్థులున్న లొకాలిటీస్ వున్నాయి. వాటిలో రౌడీయిజం ఎక్కువ అయిందని మూడు, నాలుగు నెలలనుంచి వరుసన చెప్పుకుంటున్నారు. దానిని ఆర్డరులో పెట్టేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — సర్టెన్లీ. సర్. పరిస్థితులు చక్కబడ్డ తరువాత ఇంకొకటి, రెండు చోట్లనైనా స్ట్రెంథెన్ చేయవలసిన అవసరంకూడ వుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్) — వరంగల్ జిల్లాలో ముఖ్యంగా వరంగల్ సిటీలో ప్రతి స్ట్రీట్ కార్నర్‌లోను - నాలుగు రోడ్లు కలిసే చోట్లల్లా సాయంత్రం 5 నుంచి 9 గంటలవరకు జనం - త్రాగుబోతులు చేరి, దుకాణాల దగ్గరకు వెళ్ళి బెదిరించడం, అల్లరి చేయడం జరుగుతోంది. పోలీసువారికి చెబితే మొబైల్ యూనిట్ ఒకటి పెట్టారు. వీరు అల్లరి చేసినతరువాత అరగంటకుకాని వారు రావడములేదు. 5--9 గంటలమధ్య వీధులన్నీ తిరిగి అక్కడక్కడ కలెక్ట్ అవుతున్నవారిని అప్రహెండ్ చేయడానికి ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తారా?

Sri K Brahmananda Reddy.—Yes, Sir.

ABOLITION OF ENTERTAINMENT TAX

583—

*927 Q —Sri S Jagannadham (Narasannapeta) :—Will the hon Minister for Home be pleased to state ·

(a) whether the State Government is contemplating for the abolition of entertainment tax in the State , and

(b) if so, when ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir

(b) Does not arise.

శ్రీ యస్. జగన్నాథం:—మొన్న ఏప్రిల్‌లో సినిమా ఓపెన్ చేసిన సందర్భంలో రిప్రజెంటేషను యిస్తే ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామన్నారు. ఇది భాగ్యవంతులకంటె ఎక్కువగా పేదవారిమీదే పడుతుంది కాబట్టి యీ ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు అబాలిష్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అ ప్రపోజల్ లేదు. కాంటెంప్లేషనులో లేదు. ఎక్కడాలేదు. At the back of the mind కూడ లేదు. ఇందులో 90 పర్సంటు మునిసిపాలిటీకి పోతుంది. శివయ్యగారు చెప్పినట్లు ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సులో చాలా లీకేజి వుంది. దీనిని ఎట్లా టైటెన్ చేయాలనేదానిని గురించి సలహా చెప్పారు ఈ మధ్యనే ఆఫీసరులనుకూడ పిలిపించి మాట్లాడాను చకింగ్ వగైరాలు ఎట్లా చేయాలనేది ఆలోచిస్తున్నాము ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సుగాని, మోటార్ వెహికిల్స్ టాక్సుగాని whoever is not in Possession of a legitimate ticket should be made punishable. అదికూడ ఆలోచిస్తున్నాము అది చేస్తేనే ఎక్కువ రెస్పాన్సిబిలిటీ వుంటుంది. లేకపోతే అనేక కారణాలవల్ల లీకేజి వుందని ఒప్పుకోవలసివస్తుంది.

DEVELOPMENT OF KAKINADA PORT

584—

*639 Q —Sri Ch. Rajeshwara Rao —Will the hon. Minister for Communications be pleased to state .

(a) whether it is a fact that the State Government have taken a decision to develop the Kakinada Port into a major port ,

(b) what is the amount earmarked for this purpose during the Fourth Five Year Plan , and

(c) what are the steps taken by the Government in this respect during the first year of the Fourth Plan ?

The Minister for Communications (Sri J V. Narasing Rao) .—

(a) The matter is still under consideration

(b) The amount earmarked for developing the Port of Kakinada as an intermediate Port (not as a Major Port) during the IVth Five Year Plan is Rs. 56.60 lakhs

(c) A statement is placed on the Table of the House.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[ Vide answer to clause (C) of L A Q No 584 (*639) ]

Statement showing the steps taken by the Government to develop the port of Kakinada as an intermediate Port during the first year of the Fourth Five Plan (1966-67)

The steps taken by the State Government during the first yea of the IV Plan for the development of Kakinada Port are as below —

(i) Two Mobile cranes at a cost of approximately Rs. 5 00 lakhs were purchased for facilitating handling of general cargoes and also for maintenance work of the Port Marine crafts and workshops ,

(ii) 10 Marine Diesel Engines of 64 H P. each were purchased from the Orissa Government for construction of Mechanised barges and Water Barge for supplying water to ships ,

(iii) In order to give more stocking area and discharging capacity of Railway wagons bringing Iron ore, realignment of the Railway track was taken up by the Port Department through Railways and this work is under progress

(iv) Construction of two Wharf Walls has been taken up during the first year of the IV Plan which is now under progress

(v) Hydrographic survey or approaches to Kakinada Port and location of wrecks in the anchorage area was conducted

(vi) One marine diesel engine was procured from Sweden and a despatch launch-cum-tug of 150 H P is under construction.

శ్రీ పి. సుబ్బయ్య —రాయలసీమనుంచి పోయే కాకిరాయి. మాంగనీసు విశాఖపట్టణం మచిలీపటణం రేవులగుండా పోవాలంటే యిబ్బందిగా వుంది. కాకినాడకూడ డెవలప్ చేస్తామని చెప్పారు. ఆ రీత్యా దానిని డెవలప్ చేయడానికి పూనుకుంటారా?

Sri J V Narsing Rao- That question does not arise

శ్రీ టి. నాగిరెడ్డి —కాకినాడ పోర్టుకు సంబంధించి పంచవర్ష ప్రణాళికలో 66.6 లక్షలు ఖర్చు చేయాలనుకొంటున్నాము అన్నారు ఇది స్టేటు గవర్నమెంటు ప్లానా? లేక సెంట్రల్ గవర్నమెంటుప్లానా?

శ్రీ జె. వి నరసింగరావు —సెంట్రలు గవర్నమెంటు అంగీకరించింది. స్టేటుగవర్నమెంటు ప్లానులో చూపెట్టాము.

శ్రీ టి. నాగిరెడ్డి:—సెంట్రల్ గవర్నమెంటు ప్లానులో ఇది చూపించకపోతే—అన్నీ సెంట్రల్ గవర్నమెంటు సంబంధమేకదా, అయినప్పుడు ఖర్చు స్టేటుగవర్నమెంటు నెత్తిమీద పడుతుందా, సెంట్రల్ గవర్నమెంటు భరిస్తుందా?

శ్రీ జె వి. నరసింగరావు — సెంట్రల్ గవర్నమెంటు నుంచి పోర్టులకు సంబంధించిన ఫండ్సునుంచి వస్తుంది.

డాక్టర్ టి ఎస్ మూర్తి:—కాకినాడ పోర్టు డెవలప్ చేయాడానికి భద్రాచలంనుంచి కొవ్వూరు వరకు ట్రెయిన్ వేస్తామని ప్రపోజలు వుందన్నారు ఈ మధ్య ఇండస్ట్రియల్ రిసీడ్ అవుతున్నాయని కొత్త రోడ్స్ టేకప్ చేయము అని రైల్వేస్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చామని నిన్న పేపర్లో వచ్చింది. ఈ స్కీము తొందరలో టేకప్ చేయడానికి సెంటరుకు రిప్రజెంటు చేస్తుందా?

శ్రీ జె వి నరసింగరావు —ఇంతవరకు ఇటువంటి ప్రపోజల్ లేదు. కాని, పోలవరందగ్గర వరహానదిపైన మూడు మేజర్ పోర్టులు డెవలప్ అయ్యే అవకాశం వుందాయని ఇండయా గవర్నమెంటు వారు పరిశీలిస్తున్నారు దానికి సంబంధించిన డేల్టా స్టేటు గవర్నమెంటును అడిగారు. ఇవివారి పరిశీలనలో వున్నాయి.

శ్రీ సి. వి. కె రావు — కాకినాడ పోర్టును మేజర్ పోర్టుగా డెవలప్ చేయడం గురించి చాలా సంవత్సరాలనుంచి బిజినెస్ ఫరమ్స్ అన్నికూడ ప్రభుత్వానికి మహజర్లు పంపిస్తున్నాయి ఎప్పుడు దీనిని గురించి ఒక నిర్ధారణకు వస్తారో చెబుతారా?

శ్రీ జె వి నరసింగరావు;—ఇండియాగవర్నమెంటు ఆలోచనలో వుంది డిసెంబరు ౬౫ లోనే యీ విషయం సూచించబడింది. నేషనల్ హార్బర్ బోర్డు మీటింగులో కూడ అప్పటి పి. డబ్ల్యు డి మంత్రిగారు యీ విషయం వారి దృష్టికి తెచ్చారు తరువాత; కె ఎస్. శ్రీనివాసన్ అనే డెవలప్‌మెంటు అడ్వయిజర్‌గారిని 5–౮–౬౬న యిక్కడకు పంపించారు. వారు యీ విషయాలన్ని పరిశీలించిన తరువాత—సబ్ డివిజనుకూడ ఏర్పాటు చేయబడింది. హైడ్రాలజీ సర్వే-ఇవన్నికూడ చేసినతరువాత నిర్ణయం తీసుకుంటున్నాము అన్నారు. ఇది పరిశీలనలో వుంది.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:—సెంట్రలువారి పరిశీలనలో వుందన్నారు. సెంట్రల్ ప్లానులో చేర్చబడిందా? ౬౬ ౬ లక్షలు సెంట్రలు ప్లానుకు సంబంధించిందేనా?

శ్రీ జె. వి. నరసింగరావు —వివరాలులేవు. తరువాత మనవిచేస్తాను.

శ్రీ పి గున్నయ్య — శ్రీకాకుళం జిల్లాలో కళింగపట్టణం రేవు అభివృద్ధి గురించి ప్రణాళికలో—డబ్బు తెచ్చాము అంటున్నారు దానిని 4 వ ప్రణాళికలో అభివృద్ధి చేయడానికి పథకంవుందా?

శ్రీ జె వి నరసింగరావు —ఇప్పుడు ఆ అవకాశం లేదు.

శ్రీ ప్రగడ కోటయ్య·— రేవు పట్టణం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ధన సహాయం చేస్తుందన్నారు. అది గ్రాంటు పూర్వకంగా వస్తుందా లేక లోను పూర్వకంగా వస్తుందా! లోనుగా వచ్చినప్పుడు ఇక్కడవున్న ఇంపోర్టు డ్యూటీస్‌లో మనకు భాగం వచ్చే సదుపాయం వుందా?

శ్రీ జె వి నరసింగరావు·—ఆ వివరాలు లేవు, ప్రత్యేక ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— సంజీవరెడ్డిగారు స్టీల్ మంత్రిగా వుండగా నేను టి.టి. కృష్ణమాచారిగారిని కూడా అడిగాను. కొవ్వూరు మీదుగా కాకినాడ వరకు రైల్వే లైన్ వేయడానికి ప్రపోజలు అంగీకరించారని చెప్పారు. అది ప్రెస్ లో కూడ వచ్చింది. ఇప్పుడు పైసలు కాలేదు అంటె అంగీకరిస్తాము కాని, అసలు ప్రపోజలే లేదంటే ఎట్లా?

జె వి నరసింగరావు — కొవ్వూరు నుంచి కాకినాడకు లైను యీ ప్రశ్నకూ దానికీ సంబంధం లేదు. ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— కాకినాడకు బైలదిల్లానుంచి వచ్చేదానికి. .. . ..

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఓర్ తీసుకువచ్చే సందర్భంలో బైలదిల్లా దీప్‌నుంచి భద్రాచలంవరకు – భద్రాచలంనుంచి కొవ్వూరును కనెక్ట్ చేసేది–దానికి సర్వే వగైరాలు ఇప్పుడు ఏ స్టేజీలో వున్నాయో ప్రస్తుతం నేను చెప్పలేను కాని తమరు ప్రశ్న వేస్తే సమాచారం వస్తుంది.

PENDURTHI BRIDGE

585—

*372 Q —Sri P Gunnayya —Will the hon Minister for Communications be pleased to state

(a) whether there is any proposal under consideration of the Government to construct Pendurthi bridge in Visakhapatnam District, in view of the fact that the said bridge is in a dilapidated condition for a long time, thereby causing obstruction to communications,

(b) if so, when the said work will be completed, and

(c) the estimated amount of expenditure therefor?

Sri J V Narasing Rao —(a) Yes, Sir.

(b) The work is expected to be completed in the year 1968.

(c) Rs 4.38 lakhs.

శ్రీ పి. గున్నయ్య —ఆపని పూర్తి చేస్తాము అంటున్నారు. రాకపోకలకు పెందుర్తిలో యిబ్బంది వుంది ఒకేరోడ్డుయున్నది కాబట్టి గట్టి యాక్షను తీసుకొని వెంటనే కట్టించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు —ఈ సంవత్సరం బడ్జెటులో రెండు లక్షలు కేటాయించాము. జూన్‌వరకు పని పూర్తి చేయిస్తాము.

MINOR IRRIGATION SCHEMES IN KHAMMAM DISTRICT

586—

*852 Q —Sri P Pitchaiah (Palvancha) —Will the hon Minister for Irrigation be pleased to state

(a) the number and names of Minor Irrigation Projects which have not been taken up so far though the survey has been conducted and sanction has been given for the same, in Khammam district;

(b) the estimated amount of expenditure therefor, and

(c) whether the said works will be taken up during this financial year?

The Minister for Irrigation (Sri S Sidda Reddy) —(a) A statement is placed on the Table of the House.

(b) Rs 8,42,330

(c) Taking up of any scheme in the current financial year depends on the position of funds which is at present not encouraging

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[Vide answer to Clause (a) of L A Question No 586 (*852)]

Statement showing the schemes sanctioned but not taken up in Khammam District

| S No | Name of work, Village and Taluq | Amount of Estimate. Rs |
|---|---|---|
| 1. | Constructing Anicut across Regulagudem Vagu, Regulagudem village, Burgampad Taluq | 1,38,580 |
| 2 | Constructing anicut across Nakkala Vagu to feed large tank Madaram, Yellandu taluq | 55,000 |
| 3 | Anicut across Kothagudem Vagu Gopalaraopet H/o Pinpak Village, Burgampad taluk | 60,000 |
| 4. | Constructing anicut across Lothu vagu, Chowdaram village, Madhira taluq. | 61,000 |
| 5. | Restoring Bogandani cunta Madram village, Yellandu taluq | 24,000 |
| 6. | Constructing anicut acrose Oota Vagu | 23,000 |
| 7. | Restoring Oora Cheru, Janampet Village, Burgampad. | 12,800 |
| 8. | Restoring Mondi Nallacheru, Remidicherla (v), Madhira taluq | 13,050 |
| 9. | Restoring Mondi cunta, Gollapally village Yellandu taluq | 54,500 |
| 10. | Anicut across Kunchanaparty vagu, Beerpally village, Madhira taluq | 1,23,000 |
| 11. | Restoring Thummala Cheru, Motamarry village Madhira taluq. | 74,900 |
| 12 | Anicut across Kothula vagu, Boryalagudem village, Kothagudem taluq | 35,500 |
| 13 | Restoring Chinnagangaram tank, Chinnagangaram village, Nagur taluq | 1,67,000 |
| | Total Rs. | 8,42,330 |

MALLIMADUGU RESERVISOR SCHEME

587—

*557 Q — Sri A Easwara Reddy [Put by Sri T C Rajan] — Will the hon. Minister for Irrigation be pleased to state

(a) whether it is a fact that after the execution of Mallimadugu Reservoir Scheme in Chittoor district, Krishnapuram village in Chandragiri Taluk is facing acute famine conditions,

(b) the steps taken by the Government to eradicate famine conditions in the said village, and

(c) whether it is a fact that Krishnapuram village being in the higher plane, the water is cut off from Anagunta Tank thereby resulting the free flow of water from the Tank bund to Mallimadugu Reservoir?

Sri S Sidda Reddy — (a) No, Sir.

(b) Does not arise in view of (a) above

(c) No, Sir

EXPORT OF BEEDIS

588—

1274 Q —Sri P O Satyanarayana Raju (Yemmiganur) — Will the hon Minister for Planning and Law be pleased to state

(a) whether it is a fact that there is market in foreign countries for beedis manufactured in our State,

(b) if so, the countries to which they are exported,

(c) the foreign exchange so gained during the financial year 1966-67 ?

The Minister for Planning and Law (Sri K V Narayan Reddy)

(a) Yes Sir, provided the beedi tobacco flakes conform to the grading approved under the Agricultural Produce and Sea Customs Acts of this country besides satisfying the standards prescribed by the Indian Standards Institution

(b) Indian Beedis are exported to (1) Afganisthan (2) Malaysia (3) Nepal (4) Singapore (5) Aden (6) Bahrain Islard (7) Kuw-ait (8) Qatar and Trucial Oman (9) Ceylon (10) Japan (11) Pakistan

(c) Figures of export of Beedis from India 1966-67 have not yet been published by the Government of India

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు —U S. A కు కూడా బీడీలు export అయినట్లు విన్నాము. వాస్తవమేనా.

Sri K V Narayana Reddy In recent times the growth of cancer has been attributed to smoking of cigarettes. So, taking advantage of the situation and that being a non-traditional country, we are exploring markets for beedi We have referred this matter to the Indian Institute of Foreign Trade.

శ్రీ జి శివయ్య —చిత్తూరు జిల్లాలో పాపినాడు పేట గ్రామంలో glass beeds factory ఒకటి ఉన్నది. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసు

మిస్టర్ స్పీకర్ —ప్రశ్న బీడీల గురించి—

Sri G. Sivaiah I am sorry, Sir,

శ్రీ కె వి. నారాయణరెడ్డి —ఆంధ్రప్రదేశ్ అంతటా ఎంత export చేసేది break-up figures లేవు. చిత్తూరులో కూడా 12 యూనిట్లు ఉన్నాయి. నిజామాబాదులో ఎక్కువ యున్నాయి 244 యూనిట్లు ఉన్నాయి. అక్కడ నుంచి export చేయడానికి controlling units మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో ఉన్నాయి అక్కడనుంచి purchase చేసి తీసుకుపోతారు

శ్రీ పి సుబ్బయ్య:— cancer is attributed అని చెప్పారు దానివల్ల export పడిపోతుంది. కొంతమంది డాక్టర్లు దానికి వ్యతిరేకంగా అభిప్రాయాలు ఇచ్చారు Cancer రాదని quality మంచిదని advertise చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు- export పెంచడానికి వీలుగా—

శ్రీ కె. వి నారాయణరెడ్డి —Tobacco Export Promotion Council వారు చూస్తున్నారు

Sri K Brahmananda Reddy —The paper wrapper is said to be not good That is why cigars or beedies are encouraged

శ్రీ ప్రగడకోటయ్య:—మన రాష్ట్రంలో చాలా విశేషంగా తయారవుతున్న బీడీలు ఎగుమతికి అవకాశం ఉన్నప్పటికి ఎగుమతులను ప్రోత్సహించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ ఏవిధంగా తీసుకుంటుంది?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి.—ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నాము Indian Institute of Foreign Trade వారు survey చేస్తున్నారు వారి రిపోర్టు వచ్చినతరువాత ఆలోచిస్తాము

డాక్టర్ టి. ఎస్ మూర్తి — బీడీల export వల్ల డబ్బు సంపాదిస్తున్నారని చెప్పారు. వరంగల్లులో నాలుగయిదు వేలమంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారు. వారికి wage board నిర్ణయించిన వేతనాలుకూడా ఇవ్వకుండా బాధ పెడుతున్నారు. సంపాదించే లాభంలో కొంతఅయినా వారికి ఇవ్వడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి — Recent గానే wages fix చేసారు

శ్రీ సి. వి. కె. రావు:—చైనావారికి బీడీలు అలవాటు చేయకూడదా, వారిలో వాణిజ్య సంబంధాలు ఎక్కువ చేసుకోడానికి.

(No answer)

శ్రీ జి. శివయ్య —సిగరెట్టు కాల్చడంవల్ల cancer వస్తుందని smokers మ భయపెడుతున్నారు. బీడీలలో చాలా తక్కువ పొగాకు ఉంటుంది కనుక ప్రభుత్వమే ఒక ఫాక్టరీ పెట్టి ఎక్కువపొగాకుతో బీడీలు తయారుచేసే ప్రయత్నం చేస్తారా? It is the problem of smokers.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి —వారు beware of cancer అని labels కూడా వేస్తున్నారు. బీడీల export కు అవకాశాలున్నాయి

శ్రీ ప్రగడ కోటయ్య —Indian Institute of Exports వారికి వ్రాయడంకాదు. మన రాష్ట్రంనుంచి విదేశాలకు వెళ్లే వస్తువులుచాలా ఉన్నాయి. బీడీలను ప్రధానంగా చెబుతున్నారు. chillies, handloom cloth కూడా వెడుతోంది అన్నీకూడా మద్రాసువెళ్లి అక్కడనుంచి బయటకు వెళ్లడంవల్ల incentives రావడంలోకాని మిగతా ప్రయోజనాలలోకాని మద్రాసు స్టేటుకు కేంద్రానికి సంబంధించి ఉంటున్నాయిగాని మనరాష్ట్రం ఏ విధమైన ప్రయోజనం పొందలేకపోతుంది మన ప్రభుత్వం ఈ సమస్య పట్ల అవలంబిస్తున్న అలక్ష్యవైఖరే కారణం. ఈ విషయమై ప్రభుత్వం ఏమిచేస్తున్నది?

శ్రీ కె. వి నారాయణరెడ్డి —వారం, పదిరోజుల క్రితమే Tobacco Promotion Councils సెమినార్ జరిగింది. ముఖ్య మంత్రిగారు టొబాకో బోర్డు కావాలని చెప్పారు Export Promotion Council మద్రాసు నుంచి గుంటూరురావాలని, కనీసం బ్రాంచి ఆఫీసునైనా ఏర్పాటుచేయాలని అన్నాము. అప్పుడు ఎగుమతికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య —దేశం మొత్తంమీద 85 వంతులు పొగాకు ఆంధ్రప్రదేశ్-గుంటూరు జిల్లా పండిస్తోంది. దాని Export Promotion Council మద్రాసులో ఉంది అట్లాగే handloom cloth కూడా 75 % ఆంధ్ర నుండే వెడుతోంది దానికి Export Promotion Council మద్రాసులోనే ఉంది. ఇటువంటి సందర్భాలలో కేంద్రానికి నచ్చచెప్పి మనకు హెచ్చు ప్రయోజనం వచ్చేటట్లు ఏమిచేస్తున్నారు?

శ్రీ కె వి నారాయణరెడ్డి —అదే మనవిచేశాను Export Promotion Council బ్రాంచి ఆఫీసు అయినా గుంటూరులో ఉండాలని అన్నాము. Tabacco Promotion కు ఒక బోర్డు వేయాలని ఇండియా గవర్నమెంటుకు చెబుతూనే ఉన్నాము.

### FIRE STATION IN EACH TALUK

589—

*81 Q — Sarvasri A Bhagavantha Rao (Kuchinapudi) P Gunnayya, Y Chenniah (Repalle) — Will the hon. Minister for Home be pleased to state

(a) whether there is any proposal with the Government to set up one fire service station for every taluk in the State, and

(b) if so, the action taken by the Government on the representation submitted by Sri A, Bhagavantha Rao to set up one fire station at Repalle ?

Sri K Brahmananda Reddy,— (a) Though the State Government had intended to provide the headquarters of each Taluq in the State with a Fire Station in a phased programme, due to difficult ways and means position of the State, they are unable to proceed in the matter.

(b) Sri A. Bhagavantha Rao was informed on 1-9-'66 that the establishment of a fire station at a place depends upon its need and suitability from technical and administrative aspects and also on the needs with reference to comparative fire risk and coverage needed for such places and as such the establishment of a new fire station at Repalle will be considered in due course along with other places

### FIRE STATION AT PODILI

590—

*1093 Q,— Sri R Mahananda (Darsi) — Will the hon. Minister for Home be pleased to state

(a) whether there is any representation from Darsi and Podili taluk people of Nellore district to establish a fire service station at Podili, and if so, the action taken thereon and

(b) what will be the cost to establish a fire station?

Sri K. Brahmananda Reddy — (a) No, Sir

(b) Establishment of a Fire Station involves an expenditure of Rs 1,24,800 (Rs 29,300 recurring expenditure on staff and Rs, 95,500 non-recurring expenditure on fire fighting equipments and construction of a building )

### FIRE STATION AT YERRAGONDAPALEM

591—

*63 Q — Sri P. Subbaiah — Will the hon Minister for Home be pleased to state

(a) whether the Government is proposing to install a fire Station at Yerragondapalem during 1967-68, and

(b) how many fire accidents occurred in Markapur taluk, Kurnool district from January 1967 to March 1967 ?

Sri K. Brahmananda Reddy — (a) No, Sir.

(b) Nil.

శ్రీ పి సుబ్బయ్య:— Fire Stations ఏర్పాటు చేయడానికి criteria ఏమి ఏర్పాటు చేశారు? Accidents నష్టమా, మరొకటా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —అన్నీ కలిసి

శ్రీ పి. సుబ్బయ్య:—అట్లా అయితే కర్నూలు జిల్లా, మార్కాపురం తాలూకాలో ఎక్కువ fire accidents ప్రతి సంవత్సరం జరుగుతున్నాయి. దాదాపు 1½ లక్షలనుంచి 2½ లక్షలవరకు నష్టం వస్తే subsidy grants ఇస్తు న్నారు. దానిని దృష్టిలో పెట్టుకున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అన్నీ దృష్టిలో పెట్టుకున్నాము, ఆంధ్రప్రదేశ్ వచ్చేనాటికి ఆంధ్రలో 27, తెలంగాణాలో 7 fire stations ఉండేవి, ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ అయిన తరువాత ఆంధ్రలో 20. తెలంగాణాలో 15 ఎక్కువ చేసాము. మొత్తం 68-69 ఉన్నాయి. ఎక్కువ చేయవలసిన అవసరంఉంది. లేదని ఎవరూ deny చేయడంలేదు. Export ఇబ్బందులవల్ల చేయలేక పోతు న్నాము.

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా, ఫైరు స్టేషన్సు లేనందువల్ల లక్షలాది ప్రజలు నష్టపోతున్నారు. విధిగా ప్రతి తాలూకాలో యేర్పరచడానికి ఆర్థిక యిబ్బందులున్నాయని మంత్రిగారు శలవిస్తున్నారు పంచాయతీ సమితులు, గ్రామ పంచాయతులు ప్రజలు అయిన ఖర్చులో నాలుగవవంతు కంట్రిబ్యూషను యిచ్చుకుంటే తప్పనిసరిగా ప్రతి తాలూకాలో యేర్పాటు చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —నాలుగవవంతు కంట్రిబ్యూషను అవసరంలేదు అనుకోండి. యిస్తామంటారు, యివ్వరు అనుకోండి పాయింటు ఏమిటంటే అసలు మనం యెక్కువ చేయవలసిన అవసరం లేదనను. కాని యింకొక ఇబ్బంది కూడా ఉంది. ఉదాహరణకు ఫైరు యాక్సిడెంట్సు గుడిశెలకు ఎండకాలంలో తగులుతాయి. కేవలం ఒక మైలు, అరమైలు దూరంలో ఉన్నప్పటికి ఉప యోగం లేకుండా పోతున్నది ఒకేసారి క్లస్టర్ ఆఫ్ హట్సు రెండు వందలు మూడు వందలు, ఐదు వందలు ఉంటాయి. యెక్కడయినా 120 డిగ్రీలు ఎండ వచ్చినప్పుడు కాస్త స్పార్కు అంటుకున్నా ఫైరు ఇంజన్సు అరమైలు దూరంలో ఉన్నప్పటికి సేవ చేయకుండా పోతున్నాము. అందుకని యెక్కువగా సాధ్య మైనంతవరకు తాడి బదులు యాస్బెస్టాసు వగైరాలు ఫేజ్డు ప్రోగ్రాములో కొంతవరకైనా చేస్తే ఉపయోగం ఉంది. కాని యిది పెద్దపెద్ద బిల్డింగ్సు ఆఫీసులు ఫైరు ఫైటింగుకు ఉండడంలో ఉపయోగము కాదని అనను. అయినప్పటికి చూస్తున్నాము.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శలవు యివ్వడంలో రూ. 1,24,000 లు ఖర్చు అవుతుందని అన్నారు. దర్సి, పోదిలి తాలూకాలకు సంబంధించి రివిన్యూ మినిష్టరుగారు శలవిస్తూ రూ. 1 50,000 లు నష్టం వచ్చిందని గవర్నమెంటు 30 వేల రూపాయలు యిచ్చిందని శలవిచ్చారు. దర్సి తాలూకా గురించి ఏప్రిలులో వేసిన ప్రశ్నకు జవాబు రాలేదు. 60 మైళ్ళు. 70 మైళ్ళ దూరంలో ఫైరు స్టేషన్సు ఉండే దర్సి, పొదిలి, కనిగిరి తాలూకాలు కలిసి 66—67 సంవత్సరంలో దాదాపు 4 లక్షల పైన నష్టం వచ్చింది. గవర్నమెంటు 20 వేల పైన యిచ్చింది. ఇలాంటి పరిస్థితులలో అక్కడ పెట్టడం అవసరమనే టటువంటిది యీ ప్రత్యేక పరిస్థితులలో ప్రభుత్వం గమనిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —అవసరమే. కొంత ఉపయోగం లేదని అనను. ఇప్పుడు ఉదాహరణకు దర్సి, పొదిలి. కనిగిరిలో పెట్టాలని అన్నారు. పెట్టడం మంచిది. కాని పట్టణాలలో ఏమైనా జరిగితే చూడడానికి అవకాశం ఉందికాని పల్లెటూరులతో బస్సు పోయేటప్పటికీ మళ్ళా చాలా కాలం అవుతుంది. ఏదైనా దానికి మట్టుకు చీపు మెటీరియలు కొంచెం దీర్ఘంగా ప్రతి సంవత్సరం వేజ్డు ప్రోగ్రాములో ఆలోచించాలి దీనికి చాలా పెట్టుబడి కావాలనుకోండి అయి నప్పటికి బిగినింగు చేస్తే మంచిదనే అభిప్రాయంకూడా ఉంది.

శ్రీ సి హెచ్ వెంగయ్య (మార్కాపూర్).— అధ్యక్షా, ప్రతి తాలూకాలో అగ్నిమాపక కేంద్రం యేర్పాటు చేసే ప్రయత్నం ఉండాలని ప్రశ్నిస్తే లేదని ఆర్థిక ఇబ్బందులున్నాయని చెప్పినారు. ప్రతి రివిన్యూ డివిజనలు హెడ్క్వార్టర్

ర్సులో యీ సంవత్సరం ఫైరు స్టేషను పెట్టడానికైనా ప్రభుత్వం ఆలోచిస్తుందా అనేది మొదటి ప్రశ్న. రెండవది కొన్ని ఫైరు స్టేషనులు 4, 5 సంవత్సరాల నుంచి శాంక్షను చేసినారు, కంభంలో 1963 నుంచి శాంక్షను చేసినారు అటువంటివి ఆర్థిక పరిస్థితి బాగా ఉన్నప్పుడు వాటికి ప్రియారిటీ యిస్తూ శాంక్షను చేస్తారా అనేది రెండవ ప్రశ్న.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.—ఆలోచిస్తాము.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు)—అధ్యక్షా, ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని అన్నారు. యే జిల్లాలో యే తాలూకాలో పెడుతున్నారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.—ఇదివరకు యేమి వున్నాయో ఆ లిస్టు లేదు. ఆంధ్రప్రదేశ లిస్టులో సోంపేటకు వచ్చింది.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం)—అధ్యక్షా, ఇండ్లు కాలినప్పుడు వారికి 50 రూపాయలు యిస్తున్నాం ఇండ్లు కాలిపోవడం సహజంగా జరుగుతున్నది. ఫైరు స్టేషను పెడితే రికరింగు యెక్సపెండిచరు తగ్గుతుంది. ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. యెక్కడైనా యిండ్లు కట్టుకొనడానికి ఫైరు ప్రూఫు మెటీరియలు సగము కాస్టుకి యివ్వడానికి స్టాకు చేసుకుంటారా? ఆ విధముగా యివ్వడానికి ప్రభుత్వంవారు అంగీకరిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది యిదివరకే చెప్పాను. ఈ బాధ పోతుందని అనుకోబోకండి. ఇవ్వాళ లక్షలు ఖర్చుపెట్టి యిది మొదలుపెట్టి కొంత చేస్తున్నంత మాత్రాన బాధ పోతుందని కాదు. Let us make a begining at least in some areas.

శ్రీ ఎం. వీరరాఘవరావు—అధ్యక్షా, అగ్ని ప్రమాదం సందర్భంలో ప్రభుత్వం ఫ్రీ గ్రాంటు గాని సగముగ్రాంటుగాని యివ్వడంలో చాలా డబ్బు ఖర్చు అవుతుంది ప్రజానీకానికి కూడా చాలా నష్టం అవుతున్నది. ఫైరు స్టేషను కట్టడానికి అవకాశం లేదంటున్నారు ప్రతి తాలూకాలో ఒక బిల్డింగు కోఆపరేటివు సొసైటీ కట్టించి తాటాకు కొంపల వారికి అప్పులు యిస్తే తాటాకులు తీసి పెంకు, సిమెంటు, రేకు యేదో ఒకటి వేసుకుంటారు. ఆ రకంగా చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉందా? లేకపోతే సత్వర చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి.—అది కోఆపరేటివు సంస్థల ద్వారా కాని, యింకొక విధముగా కానీయండి కొంత నేను మనవి చేసినట్లు ఆల్ రిసోర్సెసు కూడా ఆలోచించి, యీ మధ్య బెజవాడ ఫైర్సు జరిగినప్పుడు ఆయన కూడా సిఫార్సు చేసినారు అందులో, యిటువంటి విషయాలు.

శ్రీ సి హెచ్. మల్లికార్జున (ఎల్లవరం):—Fire accident జరిగే గుడిశలకు టపున్నులోను, యితరచోట్ల ఉండేటట్లు దీనికి యాక్సిడెంటు లైఫ్ ఇన్సూరెన్సు యేదయినా యేర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి·—ఇప్పుడు ఉంది కదా? Life insurance చేసుకోవచ్చు ఫైరు ఇన్సూరెన్సుకూడా ఉంది. Certainly they can insure.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—హట్సుకి లేదు· అది ఆలోచించాలి.

శ్రీ కె· బ్రహ్మానందరెడ్డి —హట్సుకి లేదని నాకు తెలియదు.

శ్రీ కె మునుస్వామి (సత్యవేడు):—ఫైరు స్టేషన్సు కట్టడానికి వీలు లేదన్నారు పల్లె ప్రాంతాలలో ప్రతి పంచాయతీకి ఒక ఫైరు యెక్కుటింగ్విషరునులు అధమ పక్షం 12 సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —పంచాయతులా? చూద్దాము.

శ్రీ ప్రగడ కోటయ్య — ఇప్పుడున్న చిక్కల్లా యెన్నో స్లమ్సు ఉన్నాయి ఒక యకరం స్థలం ఉంటే 200 యిండ్లు కడుతున్నారు. మరొకచోట ప్లాటులువేసి స్థలం చూపే అలవాటు రెవిన్యూ డిపార్టుమెంటుకిలేదు. 20 సంవత్సరాలనుంచి యెన్నో పిటిషన్సు పెట్టినప్పటికి విచారించడంలేదు. స్లమ్సు విషయంలో రెవిన్యూ డిపార్టుమెంటు వారు యేదయినా రీఆర్గనైజు చేసి ప్లాట్సు వేసి 5, 4 సెంట్లు చొప్పున యిస్తే యాక్సిడెంట్సు తప్పించడానికి వీలుంది కాబట్టి ప్రభుత్వం కదులుతుందా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:—అదికూడా ఒక ప్రోగ్రాం గా పెట్టుకోవచ్చు. యెక్కడికి పోరు. కదలరు. వచ్చిన చావు అది. ఉదాహరణకు ఆ ఊర్లో చక్కని భూమి మంచి భూమి హైలెవెలులో 5 సెంట్లు యేర్పాటు చేసినాపోరు. Because of economic condition, he wants to be near his place of work అటువంటి యిబ్బందులుకూడా ఉన్నాయి· బెజవాడలో ఒక పేటవుంది మీకు తెలుసుననుకుంటాను. 20 గజాలలో 3 యిండ్లు ఉన్నాయి. ఆ విధముగా ఉన్నటువంటిమాట వాస్తవమే. వారుకూడా సహాయపడితే మనంకూడా ఆ మాదిరిగా చేయవచ్చు. ఆల్టర్నేటివు భూమి యిచ్చి సాధ్యమైనంతవరకు ఏర్పాటు చేయవచ్చు.

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు).—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కలవిస్తూ గత సంవత్సరం విజయవాడ ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాలవల్ల నష్టపడినవారికి కొన్ని లోన్సుకూడాయిచ్చి వారు యాస్బెస్టాను సిమ్మెంటు రేకులు యేర్పాటు చేసుకొనడానికి సలహాలు యిచ్చినారు. కొన్ని బ్యాంకులు ఆరకంగా తమ బైలాలను అమెండు చేసుకున్నారు. కాని యింకా యివ్వడంలేదు. దయ చేసి వెంటనే యీ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —Total గా programme of action ఎట్లా చేయాలో చూసి మరల revive చేస్తాము.

శ్రీ ఆర్. మహానంద —అధ్యక్షా, fire station ఏర్పాటు చేయడము కష్టము అన్నారు ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీలకు కలెక్టరు అధ్యక్షులుగా వున్నారు. వారికి fire accident జరిగిందని రిపోర్టురాగానే విధిగా ఢిల్లీలో వున్న రెడ్ క్రాస్ సొసైటీ వారికి వ్రాసి సహాయము జరిగే ఏర్పాటు చేస్తారా? ఎవరైన పోయి చెప్పుకొంటే తప్పలేకపోతే ఢిల్లీకి వ్రాయడము లేదు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—ఆది పౌరపాటు ప్రభుత్వము ఇచ్చే సహాయము కంటె కూడ రెడ్ క్రాస్ అనండి ఇతర వ్యక్తులు సంస్థలు చేసే సహాయమే ఎక్కువగా వుంది. Food arrangement గాని, shelter arrangement గాని, ఇతర సౌకర్యాలుగాని చేయడం జరుగుతున్నది

ఒక గౌరవ సభ్యుడు — అధ్యక్షా, ఇళ్లుకాలినప్పుడు రూ. 50 లు ఇస్తున్నారు. అది ఒక్కసారి ఇవ్వడము లేదు మొదట రూ. 30 లు, తర్వాత రూ. 20 లు ఇస్తున్నారు. అలా కాకుండా ఒకేసారి రూ. 50 లు ఇవ్వడానికి ప్రయత్నము చేస్తారా ? తహశీల్దారు రూ 30 లు, కలెక్టరు రూ. 20 లు ఇవ్వాలి ఆ విధంగా ఇవ్వని సందర్భాలు కొన్ని వున్నవి అందువల్ల ఒకేసారి రూ. 50 లు ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకే రెవెన్యూ మినిష్టరుగారు అనేక సందర్భాలలో చెప్పారు. రూ 30 లు విధిగా ఇచ్చితీరాలి. కలెక్టరు discretion ని బట్టి రూ. 20 లు ఇస్తారు. ఆ discretion R D O కి ఇవ్వాలా లేక తహశీల్దారుకే రూ 50 లు ఇచ్చే ఏర్పాటు చేయాలా అనేది వుంది. తమకు తెలుసునో లేదో బెజవాడ సందర్భములో arise అయినది గుడిసె రూ. 5 ల విలువ చేస్తుంది దానిని తగులబెట్టి, అందరూ కాదు—వారికి రూ. 30 లు కావాలి అనేది వుంది Instance చెబుతున్నాను—not that it is a universal thing అదే consider చేస్తున్నాము. ఇప్పుడున్న పరిస్థితులలో రూ. 50 లు as a rule చేయాలా, discretion R D O కి ఇవ్వాలా అనేది consider చేస్తున్నాము.

శ్రీ ఒబ్బిలిసెట్టి రామారావు (విజయనగరం) :— అధ్యక్షా, ఇళ్లు కాలి పోయిన కొన్ని గ్రామాలలో electricity కి సంబంధించిన wooden poles కూడ కాలి పోయినవి. దానివల్ల electricity supply కావడము లేదు Iron poles కాకపోయిన wooden poles అయినా తిరిగి ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేస్తారా ? విజయనగరం దగ్గర అయ్యన్నపేట అనే గ్రామములో ఇది జరిగింది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి .— Repalce చేసి వుంటారు Electricity poles లేకుండా electricity ఎట్లా సప్లై అవుతుంది. అప్పుడు కాలి పోయి వుండవచ్చు మరల replace చేసి వుంటారు

ELURU-KAIKALURU ROAD

592—

* 58-(G) Q —Sri M Venkatanarayana (Eluru) :—Will the hon Minister for Communications be pleased to state :

(a) whether the work has been taken up for Eluru-Kaikaluru road (Chinayadlagadi-Pedayadlagadi Bridges) in Kolleru, West Godavari district,

(b) if so, when it will be completed, and

(c) if not, the reasons therefor ?

Sri J V. Narasing Rao —(a) No, Sir.

(b) Does not arise

(c) The work was not taken up due to paucity of funds.

Similar Question was answered by me on 21st instant.

శ్రీ ఎమ్ వెంకటనారాయణ —అధ్యక్షా, ఇది గత 12 సంవత్సరాల నుంచి వున్న సమస్య. ఏలూరు—కైకలూరు రోడ్డు నిర్మాణమైతే తూర్పు గోదావరి, కృష్ణాజిల్లాలు పశ్చిమ గోదావరి జిల్లాకు దగ్గర అవుతాయి. దాని ప్రాముఖ్యతను గుర్తించి ఈ సంవత్సరమైనా డబ్బు కేటాయిస్తారా?

శ్రీ జె వి. నరసింగరావు — ఇది వరకే మనవి చేశాను. మొదటి దానికి 21 లక్షల 69 వేలు ఖర్చు అవుతుంది, రెండవ దానికి 10 లక్షలపైన ఖర్చు అవుతుంది. ఈ సంవత్సరమే అది పూర్తి చేయడానికి వీలుపడదు చినఎడ్లగాడి వంతెనకు బడ్జెటులో 1000 రూపాయలు token grant వున్నది.

### TULARAM PROJECT

593—

* 107 Q —Sri G Satyanarayana Raju (Yellandu).— Will the hon Minister for Irrigation be pleased to state

When Tularam Project at Gauravaram village of Yellandu taluq of Khammam District would be commenced?

Sri S. Sidda Reddy —Tularam Project has not been sanctioned. Hence, the question of its commencement does not arise.

### PROJECT OVER KALYANI RIVER

594—

* 558 Q —Sri A Easwara Reddy (Put by Sri T. C Rajan).— Will the hon. Minister for Irrigation be pleased to state:

(a) the present position of the project over Kalyani River at Rangampeta (Arepalle) in Chittoor District,

(b) whether it is a fact that the Government had paid Rs 200 for each acre near the Kalyani River Project area in Arepalli limits of Chittoor District, and

(c) whether the Government will consider to have a channel for Nagapatnam tank in Arepalle limits of Chittoor District to facilitate a number of ryots over that area?

Sri S Sidda Reddy:—(a) The dam site of the Project as cleared by the Government of India is situated at a distance of 8 miles from Chandragiri town and about 3 miles north of Arepalle Village.

(b) No, Sir.

(c) No, Sir.

శ్రీ జి. శివయ్య —అధ్యక్షా, కళ్యాణీనదిపై ప్రాజెక్టువల్ల నీరు store చేస్తే తిరుపతి కొండకు తిరుపతి టౌన్‌కు, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీకి water సప్లై అవుతుందనే విషయము ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? ఆ

విషయములోనే తిరుపతి దేవస్థానము కమిటీ 2 కోట్ల రూపాయల ఖర్చులోను సగము అంటే కోటి రూపాయలు ఇస్తామని offer చేసిన మాట వాస్తవమా ఆ విధంగా అయితే ఈ స్కీమును ఎందుకు తీసుకోకూడదు ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మా దృష్టికి వచ్చినది అందుచేతనే ఆ నిర్ణయము తీసుకొనడము జరిగింది. Water supply కి ఏర్పాటు చేయాలని నిర్ణయము తీసుకొనడము జరిగింది. తిరిగి ఎస్టిమేట్సు revise చేయవలసివచ్చినది మరల ప్లానింగ్ కమీషన్‌కు పంపాము.

శ్రీ టి. సి. రాజన్ :— అధ్యక్షా, ఈ work ఎప్పుడు sanction అవుతుంది ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి — సెంట్రల్ గవర్నమెంటు మంజూరు వచ్చిన తరువాత మొదలుపెడతాము 3 rd plan లో ఇరిగేషన్ స్కీము క్రింద sanction అయినది. అలా అయితే తిరుపతి దేవస్థానానికి గాని, మునిసిపాలిటీ ఇబ్బంది అవుతుందని ఆలోచించి irrigation scheme బదులు water supply scheme గా తీసుకోవాలనే నిర్ణయము జరిగింది. Estimates revise చేయవలసి వచ్చింది. అందువల్ల ప్లానింగు కమీషన్‌కు పంపాము అక్కడ మంజూరు అయి వచ్చిన తరువాత ఇది తీసుకొనడం జరుగుతుంది.

### SHIFTING OF THE OFFICE OF SUPERINTENDENT OF POLICE, SRIKAKULAM DIST

595—

* 25 Q —Sarvasri P Gunnayya, Ch Satyanarayana —Will the hon. Minister for Home be pleased to state .

(a) whether it is a fact that the office of that Superintendent of Police, Srikakulam District, is situated at Vizianagaram,

(b) whether there is any proposal with the Government to shift the said office to Srikakulam District in view of the hardship caused to the public, and

(c) if so, when the said office will be shifted to Srikakulam District ?

Sri K Brahmananda Reddy —(a) Yes, Sir.

(b) There are no proposals for immediate shifting of the office of the Superintendent of Police to Srikakulam.

(c) The shifting of the office of the Superintendent of Police, Vizag North to Srikakulam is linked up with the vacation of the existing buildings, both office and residential now occupied by the Collector of Srikakulam as Government have already ordered that the residential building vacated by the Collector and office building vacated by the Collector's Office should be placed at the disposal of the Police Depatment for the use of the Superintendent of Police and District Police Office. The construction of the new building for the Collector's Office has not yet been taken up as plans and estimates for the construction of buildings for the Collector and the Collectorate

are awaited by Government in the Revenue Department The shifting can therefore take place only after the buildings alloted to the Police Department are made availble to that Department.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 12 సంవత్సరాలైనది ఇంకా S P. ఆఫీసు విజయనగరంలో వుండడము ఏమిటి? అన్యాయము. Administration ఎట్లా నడుస్తుంది ప్రతి దానికి విజయనగరం రావడము ఎట్లా సాధ్యము?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— ముందు రోజులలో అది నిజమే. Shift చేయవలసిన అవసరము గురించి శ్రీకాకుళం జిల్లా ప్రజలు అందరూ చెబుతున్న మాట నిజమే. Administration difficulty బ్రహ్మాండముగా లేదు కాని ముందు రోజులలో shift చేయవలసిన అవసరము వుంది. That can't be done at present

శ్రీ చౌదరి సత్యనారాయణ :— అధ్యక్షా, సూపరింటెండెంటు ఆఫీసు శ్రీకాకుళం జిల్లాకు 40 మైళ్ల దూరములో వుంది. S P. దగ్గరకు పోవాలని అనుకొంటే ఆయన ఎక్కడున్నారో తెలియకుండా వుంది విజయనగరంలోని సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు క్రింద వైజాగ్‌లోని కొంత ప్రాంతము వుంది కలెక్టరు ఆఫీసు ప్రక్కన కొంత ఖాళీస్థలము వుంది. ఎచ్చర్లలో ఎస్టేటు బిల్డింగు వున్నది. ఆ బిల్డింగులో తాత్కాలికముగా అయినా పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—శ్రీకాకుళం టౌన్‌కి 30, 40 మైళ్లు వుంది కాని, శ్రీకాకుళం జిల్లాకు అంత దూరములో లేదు బాగా దగ్గరలోనే వుంది ఇప్పుడు మనము ఇటువంటి unproductive expenditure పెట్టుకొనే పరిస్థితి లేదు. వేరే ఒక బిల్డింగు చూడడము జరిగింది. నేను కూడ వెళ్లి చూశాను అటువంటిది ఏమైన వుంటే తరువాత ఆలోచించవలసి వుంటుంది. ఆఫీసు బిల్డింగే కాదు పోలీసు ఆఫీసర్లకు residential accommodation అవి చాల వున్నవి.

### ACCIDENTS ON HYDERABAD-VIJAYAWADA HIGHWAY

596—

* 341 Q —Sri N Raghava Reddy (Nakrekal) :—Will the hon. Minister for Home be pleased to state

(a) the number of accidents that took place on the National Highway between Hyderabad and Vijayawada during 1966-67,

(b) whether the Government have examined the reasons for the said accidents, and

(c) if so, the steps being taken to avert the accidents?

Sri K Brahmananda Reddy —(a) 148

(b) Yes.

(c) Steps have been taken by organising systematic and effective speed traps on Highways and inculcating road sense among public. Road safety weeks are observed and traffic regulations have been tightened up to avert the accidents.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి — 148 అన్నట్లుగా వినిపించినది. ఈ ప్రమాదాలు రోజూ జరుగుతూ వుంటాయి జాగ్రత్తలు తీసుకొంటున్నారు ప్రమాదాలు తగ్గుతున్నవో లేదో ముఖ్యమంత్రిగారికే తెలియాలి కాని అనుకొన్నంతగా నివారణ కావడము లేదు. ఇంతవరకు తీసుకొన్న చర్యలు చాలవు ఇంతకన్న శక్తివంతమైన చర్యలు తీసుకొనడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇప్పుడు తీసుకొంటున్న చర్యలు చాలవు అని నేను ఒప్పుకొంటున్నాను. ఒక high power study group ని constitute చేస్తే వారు flying squads for petrol on Hyderabad and Vijayawada road recommend చేశారు అది non-plan expenditure 30 వేల పైన అవుతుంది అది ఒప్పుకొనడము లేదు లారీల వ్యవహారము చాల ప్రమాదముగానే వున్నది. హైదరాబాదు సిటీలో కూడ ప్రయత్నము చేస్తున్నాము. కాని Sir, still some more effective action will have to be taken.

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి —హైవేస్ రోడ్డు కొన్నిపట్టణాల ద్వారా పోతుంది. బెజవాడకు పొయేరోడ్డు సూర్యాపేట మధ్య నుండి పోతుంది పిల్లలు జనాభా ఎంతో మంది తిరుగుతూవుంటారు. ఊరు బైట మరో రోడ్డు వుంది అలామార్చాలనే ప్రతిపాదనవున్నా అలాజరగలేదు, కారణం ఏమిటి ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఒక్క సూర్యాపేటలోనేకాదు బెజవాడలో కూడావుంది సూర్యాపేటలో వేశారనుకొంటాను I do not know — కనుక్కొంటాను.

శ్రీ పి. కోటయ్య — లారీలలైట్లు డిమ్ చేయటంలేదు, హైస్పీడ్‌లో పోతున్నాయి, లోడ్‌కుమించి ఎక్కువ లోడ్‌తో పోతున్నాయి. అటువంటి వాటిని చెక్ చేయటం సాధ్యం కాదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — చూస్తున్నారు. ఈ మూడు కారణాలు వాస్తవమే. వాటికి తోడు యింకే కారణాలు వున్నాయి.

## ACCIDENTS IN PALAMANER TOWN

597—

* 217 Q.—Sri T C Rajan —Will the hon Minister for Home be pleased to state :

(a) whether the Government is aware that due to heavy traffic and rash driving frequent accidents are taking place in Palamaner town on Madras-Bangalore National Highway Road in Chittoor District, and

(b) if so, the steps taken by the Government to avoid the accidents ?

Sri K Brahmananda Reddy — (a) The answer is in the negative.

(b) Does not arise.

శ్రీ టి. సి. రాజన్ ;— ముఖ్యమంత్రిగారు నెగటివ్ అని సమాధానం ఇచ్చారు సంవత్సరానికి ఒకటి రెండు యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. వైడెన్ చేయాలనే ఆలోచనలేదన్నారు. తిరుపతి, బెంగుళూరు, మద్రాసు, బెంగళూరు రద్దీ ఆ రోడ్లపై ఎక్కువగావుంది T B జైలు ప్రహారీలు రెండు ఆ రోడ్డుకు ఆనించికట్టారు అటునుండి వచ్చేవి రోడ్డుమీదకు కనబడవు అంతే గాక రోడ్డు మీదనే బంక్స్ కూడా కట్టారు. వాటిని తీసివేయమని చెప్పినా తీసివేయటంలేదు సంవత్సరానికి 2, 3 యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి కనుక దీని విషయం శ్రద్ధ తీసికొంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.— ఎన్‌క్రోచ్‌మెంట్స్ చాలా చోట్ల వునాయి. అవి remove చేయాలి The I G P has stated, Sir, that during the year 1966, 2 accidents i e one under section 304 A of the IPC and another under Section 388 of the IPC occured in Palamaner town limits on the Madras-Bangalore National Highway, Chittoor District and that no motor accident occured in Palamaneer town So far as 1967 is concerned, a checking party of a S I of Police and 2 head Constable placed on special duty on the Madras-Bangalore National Highway in Palamanner limits at frequent intervals to regulate the speed of vehicles The checking party is reported to have detected 13 cases of over-speeding this year and proposals to erect speed-limit sign boards at 8 places in Palamanner town are being placed before the Road Transport Authorities concerned

శ్రీ టి. సి. రాజన్ — T. B. జైలు ప్రహారి గోడలు వెనక్కు కడితే ప్రమాదాలు తగ్గుతాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మీరు వేరే ప్రశ్న పంపండి we will examine it

శ్రీ కె. ప్రభాకరరావు·— స్పీడ్ కంట్రోల్ చేయడానికి-స్పీడ్ టెస్ట్ మిషన్స్ రోడ్డు ప్రక్కన పెడితే పోయే మోటరు స్పీడ్‌ను రికార్డు చేస్తుంది. అలా ఎందుకు చెక్ చేయకూడదు ? అంతేగాక డ్రైవర్లు త్రాగుతూవుంటారు కూడా. Thereby you can avert so many accidents, is it not ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — రెండోది కూడా ఒక కారణం. వారు చెప్పింది నాకు బాగా తెలియదు Any way we have to see it in future.

## ADVANCE COLLECTION OF SALES TAX

598—

* 928 Q —Sri S Jagannadham —Will the hon Minister for Home be pleased to state :

(a) whether it is a fact that the Government has given instructions to the Commercial Taxes Department to collect advance sales tax from the traders,

(b) if so, the reasons therefor, and

(c) whether a copy of such communication if any, be placed on the Table of the House ?

Sri K Brahmananda Reddy —(a) No, Sir.

(b) and (c) Do not arise

శ్రీ ఎస్. జగన్నాథం — ఈ ప్రశ్న వేయటానికి కారణం ఈ మధ్య నా దృష్టికి రెండు మూడు కేసులు వచ్చాయి ఎడ్వాన్స్ సేల్స్ టాక్స్ వసూలు చేస్తున్నట్లు, డిమాండు నోటీసులు ఇస్తున్నట్లు, కట్టకపోతే జప్తు చేస్తామన్నట్లు నా దగ్గరకు కూడవస్తేనే ఈ ప్రశ్న పంపాను. కంప్లయింట్ ఇస్తాను. చర్య తీసికొంటారా ?

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers, and Headquarters staff by Rs 100

For the failure of the Ministers in scrupulously adhering to the principle of legislature control over the expenditure and for resorting to sanction from the contingency funds without any regard for the State Legislature.

Mr. Speaker :—Cut motions moved:

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు మనము Legislature మీద మాట్లాడము అనుకోండి కాని మేము తమ దృష్టికి ఒక విషయము తీసుకు రావలసియున్నది Research Section ఒకటి పెడతామని, Library enlarge చేయాలని అవి అనుకొన్నాము. వాటిని గురించి cut motions తేవడం సాంప్రదాయము కాదు కాబట్టి తేలేదు. కాని దాన్ని గురించి ప్రభుత్వదృష్టికి తీసుకురావలసిన అవసరము ఉన్నది. ఇప్పుడు staff విషయం ఉన్నది. పార్లమెంటులో చూచినట్లయితే, అక్కడ consultative c mmittees అవన్నీ కూడాను పార్లమెంటు section లోనే Committee Section లోనె ఉంటున్నాయి అటువంటివన్నీ expand చేయడము. ఇప్పుడు ఉన్నటువంటి Parliamentary Democracy effective గా కావాలన్నట్లయితే, ఇవన్నీ చేయవలసిన అవసరము ఉన్నది అందువల్ల మన Legislative side నుంచి Research Section తరువాత ఇవన్నీ పెంచాలి. దానికి ఇప్పుడు మంత్రిగారు కాస్త జవాబు చెప్పితే దాని మీద మేము discuss చేయము. అందుకని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను అది Finance కు సంబంధించింది గాని మన Department వారిలో ఉన్నది గనుక ఈ విధంగా చెప్పవలసి వచ్చింది. అది చెప్పినట్లయితే దాన్ని గురించి discuss చేయము. అది ఎప్పుటూ సాంప్రదాయము. అందువల్ల వారి notice కు తెస్తున్నాను.

శ్రీ టి నాగిరెడ్డి —మనము ఈ Demands discuss చేసేదానికి ముందు, especially land revenue గురించి discuss చేసేటప్పుడు, ఆ land revenue కు సంబంధించినటువంటి కొన్ని పద్దులు ఎందుకు లేవు అని అడిగితే "Miscellaneous లో ఉన్నదని చెప్పారు, ముఖ్యమంత్రిగారు. లేవని ఆనాడు చెప్పాను దాని విషయము తరువాత report చూస్తాము అని అన్నారు. మనము ఇంక రేపటితో పూర్తి చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు దాన్ని గురించి వివరమైనటువంటి ఒక విశదీకరణ ఇవ్వాలి. లేకపోయినట్లయితే వారు ఆనాడు చెప్పింది వాస్తవము కాదు అని అయినా అంగీకరించవలసి వస్తుంది. కాబట్టి దాన్ని గురించి వారు జాగ్రత్తగా ఏమిటి ఆ land revenue కు సంబంధించిన పద్దులు, ఎందుకు అందులో లేవు. "miscellaneous" లో ఉన్నదని చెప్పారు. అక్కడ లేవు నేను వెదికాను, అధ్యక్షా. అక్కడ అగుపించలేదు. ఎక్కడ ఉన్నారో కొంచెము దయచేసి చూపించమని కోరుతున్నాను. ఎప్పుడు ఇస్తారో కొంచెము కనుకొంటే బాగుంటుంది. ఎందుకంటె రేపు మళ్లీ Appropriation Bill లో దానిని తీసుకువచ్చేది ఎందుకు ?

శ్రీ జి లచ్చన్న (సోంపేట) —అధ్యక్షా, ఈ పద్దుమీద-లెజిస్లేచర్ గురించి నేను చెప్పేదానికి ముందుగా ఒక విషయం చెబుతాను. ఇది అనేకమార్లు గత అయిదు, పదేండ్లమధ్య సభానాయకుల దృష్టికి తేవడం జరిగింది. శాసనసభ్యులు మంత్రులకు వ్రాసిన ఉత్తరాలకు జవాబు యిచ్చుటకు ఒక ఆచారం ఉన్నది. అచ్చువేసిన కార్డు ఒకటి రెడీగా ఉంటుంది—"మీరు ఫలాన తేదీన వ్రాసినది అందింది. అవసరమైన చర్య తీసుకొనుటకు మీ కాగితం పంపబడింది" అని ష. ష.

సంతకంతో ఆ కార్డు పంపడం ఆచారం అదికూడ కొందరి సభ్యులకు రావడం లేదని యీ సభా వేదికపైన తమదృష్టికి అనేకసార్లు తీసుకురావడం జరిగింది

(Mr Deputy Speaker in the Chair)

కనీసం ఒక సంప్రదాయంగా—శాసనసభ్యులు వ్రాసినదానికి మంత్రులు ఇదిగో "మీ ఉత్తరం అందింది, ఫలానా డిపార్టుమెంటుకు పంపినాము'' అని చెప్పడమే గాక, ఆ డిపార్టుమెంటు కనీసం 15 రోజులలో వారు తీసుకొన్న చర్య ఆ డిపార్టుమెంటు అధికారి తిరిగి ఆ సభ్యునికి తెలియచేయడం అనేది ఆచరణలో పెట్టడం అవసరమని తమద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. పి. ఏ. వ్రాసినా మేము వ్రాసినట్లే అని ఒక వాదన జరుగుతోంది కాని అది సరైన సభ్యత కాదని వారిదృష్టికి తెస్తున్నాను. అది ఆలోచించాలని మనవిచేస్తున్నాను పోతే ఇక్కడ ఉన్న హౌస్ కమిటీ వ్యవహారాలు మాట్లాడదలచుకుంటే వ్యవధి చాలదు ఇప్పుడు ముఖ్యంగా సభానాయకుల దృష్టికి తెచ్చేది మనం Administrative Reforms Committeesను ఏర్పాటుచేసుకొనడం. వారుపరిశీలన చేయడం, రిపోర్ట్సు వ్రాయడం ప్రతిమారు ఆచారమైన పద్ధతిగా ఉన్నదిగాని, వాటికి సుస్థిరమైన స్వరూపం యివ్వడం, తగిన ఫలితాలు పొందటం—లేకుండా ఉన్నది. మరి యీ కమిటీలు ఎందుకు వేస్తున్నారు ? ప్రజలదృష్టిని మరల్చడానికో, లేక తాత్కాలికంగా సమస్యను దాటవేయడానికో కమిటీలు వేయడం సాధారణ సాంప్రదాయంగా పరిగణించబడుతోంది. M T రాజుగారు వగైరాలున్న యీ Administration Committee Report ఉన్నది. ఇప్పుడున్నగా రెవిన్యూ మంత్రిగారు ఆ కమిటీలో సాధారణ సభ్యుడుగా పనిచేసిన ఘట్టాలున్నవి. ఈ రిపోర్టు విషయమై పరిశీలించమని సభానాయకులు ప్రకటించడం జరిగింది. కాని దానిమీద ఏమైనా చర్య తీసుకున్నారా ? ఈనాడు ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉన్నదని, అందరి సహకారం కావాలని, పరస్పర సహకారం, సానుభూతితో వ్యవహారాలు చక్కదిద్దుకొనుటకు ప్రతిపక్ష సభ్యులందరు సహకరించవలసినదని పదేపదే యీ శాసనసభా వేదికమీద, బయటకూడ ప్రజల సహకారాన్ని అర్థిస్తూ ప్రకటనలు చేస్తూనే ఉన్నారు, కాని అధికార పక్షంలో ఉన్నవారు, వారు కోరుతున్నది నమ్మడానికి వీలుగా తగిన చర్యలు తీసుకుంటున్నారా అంటే లేదు. వారు ముందే ఏదో నిర్ణయం చేసుకొనడం, తరువాత, అందరూ బలపరచాలి, సహకరించాలి, మీ అందరి సహకారాన్ని కోరుతున్నాం—అని చెప్పడమేగాని, ఒక మేజర్ పాలసీమీద నిర్ణయాలు తీసుకోకముందు అందరితో సంప్రదిద్దామనే సత్సంకల్పం వారికి ఉన్నదనేందుకు ఒక్క నిదర్శనంకూడ లేదు ఈ అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు కమిటీ విషయంలో, ప్రభుత్వ ఆర్థిక యిబ్బందిని సరిదిద్దుకొనడానికి యీ డిపార్టుమెంట్సు హెడ్స్ ఆఫీసు సెక్రటేరియట్‌లో మెర్జ్ చేయాలనే సిఫార్సుచేశారు. అది బాగుందని అధికార పక్షంనుంచి బాధ్యతగల పెద్దలే అభిప్రాయాలు ప్రకటించారు. ఈనాడు ముఖ్యమంత్రిగారికి అన్నివిధాల చేదోడువాదోడుగాఉన్న రెవెన్యూ మంత్రిగారు ఆనాడు అందులో మెంబరుగా ఉండి వ్రాసిన ఏకగ్రీవ సిఫార్సులు యివి. వీటిగురించి

ఏమి చర్య తీసుకున్నారో ఆలోచించవలసివస్తే వారిది గాలిలో ఉన్న ఆలోచనగా ఉందిగాని దానికి ఒక రూపంగాని, నిర్ణయంగాని ప్రభుత్వం తీసుకొన్న పరిస్థితి కనబడుటలేదు. కనీసం యీ విషయంలో ముఖ్యమంత్రిగారి అభిప్రాయం ఏమిటి? ప్రతిపక్ష సభ్యుల సంప్రదింపులు, సలహాలు వారికి అవసరం ఉన్నా, లేకపోయినా నాకు బాధలేదుగాని, దీనికి రెండు కమిటీలు వేశారు—యిది ఆఖరుకమిటీ. పెద్ద గ్రంథం తయారుచేసి సభముందు పెట్టారు—గాని దీనిమీద ఏమి చేస్తున్నారు అనే విషయంలో ఇదమిద్ధముగా ఒక నిర్ణయానికి రావడం, ఒక రూపం యివ్వడం, అటువంటిదేమీ లేకుండా పోవడం నిరాశాజనకంగా ఉన్నది. ఇది సరైన పద్ధతికాదు. ఈ డిపార్టుమెంట్సు కలపడంగురించి, రెవిన్యూబోర్డు సెక్రెటేరియట్‌తో మెర్జ్ చేయడంగాని—వీటిగురించి ప్రభుత్వం వీలైనంతత్వరలో ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు దానివల్ల రావలసిన సత్ఫలితాలు ఉంటాయిగాని పోస్ట్‌పోన్ చేయడంవల్ల లాభంలేదు ఇటీవల రెండుమూడురోజులు అత్యవసర పనిమీద—కేంద్ర స్వతంత్రపార్టీబోర్డు సమావేశానికి వెళ్ళి యిక్కడ హాజరుకాలేక పోయాను. అప్పుడు Information and Public Relations Department గురించి పత్రికలలో చదివాను. ఒకప్రక్క డిపార్టుమెంట్సు మెర్జి చేయాలని ఆలోచిస్తూ మరొకప్రక్క మరొక డిపార్టుమెంటులో decentralization policy ప్రక్కకునెట్టి అన్ని డిపార్టుమెంట్సు కార్యకర్తల వ్యవహారాలు పరిశీలించడానికి కేంద్రీకృత దృక్పథంతో ఒక డిపార్టుమెంటులో వ్యవహారం జరిగేదానికి జి.ఓ. లు కూడ మరొకప్రక్క—మరి ముఖ్యమంత్రిగారి సంతకం కానిదే జి.ఓ. జారీకాదని నా-నమ్మకం. మరి ఆ జి ఓ.కూడ మరొకప్రక్క జారీకావడం అనేది యిది పరస్పర విరుద్ధమైన ఆలోచనా పద్ధతులు అని తమ దృష్టికి తేవలసియున్నది. నేను మనవిచేసేది—యీ Administrative Reforms Committee సిఫార్సుల మీద ఒక క్రియారూపమైన నిర్ణయం, ఆచరణ విధానం సాధ్యమైనంత త్వరలో అది అవునో, కాదో తేల్చి తప్పకుండ దానిమీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంటుందని మనవిచేస్తున్నాను.

ఇక మంత్రివర్గ నిర్మాణం గురించి చూస్తే—మీరు రాజకీయ దృక్పథంతో అంటున్నారు, మా పార్టీ తగూలు మీకు ఎందుకు-అని వారు అనవచ్చునుగాని మంత్రివర్గ నిర్మాణము అనేది పార్టీ తగూలూ అనికాదు. మంత్రివర్గము-మన రాష్ట్రములోని 3½ కోట్లమందిని పరిపాలించే యంత్రాంగం అది. అందువల్ల 'అది ఏదో మా పార్టీ వ్యవహారము' అంటే-ఆ వాదనలుగాని, వ్యాఖ్యానములు గాని చెల్లవు అని నేను మనవిచేస్తున్నాను. ఈ రోజు ఒకప్రక్క 10% cut అని చెబుతూ-యీ 10% ఏదో బంట్రోతులు, non-gazetted చిన్నచిన్న గుమాస్తాలను తొలగించడానికి డబ్బు చాలదని చేస్తూ—మరొకప్రక్క మంత్రివర్గ విస్తరణ జరుపు కొనడం అది ప్రజల దృష్టిలో ఏటువంటి భావం కలిగిస్తుందనేది-అది ముఖ్యమంత్రి గారు ఆలోచించరనికాదు, ఆలోచనచేసి ఉంటారు. ఏ కారణంవల్ల మంత్రివర్గ విస్తరణ జరగవలసివచ్చినది? తప్పనిసరి అయినదా? ఆ కారణం తెలియదు. ఇంకా విస్తరణ జరుగుతుంది అనికూడ వార్తలు వింటున్నాము. అది ఎంతవరకు

నిజమో మాకు తెలియదు. ఈ మంత్రివర్గ నిర్మాణంలోకూడ—యీ పోర్టిఫోలియోల విభజన చూస్తే—ముఖ్యమంత్రిగారికి ప్రతివ్యవహారంలోకూడ కొంచెం కట్టుదిట్టంగా, పట్టుదలగా, జాగ్రత్తగా జరగాలనే ఒకఆవేదన, ఆవేశం ఎక్కువగా ఉన్నట్లుగా కనబడుతున్నది. ప్రతి ముఖ్యమైన పోర్టిఫోలియోనుకూడ మేజర్ అండ్ మైనర్‌గా భాగించి మేజర్ అంతా వారిదగ్గరఉంచుకొని నిర్వహిస్తున్నారు. దానివల్ల వచ్చిన సత్ఫలితంకూడ ఏమీ కనబడదుగాని—ముఖ్యమంత్రిగారికి చాలా ప్రత్యేకమైన శ్రద్ధ పట్టుదల ఉన్నది అనే ఒక భావంమాత్రం మనకు కనబడుతున్నదితప్ప. దానివల్ల ఫలితాలు ఏ విధంగా ఉన్నవి అనేది చెప్పటానికి నాకు ఏమీ ఆధారాలు కనబడటంలేదు. ఇదివరకు ఒక ఇండస్ట్రీస్‌లోమాత్రమే మేజర్ అండ్ మైనర్ ఉండేవి. ఇపుడు యీ 67 వ సం లో ఇరిగేషన్‌లోకూడ మేజర్ అండ్ మైనర్ చేశారు. చివరకు హోమ్ డిపార్టుమెంట్‌లోకూడ—హోమ్ విత్‌ఔట్ లా అండ్ ఆర్డర్, లా అండ్ ఆర్డర్ అని రెండుగా భాగించారు లా అండ్ ఆర్డర్ అన్నది ఒక మేజర్ క్రింద లెక్కవేసుకొన్నట్లుగా చెప్పుకోవలసి వస్తుంది. లా అండ్ ఆర్డర్ లేని హోమ్ డిపార్టుమెంట్ అంటే—ఇంటిదగ్గర కాపలాకాసే ఒక నౌకరుమాదిరిగా జనరల్ వ్యవహారమంతా విడదీసి-ఆ లా అండ్ ఆర్డర్ భాగంమాత్రం ముఖ్యమంత్రిగారి ఆధీనంలో పెట్టుకొన్నారంటే—లా అండ్ ఆర్డర్ పట్ల ప్రత్యేకంగా తనయొక్క అజ్మాయిషీ తనయొక్క పరిశీలన ఉండకపోతే ఏమి ప్రమాదమోననే భయం ముఖ్యమంత్రిగారికి కలిగిందేమో నేను చెప్పలేను. ఎగ్రికల్చర్‌నుకూడ ఎందుకు విడదీయలేదో నాకు అర్థకావటంలేదు. ఎగ్రికల్చర్‌లోకూడ పెద్దపెద్ద భారీ వ్యవసాయక్షేత్ర నిర్మాణ కార్యక్రమాలు ఉంటాయి. అందువల్ల అదికూడ మేజర్ అండ్ మైనర్ అని చేసివుంటేబాగుండేదేమో నాకు తెలియదుగాని, మొత్తంమీద ఎగ్రికల్చర్‌ను విడిచిపెట్టటంజరిగింది. మిగతావిమాత్రం విడదీసి వ్యవహారం చేస్తున్నారు. అనేక రకాలైన పెద్దపెద్ద కార్యభారాలన్నీ ముఖ్యమంత్రిగారి ఆధీనంలో ఉన్నందువల్ల, ప్రతిరోజు ప్రశ్నోత్తరాల సమయంలో అనేక ప్రశ్నలకు ముఖ్యమంత్రిగారు సమాధానంచెప్పవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అనేక పోర్టిఫోలియోలు వారిదగ్గర ఉన్నందువల్ల—వారు చదవకుండా వచ్చారంటే-అది సభ్యతకాదు, ఆ మాట చెప్పటం కష్టంగా, మర్యాదకు భంగంగా ఉంటుంది. మొత్తంమీద వారు ఇచ్చినటువంటి ఆ సమాధానాలనుబట్టి చూస్తే వారు ఇన్‌ఫర్మేషన్ ప్రస్తుతం నా దగ్గరలేదు, మళ్ళీ అడగండి—అని చెప్పే పరిస్థితి వస్తున్నది. ఇది సరైన పద్ధతికాదు. ముఖ్యమంత్రిగారేకాదు; మంత్రివర్గంలోని ప్రతి సభ్యులుకూడా ప్రశ్నకు సంబంధించిన వివరాలలోకి వెడితే మా దగ్గర ఇన్‌ఫర్మేషన్‌లేదు, తర్వాత అడగండి అనే పద్ధతి ఒక ఆచారమైపోతున్నది. దానివల్ల సభ్యులకు తాము అడిగిన ప్రశ్నలకు పూర్తి సమాచారం సంపాదించుకొనే అవకాశంలేనటువంటి పరిస్థితి మనకుకనబడుతున్నది. అధ్యక్షా, ఈ విషయం తమరు ముఖ్యంగా ఆలోచనచేసి, ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి వివరాలతో ఆ సమాధానం ఫైల్‌సిద్ధంగా ఉండటం న్యాయం. వివరాలు నా దగ్గరలేవు అని-మంత్రిగారు వివరాలు లేని సమాధానం ఇస్తే అది సభయొక్క గౌరవానికి ప్రతిష్ఠకే భంగము చేయటం

అవుతుంది. కించపర్చటం అవుతుందితప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. మంత్రులు ఆ ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలి. వారికి ఎక్కువ కార్యభారం ఉన్నందువల్ల పూర్తిగా వివరాలు తెలుసుకోనేదానికి తగిన వ్యవధి లేక బాధపడుతున్నారో, లేక ఇపుడు ఉన్నటువంటి ప్రజాస్వామ్య నూతన వ్యవస్థలో వచ్చినవారితో రాత్రింబగళ్లు సంప్రతింపులతో నేసరిపోయి, ఫైల్సుకూడ లేక బాధపడుతున్నారో-అది వారే చెప్పవలసిన విషయంగాని నేను చెప్పగలిగింది ఏమీ లేదు. కాని యీ ఆచారంమాత్రం మార్చాలి. పూర్వానికి ఇప్పటికి—చూస్తే-దీనిలో మనం కొంత దిగజారుడు పద్ధతిలో ఉన్నామనిచెప్పటానికి ఎలాంటి అభ్యంతరం ఉండదు. ఇదివరకు ప్రశ్నలకు సమాధానంచెప్పే విధానానికి, నేడు ప్రశ్నలకు సమాధానం చెబుతున్న విధానానికి చాలా తేడాలు ఉన్నవి. అవసరమైతే వీలుంటే ఒకమాటచెప్పటం-లేకపోతే వివరాలు మాదగ్గర రెడీగాలేవు మళ్లీఅడగండి అని చెప్పే యీ పద్ధతికి స్వస్థిచెప్పవలసి ఉన్నది. దానికి తగిన సవరణ చేసుకోవలసిఉన్నది.

లాండ్ రెవిన్యూ గురించి ప్రజాభిప్రాయం ఎలా ఉన్నా, దేశంయొక్క అభిప్రాయం ఎలా ఉన్నా, దేశంలో వాతావరణం ఎట్లా మారుతున్నా,—అనేక చోట్ల ఉన్నటువంటి శిస్తు రద్దు చేస్తుంటే, ఇక్కడ రద్దు అయిన శిస్తును రుద్దుతున్నామనే పద్ధతి ఎందుకు వస్తున్నదో నాకు తెలియటంలేదు. వారు వినినా, వినకపోయినా, నేను తుదివరకు వారికి విజ్ఞప్తి చేస్తూనేఉంటాను. అది నా కనీస కర్తవ్యము. సుప్రీమ్‌కోర్టువల్ల మీకు ఏర్పడిన ఇబ్బంది ప్రతిపక్షమేకాదు. దేశం కూడ గుర్తించింది అయితే ఆ పాపానికి ఎవరు బాధ్యులు అంటే-పరిపాలిస్తున్న పార్టీ దే ఆ బాధ్యత గాని ప్రజల బాధ్యత కాదని మాత్రం గుర్తించవలసిన అవసరం ఉన్నది అనేక విధాలుగా ప్రతిపక్షాలు మీకు చెప్పాయి,-యీ శాసనం చెల్లదు, తొందరపడకండి; ఇది న్యాయ శాస్త్రధర్మాలకు, రాజ్యాంగచట్ట సూత్రాలకు ఇది విరుద్ధమైన చర్య, మీరు తొందరపడవద్దు—అని సెలక్ట్ కమిటీ స్టేజిలో, అసెంబ్లీలో ముందు, తర్వాతకూడ-ఆఖరుకు దేశంలో ప్రజలు సత్యాగ్రహం చేసినా లెక్కలేకుండా, తమకు ఉన్న సంఖ్యాబలాన్ని ఆధారంగా పెట్టుకొని, శాసనసభలో మేము అందరం చేతులెత్తి ఏది పాస్ చేస్తే అది ఎందుకు అమలులోకి రాదు అనే ఒకవిధమైన-అహంకారం అంటే తప్పుతేదనుకొంటాను-ఆ అహంకార భావంతో వ్యవహారం చేసి—యీనాడు న్యాయస్థానాలుకూడ మీరు చేసినది తప్పు అని చెప్పినందువల్ల-వచ్చిన నష్టం అందరూ పంచుకోమని అంటున్నారు. న్యాయంగా ఆలోచన చేస్తే యీ అక్రమ చర్యకు కారకులు అయినవారు దాని నష్టాన్ని భర్తీ చేసుకోవలసిన బాధ్యత వారిపై ఉన్నది కాని ప్రజలందరి బాధ్యతకాదని మాత్రం నేను ఖచ్చితంగా చెప్పవలసి ఉన్నది అయినప్పటికీ-యీ రోజున అప్పులు చేసిన వారు వెళ్ళిపోతారు కాని బ్రతికిఉన్న ప్రజలు మాత్రం అప్పులు తీర్చుకోకతప్పదు. ఈ అప్పుల వ్యవహారంలో-ఎవరు అధికారంలో ఉన్నా, వారి దృక్పథంబట్టి, తత్వాన్ని బట్టి, వారుచేసిన శాసనాలు వాటి మంచిచెడులనుబట్టి-వాటి ఫలితాలు ప్రజలు తప్పనిసరిగా అనుభవించవలసి ఉంటుంది. మీరు చెల్లించవలసిన డబ్బు గురించి భేదాభిప్రాయం ఉంది. సుప్రీమ్‌కోర్టు వారి తీర్పు ప్రకారం అక్రమంగా

వసూలుచేసిన డబ్బు-సెస్సులు మినహాయించుకొంటే-25 కోట్ల వరకు ఉంటుందని మన రెవిన్యూ మంత్రి గారు శాసన సభలో సమాధానం చెప్పారు. ఈ నాలు గేళ్ళలో పాత అనే పేరుతో, కొత్త అనే పేరుతో ఎంతైతే వసూలు చేశారో అదంతా అక్రమ వసూళ్ళ అని గమనించవలసి యున్నది. ఆ దృష్టిలో చూచు కొంటే కనీసం 85 కోట్ల వరకు ప్రభుత్వం ప్రజలకు చెల్లించవలసి ఉంటుంది, ఈనాడు దివాళా తీసిన గవర్నమెంట్ తిరిగి వాపసు ఇచ్చే స్థితిలో లేదు కాబట్టి. న్యాయశాస్త్రరీత్యా, చట్టరీత్యా-అడ్వొకేట్ జనరల్, హైకోర్టులోని ఎక్స్‌పర్ట్స్ సలహాలు తీసుకొని ఏదైనా ఒక ఆలోచనచేసి, తగు సవరణలు ప్రతిపాదించండి. బలపర్చటానికి మేము సిద్ధంగాఉన్నాము అని అనేకసార్లు నేను మనవిచేసి ఉన్నాను. కానివారు-మాకు కావలసినది పౌండ్ ఆఫ్ ప్లెష్-మేము షైలాక్ లాలుకు మనుష్యు లముతప్ప, మాకు దేశంతో నిమిత్తం లేదు-అనే యీ తత్వం ఇది సరైన వాదన కాదు. ఇది లేనిపోని సమస్యలకు దారితీస్తుంది ఈనాడు మన జాతీయ అంతర్జా తీయ పరిస్థితులు క్లిష్టంగా ఉండి అనేక ప్రమాదికరమైన పరిస్థితులు ఎదుర్కోవల సిన సూచనలు ఉండగా, యీ విధంగా ప్రజాభిప్రాయాన్ని, న్యాయశాస్త్రం ఉన్నతమైన న్యాయస్థానం ఇచ్చినటువంటి న్యాయాన్ని వమ్ము చేయటానికి ప్రయత్నం చేయటం-ఇది ఆత్మవంచన అవుతుంది. "మేము అంతా రైతు బిడ్డ లము, మేము మాత్రం రైతులక్షేమం కోరేవారము కాదా, మాకు రైతులమీద అభిమానం లేదా" అనే మాటలు చెబుతూనే రైతులమీద కక్షసాధించే యీ ధోరణిమాత్రం తీవ్రపరిణామాలకు దారి తీస్తుందని నేను చాలా వినయపూర్వ కంగా మనవి చేస్తున్నాను. మాకు భూములు ఉన్నవి, మేము కడతామనే వాదన చేస్తున్నారు. ఒక్క భూములమీదనే బ్రతికేవారి సంగతి మాట్లాడితే నాకు అర్థం అవుతుంది. ఒకప్రక్క లైసెన్సులు పర్మిట్స్‌లో భాగాలు పెట్టుకొనో, లేకపోతే రాయిల్టీలు తెచ్చుకొనో, ఒక పర్మిట్ స్నేహితుడి ద్వారా తెప్పించుకొని నెలకు పదివేల రులు సంపాదించుకొనే అవకాశం కల్పించుకొనేవారు కూడ-మాకు భూములు, పుట్రలు లేవా, మేము రైతు బిడ్డలము కామా అన్న మాటలు మాత్రం-ఇవి ఆత్మవంచనకరమైన మాటలు నిజంగా భూమి సాగుచేసుకొని, భూమిమీద వచ్చిన పంటమీద ఆధారపడి జీవిస్తున్నటువంటి రైతులు ఎవరైనా మాట్లాడుతున్నారంటే, దానిని పరిశీలించటానికి ఏమీ అభ్యంతరం లేదుగానీ, ఒక మాటకు, ఒక సిఫార్సుకు, ఒక ఆర్డర్‌కు, ఐదువేలు పదివేలు సంపాదించగలిగిన పరిస్థితులు ఉండి-మేము రైతు బిడ్డలముకామా, అని చెప్పుకొనే వాదన మాత్రం ప్రజలను మోసగించటానికి చేస్తున్న వాదన అవుతుంది అధ్యక్షా, మొన్న స్పీకర్ గారు బాధపడ్డారు. మాకు తెలుసు, స్పీకర్ గారు ఆవిధంగా బాధపడాలనే ఉద్దేశ్యంకాదు. లీవ్ మోషన్ ప్రతిఘటించే పరిస్థితి ఏనాడూ రాలేదు, రాకూడ దనే మా సంకల్పకకూడ. కాని, తప్పనిసరిగా ఇటువంటి ఒక ఎక్స్‌ట్రార్డినరీ పరిస్థి తిలో-సుప్రీంకోర్టు ఇచ్చిన న్యాయాన్ని వమ్ముచేసి, దానిని కించపరచి. ఆ న్యాయం ప్రజలకు దక్కకుండా చేయాలనే దురుద్దేశంతో, ఒక పట్టుదలతో ప్రభుత్వం ఒక బిల్లు తీసుకువచ్చినపుడు దానిమీద ప్రతిపక్షంలో ఉన్న తీవ్రమైన అసంతృప్తిని ప్రకటించటానికి మరొక మార్గం కనబడక, మేము వికల్ప మనస్సులతో ఆ చర్యకు

దిగవలసివచ్చినది. అంతేతప్ప ఒక కన్వెన్షను భంగపుచ్చాలనే ఉద్దేశ్యం ప్రతిపక్షానికి ఏమాత్రం లేదని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను అందువల్ల దానిని గుర్తించి ఆలోచన చేయండి ఏదో అలజడి ఉండాలని మా ఉద్దేశ్యంకాదు ఈ అలజడులను - ప్రభుత్వం తమ చర్యలవల్ల తెచ్చిపెట్టుకొనే యీ పరిస్థితి మాత్రం రాకుండా ఉండాలని నేను మనవి చేస్తున్నాను. Backward classes విషయం గురించి Supreme Court కు appeal వేయడానికి తీర్మానించాము అని మన సభలో సభా నాయకులు ప్రకటించి ఉన్నారు అయితే ఆ appeal file అయిందా, లేదా? దాని పరిస్థితి ఏమి అయింది? Special leave గురించి file చేసినటువంటి విషయం. Backward class వారికి సహాయం చేయాలని మా ఉద్దేశ్యం కాని కోర్టువారు దానిని అంగీకరించకపోతే మేము ఏమి చేయము అంటారు కోర్టువారు అంగీకరించే కట్టుబాటుతో చట్టబద్ధంగా ప్రభుత్వం చర్య తీసుకొన్నప్పుడు కోర్టువారు అంగీకరించలేదు మేము ఏమిచేస్తాము అని అంటే కొంత సబబుగా ఉండేది. రాజ్యాంగ చట్టంలో 15 (4), 16 (3) ఈ సూత్రాలు చెప్పినట్లు Socially and educationally backward classes అనే పదాలకు సరిపోయినట్లుగా ఒక పరిశీలన చేసి ఒక కమిటీ కూడ వేస్తాము అన్నారు. ఆ కమిటీ వేసిన సంగతి కూడ కనబడదు. మూడు ఏండ్లు అయింది. మన ముఖ్యమంత్రి గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు రద్దు చేయబడిన జాబితాలు యివి. వీరు ముఖ్యమంత్రి అయిన తరువాత పునరుద్ధరిస్తాము అన్నారు. పునరుద్ధరించారు. పునరుద్ధరించి కొన్ని స్థానాలు విద్యార్థులకు యిప్పించారు. ఇప్పించిన క్షణం వారు ఆ స్థానాలలో ప్రవేశించకముందే మరల High Court లో దావాలు రావడం, ఆ విధానం, ఆ G. O సక్రమంగా లేదని HighCourt రద్దుచేయడం, తద్వారా యింతవరకు ఈ విద్యార్థులందరు త్రిశంకు స్వర్గంలో పడి ఈనాటికి దిక్కు మొక్కు లేకుండా జరుగుతున్నది ఈ విషయంలో నా భావాలు యిది వరకు అనేకమార్లు తెలియజేసి ఉన్నాను. జాత్యహంకారానికి సంబంధించిన పరిస్థితి గాని దృక్పథం గాని backward class సమస్యలో లేదు అన్న విషయం సభ్యులందరు గమనిస్తారని నేను విశ్వసిస్తున్నాను. నా కులమే గొప్పది. నేనే పరిపాలన చేయాలి. మిగతా వారందరు అల్పులు, సల్పులు, వీరికి బుద్ధిలేదు. జ్ఞానంలేదు అనే తత్వంతో ఏ వ్యక్తి మాట్లాడుతారో అది జాత్యహంకారం అనిపిస్తుంది 134 జాతులు మాకు చదువుకోడానికి అవకాశం యివ్వండి చదువుకొన్నవాడు బ్రతకడానికి దారి యివ్వండి, అంటే— యిది కులతత్వంఅని నిరూపణ చేసి కులాల ప్రాతిపదిక మీద మంత్రివర్గం స్థానాలు మరొక ప్రక్క సర్దుబాటుచేస్తూ యిది మాత్రం కులతత్వం అని చెప్పడం, అది పంచ మహాపాపం క్రింద లెక్క వేయవలసిన అవసరం ఉంటుంది. ఈనాడు సమాజంలో 1951 census ప్రకారం హరిజనులు .. ..

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — వారు కోర్టువారిని అంటున్నారా, ప్రభుత్వాన్ని అంటున్నారా? మేము ఏమన్నా కులతత్వం అని అన్నామా?

శ్రీ జి. లచ్చన్న:— కులతత్వం అనేవారు మంత్రివర్గంలో లేరని అంటే అది వారు కొంచెం నిజం దాచినట్లు అవుతుంది. ఆ వివరాలలోకి ఎందుకు వెళ్ళడం?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— Backward classes అని వారు Social గా economic గా గాని backwardness ఉన్నదని, అది మనం గుర్తించాలని, కొంత సహాయం చేయాలని అనుకొన్నప్పుడు, ప్రభుత్వం తీర్మానం చేసినప్పుడు ప్రభుత్వం కులతత్వం ఎట్లా అవుతుంది?

శ్రీ జి. లచ్చన్న:— పెట్టిన అన్నం వరి అన్నంగా ఉండాలి అన్నం అయితేనేమిరా, సున్నం అయితేనేమిరా అని సున్నం పెట్టి అన్నం క్రింద లెక్క వేయమంటే కష్టం వస్తుంది. అన్నం అయితేనేమి సున్నం అయితేనేమి అనే సామెత మీద రాకుండా ప్రభుత్వం జారీచేసిన G O నిజంగా రాజ్యాంగ చట్ట సూత్రాలకు అన్వయించేటట్లుగా, జాగ్రత్తగా చేసి ఉన్నట్లయితే High court వారు దానికి అభ్యంతరం తెలిపిఉండేవారు కారని నా విశ్వాసం. చేస్తున్న చర్యల యొక్క పర్యవసానం బట్టి. వాటియొక్క ఆచరణను బట్టి దానియొక్క నిజానిజాలు మనం గమనించుకోవలసి వస్తుంది. అందువల్ల ఆ విషయం గురించి నేను ఆ మాట మనవి చేశాను. మంత్రివర్గంలో కూడ యిది కులతత్వం అని ఉపన్యాసాలు చెప్పినవారు కూడ లేకపోలేదు. ప్రస్తుతం ఉన్న ఈ మంత్రివర్గం మాటే మనవి చేస్తున్నాను. ఆ వివరాలలోకి వెళ్లడం నాకు యిష్టంలేదు. అసలు కులతత్వం ఏమిటి? కుల అహంకారం అంటే ఏది అని నా ఆలోచన. నేను ఈ సభద్వారా మనవిచేస్తున్నాను. గాని ఎవరినో ఒకరిని దృష్టిలో పెట్టుకొని వారిని విమర్శించాలని, దూషించాలని కాదు. Industrial Policy విషయంలో ఏ యితర రాష్ట్రంతో పోల్చిచూచినప్పటికి మనం పరిశ్రమల అభివృద్ధి విషయంలో ఎంతో వెనుకబడి ఉన్నాము అనేది అందరు ఒప్పుకొన్నదే. మన సభా నాయకులు కూడ అంగీకరిస్తున్నదే. నేను చెప్పవలసిన పనిలేదు. ఎందుకు ఈ పరిస్థితి ఉన్నది. దానికి ఒక్కటే కారణము. ఈనాడు ఎవరైన ఒక పరిశ్రమ పెట్టుకుందాము అని క్రొత్తగా అభిలాష కలిగిన వ్యక్తిగాని, పరిశ్రమ రంగంలో ఉన్న వ్యక్తిగాని Industrial department లోనో, Industrial Financial Corporation లోనో దరఖాస్తు పెడితే ఏ జన్మలో ఏ పాపం చేసినందువల్లనో ఈ దరఖాస్తు పెట్టవలసివచ్చినదని బాధపడే పరిస్థితి ఈనాడు లేదు అని చెప్పుకుంటే సత్యాన్ని మరుగుపరచుకొన్నవాళ్ళము అవుతామని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎవరైన పెట్టుబడి పెట్టగలిగిన వ్యక్తి నా దగ్గర యింత పెట్టుబడి ఉన్నది. రూ. 40 వేలు, 50 వేలు, లక్ష, రెండు లక్షలు విలువగల పరిశ్రమను ప్రారంభించాలి అనేమాట చెపితే ఏ పరిశ్రమ ఎక్కడ పెడితే ఈయనకు లాభం వస్తుంది అనేది డిపార్టుమెంటు ఆలోచించి వారికి తగిన సహాయం చేసి పర్మిట్లు లైసెన్సులు వగైరాలు ఎవరి దగ్గర తీసుకోవాలో అదంతా సహాయం చేయడానికే Industries department గాని దరఖాస్తు పెడితే యిది మాది కాదు అక్కడకు పో, యిప్పుడు కాదు,

మళ్ళీ రా, యింటికి రా, పెరటిలోకి రా, తోటలో కలుసుకో అనే పద్ధతులు ఉన్నాయి. అది ఈ డిపార్టుమెంటును పెంచేదానికి పనికి వస్తోందా, పరిశ్రమలను మన చేతులారా కించపరచుకోడానికి పనికి వస్తోందా అని ప్రధానంగా ఆలోచించాలి. ఇది చాల ప్రధానమైన విషయం. ఈనాడు కుటీర పరిశ్రమలు గాని మధ్యతరగతి పరిశ్రమలుగాని వీటిని ఒక equity principle మీద ప్రతి జిల్లాలో కొన్ని పరిశ్రమలు ఆచరణలోకి రానిదే మనం ఈ నిరుద్యోగ సమస్యను పరిదిద్దలేము. Planing Commission వారు కేంద్రప్రభుత్వమువారు 5 వ పంచవర్షప్రణాళిక పూర్తి కానిదే employment facilities develop చేయలేము అని చెప్పుకోవలసిన గతి ఈనాడు మనం చూస్తూనే ఉన్నాము. మనకు ఈనాడు employment ఏ విధంగా అభివృద్ధి జరగాలి అంటే— గ్రామ స్థాయిలలోగాని, చిన్న చిన్న బస్తీలలోగాని కుటీర, మధ్యతరగతి పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేకమైన policy తో, ఎవరైన దరఖాస్తు పెడితే ఆ దరఖాస్తుదారుకు కావలసిన పనులన్నీ డిపార్టుమెంటే చేసిపెడతాము అని పట్టుదల కలిగిన పద్ధతిలో ఈ ప్రభుత్వం వ్యవహారం చేస్తేనే జరుగుతుంది అని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ భాస్కరరావు:— అధ్యక్షా! పరిపాలనా సంబంధమైన 8 వ నంబరు Demand ను నేను బలపరుస్తున్నాను. రాష్ట్రంలో ఒక అంటువ్యాధి లాగా వ్యాపించిన ఒకేఒక సంఘటన యివ్వాళ ప్రభుత్వాన్ని రాష్ట్రప్రజలను పీడిస్తున్నదని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు. అదేమంటే— రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వశాఖలు అన్నింటిలోను విచ్చలవిడి లంచగొండితనం గుమాస్తా దగ్గర నుంచి, ప్యూన్ దగ్గర నుంచి ఏ file చూడవలసివచ్చినా ఎంతో ఆలస్యం జరగడం ఆ చూసేటప్పుడు కూడ పరిహారం తీసుకోవడం. ఇది సామాన్య ప్రజల దగ్గర నుంచి పైవాళ్ళదాకా వ్యాపించి ఉన్న దురవస్థ అని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు. రాష్ట్రం యొక్క పరిపాలన నిర్భయంగా నిష్పక్షపాతంగా జరగాలి అన్నప్పుడు పెద్దఎత్తున వ్యాపించిన ఈ అవినీతిని ఎంత త్వరగా నిర్మూలించగలిగితే అంత త్వరగా మన పరిపాలన వ్యవస్థ చక్కని మార్గాన్ని పట్టడానికి తగిన సావకాశం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వము ఎడల దృఢమైన నమ్మకము ఉంటేనే తప్ప ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎక్కువ కాలం మనగలగడానికి తగిన సావకాశం ఉండదు. రాష్ట్ర ఆఫీసులలో, జిల్లా ఆఫీసులలో, తాలూకా ఆఫీసులలో చిట్టచివరకు సమితి ఆఫీసులలో కూడ అది స్వైర్యవిహారం చేస్తున్నది ఈ సందర్భంగా ప్రజలలో ఒక రకమైన నిరాశ నిస్పృహ కలుగుతున్నది ఇలా జరుగుతున్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం యెడల మాత్రమే కాకుండా అసలు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్లనే ఒక రకమైన నిరాశ కలుగుతుంది. చిట్టచివరికి నిరుత్సాహం ప్రబలితే నియంతృత్వానికి దారితీస్తుంది. అందువల్ల ఈ వ్యవస్థను సుదృఢంగా నైతికవిలువలు కలిగిన స్థితిలో మనం దీనిని అభివృద్ధి చేయడం చాల అవసరమైన విషయం. మనం స్వరాజ్యం కావాలి అన్నాము. స్వరాజ్యం తరువాత మన ఏకైక లక్ష్యం

సురాజ్యం. ఆ సురాజ్యం యింతవరకు అందుబాటులోకి రాకపోవడానికి మనం ఒకరకంగా అవహేళనకు పాత్రం అవుతూ ఉండడానికి కారణము యిదే అవుతున్నది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అభివృద్ధి జరుగుతున్న దేశంలో ప్రజలు కూడ తమ శక్తికొద్దీ ప్రభుత్వానికి బలం యిస్తున్నారు ఆర్థికరీత్యా బలపరుస్తున్నారు. ఆ రకంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రజలు ముందుకు వస్తున్నప్పటికీ, పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సఫలీకృతం అయిన వ్యవస్థలోకి దిగి ప్రజలకు ఎక్కువ సంతృప్తి కలిగించవలసిన పరిస్థితిలో మన దేశంలో ఆ స్థానంలో కొంత అసంతృప్తి create చేయడానికి ప్రధానమైన కారణం అవినీతి కారణం తప్ప మరొకటికాదు అని మనం స్పష్టంగా తెలుసుకోవలసియున్నది అయితే దీనికి రాష్ట్రస్థాయిలో విజిలెన్స్ కమిటీఏర్పాటు చేయబడింది అనిచెప్పడం చాలసంతోషకరమైన విషయం. ప్రతి శాఖకూ ఒక విజిలెంట్ ఆఫీసరు ఉన్నాడనిచెప్పడం చాలా సంతోషకరమైన విషయం. రాష్ట్రస్థాయిలో ఏ సచివాలయంలోనో గాకుండా జిల్లా స్థాయిలో కూడా ఇటువంటి విజిలెంట్ కమిటీస్ ఏ రిటైర్డు న్యాయ మూర్తులతోనో ఏర్పాటు చేయడం చాలా అవసరం నిష్పక్షపాతం, ఆలస్యం లేకుండా అమాయకులైన వారికి తద్వారా న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా పెద్ద ఎత్తున అవినీతి నిర్మూలనకు కృషి చేస్తే తప్ప మన పాలన బాగుపడడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను ఉద్యోగులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు అవసరమైతే కలుగజేయండి. అంతేగానీ. సౌకర్యాలన్నీ పొందుతూ కూడా అవినీతికరంగా సంపాదనకు పూనుకోనడం. ప్రవర్తించడం మంచిది కాదు. అలాంటి వారిపై కఠినమైన శిక్షలు విధించాలి. అప్పుడే సుపరిపాలన ఏర్పడుతుంది, ప్రజలకు న్యాయం చేకూరుతుందని మనవి చేస్తున్నాను. అప్పుడే మన ప్రభుత్వానికి తగు ప్రతిష్ఠ కలుగుతుందని, అందుకు తగు చర్యలు వెనువెంటనే తీసుకోవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను. జైహింద్.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఎన్నికలు అయిన తరువాత యేర్పడే ప్రతిక్రొత్త మంత్రివర్గమూ 'clean and efficient administration' ఉండాలని చెప్పడం పరిపాటి అయింది. అప్పుడు గౌరవనీయులైన సంజీవరెడ్డి గారు అదేమాట చెప్పారు, ఇప్పుడూ బ్రహ్మానందరెడ్డిగారూ యిదేమాట చెబుతున్నారు అయితే వారు చేస్తున్న పరిపాలన ప్రకారం ఎంతవరకు clean and efficient administration వస్తున్నదనేది మాత్రం ఆలోచించడం లేదు

అధ్యక్షా, యింతకు ముందు ఆ వైపు నుండి ఒక గౌరవ సభ్యుడు చెప్పిన మాట అక్షరాలా నిజం. అదే మావైపు నుండి చెబితే విమర్శ అవుతుంది ఇప్పుడు దానికి మంత్రిగారేమి సమాధానం చెబుతారో చూడాలి మనముందు Pay Committee report పెట్టారు ఈ Pay Comittee తన time waste చేసింది, public money waste చేసింది, అంతకంటే అందులో ఏమీ లేదు,

S S.L.C. పాసై, ట్రెయినింగై వచ్చిన ఉపాధ్యాయుడికి 80 రూపాయలు యిస్తున్నాం కాబట్టి L D C కి కూడా 80 రూపాయలు యివ్వవచ్చునని వాదిస్తూ ఉంటే నేను ఆశ్చర్యపోయాను. ప్రస్తుత పరిస్థితులు గాని, living index గాని యివేమీ వారు పట్టించుకోలేదు. ఇటువంటి పద్ధతిలో నడుస్తూ ఉంటే వీరు యింకేమి clean and efficient administration మన కివవే గలుగుతారు ? కరప్షన్ ఉన్నది. దానిని అరికట్టడానికి ప్రభుత్వము యేమి చర్య తీసుకొంటున్నది ? ఎలాగూ జీతం తక్కువగా ఉంది కాబట్టి యిది తీసుకుంటాను, అనుకునేమనస్తత్వాన్ని ఎలాసరిదిద్దాలి. వారి జీతాలు పెంచడం దానికి మార్గం కాదా ? ప్రభుత్వం అసలు దీనిపై ఏమి చర్యలు తీసుకుంటున్నది ? అసలు వరుసగా చూస్తే మనకు తెలిసే దేమంటే-ఈ ప్రభుత్వానికి పకడ్ బందీ అడ్మినిస్ట్రేషన్ లేదు. అవును, కాదు, కాదు, అవును అనే పద్ధతి తప్ప యింకేమీ లేదు. ఉదాహరణకు Housing Board ఇళ్లు యిచ్చే విధానం గమనించండి. ఒక ప్రయారిటీ లిస్టు, ఒరిజనల్ లిస్టు అనీ తయారు చేసి దానిప్రకారం యిస్తామన్నారు. మంచిదే. తరువాత ఆపాలసీ తలక్రిందులయి పోయింది. ఒరిజినల్ లిస్టూ లేదు, ప్రయారిటీ లిస్టూ లేదు. 1958 నుండి ఎవరైతే వచ్చారో వారికిస్తామన్నారు. అదీ పోయింది. జాయింట్ సెక్రటరీ లిస్టు ఒకటి, మినిస్టరు గారి లిస్టు ఒకటి తయారయ్యాయి. అంటే మంత్రిగారికి తెలియకుండా జాయింట్ సెక్రటరీ allot చేస్తాడు; జాయింట్ సెక్రటరీకి తెలియకుండా మంత్రిగారు allot చేస్తారు. అందువల్ల ఫేవరిటిజం పెరిగి, న్యాయం లేకుండా పోయింది. అలాగే మన ప్రభుత్వ విద్యా విధానం ఉంది. ఇదొక హాస్యాస్పదమైనదిగా తయారైంది. S. S. L C. పాస్ అయిన తరువాత P. U C. అన్నారు; మల్టిపర్పస్ అన్నారు. సెవంత్ ఫారమ్ అన్నారు. పాత పద్ధతే మంచిది తిరిగి వెనక్కి వెడదాం అంటున్నారు యిప్పుడు. ఈ విధంగా చేస్తూపోతే యింక specialised educators కి ఆస్కార మెక్కడ వుంటుందో ఆలోచించండి. ఒక పాలసీ చేస్తారు, రెండు మూడు సంవత్సరాలు కాగానే దానిని తిరగతోడతారు. ఇంక దేశం ఏ విధంగా అభివృద్ధిచెందుతుంది ? ఈ yes, no అనే పద్ధతి ముందు పోవాలని మనవి చేస్తున్నాను.

ఓల్డు ఏజ్ పెన్షన్స్ విషయం వుంది. నాలుగు మాసాలు అయినప్పటికీ వారికి ఓల్డు ఏజ్ పెన్షను దొరకడంలేదు. ఈనెల నాలుగవ తేదీన యీ ఓల్డు ఏజ్ పెన్షను ఎంతమంది సక్రమంగా తీసుకుంటున్నారు, ఎంతమంది బోగస్‌గా తీసుకుంటున్నారు అనేది తెలుసుకోడానికి కలెక్టరులకు ఆదేశాలు యిచ్చారుట. ఆయన తాలూకాల నుంచి సమాచారం తెప్పించుకోవాలి కదా. ఇంకా 4-5 నెలలు పట్టుతుందేమో తెలియదు. క్రిందటిసారి శాసనసభలోనే ఓల్డు ఏజ్ పెన్షన్స్ గురించి తీవ్రమైన చర్చలు జరిగాయి. చర్చ జరిగినప్పుడు డబ్బు కేటాయించాము, 80 లక్షలు ప్రొవైడ్ చేశాము, వెంటనే వారికిడబ్బు పెళ్లేట్లు చేస్తాము అన్నారు. మొన్న నాలుగవ తేదీన బోగస్ కేసులు ఏమిటి, జన్యుయిన్ కేసులు ఏమిటి అనే సమాచారం తేవడానికి ఉత్తరువులు జారీచేస్తే ఏమి

అనుకోవాలి? జాప్యం ఎక్కడ వుంది? ఒక్కొక్కటి చూస్తే ప్రభుత్వ విధానాలు మంత్రుల పరిపాలనా వ్యవహారం - ఇదంతా ప్రజలలో అవహేళనగా వుంది. అసలు యివ్వడం లేదు అంటే సంతోషంగా వుండేది ప్రభుత్వ విధానం ఇంతేనా అని ప్రతి ఒక్కరు హాస్యాస్పదంగా మాట్లాడే పరిస్థితికి ప్రభుత్వ విధానాలు దారి తీస్తున్నాయి. మూడు ప్రణాళికలు జరిగిన తరువాత, 20 సంవత్సరాల పరిపాలన జరిగిన తరువాత యీనాడు మన దగ్గర ఉద్యోగాలు లేవు. చదువుకున్న వారికి ఉద్యోగాలిచ్చే స్థితిలో లేము మనము పని చేస్తున్న వారికి 10 పర్సంటు కట్, 20 పర్సంటు కట్ అంటున్నారు. ప్రశ్న అడిగితే డబ్బులేదు అంటున్నారు. హాస్పిటలు చాల ముఖ్యమైనది, తెరవమంటే డబ్బు లేదు అంటున్నారు. మైనరు ఇరిగేషను గురించి అడిగితే డబ్బులేదు అంటారు, అభివృద్ధి కార్యక్రమాలకు, విద్యుచ్ఛక్తి కావాలంటే డబ్బు లేదంటున్నారు డబ్బులేదు, డబ్బులేదు అనే దివాళాకోరుతనానికి ప్రభుత్వం వచ్చిందంటే కారణం ఏమిటి? ఇందుకు ప్రభుత్వ అసమర్థత, తప్పుడు విధానాలు కారణం కాదా అని ప్రశ్నిస్తున్నాను. రాంగ్ పాలసీస్ ఆఫ్ ది గవర్నమెంటు — కారణం. దేశమంతా, రాష్ట్రమంతా పరిపాలనా వ్యవహారం చూడడమే కాకుండా లెజిస్లేచరులోమన హాస్టల్సులో జరుగుతున్న విధానంకూడ చూడాలి. అక్కడ వార్డన్ వున్నాడు- న్యూ ఎం. ఎల్. ఏ. క్వార్టర్సులో ఆయనంటే అక్కడ వున్న ప్యూన్సుకు హడలు. ఆయన ఎం. ఎల్ ఏస్. కు కూడ గౌరవం యివ్వకుండా వ్యవహరించే తీరు- చాల అధ్వాన్నంగా వుంది. ఇది పర్సనల్ గా నాకే జరిగింది. నేను 19వ తేదీన ఆ వార్డెన్ చర్యలనుగురించి ఒక అర్జీ యిచ్చాను- 19-6-67 న అనుకుంటాను నేను ఒక అర్జీ యిస్తే ఇంతవరకు కూడ ఆ వార్డెన్ పైన చర్య తీసుకోలేదు. పైగా ఆయనకు ఎక్స్టెన్షన్ యివ్వాలని కూడ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు వింటున్నాము ఈ లెజిస్లేచరు ఆవరణలోనే జరిగే అక్రమాల గురించి ప్రభుత్వం సరైన చర్య తీసుకోలేనప్పుడు రాష్ట్రాన్ని పరిపాలించే పరిస్థితులు ఏవిధంగా వుంటాయో ప్రతిఒక్కరు కూడ ఆలోచించుకోవలసిన పరిస్థితిని గమనించవచ్చు. ఈ పరిపాలనలో వుండే లంచగొండితనము, తప్పుడు విధానాలు- యీ పరిస్థితి అంతా చూస్తే వీరు అసలు అధికారంలో వుండడానికి అర్హత వుందా? గ్రేట్ బ్రిటన్‌లో ప్రొఫ్యూమో స్కాండల్ వచ్చినప్పుడు ప్రభుత్వం కడగడలాడిపోయి, ప్రభుత్వమే కోల్పోయింది, మాక్మిలన్ ప్రభుత్వం దిగిపోయింది ఈ పరిపాలనా వ్యవహారంలో - లంచగొండితనం, పక్షపాతము, బంధుప్రీతి, మిస్ యూజ్ ఆఫ్ ఫండ్స్- యివన్నీ కూడ బేరీజు వేసి చూచినట్లయితే యీ ప్రభుత్వం అధికారంలో వుండడానికి, పరిపాలించడానికి ప్రజలకు చెప్పేవిధంగా ఎఫిషియంటు అండ్ క్లీన్ అడ్మినిస్ట్రేషను యిచ్చే విధానం యిదేనా అని ప్రజలంతా విస్తుపోతున్నారు దీనిని గురించి దీర్ఘంగా ఆలోచించాలి, లేకపోతె ప్రమాదం.

శ్రీ పి గున్నయ్య — అధ్యక్షా! ఈ డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మన ప్రభుత్వం, ప్రియతమ నాయకులైన బ్రహ్మానందరెడ్డిగారు ప్రజానీకానికి

అనేకమైన సదుపాయాలు చేస్తున్నందుకు ప్రజలు సంతోషిస్తున్నారు. ఈనాడు 70–80 సం ల ముసలివారికి పెన్షను సౌకర్యం యిస్తున్నందుకు వృద్ధులంతా సంతోషిస్తున్నారు. పల్లె గ్రామాలలో 15 రూ లు. పెద్దపెద్ద పట్టణాలలో అయితే 20 రూ లు యిస్తున్నారు పల్లెగ్రామాలలో వున్న ముసలివారి పెన్షను కూడ 20 రూ లు చేసి దరఖాస్తు పెట్టుకున్న వెంటనే, డాక్టరు సర్టిఫికెట్సు పొందిన వెంటనే ప్రతినెలా కూడ ముసలివారికి యీ డబ్బు ముట్టేట్లు తగిన ఏర్పాటు చేయాలని నేను ప్రార్థిస్తున్నాను. ఒక సంవత్సరం క్రితం నాలుగు తాలూకాలకు ఒక్కొక్క మున్సిఫ్ కోర్టు వుండేది. మున్సిఫ్ కోర్టులులేని ప్రతి తాలూకాతో కూడ ఒక మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేశారు అందుకు ఆ తాలూకాలలో వున్న ప్రజానీకం ప్రభుత్వానికి ఎంతో కృతజ్ఞత చెబుతున్నారు అవి ప్రతి నిమిషము, ప్రతిరోజు కార్యక్రమాలు చూడడానికి అందుబాటులో వుంటున్నాయి. ఆ విధమైన ఏర్పాటుచేసినందుకు ప్రజలందరి తరఫున నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలర్పిస్తున్నాను. పూజ్యులు మంత్రిగారు ఒక విషయం ప్రకటన చేసినట్లు ప్రజలు అనుకుంటున్నారు అదేమంటే పూర్వంవలె ఆ నాలుగు తాలూకాలకుకలిపి ఒక కోర్టు వేస్తామని చెబుతున్నారట అది చాలాఅన్యాయం ఎంత ఖర్చు అయినాసరే, ఇది ప్రజాప్రభుత్వం, ప్రజల పాలన కాబట్టి ప్రజలకు. అనుకూలమైన ఏర్పాట్లు చేయాలని మనం ఇక్కడ కూర్చున్నాము కాబట్టి ఇప్పుడు ఏ పద్ధతిలో ప్రతితాలూకాలోను మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులు వున్నాయో అదే పద్ధతిలో ప్రభుత్వానికి ఎంత శ్రమ అయినా నడిపించాలని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. పరిపాలనా విధానంలో ఉద్యోగుల ప్రమోషన్సులో, రాజధానిలో యిళ్ల పంపకంలో ఒక చిన్న విషయం వుంది ఇప్పటికి కనీసం ఒకటి, రెండువేల యిళ్లు ఉద్యోగులకు పంపకం జరిగింది పదవ నంబరు దరఖాస్తువున్న మనిషికి ఇంతవరకు ఇల్లు యివ్వలేదు. 400–500 ఇళ్ళు యిచ్చినప్పుడు కూడ పదవ నంబరు వున్న దరఖాస్తు అట్లాగే వుందంటే – అతను చాల అమాయకుడు, మంత్రుల ఇన్‌ఫ్లుయన్సుగాని, ఎం ఎల్ ఏస్. ఇన్‌ఫ్లుయన్సుగాని అతనికి లేదు. నంబరు మాత్రం 10 వుంది. నాకు స్వయంగా తెలుసు రాజధానిలో ఇటువంటి అన్యాయం జరుగుతోంది కాబట్టి న్యాయం కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను. ప్రమోషన్సులో కూడ 4 రోజులు జైలుకు వెళ్లినవారికి ఉద్యోగం యివ్వలేదు. 40 రోజులు జైలుకు వెళ్లిన వారికి ముందు ప్రమోషను యిచ్చారు. ఇది నిజమైన వ్యవహారం. ఇలాంటి అన్యాయం జి. ఎ. డి. లో న్యాయం కలుగజేసే ఆఫీసులో కలిగినప్పుడు పరిపాలనా విధాన సంఘంగాని, ప్రధాన కార్యదర్శిగాని తగిన యాక్షను తీసుకోవాలని ప్రార్థిన్నాను. గవర్నరుగారి కోసం సంవత్సరానికి 56 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. వారి పుణ్యంవల్ల 6 వేల రూపాయలు తగ్గించుకున్నా, 52 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి వైద్య సౌకర్యం కోసం 25 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. వినోద కార్యక్రమాలకు 18 వేల రూ లు ఖర్చు అవుతోంది. వినోద కార్యక్రమాలు గవర్నరుగారు ఎప్పుడు చూపించారో ఇంతకుముందు ఒకటి రెండు సంవత్సరాలనుంచి శాసనసభ్యులం మేమెవ్వరము గవర్నరు ఇంటి

దగ్గర ఫంక్షను చూడలేదు. మరి 18 వేల రూ. లు ఏ విధంగా ఖర్చు అవుతోంది? శాసన సభ్యుల గౌరవార్థం ఒక డిన్నరుకూడ అక్కడ యివ్వలేదు. గవర్నరుగారి ముఖ్యమంత్రిగారికి చాల అభిమానం ముఖ్యమంత్రిగారైనా ఏ వైజయంతిమాలనో తీసుకువచ్చి, వినోద కార్యక్రమాలు జరిపించి, మంచి మంచి డిన్నరులవంటివి ఒకటి రెండు సార్లయినా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇందులో గవర్నరుగారికి 18 వేల రూ. ల ఖర్చు వుంది ఏ అమెరికానుంచైనా, ఎక్కడినుంచైనా అంబాసడర్స్ వచ్చారా, చెప్పండి. మా హక్కులను మీరు కాపాడాలి అధ్యక్షా, మంత్రులకు లక్షలకొలది రూపాయల ఖర్చు అవుతున్నాయి. వారుకూడ ప్రజలచే ఎలక్టు అయి వచ్చారు. మంత్రి అంటే చాలా మధురమైన తీపి వుంది, ఘనత వుంది. మానుండే మంత్రివర్గ స్థాపన, న్యాయకత్వం—యీ ఘనత వచ్చింది మాకుకూడ కొంత సహాయం చేయాలని ప్రార్థిస్తున్నాను. మైసూరు స్టేటులో దిన భత్యం ఎం ఎల్. ఏ కు 25 రూపాయలు యిస్తున్నారు. తమరిని కలుసుకోవడానివస్తే నాకు పది రూపాయలు ఖర్చు అవుతాయి. ఇక్కడ 16 రూ. లు యిస్తున్నారు. మాకు ఎక్కువ యిస్తే ప్రజలు ఏమీ అనుకోరు. మంత్రి వర్గం గౌవరం, గవర్నరు గౌరవం చూస్తున్నట్లుగానే లక్షా ఏభై వేల మందిని రిప్రజెంటుచేసే శాసన సభ్యుని గౌరవంకూడ ప్రభుత్వం చూడవలసిన బాధ్యత వుంది. మా అందరి రూములలోను టెలిఫోనులు పెట్టించాలని కోరుతున్నాను ఇక్కడ మేము వున్నాళ్లు 20 రు లు భత్యం, నెలకు కనీసం 500 రూ లు అయినా వేతనం యిస్తే బాగుంటుందని కోరుతున్నాను. గవర్నరు వినోద కార్యక్రమాల గురించి 18 వేల రూపాయలు చూపించారు, సినిమాలు చూడడానికి సంవత్సరానికి 500 రూ లు ఇస్తే ఏమి పోతుంది? 20 సం. లు కంటిన్యూయస్‌గా ఎం.ఎల్ ఏ లుగా వచ్చినవారు మళ్లా ఎలక్ట్ కావడం 20 సం లు వరుసగా వచ్చి మావంటి మీవంటి వారికి పెన్షను ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మాకు రాజధానిలో కావలసిన వైద్య సౌకర్యం సరిగా లేదు. గవర్నరుకు 25 వేల రూపాయలు ఖర్చు వుంది.' కనీసం వెయ్యి రూపాయిలైనా మాకు మందుల ఖర్చు క్రింద యేర్పాటుచేస్తే బాగుంటుంది. అదే విధంగా నాకు ప్రతిరోజు కనీసం 50 ఉత్తరాలు వస్తున్నాయి. నా టేబిలు నిండా ఉన్నాయి. మంత్రులకు ముగ్గురు పి. ఏ. లు ఉన్నారు. కార్లు, వానులు చెప్పడానికిలేదు కనీసం మాకు ఒక్క యు. డి సి నైనా యిప్పించండి. సబబైన న్యాయమైన కోరిక. శాసన సభ్యులకు కనీసం జాబులు వ్రాయడానికైనా ఒక clerk ను peon ను ఇవ్వాలి. ఉదయం, మధ్యాహ్నంకూడా శాసనసభ జరుగుతోంది ఇక్కడ ఉన్న staff కు బంట్రోతులకు తిండి లేదు. మాకుకూడా rest లేదు—మీ దయవల్ల, సచివాలయంలో పనిచేసే peons కు సిబ్బందికి కనీసం ఒక నెల జీతం బోనసుగా ఇప్పించి తోడ్పతారని ప్రార్థిస్తూ సెలవు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గున్నయ్యగారు పెన్షన్ సంగతి చెప్పారు అనంతశయనంగారు స్పీకరుగా ఉన్నప్పుడు ఈ విషయం వచ్చింది. మూడు terms వుంటే ఇంత, రెండు terms ఉంటే ఇంతఅని అన్నారు. అవిషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ బి. పాపిరెడ్డి (ఆల్లూరు) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బోర్తిగా బలపరచలేనందుకు చింతపడుతున్నాను. వారు యిచ్చిన note లో G A D అన్నారు, దానిని దయచేసి G. O D. అని చదువుకుంటే బాగుంటుంది. అందులో పనిచేసే I A S, I P S. ఆఫీసర్లు కేవలం దైవాంశ సంభూతులుగా మసలుతుంటారు. కరప్షన్ అనేది పెద్దవారిలోనే జాస్తిగా ఉంది అని అనుమానం. హైదరాబాదులో యిల్లు కట్టుకోవాలని ఏ ఆర్కిటెక్టు వద్దకు పోయినా I A S. ప్లాను కావాలా. I P. S. ప్లాను కావాలా అని అడుగుతాడు. I A S ప్లాను అయితే లక్ష. I P S ప్లాన్ అయితే లక్షా 50 వేలు అవుతుంది. మాకు యిచ్చిన నోట్‌లో Anti-Corruption department, Vigilance Commission వీటి గురించి చెప్పారు. వీరికంతకు ఖర్చుచేసేది 13 లక్షలు అయితే పోయిన సంవత్సరం 11 మంది ఆఫీసర్లను di miss చేయించగలిగారు. మనకు ఉండే కరప్షన్ ఇంతేనా అని అడుగుతున్నాను. ఈ Vigilance Commission కాకపోతే మరొక Vigilance Commission నైనా లెజిస్లేటర్లు, మంత్రులకు సంబంధించి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మనం అందరమూ salaries తీసుకుంటున్నాము. అది ప్రజల డబ్బే కాబట్టి వారికి సంజాయిషీ చెప్పుకోవాలి. ప్రతి సంవత్సరం కాకపోయినా అయిదు సంవత్సరాలకు ఒక్కసారి అయినా స్టేటుమెంటు ఇచ్చి మన గౌరవం నిలువుకుంటే బాగుంటుందని నా ఉద్దేశం. కూటికి లేకపోయినా మనకు తద్దినాలు జాస్తిగా ఉన్నాయి. మనకు వుండే లెజిస్లేటివ్ కవున్సిలుపై దాదాపు 10 లక్షలు ఖర్చు చేస్తున్నాము అని నా నమ్మకం. అది లేనందువల్ల కొంపమునిగేది లేదని నా ఉద్దేశం. గవర్నరు ఎస్టాబ్‌లిష్‌మెంటును దాదాపు 10 లక్షలు ఖర్చు చేస్తున్నాము. దీనికి ప్రభుత్వం constitutional provision ఉన్నందువల్ల జరిపి తీరాలని అంటున్నారు. Constitution లో మనం అనుకున్నవి అన్నీ జరుపుతున్నామా అని ప్రశ్నిస్తున్నాను. ఎన్నోసార్లు రాజ్యాంగం amend చేయలేదా ? అసలు రాజ్యాంగంలో peons ను retrench చేయాలని చెప్పి ఉన్నదా ? అయినా పదే పదే చేస్తున్నాము. ఈ పది లక్షల రూపాయలతో వెయ్యి మందిని సాకవచ్చును కదా ! Information and Public Relations గురించి మొన్న కొంత చర్చ జరిగింది. Sweetness and light will be provided అని చెప్పారు. వి బి. రాజుగారి పుణ్యమా అని sweetness లేకుండా పోయింది; బోర్డువారి పుణ్యమా అని lights లేకుండా పోయాయి. బాపూజీగారి పుణ్యమా అని రెండూ నష్టైచేయించకలిగితే సంతోషం. Agent at Delhi గురించి చెప్పారు. ఆయన—గురుస్వామిగారు—నాకు తెలుసు, పెద్ద మనిషి, ఆయనకు ఉండే పని ఏమిటో ఆయనకే అర్థం కాదు. ఒక travelling agency కి ఆపని అప్పగిస్తే అంతా సక్రమంగా నెరవేరుస్తారు. ఆయన చేసే పని accommodation, travelling convenience చూడడం—ఇటువంటివే, ఢిల్లీలో మనకు జరిగే అన్యాయం తీర్చడానికి మంచి కుస్తీపట్టే వస్తాదును పెడితే మంచిదని నా ఉద్దేశం. విజిలన్సు కమిషన్ చాలా తక్కువ పని చేస్తోందని నా ఉద్దేశం పంచపాండవులు ఎందరు అంటే మంచం కోళ్ల మాదిరి ముగ్గురు అని ఇద్దరిని వ్రాసి ఒకటి తుడిచి వేసాడట, 700 కేసులు refer చేస్తే ఇప్పటికి

తీర్మానం చేసినవి 35 కేసులు, ఎన్ని సంవత్సరాలకు చెందినవో ఈ shalitions కాని అవసరమయితే staff ను పెంచి అయినా సక్రమంగా పని చేసేటట్లు చేస్తే మంచిదని నా నమ్మకం, ఆఖరుకు ఒక సలహా-ప్రతి చిన్న విషయానికి డబ్బులేదు అంటున్నారు కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇవ్వడం లేదు అవసరమైనప్పుడు ఏమైనా చేయవచ్చును మన ప్రభుత్వం ఆలోచించి కోయంబత్తూరు నోట్లనైనా పట్టుకువస్తే మంచిదని నా ఉద్దేశం సెలవు

శ్రీ జి వెంకటరెడ్డి (పరచూరు) —అధ్యక్షా, ఆంధ్రదేశంయొక్క పరిపాలన హైదరాబాదు పట్టణం నుంచి జరగాలనే విషయం మన కందరకు తెలుసు, రాష్ట్ర పరిపాలనా పద్ధతులు బాగా లేవని కొన్ని మార్పులు తీసుకు రావాలని స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి ప్రతి వారు మాట్లాడుతున్నాము. అనేక కమిటీలను వేసారు Bureaucratic set up of administrat on general గా 80 % of the peple లో ఉన్నది. ప్రజలకు కావలసిన సౌకర్యాలు speedy administration, simple administration The Law must be simple, కాని అన్నీ complicated procedures ఎక్కడకు పోయినా ఇవి లేకుండా సక్రమమైన పద్ధతిలో జరగాలని ప్రజలవాంఛ, Administrative Reforms Committ e అన్నారు, రాజుగారి కమిటీ అన్నారు ఏ కమిటీ అయినప్పటికి రికమెండేషన్లపై చర్యతీసుకుని అమలు చేస్తే బాగుంటుంది పంచాయతి, పంచాయతీ సమితుల గురించి ఆంధ్ర దేశములో ప్రతి వారు అడుగుతున్నారు దానిని గురించి అనేకరకాలుగా వింటున్నాము ఏమి చేసినప్పటికి administrative set up ప్రభుత్వం అన్ని అభిప్రాయాలు అవగాహన చేసుకుని వెంటనే చర్య తీసుకుంటే బాగుంటుంది. పేస్కేల్సు రిపోర్టు ఆశాజనకంగా లేదు. నాలుగైదు సంవత్సరాలలో రిటైరయివారికి తప్పితే యిప్పుడు ఉద్యోగంలో ప్రవేశించేవారికి ఉపయోగంగా లేదు. కాస్టాఫ్ లివింగు యిండెక్సు 5 సంవత్సరాలలో చాలా డిఫరెన్సు కనిపిస్తున్నది నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నవి. పేకమిషనుకి పంపించినవాటికి రిపోర్టు వచ్చిన వాటికి చాలా డిఫరెన్సు ఉంది లోక్లాసు యెంప్లాయీసుకి, లోయరు డివిజను గుమాస్తాలకు, స్టెనోగ్రాఫర్సుకి, టైపిస్టులకు చిన్న ప్యూన్సుకు వీరందరికి కనీసం 5 రూపాయలైనా పది రూపాయలైనా పెరిగితే బాగుంటుందనే అభిప్రాయం ఉంది పై వారికి వెయి రూపాయలున్నాయి, పెంచినా పెంచకపోయినా ఫరవాలేదు. లోక్లాసు ఉద్యోగులకు బెనిఫిట్టు చేస్తే బాగుంటుందని నా అభిప్రాము విజిలెన్సు కమిషను ఉన్నది. ఆంధ్రదేశంలో కరప్షను గురించి అందరూ మాట్లాడుతున్నారు. ప్రపంచ చరిత్ర చూస్తే యే దేశంలో కూడా కరప్షన లేకుండా లేదు నేను కరప్షను యెంకరేజి చేయడానికి యీ విధముగా చెప్పడంలేదు. There must be some kind of Psychological revolution and this mental outlook has to be changed. అధ్యక్షా విజిలెన్సు కమీషను వేసినారు As long as this outlook continues, I think even the top-most tyrannical people cannot change or eradicate this corruption ఈ దేశంలో ప్రభుత్వ విధానంలో పాలించేది మన బిడ్డల, కాదే ఐ. యే. యస్ ఆఫీసర్లుఅయి పాలించుతున్నారు. మెంటలు యాటిట్యూడు

యెలా డెవలపు అయితే ఆ విధముగా ఉంటుంది అన్ని సౌకర్యములు కావాలి. చెరిలిను బట్టలు కావాలి చిన్నపిల్లవానికి కూడా ఒక నయాపైస చేతికి యిస్తే కరచుకుంటాడు ఈ పద్ధతిలో డెవలప్ చేస్తున్నాము. మోరల్ ఆవుట్ లుకు ఆ విధముగా ఉంది ప్రయివేటు ప్రాపర్టి ఉన్నంతకాలం కరప్షను రూటవుట్ చేయడం చాలా కష్టం నేనొకటి రిక్వెస్టు చేస్తున్నాను రిటైరయిన ఐ యే యస్ ఆఫీసర్ల బాంకు బాలెన్సులు, ఆస్థుల విషయం తెలుసుకుంటే చాలా పరిస్థితి తారుమారు అవుతుంది I am not making allegations on them, but trying to extract a statement before they retire That is my request యెంత ఆనెస్టుగా ఉన్నప్పటికి నాలుగైదు సంవత్సరాలలో రిటైరవుతారనగా చాలా తీసుకుంటారు రిటైరింగు స్టేజిలో Many of the Officers are trying to grab something ఈ నాడు బ్రహ్మానందరెడ్డిగారి పరిపాలన క్రింద యితర రాష్ట్రాలతో పోల్చిమాస్తే సిశ్చిత పరిస్థితిఉంది హరియానా, పంజాబు, బెంగాలు, బీహారులో 15 రోజులకొక మంత్రి చొప్పున చేర్చుకుంటున్నారు ఆ విధముగా కాకుండా 288 శాసన సభ్యులము ఉన్నాము కొంచెం లిమిటెడు పరిమితిలోనే మంత్రివర్గ సభ్యుల సంఖ్య ఉన్నది మంత్రులపై యెంత ఖర్చు పెడుతున్నారని ఆలోచిస్తే యిదివరకు కమ్యూనిస్టు పరిపాలనలో కేరళలో 500 రూపాయలు జీతం తగ్గించుకున్నప్పటికి కాంగ్రెసు వారు, పి. యస్. పి, వారు మంత్రులపై యెక్కువ ఖర్చు చేసినారు. మన రాష్ట్రంలో మంచి టీమును కాబినెట్టుల యేర్పాటుచేసినారు లాండు లెవీ విషయంలో లచ్చన్న గారు రైతాగం గురించి ఉపన్యాసములు చెప్పినారు. కాని ఒకటి మనవి చేస్తున్నాను భూమిశిస్తు వద్దని చెప్పేవారు రైతు బిడ్డలు కారు. రైతు పండించి వాటికి కనీసధర ఉండాలని అడుగవచ్చు రైతు పండించి పొగాకు, మిర్చి, ధాన్యంకు సరియైన ధర కోరవచ్చును. మంచి విత్తనాలు కావాలని కోరవచ్చును. అంతే కాని భూమి శిస్తువద్దు అనడం it is a political rather than an economic stand యెకనామిక్కుగా మాట్లాడడం లేదు. పొలిటికలు దృష్టాననే రాజకీయ పక్షాలు ఉపన్యాసములు చేస్తున్నారు. ఒరిస్సాలో వారి ప్రభుత్వం వచ్చింది చరణసింగుగారు యూ.పి. లో అంటున్నారు. Non-Congress Governments have come forward to abolish land revenue It is an essential factor so far as the States are concerned and within the limited time విజిలెన్సు కమిటీలను జిల్లా స్థాయిలో యేర్పాటు చేయాలి. యాంటికరప్షను డిపార్టుమెంటుకి సుడానిమసు పిటిషన్సు వచ్చినప్పుడు యెంటర్టెయిను చేయకూడదనే పద్ధతి ఉన్నది. ఈ దేశంలో ఉన్న పరిస్థితులను బట్టి ధైర్యముగా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పేవారు తక్కువ. అందుచేత సుడానిమస్ పిటిషన్సు వచ్చినప్పటికి దానిలో సత్యం యెంతవరకు ఉన్నదని యెంక్వయిరీ చేయాలి. Is there any truth or possibility of getting evidence out of the pseudonomous petitions ? అనేది కూడా చూస్తే బాగుంటుంది.

ఆంధ్రదేశంలో బ్రహ్మానందరెడ్డి గారు నూతన విధానంలో పరిపాలన జరుపుతారని ఆశాజనకంగా ఉంది. వారు చాలా అభివృద్ధి కార్యక్రమాలు నెరవేరుస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సాపూర్) —అధ్యక్షా, మనం యీ శాసనసభలో సుమారు నెల రోజులు వివిధ డిమాండ్సు పైన చర్చించి యీ రోజు చివర డిమాండులో ప్రవేశించాము. అయితే వివిధ డిమాండులను చర్చించినటువంటి సందర్భంలోనే మేము ముఖ్యంగా ప్రతిపక్షసభ్యులు అంతాకూడా ఆయా శాఖలో అవినీతి, లంచగొండి తనం అసలు ఏ రకంగా పెరుగుతుంది, అలాగే ప్రభుత్వంలో ప్రమోషన్సు కూడా యేరకంగా రూల్సుకు విరుద్ధముగా జరుగుతున్నాయో ప్రతి ఒక్కటి, వేలెత్తి చూపించడం జరిగింది. అయితే అదేరకంగా గత సభలోనూ యీ సభలోనూ కూడా ఒక ప్రధానమైన సమస్య 10 శాతం రిట్రెంచిమెంటు విధానం విడి సూత్రంగా అమలు జరిపినారు. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని పోగొట్టి అనవసర ఖర్చులు తగ్గించుకోవడం ద్వారా సాధ్యమైనంత వరకు యే డిపార్టుమెంటులో అక్కడ పొదుపుచేస్తే ఆదా చేయగలుగుతామని సూచనలు చేస్తే 10 శాతము రిట్రెంచిమెంటు అవసరం ఉందా అనేది సూచనలు యిచ్చినప్పటికి ప్రభుత్వం మాత్రం. యీ మంత్రుల ముందు మేము యెన్నిసార్లు చెప్పినప్పటికి యెంత మొఱ పెట్టినప్పటికి ఇది చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లున్నది తప్ప వినే పరిస్థితి ఉన్నట్టు కనిపించలేదు. అయితే యివాళ యీ డిమాండు చూసుకున్నప్పుడు ముఖ్యంగా లెజిస్లేచరు అనేటటువంటి డిమాండులో ఒక ప్రధాన అంశము శాసనసభ, కౌన్సిలు. అందులో లెజిస్లేటివు కౌన్సిలు అనేది ఒకటి ఉంది. అసలు కౌన్సిలు యెందుకని నా అనుమానం. ఈ కౌన్సిలు యొక్క అధికారాలు యేమిటి? శాసనసభలో బిల్లును పాసు చేసిన తరువాత కౌన్సిలులో ఆమోదం చేయడం జరుగుతుంది. అది నిష్ప్రయోజనమని గత పదిహేను సంవత్సరాల అనుభవం వల్ల స్పష్టమవుతున్నది. ఆచరణలో యెంత వరకు ఉపయోగపడుతున్నదంటె ప్రజల విశ్వాసము కోల్పోయిన వారిని, యెన్నికలలో వోడిపోయిన వారిని దొడ్డిదారిన కౌన్సిలుకు తెచ్చి మంత్రి పదవులను కట్టిపెట్టడానికి ఎం. యల్. సి. పదవులను కట్టపెట్టడానికి సోపానం అవుతుంది తప్ప కౌన్సిల్ ఆచరణలో ఉపయోగపడడం లేదు. అని స్పష్టం చేయదలచుకున్నాను. కౌన్సిలు రద్దుచేయడం మంచిదని అభిప్రాయపడుతున్నాను. శాసనసభలో నాకు క్రొత్త అయినప్పటికి రెండు మాసాల యెక్స్‌పీరియన్సు చూస్తే నాకు ఒక విషయం స్పష్టపడుతున్నది. శాసనసభల అధికారాలు యేమిటి? స్పీకరుగార్కి ఉన్న అధికారాలు యేమిటి? సభ్యులకు ఉన్న అధికారాలు యేమిటి? అనేది చూస్తే వాస్తవంలో యివ్వాళ ఉన్నటువంటి రాష్ట్ర చట్టంలో స్పీకరు గారు కూడా అనేక సందర్భాలలో, వేసిన ప్రశ్నలకు గాని, యిచ్చిన సూచనలకు గాని నిస్సహాయతను వెల్లడించడం జరుగుతున్నది. శాసనసభ అనేది పార్లమెంటులో ఉన్న పద్ధతిగా స్పీకరు గారి కంట్రోలులో యిండిపెండెంటు బాడిగా ఉండడం ద్వారానే సభ్యులకు, మొత్తం శాసనసభకు శక్రటరీకి కూడా

సరియైన న్యాయం కూరుతుందని అభిప్రాయ పడుతున్నాను. అందుకని ప్రస్తుతం ఉన్న సెటప్పులో ఒక మోతాదులో పూర్తిగా స్పీకరు గారి కంట్రోలు అంటూ సర్వాధికారం స్పీకరు గారి కంట్రోలులో యిచ్చి తగు విధముగా మార్చి అసెంబ్లీ యిండిపెండెంటు బాడీగా యడానికి తగిన చర్యలు తీసుకోవలసినదిగా అధ్యక్షులద్వారా మంత్రి వర్గానికి విజ్ఞప్తిచేస్తున్నాను. పొదుపు, గవర్నరుపదవి వుంది. ఇక్కడ మనము బిల్లులు pass చేస్తున్నాము. దానిపైన గవర్నరు ఆమోదముద్ర వేసి గవర్నరు పేరుతో release చేస్తున్నాము. అంతకుమించి గవర్నరుకు పనివున్నదా అంటే లేదని చెప్పవలసి వుంటుంది. గవర్నరు, గవర్నరు సెక్రటేరియట్, వీటి పేరుతో 78 లక్షల వరకు ఖర్చు పెడుతున్నాము. ఈ పదవిని రద్దుచేసి ఆ అధికారాలు అన్నీ మంత్రివర్గములోనే వుంచుకొంటే, తద్వారా కొంత పొదుపు చేయవచ్చును ఇక రెవెన్యూబోర్డు— దీనినికూడ రద్దుచేసి సెక్రటేరియట్‌లో భాగముగా వుంచాలని గతములో అనేక సార్లు చెప్పడము జరిగింది. అందువల్ల రెవెన్యూబోర్డును రద్దుచెసి సెక్రటేరియట్‌లో భాగంగా చేయాలని మనవి చేస్తున్నాను.

పే కమీషన్‌కు సంబంధించి కొంతమంది సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకుని వచ్చారు. పెరుగుతున్న ధరలను అనుగుణముగా జీతాలు పెంచాలని ఉద్యోగులు ఆందోళన చేయడము డి ఏ. ను దఫదఫాలుగా పెంచినప్పటికి ఉద్యోగులు సంతృప్తి చెందక, ఆందోళన చేసిన ఫలితముగా పే కమీషను వేశారు. 2 సంవత్సరాలైనది. ప్రతిపక్ష సభ్యులు ఆ రిపోర్టును సభముందు పెట్టాలని కోరితే పెద్ద గ్రంథమును ముఖ్యమంత్రిగారి టేబిల్ పైన పెట్టారు అది పూర్తిగా చదవడానికి అవకాశము లేకపోయినా అక్కడక్కడ చూడగా నాకు బోధపడిన విషయాలు ఏమంటే చిన్న ఉద్యోగులకు ఏమీ మేలు చేకూరలేదు. E B. ని కొత్తగా చేర్చడము జరిగింది. L.D C పాతస్కేలు రు. 80-4-100-5-150 వుంటే ఇప్పుడు 80-150 స్కేలు వుంచి 120 రూ॥ల దగ్గర E. B ని introduce చేశారు. రూ 120 ల దగ్గర స్కేలు దాటివుంటే సెక్రటరీ లేక డైరక్టరు ఇష్టముమీద వారి చేతులలో పెట్టడము జరిగింది దానివల్ల చిన్న ఉద్యోగులను ఆఫీసర్లకు బానిసలుగా తయారు చేసే విధానము తప్ప అంతకంటె మరేమీ లేదని స్పష్టము చేస్తున్నాను. Peons, L D C s కి ఏమీ scale పెంచలేదు. సూపర్‌వైజర్సు స్కేలు తగ్గించడము జరిగింది. కొన్నిచోట్ల పెంచడం జరిగింది. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో డెప్యూటీ డైరెక్టరు, సెలక్షనుగ్రేడ్ పాత స్కేలు రు 900-50-1,100 వుంటే ఇప్పుడు 900-1,300 కు propose చేయడము జరిగింది గవర్నరు ప్రైవేటు సెక్రటరీకి రు. 1,100 నుంచి రూ 1,300 లకు పెంచడం జరిగింది పెద్ద ఆఫీసర్లకు కొంత పెంపుదల జరిగినా క్రింది ఉద్యోగస్థులకు పెంచలేదు E. B. అనేది కొత్తగా introduce చేయడము జరిగింది.

Automation పద్ధతివల్ల దేశములో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. చదువుకొన్నవారు పెరుగుతూవుంటే నిరుద్యోగుల సంఖ్య పెరుగుతున్నది. చదువుకొన్నవారికి ఉద్యోగాలు చూపించేదానికి బదులు వున్న

ఉద్యోగులను retrench చేయడానికి కేంద్ర ప్రభుత్వము ఈ automation ని ప్రవేశపెట్టడం జరిగింది. Life Insurance Corporation లో ప్రవేశపెడితే పనికిరాదని వారు ఆందోళన చేస్తున్నారు ఈ automation పద్ధతి పనికిరాదని కొన్ని రాష్ట్రప్రభుత్వాలు కేంద్రానికి తెలియచేసినవి. మన రాష్ట్రప్రభుత్వ వైఖరి ఏమిటనేది స్పష్టము చేయవలసిన అవసరము వున్నది.

చేనేత పారిశ్రామికులు ఆందోళన చేస్తున్నారు. వ్యవసాయ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. పనులులేని సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో పేద ప్రజలు ఇబ్బంది పడకుండా వుండడానికి వీలుగా గ్రామ గ్రామాన చౌకడిపోలు ఏర్పాటుచేసి, వాటిద్వారా బియ్యము అందేటట్లు చూడవలసినదిగా కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకునిరాదలచుకొన్నాను. మురికివాడల నిర్మూలనకు చక్కని పథకాన్ని వేసి. పేదప్రజలకు సహాయము చేసినందులకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలుపుతున్నాను పేద ప్రజానీకము ఇబ్బందులను తీర్చడము చాల అవసరము వారికి అన్నివిధాల సహాయము చేస్తే ప్రభుత్వమునకు మంచిపేరు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగమునుంచి రిటైరు అయినవారి పెన్షన్ విషయము ఆలోచిస్తామని అన్నారు చాల సంతోషము. రూ. 40 ల జీతగాడు చనిపోయినపుడు రూ. 10 ల పెన్షన్ కోసము అతని భార్య టౌన్‌కి రావాలంటే చాల కష్టము. వస్తే ఆమె దిన భత్యాలకుకూడ చాలవు అటువంటి చిన్న ఉద్యోగులు రిటైరు అయి, స్వగ్రామాలకు పోయివున్నప్పుడు అక్కడనుంచి రానవసరం లేకుండా పోస్టుద్వారా పంపే ఏర్పాటుచేస్తే చాల మేలుగా వుంటుంది మనము యిచ్చే సౌకర్యము వారికి అందుతుంది అని మనవి చేస్తున్నాను పట్టణాలలోను, సమితి ఏరియాస్‌లోను ప్రభుత్వముతాలూకు ఖాళీస్థలాలు చాల వుంటాయి. అటువంటి స్థలాలు ప్రభుత్వమే తీసుకొని ఇళ్లు కడితే అక్కడున్న ఉద్యోగులకు కేటాయించవచ్చు. దానివల్ల ప్రభుత్వానికి ఆదాయము వస్తుంది అటువంటి ఖాళీ స్థలాలను మునిసిపాలిటీలు తీసుకొంటున్నవి. అందువల్ల ప్రభుత్వమే ఆ ఖాళీ స్థలాలలో భవన నిర్మాణము చేసి అక్కడున్న ఉద్యోగులకు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. దేశ ఆర్థిక పరిస్థితి ఘోరంగా వుందికనుక సిబ్బందిని అంత పెంచడము భావ్యము కాదేమో అని నాకు అనిపిస్తున్నది. సమితి లెవెల్‌లో గ్రామసేవికలు. ముఖ్యసేవికలు మొదలైన సిబ్బంది అదనపుగా వుంది వారు చేసేపని ఏమిటో తెలియడము లేదు. ఇటువంటి సిబ్బందిఅంతా అనవసరం. Health Visitors-ప్రతిహాస్పిటల్‌లో ఇద్దరు డాక్టర్లు. నలుగురు ఆయాలు, నలుగురు నర్సులు వుంటే వారిపని ఏమిటో నాకు బోధపడ్డములేదు. కారణం ఏమిటంటే M. L. As Quarters లో 6 గురు వున్నారు. నా కెవరూ కన్పించలేదు. ఎప్పుడో ఒక case వస్తుంది. అందుకోసం అంత సిబ్బంది కాకుండా, ఒక డాక్టరు, ఒక నర్సు వుంటే చాలు. మిగిలిన అదనపు సిబ్బందిని తగ్గిస్తే బాగుంటుంది.

ప్రభుత్వ కార్యకలాపాలు కొన్ని డిపార్టుమెంటులో తెలుగులో జరుగుతున్నది అయ్యదేవర కాళేశ్వరరావుగారి ఆశయాలను ముఖ్యమంత్రిగారు అమలు జరిపేందుకు గెజిట్లు- అన్ని తెలుగులో ప్రచురింపచేయాలి ఆంధ్ర ప్రదేశ్ అని తెలుగులో ఉండి మిగిలిన వన్ని ఇంగ్లీషులో వుంటున్నాయి అన్ని డిపార్టుమెంటులలోనూ తొందరగా తెలుగు వచ్చేటట్లుగా చూస్తారని ఆశిస్తూ సెలవుతీసుకొంటున్నాను

श्री बदरीविशाल पित्ती ·—अध्यक्ष महोदय, शासन सभा के डिमाड के सबन्ध मे मै पाच बाते कहना चाहता हू। पहली बात यह कि शासन सभा का अधिवेशन अधिक समय रहना चाहिये क्यो कि कई सदस्यो को अपने विचार रखने का मोका नही मिल रहा है। दूसरी बात यह किश्री रामराव एम एल सी को सरकार ने जो २४४ रुपये का चेक दिया था उस को बेक ने ना-मजूर कर दिया। यह पता नही कि यह सरकार की आर्थिक परिस्थिति ठीक न होने के कारण हुआ था दुर्व्यवस्था से हुआ।

मिस्टर डिप्टी स्पीकर :—उस को वापस करने के क्या कारण बताय थे ?

श्री बद्रीविशाल पित्ती —बेक मे सरकार का पैसा नही था उस मे अैसा लिखा हुआ था

Sri T Nagi Reddy —It has come to our notice, because a M L A or a M L C has not received But I know innumerable number of contrectors who have been given cheques but not paid in the Bank.

Mr Deputy Speaker —Unless there is balance in the Bank

Sri K. Brahmananda Reddy —We have put a strict control now Upto a certain limit they can draw, because they were previously overdrawing as they liked

Mr. Deputy Speaker —About this Sri Rama Rao's case, you please see

Sri K Brahmananda Reddy —Probably, it may be due to hundred other reasons

श्री बद्रीविशाल पित्ती ·—तीसरी बात यह कि शासन सभा मे हमारे जो भाषण होते है यह हमे देर से मिलते है। एक और बात यह कि शासन सभा के पुस्तकालय में पुस्तके और पत्रिकाये कम आती है। १९६५-६६ मे २०८३४ रुपये रखे गये थे। १९६६-६७ के रिवाईज्ड एस्टिमेट मे १८ हजार और बजेट एस्टिमेट मे ८ हजार का प्रोविजन है। मै कहूगा कि शासन सभा के पुस्तकालय मे काफी पुस्तके होनी चाहिये ताकि सदर्भ ग्रथ आसानी से मिलसके।

हेड्स आप स्टट के मै ने आखडे निआले है गवर्नर बहादुर पर हम सालाना ५७२००० रुपये खरच करते है जिस मे १४८००० रुपये की नई मोटर खरीदने की मद भी शामिल है। मुझे सिर्फ इतना कहना है जिस देश मे एक व्यक्ति की रोज की

आमदनी ५४ पैसे हो और जहा दो ढाई करोड आदमी अैसे हो जो केवल १६, २० पसे रोज कमातेहो तो गवरनर पर रोज १६00 रुपये खर्च करना और उस के अलावा ६0, ७0 एकड भूमी पर एक बहुत ही आलीशान मकान का प्रबन्द करना बहुत ही अनुचित बात होगी। क्योकि अमेरिका के राष्ट्रपति का भी अैसा मकान न होगा हालाकि वहा भगी की भी रोज की आमदनी ७0, ८० रुपये होती है। दूसरी चीज यह कि Standaadization and simplification of forms and registers के बारे मे कहा गया है कि हजारो पुराने फार्म अैसे हे जो आसारे कदीमा मे रखने लायक है। सरकार ने स्वीकार किया है कि इस से लाखो की वचत हो सकती है। मै यह कहूगा कि विद्यार्थियो को भो बीस प्रकार के फार्म मरने पडते है। इस मे आप कुछ सहूलत पैदा कर सके तो अच्छा होगा।

एक और बात वह कि 'टाईम' जो पत्रिका निकलती है उस मे यह सूचना थी कि District Officials who are normally responsible for the community development of India's 5,57,000 villages must file 280 reports to New Delhi in a month The Development Minister Mr S K Dey ruefully admits that none of these reports are read but brightly points out that all are beautifully filed for future guidance New Delhi is being strangled in papers.
मै समझता हू कि यहा पर भी हजारो फारम भरना पडता है। इस के बारे मे भी सरकार विचार करे नो अच्छा होगा।

राज भाषा के सबन्ध म शार्ट हेड मेन्वल सरकार बना रही है सरकारी पदावली ओर पत्रो के मसवेदे और नमूने तयार किये जा रहे है। कोड्स बनाये जारहे है। तेलगु मे कनूनो के अनुवाद बनारहे है। टाईपिस्टो को ट्रैनिग दी जा रही है, तालुका लेवल पर २३ विभागो मे इसका प्रयोग किया जारहा है यह बताया गया है। लेकिन इस तरीके से तेलगु नही आयेगी। राज भाषा बनाने के लिये सब से पहले जरूरत इस बात की है कि इस का प्रयोग शुरू करदिया जाये। इस के बाद सारी चीजे साथ ही साथ आजायेगी। यह अैसा ही है कि तीरना सिखने के लिये किसी से यह कह जाये कि तालाब मे उतरने से पहले आप तीरना सीख लीजिये। हम यह भी देखते है कि शासन सभा मे जो प्रश्न दिये जाते है या सेक्रटेरियट की तरफ से जो पत्र चाते है वह सब अग्रेजी ही मे आते है।

सरकारी नौकरो के मकानो के सबन्ध मे मुझे यह कहना है कि ७१८३ मकानो के लिये लोन अभी वेटिग लिस्ट मे है।

Vigilance Commission और Anti corruption Bureau ने poseion of disproportionate assets
के बारे मे कहा है। मै एक महाशय के बारे मे कहना चाहता था लेकिन वे यहा सदन मे अपने बचाव के लिये नही है इस लिये मै उनका नाम लेना नही चाहता। लेकिन मै यह कहूगा कि दो तीन पोलीस अफसर अैसे है जिन के डिसप्रोपोरशनेट

एसेटस के बारे मे जाच पडताल की जाये तो अच्छा होगा। करपशन के बारे मे कहा गया है कि .

It is becoming increasingly difficult to eradicate altogether corruption due to (1) lack of civil consciousness among the public and the consequential absence of co-operation, (2) a false sense of sympathy on the part of the public and more so on the part of witnesses for the officials who are booked, and (3) the adoption of dubious methods by corrupt officials in their endeavonr to foil the attempts of the bureau to get them caught red-handed

इस सबन्ध मे मै मोनोपली इनक्वाइरी कमीशन के विचार को आपके सामने लना चाहताहू। इस कमीशन की रिपोर्ट के पुष्ट १३६ पर है

We cannot also ignore the unfortunate reality that some big businessmen do not hesitate to use their "deep pocket" to try to corrupt public officials, in the attempt to continue and increase their industrial domain If, as is often alleged, the general level of honesty in the contribvtory causes has been this conduct of some businessmen

इस के अलावा मै बक और अश पढ देना चाहता हू .

The foregoing study has convinced us that the dangers from concen trated economic power and monopolistic and restrictive practices are not imaginary but do exist in a large measure either at present or potentially It is therefore necessary to proceed to the consideration of the proper measures we can recommend to Government and Parliament to avert or at least to minimize these dangers. In making our recommendations we are assuming that the planned economy and development as envisaged in the Indurstrial policy resolution will continue in this country for many years to come and that the operation of the industry will be shared between the public sector and private sector, with the necessary allocation of capital resources, foreign exchange and import of raw materials or necessary components between the two sectors that planning entails We are clearly of opinion that a permanent body should be set up with the duty and responsibility of exercising vigilance and for taking action to protect the country against the dangers that we think do exist

"Most important of these is the political sphere It has long been thought in America that too much concentration of economic power is dangerous to political democracy The same feeling has been voiced before us by many Our own apprehension as regards this danger has already been mentioned by us in a previou portion of this Report The best protection from the danger can be provided by the practice of discipline by the political parties themselves A first step towards that may well be the refusal by politicians to accept financial or other assistance from business houses in their election campaigns. A strict observance of a rule towards this end is likely to go a long way to remove the danger of big business corroding the democratic machinery While it is not our purpose to tell the political parties, what to do and what not to do."

हमारा मो परपज है कहना। इस कमीशन का नही है।

We shall be failing in our duty if we do not add that politician whether belong to the party in power or to the opposition parties must also discipline themselves against accepting anything from big business for themselves or for their children or friends or relatives—directly or indirectly—if they are to free their thought and action from the incumbrance of favours received

इस के साथ ही मैं उस कमीशन की यह बात भी सामने लाना चाहताहू कि .

"Without expressing any opinion on the degree of corruption that is rampant, we think it only proper to say that complacency that all is well and nothing needs to be done will be no less dangerous than seeing corruption at every corner We are here concerned only with that aspect of corruption which influence and is in turn influenced by concentration of economic power We are convinced that officials totally freed from the vice of corruption may exert great influence against unnecessary concentration of economic power"

"It is hardly necessary to add that once politicians free themselves from the corrupting influence, if any, of big business, it will be easier for them to deal with any corruption of Government officials"

अध्यक्ष महोदय, इस से यह साबित होता है जैसा कि कल भी मैं ने काफी विस्तार से उदाहरण दिया था यह तीन कारण इस प्रतिवेदन मे बतलाये गये है। इन के अलावा और भी कई कारण हैं। इन सब पर विस्तार से विचार करना चाहिये।

శ్రీ ఎం. వెంకటనారాయణ ·— అధ్యక్షా, ఈ సాధారణ పరిపాలనా శాఖకు సంబంధించిన డిమాండును బలపరుస్తు కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. సాధారణ పరిపాలన శాఖలో ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను విజిలెన్స్ కమీషన్, క్రమశిక్షణ వ్యవహారాలసంఘం, అవినీతి నిరోధన శాఖ పౌ రరక్షణ, సమాచార పౌరసంబంధాలు. కొత్త ఢిల్లీలో వున్నవి. ప్రభుత్వ గృహ శాఖలని మొత్తం 8 శాఖలు వున్నాయి. వాటిలో ప్రధాన మైనది పౌర సంబంధశాఖ అని నా అభిప్రాయం, గవర్నమెంటు లోని అనినీతి గురించి మనం చెప్పవచ్చు. కాని ప్రజలకు ఎన్ త్రైటెన్ గా చెప్పాలి. నేను కూడా లంచగొండి తనం, అవినీతి నాలుగు పాదాలు వుందని ఘంటాపదంగా చెబుతున్నాను అయితే చెప్పటం తేలిక. ఆత్మవిమర్శ చేసుకొనేవారిలో నేను ఒకడ్ని కనుక ఇది నేను చెప్పక తప్పదు. పూర్వం బ్రహ్మయ్యగారు సిద్దయ్యగారి వ్యవహారం అందరకూ తెలుసు గురువు అయిన బ్రహ్మంగారిని సిద్దయ్యగారు అడిగారు గురువా గురువా, అన్నిటి కంటే కారం ఏది ? అంటే అధికారం అన్నారు అన్నిటి కంటే తేలికైనది ఏమిటి ? సలహాలు ఇవ్వటం అన్నాడు అధికారం ఎట్లా చేపట్టటం తేలికైన సమాధానాలు చెప్పటం అనేపద్ధతిలో మనం పోతున్నాము అది దేశానికి ప్రమాదమని మనవిచేస్తున్నాను, N. G O లు లంచంతీసి కొంటున్నారు.

ఆఫీసర్లు లంచంతీసికొంటున్నారని ఇక్కడ కాకిగోల చేయటం తప్ప మనలో థర్డ్ క్లాస్‌లో వచ్చి ఫస్ట్ క్లాస్ డ్రా చేసేది ఎంతమంది? Law makers అయిన వారే law break చేసేవారెంతమంది? ఊరికే ఉల్లిపాయ దాసుగారిలాగా చెబితే ఏమి లాభం? ఉల్లిపాయలు తినవద్దని హరికథలో చెప్పి ఇంటికివెళ్ళి ఉల్లిపాయ పులుసు కావాలన్నాడు. వారికోసం చెప్పానుకాని నాకోసమా అన్నాడు. ఇతరులకు చెప్పటం చక్కగా చెప్పవచ్చు కాని మనం చేసి చూపించాలి నేను ప్రతిపక్షాలనే అనటంలేదు. నాకు నేనుగా, నా పక్షంతోసహా మిమ్మల్నికూడా అంటున్నాను అందుచేత ప్రజల సహకారం వుంటేతప్ప, ప్రజలకు నాయకత్వం వహించే పార్టీయొక్క, పార్టీ నాయకులయొక్క సహకారం వుంటే తప్ప ఏదేశం ఇది సఫలంకాదు. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ G O పుట్టిస్తే 5 వేలు, G O మారిస్తే 10 వేలు అని చెప్పారు, వారుకూడా పూర్వం ఒకప్పుడు మంత్రే. వారికంటేనాకు ఎక్కువ తెలియదు చేస్తే చేయవచ్చు అభియోగాలు. వారు మినిష్టరుగా వుండగా G O చేస్తే 10 వేలుతిన్నారని నేనుచెప్పాలి అలా కాదు, ఫలానావారు ఫలానా ఆఫీసరు లంచం తింటున్నారు అని చెబితే ప్రభుత్వం చర్యతీసుకోకపోతే నేనే బ్రహ్మానందరెడ్డిగారిని అడుగుతాను. మీరూ అడగవచ్చు. అంతేగాని వేరుగాచెబితే ప్రయోజనంలేదు. ఈ సభలో సభ్యులకు ఒక హోదా, శాసనసభకు ఒక హుందా వుంది అది నిలబెట్టుకోటానికి మనం పటిష్టంగా, క్రమశిక్షణతో మెలగాలితప్ప కేవలం ఒకరిపై ఒకరు నిందలు వేసుకొంటే ఎలా?

శ్రీ జి. సూర్యనారాయణ :— ఖాదీబోర్డు విషయం స్పెసిఫిక్‌గా చెప్పాము.

శ్రీ యం. వెంకటనారాయణ :—యాంటీ కరప్షన్ డిపార్టుమెంటుంది. లంచగొండితనం నిరోధించాలని పెడితే ఆ ఉద్యోగస్థులు—గాంధీగారి పాదాల నుండి వచ్చారా, వారూ మనలాంటి మనషులే. వారికికూడా ఆశవుంది. ఉదాహరణకు చెప్పాలంటే మా గ్రామంలో పోలీసుస్టేషనులో, గవర్నమెంటు హాస్పిటల్‌లో జరుగుతున్నది రెగ్యులర్ ఏజెంట్స్ వున్నారు. అమాయకులైన రోగులదగ్గర 50 తీసికొని డాక్టరుకు 25 రూపాయలిచ్చి 25 రూపాయిలు తాము తీసుకొనేవారున్నారు. ఇలా అన్ని పార్టీలవారు వున్నారు,

ఒక గౌరవ సభ్యుడు :—ఆ డాక్టరు పేరు చెప్పండి.

శ్రీ యం. వెంకటనారాయణ :—లచ్చన్నగారు ఎవరో మంత్రి 10 వేలు, 5 వేలు తీసికొంటున్నారని చెప్పారు. హరిపేరు చెబితే నేనూ చెబుతాను. ఏజెంట్స్ అదే బిజినెస్‌గా పెట్టుకొని 100, 200 రూపాయలు సంపాదించుకొంటున్నారు ఇది అన్ని పార్టీలకు సంబంధించిన విషయం.

ఇక ప్రజలతో సన్నిహితం వుండాలంటే press people చాలా అవసరం. మంత్రిగారుగాని, V I P లు కాని జిల్లాలకు వచ్చినప్పుడు press లేనిదే ప్రజా జీవితమేలేదు, ప్రజాస్వామ్యం వర్ధిల్లదు. అందువల్ల press people జిల్లాలకు

వచ్చినప్పుడు వారికి వెహికిల్స్ ఏర్పాటుచేయాలి. ఏ తహసిల్దారు జీప్ లోనో, ఇన్ ఫర్మేషన్ వారి జీపులోనో వస్తూ వుంటారు. వారికి ప్రత్యేకంగా వ్యాన్ సప్లయిచేస్తే వారు వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చూస్తారు మంత్రిగారు చెప్పిన ఉపన్యాసం, మంత్రులకు ప్రజలు చెప్పిన సలహాలు అన్నీ press లో రావటానికి వారే జీవకర్ర. ప్రజాస్వామ్యంలో పార్టీ సంబంధమునేది కీలక స్థానం ఆక్రమించుకొని వుంది కనుక దానికి ముఖ్యమైన press people కు వెహికిల్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను పెన్షన్ 1-4-67 నుండి మునిసిపల్ ఉద్యోగులకు ఇచ్చారు కాని 31-4-67 రిటైర్ అయిన మునిసిపల్ ఉద్యోగులకు పెన్షన్ లేదు. అది అన్యాయం, అంతకుపూర్వం రిటైర్ అయిన చిన్న ఉద్యోగులకు కూడా పెన్షన్ వర్తింపచేయాలని కోరుతూ, ఈ డిమాండును బలపరుస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి శివయ్య — అధ్యక్షా, గత 30 రోజులుగా ఈ డిమాండుపైన చర్చలు సాగుతున్నాయి. దీర్ఘంగా ఆలోచిస్తే ఒక విషయం స్పష్టం అవుతోంది ఏ సభ్యుడు యిచ్చిన ఆలోచననుగాని ప్రభుత్వం ఆచరణలో పెడుతుందా అని అనిపిస్తోంది అనేకమైనటువంటి criticisms వచ్చాయి. ఆ విషయాలకు పోవడంలేదు చాలామంది సభ్యులు చాలా సక్రమంగా వివరించారు. ముఖ్యమంత్రిగారికి ఒక ప్రశ్న వేస్తున్నాను. వారు అనేక సంవత్సరాలుగా మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను పనిచేశారు మీరు వెనుకకు తిరిగి చూసుకోండి. మీరు ఆస్థి సంపాదించి పెట్టాలి మీ వెనుకవాళ్ళకు అనే అవసరంలేదు. రెండు terms వున్నారుగానీ సక్రమమైన పరిపాలన ఈ రాష్ట్రానికి యివ్వగలుగుతున్నామా లేదా అని ఒక్కమారు ఆలోచించండి? మీరు యిస్తారని నా ఆశ మీరు అనుకొంటె ఖచ్చితంగా చేయగలరు ఈ విషయాలలో నిర్దుష్టమైన సూచనలు చేస్తున్నాను మంత్రివర్గం కేవలం ఆఫీసెస్ లో కూర్చుని camps వేసి record చూస్తారుగానీ ఏ department ఏ విధంగా పనిచేస్తోంది అని ఒకరు అయినా మీ మంత్రులు వెళ్ళి ఏమి జరుగుతోందో అని ఆలోచనలు చేశారా? ఎందుకు పోకూడదు. M L. A లుగా వున్నప్పుడు వారిదగ్గరకు పోతూ వచ్చారు. యిప్పుడు పోతేమాత్రం తప్పు ఏమి వుంది మీరు వెడితే మంత్రులు వస్తున్నారు. ఏదైనా అడుగుతారు అనే భయం అయినా వుండి సక్రమంగా పనిచేయడానికి అవకాశం వుంటుంది పెద్ద అధికారులకు, చిన్న అధికారులకు private business క్రింద వేల రూపాయిలు జీతాలు యిస్తున్నా అదేకాకుండా they have got their private business to earn money ఆ విధంగా చెయ్యడంవల్ల ఎక్కువ కాలం business పైన వినియోగించి ఆఫీసెస్ interest చూపడంలేదు. దాన్ని set right చెయ్యాలి. వాళ్ళు మీరు కలిస్తే మాకు సక్రమమైన పరిపాలన యిస్తారని మా ఆశ అది చేస్తారా అని అడుగుతున్నాను. మంత్రివర్గం Directorates, Secretariat ఈ ముండు జాతీయ దృక్పథంతో పనిచేస్తే కనీసం మీరు చెప్పిన policies ను అయినా ప్రజలకు అనుకూలంగా అమలుపరచడానికి వీలు వుంటుందని మనవి చేస్తున్నాను. ఎంతవరకు పనిచేస్తున్నారో తెలియదుకి

వచ్చే term మేము ఇక్కడ వుంటామో, మీరు వుంటారు అది వదలివేయండి. అనుకున్న policies సక్రమంగా అమలుజరుపాలని మా కోరిక. ఒక department నుంచి యింకొక department కు file పోతే ఏమేమి కాగితాలు వున్నాయో, ఏమి పోయినాయో తెలియదు. కనీసం ఒక department నుంచి ఇంకొక department కు కాగితాలు పోయినప్పుడు entries ఏమైనా వున్నాయా? ఈ విధంగా చెయ్యడానికి ప్రయత్నం చేస్తారా? అట్లా జరుగుతున్నప్పుడు కొన్ని కాగితాలు పోతూవుంటాయి. ఏమి వచ్చాయో ఏమి పోయాయో తెలియకుండా వుంది. ముఖ్యమైన papers పోకుండా ఆలోచిస్తారా? తాలూకా, జిల్లా స్థాయిలలో petitions వస్తూవుంటాయి 2 సంవత్సరాలు అయినా అతిగతీ లేదు. పరిపాలనను కొంత tip top లో పెట్టి కంట్రోలు పెట్టి ప్రజానీకం దగ్గరనుంచి వచ్చిన petitions కు No. వేసి 30 రోజుల లోపల చేస్తే చేస్తామని లేకపోతే లేదని సమాధానం యివ్వాలి. కావాలంటే కొంత time fix చెయ్యండి తాలూకా, జిల్లా level లో 30 రోజులని, Secretariat leval లో 60 రోజులని ఏదైనా time fix చేయండి. అట్లా entries వుండి చేస్తే చాలా తొందరగా సమాధానాలు రావడానికి వీలువుంటుంది. delay కాదని మనవి చేస్తున్నాను Delay అయితే influence కు competition కు దారితీస్తుంది. Anti Corruption Bureau వుంది. అది ఏ విధంగా పనిచేస్తోందో తెలియడం లేదు. ఒక Committee ని వెయ్యండి ఆ Committee ద్వారా Anti Corruption Bureau సక్రమంగా పని చేస్తోందా లేదా అని Supervision చెయ్యమనండి. ఆ committee లో honesty వున్నటువంటి వ్యక్తులను వెయ్యండి. అట్లా చేస్తే కొంతవరకు improve చెయ్యడానికి వీలువుంటుందని మనవి చేస్తున్నాను. పై విషయాలు దృష్టిలో పెట్టుకొని సక్రమంగా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె రామనాథం (ముదినేపల్లి) :— అధ్యక్షా! గత నెలరోజులుగా ఈ Budget Session లో ప్రతి Demand పైన కాంగ్రెసు సభ్యులుగానీ, ప్రతిపక్ష సభ్యులుగానీ అనేక విమర్శలు, సూచనలు చేశారు వాటినన్నింటిని ప్రభుత్వము వారు పరిశీలించి పరిగణనలోనికి తీసుకొని జాగ్రత్తగా పరిపాలన చెయ్యడానికి పూనుకుంటారని భావిస్తూ ఈ పద్దుపైన ఈ రోజున అనేక మంది యింతకుపూర్వం లోటుపాట్లను ఎత్తిచూపించడం ప్రభుత్వానికి సలహాలు ఇవ్వశంకూడా జరిగింది. ఈ పద్దు అన్నింటికంటే చాలా ముఖ్యమైనది. మన రాష్ట్రాధిపతులు, మంత్రులు ప్రధాన ప్రతినిధులకు సంబంధించిన డిమాండు అందువల్ల చాలా ముఖ్యమైనది. ఆంధ్ర రాష్ట్రాధినేతలకు సంబంధించిన పద్దు అయినందునగానీ, పూర్తిగా బలపరచలేకపోతున్నామని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. కొన్ని సూచనలు చేయదలచాను. రాష్ట్రాధిపతుల ఖర్చుల కేటాయింపులో తగ్గించే అవకాశం లేకపోయినప్పటికీ, గవర్నరు పదవి అనవసరమైనది, చాలా ఖర్చుతో కూడుకొన్న విషయమని, ప్రజాస్వామ్యంలో గవర్నరు పదవికి నిజానికి స్థానం లేదని, ఇక్కడ మన రాష్ట్రంలో ప్రజలపైన. మంత్రివర్గము, ముఖ్యమంత్రిగారు, ప్రతినిధులు వున్న

ప్పటికి, వారిపైన రాష్ట్రాధిపతిని Central Govt ప్రతినిధి ఇక్కడ వుండటం ప్రజాస్వామ్య spirit కే వ్యతిరేకమని మీ ద్వారా మనవి చేస్తున్నాను గవర్నరు గారికి యిస్తున్న జీత భత్యాలుగాని, వారు పెంచుతున్న ఖర్చులు గాని చాలా తక్కువని, గవర్నరు నిజంగా Central Government లో పరిపాలన చేస్తున్న పార్టీకి ప్రతినిధిగా వారు వారి కాపుదలకోరకు ఇక్కడ వున్నారని, ప్రజా ప్రతినిధులకుగానీ, ప్రజా ప్రభుత్వం తరపునగానీ ఇక్కడ లేరనే విషయం గమనించాలి. ఈ రోజున మన దేశంలో జరుగుతున్నటువంటి విషయాలు చూస్తే -రాజస్థాన్‌లో, మధ్యప్రదేశ్‌లో విషయాలు చూస్తే, గవర్నరుగారు పూర్తిగా కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలోంచి పడిపోకుండా వున్నారేగానీ ప్రజలకోసంగానీ, ప్రజా ప్రభుత్వాలకోసంగానీ లేదనే విషయం తిరిగి చెప్పనవసరంలేదు. ఈ రోజున మధ్యప్రదేశ్‌లో గవర్నరు శాసనసభను sudden గా వాయిదా వెయ్యపోతారు. వారు ప్రధాన మంత్రి సలహా ప్రకారం అవుసరం అయితే రద్దు చేస్తామని చెప్పడం, యివన్నీ చూస్తే గవర్నరు ప్రత్యేకించి కాంగ్రెసు ప్రభుత్వాలను రాష్ట్రంలో అధికారంలో వుంచడానికి వారి agent గా రాష్ట్రంలో వ్యవహరించడానికి ఉపయోగపడుతున్నారని, ప్రజలలో వారికి చోటు లేదని తిరిగి తమద్వారా మనవి చేస్తున్నాను. ఈ గవర్నర్ జీతంగాని, వారి ఖర్చుగాని 5 లక్షలరూపాయలు, మన ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అవసరమైన ఖర్చులు, ఆ వ్యవస్థను తీసివేస్తే మనకు ఎంతో ఖర్చు తగ్గుతుందని మనవిచేస్తున్నాను. మనమంత్రులు చేస్తున్న దుబారాలను గురించి చాలాసార్లు చెప్పడం జరిగింది. వారి కార్లకుగాని, Telephone bills కు గాని, యిండ్లకు పెడుతున్న ఖర్చులుగాని, చాలా ఎక్కువగావున్నాయి. ప్రజాప్రతినిధులుగా వారు ఆ ఖర్చులను, దుబారాలనుతగ్గించి అవసరమైనవాటికి ఖర్చుపెట్టవలసిన అవసరం వున్నది. దానికి 11 లక్షల, 25 వేల పద్దు అవసరంగా కనిపించదనే విషయం తమ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రతి మంత్రికూడా వారి శాఖలకు ప్రత్యక్షంగా సంబంధం కలిగి వుండి, అవసరమైతే Secretariat ను కొంతవరకు తగ్గించి, direct గా departments తో contact పెట్టుకుంటే చాలా బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఇదివరకు అనేక సార్లు Revenue Board ను రద్దు చేయాలనే విషయం అనేకసార్లు discussion లోకి వచ్చింది కాని Revenue Board ను రద్దుచేయలేదు సరికదా ప్రతిసారి ఎక్కువ జీతం పొందే పెద్ద పెద్ద Officers ను పెంచుకుంటూపోతున్నారు కాని ఏమాత్రం తగ్గించటం లేదు. Secretariat విషయంలో సిబ్బందిని తగ్గించి, Heads of departments తో మంత్రులు సంబంధం పెట్టుకుంటే, క్రింది నుంచి పైవరకు control కలిగి వుంటే. పరిపాలనలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నట్లయితే బాగుంటుంది. Secretariat సిబ్బందిని చాలా తగ్గించి. డబ్బు లేదనే ఈ రోజుల్లో ఈ 10 per cent తో క్రింది ఉద్యోగులను కాకుండా, పై ఉద్యోగులను చాలా మటుకు తగ్గించే ప్రయత్నం చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

పరిపాలనా సంస్కరణల గురించి ముఖ్యమంత్రిగారు, Administrative Committee report యిదివరకు యిక్కడ పెట్టామని, దానిని మేము యిది

వరకే పరిశీలించి సూచనలు చేయడం జరుగిందని చెప్పారు. అనేకసార్లు కమిటీలను వేయడం, Assembly లో discuss చేసి వాటిని వదిలివేయడం జరుగుతున్నది కాని, యే కమిటీ రిపోర్టును పూర్తిగా అమలు జరపడంలేదు వారు యిచ్చిన ప్రకారం ఈ సూచనా విభాగంలో పై పథకాన్ని పురస్కరించుకుని, యిప్పటికే ప్రభుత్వానికి 102 సూచనలు అందాయా, వాటిల్లో 74 సూచనలు స్వీకారయోగ్యం కావని నిరాకరించబడినాయి మిగతా 28 సూచనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి అవి, అంతేగాని యే సూచనను అమలుజరపామని గాని, అమలు జరువుతామనిగాని, చెప్పకుండా 74 సూచనలు స్వీకారయోగ్యం కావని చెప్పారు. వారికి యివి అనుకూలంగాలేవో, లేకపోతే యే యితర difficulties వుండి, యివి స్వీకారయోగ్యం కావూ అనే విషయం గురించి వివరించలేదు. అట్లాగే ప్రతిసారి ఒక committee ని వేయడం, వాటి సూచనలు అమలు జరపకుండా బుట్టదాఖలు చెయడం, తిరిగి యింకో committee ని వేయడం, వాటిపైన అనేక రూపాయలు ఖర్చు పెట్టడమే గాని, వాటి సూచనలను ప్రభుత్వం అమలుజరపడం లేదు.

పోతే అధికార భాషా విషయంలో తెలుగును అధికార భాషగా చేయడం గవర్నమెంటు విధానమని, ఒక నిర్ణయం తీసుకున్నామని చాలా రోజుల క్రితమే చెప్పడం జరిగింది. కాని ఈ రోజువరకు తెలుగు అధికార భాషగా వచ్చినట్లు కనిపించదు. వారు యేదో 23 శాఖల్లో తెలుగును ప్రవేశపెట్టామని చెప్పారు. కాని ఆ 23 శాఖల్లో కూడా తెలుగు బదులు యింగ్లీషే కొనసాగుతున్నట్లు తెలియవస్తున్నది. ఆఖరికి తాలూకా స్థాయిలోకూడ యింగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి గాని తెలుగులో జరగడం లేదు.

పోతే ప్రభుత్వోద్యోగులకు కలుగజేసిన గృహావసతి విషయంలో వారు యిచ్చిన లెక్కల ప్రకారం Peons కు 510 గృహాలు, Clerks కు 1048 గృహాలు, Superintendents కు 304 గృహాలు, Junior Officers కు 109 గృహాలు, Senior officers కు 40 గృహాలు, యిచ్చినట్లు మనకు list యిచ్చారు. అయితే waiting list లో N G Os 250 రూపాయలలోపు జీతం పుచ్చుకుంటున్నవారికి 4358 applications pending లో వున్నాయని, last grade employees వి 1550 pending లో వున్నాయని, Junior Officers వి 175 వున్నాయని, 400 రూపాయల లోపు జీతం వచ్చే junior Officers వి 560 pending లో వున్నాయని చెప్పారు. List ప్రకారం వారు యిచ్చినటువంటివి చాలా స్వల్పమని చెబుతున్నాను తక్కువ జీతం తెచ్చుకునే ఉద్యోగులు వేలాదిగా వున్నారని, ఈ City లోనే 6, 7 వేలమంది వున్నారని, వీరికి గృహావసతి కలిగించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను అయితే 250 రూపాయలలోపు జీతం వచ్చేవారు ఈ Secunderabad, Hyderabad Cities లో ప్రభుత్వ గృహా వసతి లేకుండా, private గా వుంటే, వారి జీతంలో సగం పైగా ఆ యింటి అద్దె క్రిందే పోతున్నది 1, 2 గదులైనా దొరకడంలేదు. అటువంటప్పుడు, వారికి యిచ్చే 250 రూపాయలలో ఎనుబ అద్దెకు యిండ్లు తీసుకోవాలంటె, corrup-

tion లేకుండా వుంటారని, జాగ్రత్తగా పరిపాలన చేస్తారని భావించడం చాలా పొరపాటు. తక్కువ జీతం వచ్చే ఉద్యోగులకు, peons కు గృహవసతి కలుగ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. అట్లా చేస్తే ఈ corruption లేకుండా చేయడానికి కొంతవరకు అవకాశం వుంటుంది. వారికి యిచ్చే జీతాలు చాలా తక్కువగా యిస్తే, యిండ్లు, వస్తువుల ధరలు తక్కువగా supply చేయకపోతే, లంచాలు తీసుకోకుండా వుండకుంటే, అవి కల్పించకుండ మాటలు చెబితే శుష్క ప్రయాసలుగా కనిపించుతాయిగాని వారు బాగుపడే అవకాశం వుండదు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను విషయంలో వున్నటువంటి మెంబర్సులో ఒక పోస్టు ఖాళీగా వున్నది. దానిని భర్తీ చేయకుండా వుండిన సంగతి అందరికి తెలిసిన విషయమే ముఖ్యమంత్రిగారు యీడిమాండు పై యిచ్చిన నోటులో "The Commission also helps the Union Public Service Commission and other selecting bodies in the State' on occasions It acts with rectitude and impartiality necessary for maintaining the quality and the morale of the Public Services and the necessity for its existence cannot be questioned "

అని చెప్పారు. సర్వీసుకమీషన్ ద్వారా ఉద్యోగాలన్నింటికి సెలెక్షన్ చేయడం జరిగితే బంధుప్రీతి, ఫేవర్ టిజమ్‌కు అవకాశంలేకుండావుంటుంది. ఇదిఅందరు అంగీకరించే విషయమేనని చెబుతున్నాను వారేదైనా ఉద్యోగాలనివ్వదలచుకొంటే, దానికి సర్వీసుకమీషన్ అడ్డువచ్చినప్పటికీ, ఉద్యోగాలను సర్వీసుకమీషన్ పర్‌వ్యూనుండి తీసివేసి వారే డైరక్టుగా ఉద్యోగాలివ్వడం జరుగుతున్నది. మొన్న యీ మధ్య యీ హౌసులో సోషియల్ వెల్‌ఫేర్ డిమాండుపై చర్చ సందర్భంలో హేమలతగారి ఉద్యోగం గురించి చాలా గందరగోళం జరిగింది. ఆ ఉద్యోగానికి అనేకసార్లు ఎగ్జంషన్ యిచ్చి, సర్వీసుకమీషన్ పర్‌వ్యూనుండి తీసివేసి అర్హతలున్నా, లేకపోయినా ఉద్యోగం ఇవ్వడం జరిగింది. అలాంటి కేసులు అనేకం జరుగుతున్నాయి. ప్రతిశాఖలలోకూడ సీనియర్ ఆఫీసర్సు, మంత్రులు వారి బందువులకు, అనుయాయులకు మాత్రమే ఉద్యోగాలివ్వవలసినప్పుడు, ఆ ఉద్యోగాలను సర్వీసు కమీషన్ పరివ్యూనుండి తీసివేసి యివ్వడం జరుగుతున్నది. తరువాత మళ్లా without effect to that particular appointment అని మల్లా జి. ఒ. యిష్యూచేయడం పరిపాటైపోయింది. ప్రభుత్వం తమంతతాము ఉద్యోగాలిచ్చుకొంటె, యీ ప్రభుత్వంపై ప్రజలలో దురభిప్రాయం కలిగే అవకాశముంది. ఇలాంటి దురభిప్రాయాలను తొలగించుకోవాలంటే సర్వీసు కమీషన్ విషయంలో వారు కలుగజేసుకొనకుండా వుండాలి. అన్ని ఉద్యోగాలు సర్వీసుకమిషన్ ద్వారా యెన్నికచేయడం చాలా ముఖ్యమని మనవిచేస్తున్నాను. కమిషన్‌లో ఖాళీగావున్నటువంటి పోస్టును వెంటనే భర్తీచేసి, అన్ని శాఖలలో ఉద్యోగాలకు కమిషన్ ద్వారా సెలెక్షన్ చేయించడం చాల సబబుగా వుంటుందని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ విజిలెన్సు కమిషన్ గురించి వ్రాస్తూ The Commisson has crei ed a sense in the public that there is an agency that will attend to their comlaints. The Commis-

sion has not only been pursuing the cases of corruption but has been tendering its advice to the Government in regard to some delays, procedure and other connected matters" అని వ్రాశారు కాని నేడు ప్రజాభిప్రాయం మాత్రం దీనికి భిన్నంగావుంది. అది ఉన్నదనిగాని, పని చేస్తున్నదని గాని, కరప్షన్‌ను అరికట్టగలరని కాని వాటికి సంబంధిచిన విషయాలు వీరి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు, తొందరగా చర్యతీసుకొంటారనే విషయం ప్రజలలో లేదు. దీనిపై ప్రజలకు నమ్మకం లేనందున, అనేక విషయాలను ప్రభుత్వ దృష్టికిగానివిజిలెన్సు కమిషన్ దృష్టికిగాని తీసుకొని రాకుండా వుండడం జరుగుతున్నది ముఖ్యమంత్రిగారిచ్చిన ఉపన్యాసంలో యాంటీ కరప్షన్ గురించి వ్రాస్తూ .. .. ...

"During the year 1966, corrupt practices of different types and such as demand and acceptance of illegal gratification including attempts and abetments, possession of disproportionate assets, causing pecuniary advantage to contractors and suppliers and departmental misconduct, on the part of Government servants of various deparments of the State came to light. Enquiries disclosed that corruption is prevalent in the lower ranks as well as in the higher ranks by way of receiving bribes, mamools and supplies." అనే విషయాన్ని వారు నొక్కి చెప్పారు. యీ లంచగొండితనం పైనుండి క్రిందివరకు వున్నదని చెప్పడానికి ముఖ్యమంత్రిగారు దాయలేదు. దీనికి మూల కారకులు పెద్దపెద్ద ఆఫీసర్లు, మంత్రులని చెప్పవలసిన అవసరం లేదు. వారిపై వున్నటువంటి ఎలిగేషన్సును, చేయవలసిన పనులు చేయనందుకు, చేసిన అవినీతి విషయాలగురించి అందరూ యీ హౌసులో యిదివరకే చెప్పడం జరిగింది ప్రజలగోడు, వట్టి అరణ్య రోదనగా వుంటుందని కారణం వలన ప్రజలు ప్రభుత్వ దృష్టికి గాని, అధికారుల దృష్టికిగాని తీసుకొని రావడంలేదు దానివలన వారికి యే మాత్రం ప్రయోజనంలేదనే పూర్తినమ్మకం ప్రజలలోవుంది. విజిలెన్సు కమిషన్ పేరుతోనో, యాంటికరప్షన్ బ్యూరో పేరుతోనో, డిసిప్లినరీ ప్రొసీడింగ్సు కమిషన్ పేరుతోనో యెన్నో పనులు చేస్తున్నామనీ. ఎంతోమేలు జరిగిందనే విషయంకనుక ప్రభుత్వం చెబితే నమ్మసాధ్యం కాదని మనవి చేస్తున్నాను యాంటీకరప్షన్ ఉద్యోగులు యేదైనా కేసులు పట్టుకోవాలంటే వారికి వాహనాలు లేవు ఎవరో చెప్పినటువంటి వాహనాలపై వెళ్లి పట్టుకొనడం జరుగుతున్నది. వారికి రోజుకు 4.5 రూపాయలు భత్యమిస్తే, దానితో సరిపెట్టుకొని లంచగొండితనం లేకుండా పనిచేస్తున్నారని అనుకోవడం చాలా పొరపాటు. యాంటీకరప్షన్ ఒక పెద్ద లంచగొండి డిపార్టుమెంటుగా తయారైందని అందరికీ తెలిసినవిషయమే. పోలీసు శాఖలోని ఐ జి.పి నుండి క్రింది వరకున్నటువంటి అధికారుల ఆస్తులనుచూస్తే, అవి ఎలా వచ్చాయనే విషయం అందరూ అనుకొనేటటువంటి విషయం. లంచగొండితనం పైనుండి క్రింది వరకు వుందని చెప్పారు కనుక దానిని నిర్మూలించుటకు గట్టి కృషి చేయాలని మనవిచేస్తున్నాను. దానినిమిత్తం కృషి చేస్తున్నామని చెప్పడం యెప్పుడూ జరుగుతూనేవుంది. ఇది రోజు రోజుకూ పెరిగిపోతున్నది. కనుక ఆ శాఖలోని

ఉద్యోగులకు జీతభత్యాలు తదితర సౌకర్యములు కలుగచేసి యీ లంచగొండి తనాన్ని పూర్తిగా నిర్మూలించుటకు ప్రయత్నం చేయాలి. ప్రభుత్వ గారేజీలు ఇళ్లలోని ఫర్నీచర్ కూడా యిందులో నే చేరినద నే విషయంకూడా గమనించాలి. 5 లక్షల 87 వేల రూపాయల ఖర్చులో, రెండు గెస్టు హౌసులకు కాకుండా, వి ఐ.పి.ల వచ్చినప్పుడు వారికి చేసే ఖర్చు, మిగతా ....... ... ...
" The entire expenditure for furnishing the residences of Ministers and for holding State functions is also debited to the Head of Account referred to above " ప్రతి మంత్రిగారి యిళ్లలోకూడా ఫర్నిషింగ్ కూడా యీ హెడ్ నుండి రావలసివుంది. ప్రతివారికి స్వంత యిళ్లువున్నప్పటికీ, మంత్రి పదవులలో వుండగా 30,40 వేల రూపాయల ఫర్నీచర్ తెప్పించి, ప్రభుత్వ ఖర్చుతో వారి స్వంత యిళ్లను ఫర్నిష్ చేయడమనేది పరిపాటిగా పెరిగి పోతున్నది ప్రస్తుతం మనకున్నటువంటి ఆర్థిక యిబ్బందులలో యీ ఖర్చు తగ్గించాలి. ఖర్చుజరగకుండా వారు శ్రద్ధతీసుకుంటారని, అన్ని విధాలా వీలయినంతవరకు, వారు ముందుకువచ్చి సేవచేయడానికి ప్రయత్నం చేస్తారనీ భావిస్తూ యీ పద్దును మేము సపోర్టు చేయలేదనే విషయం మీ ద్వారా వారి దృష్టికి తీసుకొనివస్తూ శెలవు తిసుకొంటున్నాను.

శ్రీ పి వి. నరసింహారావు:-- అధ్యక్షా, దాదాపు 40 రోజులు యెంతో ఉత్సాహంతో, అన్ని పద్దులను గురించి విపులంగా నిర్మొహమాటంగా ఖచ్చితంగా, తమయొక్క అనుభవాలను యిక్కడ క్రోడీకరించి గౌరవసభ్యులు ఉపన్యాసాలు చేశారు. చాలా చక్కని సూచనలివ్వబడ్డాయి 6 వారాల పాటు గౌరవసభ్యులు యిక్కడ వుండి పనిచేశారంటే, వారికి వారికి కావలసిన సదుపాయాలగురించి అట్టేకొరత లేదని తెలుస్తున్నది 'రోజుకు రెండుసార్లు సమావేశము కావలసివచ్చినప్పటికీ నిరుత్సాహం లేకుండా బలహీనం కనబరచకుండా పనిచేశారంటే వారందరు చాలా అభినందనీయులు. అంతేకాకుండా వారికి సదుపాయాలు బాగావున్నాయనే దానికి కొంచెము ఆస్కారము లేదు. సదుపాయలివ్వదలిస్తే, యింకా కల్పించుటకు అవకాశం వుంది. వీలయినన్ని సదుపాయాలు కల్పించడం జరిగించి. ఇదివరకు డన్‌లప్ పిల్లోలు లేవు. ఇటీవల అవిరావడం జరిగింది నల్లుల బాధ నివారించుటకుగాను ప్రత్యేక కేటాయింపు చేసి యినుప మంచాలు కూడా తెప్పించారు ఇంక creature comforts గురించి కొంతచేయడానికి అవకాశము ఉన్నది. దాన్ని గురించి ఆలోచించ వచ్చును. ఈ Hospitals దోమలబాధలు గురించి గౌరవసభ్యులు చెప్పుతూ వచ్చారు. దానికి నేను ఒకసారి మనవి చేశాను. ఈ దోమల వల్ల మలేరియా వచ్చే ప్రమాదములేదు. కాని ఈ దోమల వల్ల నిద్రపట్టక పోవడం అనేది ఉండవచ్చును. దానికొరకుPraying చాలా friquent గా చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికొరకు ఉత్తరువులు కూడా ఇచ్చినాము. ముఖ్యంగా సభ్యులు ఇక్కడ ఒక నెల రోజుల పాటు ఉన్న సందర్భంలో, వాళ్లకు ఎక్కువ ఇబ్బంది లేకుండా spraying చేయాలని చెప్పడం జరిగింది. ఈ session లో చేశారో లేదో తెలియదుగాని, చేయమని చెప్పడం

జరిగింది అయితే అది చేస్తే 1,2 రోజులు అసౌకర్యంగా ఉంటుందని చేయలేదేమోగాని త్వరత్వరగా చేయమని మాత్రం ఉత్తరువులు ఇవ్వడం జరిగింది వీలైనంతవరకు మనకు ఉన్నటువంటి డబ్బులో తప్పక ఈ సంవత్సరంలో more efficient చేయించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పాము. మొన్ననే ఒక గౌరవసభ్యుడు కొత్త hostel లో రాత్రిపూట ఏవేవో జంతువులు వచ్చి వరండాస్‌లో ఉంటున్నాయి. వాటిని అక్కడనుంచి పంపించడానికి వీలులేకుండా ఉన్నదని చెప్పారు ఈ విషయం గురించి మన Legislative Secretary గారితో మాట్లాడాను. ఆ వైపు ఈ వైపు gates పెట్టించడానికి వీలవుతుందేమోనని. మరి gates వేస్తే, మేము రావడానికి ఇబ్బంది అవుతుందేమోనని చెప్పుతున్నారు కనుక gates పెడితే ఒక ఇబ్బంది, తీసివేస్తే ఒక ఇబ్బంది ఉన్నది. కనుక gates పెట్టి, అక్కడ ఒక gate keeper ను పెడితే బాగుంటుందేమోనని ఆలోచించాము. దానికి వీలైనంత త్వరలో చర్యలు తీసుకొంటాము. గున్నయ్యగారు శాసన సభ్యుల తరపున ఒక మంచి Trade Union పంథాలో చాలా demands చేశారు. మనమందరము ఈ నాడు ఏ పరిస్థితులలో ఉన్నామో ఆర్థికంగా ఎవరికి తెలియనిదికాదు. అనేక రాష్ట్రాలలో అనేక రకాలుగా జీత బత్యాలు, D A. లు ఉంటున్నాయి రాష్ట్రానికి రాష్ట్రానికి వేరువేరుగా ఉన్నాయి. అయితే మన పరిస్థితులలో మనము ఎదైతే చేసుకొన్నామో, అది విశేషంగా ఉన్నదని చెప్పడానికి వీలులేకుండినా మరి హీనంగా ఉన్నదని మాత్రం చెప్పడానికి వీలులేదు 250 రూ. లు జీతము All India level లో అంత తక్కువేమీ కాదు. బహుశా ఒక రాష్ట్రములో 800 వరకు ఉన్నదేమో, అంతకంటె అదనంగా ఏ రాష్ట్రంలోనూ లేదు అని నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు చెప్పగలను, మరి D. A. 16 రూ. లు ఇక్కడ ఇస్తున్నారు. Bombay లో (మహారాష్ట్రలో) 25 రూ. లు ఇస్తున్నట్లు నాకు జ్ఞాపకము. అన్ని రాష్ట్రాలలోను comprehensive గా చూచినట్లయితే, we are not at the bottom We are some thing in the middle, perhaps in the upper rung, not in the lower rung. అందుకని మనకు ఇస్తున్నటువంటిది చాలును అని చెప్పను. లేకపోతే ఇంతకంటే ఎక్కువ ఇవ్వడానికి వీలులేదు అని చెప్పను. కాని ప్రస్తుత పరిస్థితులలో దీనితో సరిపెట్టుకోవడం మన కర్తవ్యము అని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—కనీసం travelling లో, Railway లోను, Buses లోను, passes ఎందుకు ఇవ్వకూడదని.

శ్రీ పి. వి. నరసింహారావు :—మనదగ్గర National transport ఒకచోట ఉంటే, ఒకచోట ఉండకపోవడం వలన ఇబ్బంది ఉన్నది. Pass system ప్రారంభించినట్లయితే, దాంట్లో ఉన్నటువంటి సాధకబాధకాలు ఏమిటో పరిశీలించి ప్రస్తుతానికి అది practical గా కనుపించడంలేదని అనుకొన్నాము అయితే దానిని మళ్లీ పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాము. కాని transport system లో ఒకేఒక command లేనంతవరకు కాస్త ఇబ్బందిఉంటుంది. ఇతర రాష్ట్రాలలో

కూడా చాలా రాష్ట్రాలలో ఇది ఇచ్చినట్లులేదు. ఏదో ఒకచోట ఇచ్చినారని అన్నారు. దాన్నిగురించి వివరాలు లేవు.

శ్రీ టి. నాగిరెడ్డి — Bengal లో trains కు ఇచ్చారు Kerala లో buses కు ఇచ్చారండి.

శ్రీ పి. వి. నరసింహారావు:— దానిని మళ్ళీ పరిశీలిస్తాము. అది impracticable అనే నిర్ణయానికి రావడంజరిగింది However, I will certainly examine it again

శ్రీ జి. శివయ్య·— Central Government తో మాట్లాడి, Railway pases ఇప్పిస్తే సభ్యులు అన్ని ప్రాంతాలు తిరిగి ఎక్కడెక్కడ ఏయే defects వున్నాయో అవి మీ దృష్టికి తీసుకురావడానికి వీలుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:— అందరికి Railway passes ఇస్తే passengers కు చోటులేకుండా పోతుందేమో! దీన్నిగురించి కూడా కాస్త informal గా discuss చేయడంజరిగింది బహుశా దీనికి Central Government వారు ఒప్పుకోకపోవచ్చు అని అనుకొంటున్నాము

ఒక Library గురించి చెప్పారు, Books తక్కువగా ఉన్నాయని అంటే నేను అంగీకరించను. ఎందుకంటే, ఈ నాటి వరకు ఏ మానవుడు ముట్టనటువంటి, అస్పృశ్యమైనటువంటి పుస్తకాలు వేలకొలది ఉన్నాయి. అయితే ఈ సంవత్సరం పుస్తకాలకు కేటాయంపు తగ్గించారు అంటె పుస్తకాలు లేకుండా ఏమీకాదు. కావలసినన్ని పుస్తకాలు ఉన్నాయి we have got a very well equipped library,

श्री बद्रीयिशाल पित्ती :—फिर भी बहुत सी पुस्तके नही है। नदर्भ ग्रन्थ नही हैं। वाईट पेपर जो हैदराबाद के बारे मे निकला था वह नही है .

श्री पी. वी. नरसिंहाराव ·—ठीक है मैं भी, एमी बहुत सी पुस्तको की सूचि दे सकता हू जो नही है। मगर यह भी देखना चाहिये कि जो पुस्तके हैं वह इस्तेमाल की जारही है या नहीं। अगर आप कुछ पुस्तके चाहते है तो उनकी सूचि दीजिये। उनको मगाने की कोशिष करेगे इस में कोई दुश्वासी नही होगी।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Library పుస్తకాల కేటాయింపులో చాలా తగ్గించారండి.

శ్రీ పి. వి. నరసింహారావు.— ఎంత తగ్గించినా గా. సభ్యులకు అసౌకర్యం జరిగేట్లుగా, వారు కోరే పుస్తకం దొరకదనే యిబ్బంది వచ్చే పరిస్థితిలో మాత్రం లేదు. బద్రివిశాల్ పిట్టీగారు చెప్పినట్లు ఏమైనా కొన్ని పుస్తకాలు ఎక్కడైనా దొరకలేదంటే— నాకు కూడ కావలసిన ఒక పుస్తకం దొరకలేదంటే— తెప్పించడంలో oversight జరగవచ్చునుగాని అసలు పుస్తకాలు లేవనే పరిస్థితిగాని, లేక చాల అవసరమైన పుస్తకాలు తెప్పించడం

లేదనిగాని అటువంటిది లేదు. సూచనలు యివ్వవచ్చును. నేను కూడ కొన్ని పుస్తకాలు సూచించి తెప్పించాను నేను చదవాలనుకొన్నవి లైబ్రరీలో లేవన్నప్పుడు నేనుకూడ సూచించగా తెప్పించడం జరిగింది గౌ. సభ్యులు కూడ మన లైబ్రరీలో ఏవైనా పుస్తకాలు ఉండవలసినవని భావిస్తే తెప్పించడం జరుగుతుంది ఈ ఒక్క సంవత్సరం తగ్గింపు చేశాము— ఈ తగ్గింపు యిలా ఉండేదికాదు. మన లైబ్రరీ ఉత్తరోత్తర అన్ని రకాలైన ఉపయోగమైన పుస్తకాలతో అలరారుతూఉండాలనే కోరిక ప్రభుత్వానికి ఉన్నది.

శ్రీ టి నాగిరెడ్డి:— కనీసం సెంట్రల్ గవర్నమెంటువి ముఖ్యంగా కోడ్స్ గాని లేక యితర రాష్ట్రాల చట్టాలు, రిపోర్టులు గాని తెప్పించుకొనుటకు వీలుంటుందిగదా.

శ్రీ పి వి. నరసింహారావు:—సెంట్రల్ గవర్నమెంటువి తెప్పించుకోవచ్చును. ఇతర రాష్ట్రాలవాటికి ఒక ప్రయత్నం చేయవచ్చును— reciprocal basis పైన తెప్పించుకోవచ్చును. మనవి వారికి పంపి, వారివి మనకు వచ్చేట్లు చేసుకోవచ్చును. కొంత correspondence జరిగినట్లు విన్నాను— pursue చేస్తాము.

ఈ లెజిస్లేచర్ డిపార్టుమెంటు గురించి చెప్పారు— అవి పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరించాలని, ఇతర డిపార్టుమెంట్సుతో ఏ సంబంధము లేకుండ స్పీకరుగారి ఆధ్వర్యంలో నడవాలని చెప్పారు ఇప్పుడున్న పరిస్థితులలో వారు చెప్పిన దానికి చాల భిన్నంగా ఏమీలేదు. ఈ వర్కింగ్ లో ఎక్కడా కూడ స్పీకర్ గారి ఆధ్వర్యానికిగాని, లెజిస్లేచర్ function స్వాతంత్ర్యానికిగాని భంగకరమైన పరిస్థితి ఎన్నడూ తటస్థించలేదని గౌ. సభ్యులకు మనవి చేస్తున్నాను. పార్లమెంటులో కాస్త దీనికన్న భిన్నంగా ఉన్నది. కాని ఇతర రాష్ట్రాలలో చూచారు. దీనికి సంబంధించిన డిపార్టుమెంటో, ఒక మంత్రియో ఉండకతప్పదు— దీని పరిపాలనకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొనుటకు ఉండాలి. ఆ నిర్ణయాలు స్పీకరుగారుగాని. చైర్మన్‌గారుగాని తీసుకొనడం బాగుండదు, అట్టిది భావ్యంగా ఉండదు. వారి హోదాలో వారిని ఉంచుతూ day to day కొన్ని affairs ఉంటాయి, వాటికి ఒక మంత్రి అవసరం. ఒక డిపార్టుమెంటులో చేర్చడం కూడ అనివార్యం అవుతుంది. దీనివల్ల Legislative functioning లో ఏ విధమైన dependence గాని, స్వాతంత్ర్యానికి భంగకరమైన విషయంగాని జరగలేదని కూడ మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— పార్లమెంటులో ఉన్నటువంటి ఆ structure కు యీ structure కు తేడా ఏమి?

శ్రీ పి. వి నరసింహారావు:— తేడా ఉన్నది.

శ్రీ టి. నాగిరెడ్డి:— పార్లమెంటు ఫంక్షనింగ్ కు దీనికి తేడాఉన్నటువంటి దానివల్లనే— యితరత్రా అని కాదు.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆ structure — అక్కడ డిపార్టుమెంటల్‌గా Government of India తో పార్లమెంటుకు ఉండే సంబంధాలను, ఇక్కడ స్టేటుగవర్నమెంటికి, ఇక్కడ లెజిస్లేచరుకు ఉండే సంబంధాలతో పోల్చి చూస్తే— on paper కొంత difference కనబడుతుంది. In functioning no difference

Sri T. Nagi Reddy — It connot be, if there is a difference on paper there will certainly be some difference in functioning

శ్రీ పి. వి. నరసింహారావు — Formal గా files ఎలా circulate అవుతున్నవని difference గాని దానివల్ల గౌ సభ్యులకుగాని, లెజిస్లేచర్ గౌరవానికిగాని, independence కు గాని భంగం వాటిల్లుతోందనే విషయం కాదు, అటువంటిది జరగలేదు, జరగదు— అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— శ్రీ వి. బి. రాజుగారి Land Revenue Bill— దాని క్రింద సంతకము చేసినది— G V Choudary Secretary to Legislature Deparnment— అని ఉన్నది, Assembly నుంచి అని కాదు, Department నుంచి వస్తోంది. Department అని ఎప్పుడు ఉంటుందో, అప్పుడు దానికి కంట్రోలు వస్తుంది. Assembly నుంచి వ్రాయడం లేదు.

శ్రీ పి. వి. నరసింహారావు — డిపార్టుమెంటుగా కొన్ని కొన్ని కార్యక్రమాలు చేయవలసియుంటుంది. సెక్రటేరియట్‌తో సంబంధం పెట్టుకొని దానికి ఒక మంత్రి ఉండవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ కూడ Minister for Parliamentary Affairs— చూస్తారు కాని functioning లో స్వాతంత్ర్యాన్ని కించపరచడానికిగాని కుంచించడానికిగాని యీ రూల్సులో గాని set up లో గాని ప్రయత్నం జరుగుతోందని చెప్పితే పరిశీలిస్తాను కాని అటువంటిది జరుగుటలేదు, జరగదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Administrative functioning ఉంచుకోండి. కాని Legislative Assembly Secretary—అనండి Government Secretary—అనేది ఏ కాగితంమీద వ్రాసినా House లో interfere అవుతుంది' వనికిరాదు. మాకు సంబంధించినంతవరకు మేము గవర్నమెంటుకు అడ్రెస్ చేయము.

శ్రీ పి. వి. నరసింహారావు —దానిలో అటువంటి పరిణామం వుండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఉన్నది స్పీకర్ గారిదృష్టికి తెచ్చాము— Secretary to Government, Legislature Department అని ఉన్నది. మాకు ఎందుకు ? అసలు Assembly—autonomous body Administrative గా internal గా ఒక డిపార్టుమెంటుగా ఉంచకూడదు. మేము ఉత్తరాలు వ్రాసే

టప్పుడు, మాకు కాగితాలు యిచ్చేటప్పుడు—Secretary, Legislature Department—అని వ్రాయడం—ఇది డిపార్టుమెంటా? Legislature—formed under constitution

Sri P V Narasimha Rao —This appears to be a distinction without a difference and we will further go into it Actually we are drafting the new Rules of the Assembly also

Sri T Nagi Reddy —If it is a distinction without a difference, then why not we ask Parliament to adopt our method ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారి దృష్టికికూడ తెచ్చాము.

Sri P V Narasimha Rao — Historically speaking—the Parliament came to hold that position under certain peculiar circumstances which were not repeated in any State including ours

Sri T Nagi Reddy :— I would like to remind that one of our main demands of the National Movement when the previous Legislative Assembly or whatever it was called, was functioning at the time of Vallabhai Patel, was that the Parliament should have an independent basis without control from the Government and I think the great Speaker he was, he got certain things done on that basis I think it is very necessary we follow the substance of what obtains in Parliament in our Assembly, that has been my submission

Sri P V. Narsimha Rao — That is what I have said and I still maintain that there is no departure from the substance of independence or autonomy or the dignity or in any respect I do not agree that there is any difference, it is only formal దాని details లోకి పోతే I am prepared to discuss with him, Sir, but there is no time for me. కాని దానిని మనం యిక్కడ పూర్తిగా 100% కాపీ చేయడానికి అవకాశం ఉండదు. దానినిగురించికూడ పరిశీలించాము. ఇంకా పరిశీలించడానికి అవకాశం ఉంటుంది

Sri T Nagi Reddy — Sometimes the forms are as important as the contents—Form and substance come into clash if they are not correlated with each other

శ్రీ పి వి. నరసింహారావు — 'Sometimes' అనేది నిజమే కాని జరిగికూడ formal difference ఉన్నా, యిక్కడ substantial difference ఏమీ లేదు. అటువంటిది యింతవరకు జరగలేదు.' Sometimes ' నరే. But this time is not included in those "sometimes"

Sri T Nagi Reddy —Let us not create that 'time'.

శ్రీ పి. వి. నరసింహారావు :—Offical language గురించి మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పడం జరిగింది ముఖ్యమంత్రిగారు ఒక వాగ్దానం చేసియున్నారు ఇప్పుడు 20; 21 డిపార్టుమెంట్లలో నడుస్తున్నది, ప్రయోగిస్తున్నారో లేదో చూడటానికి ఒక కమిటీని వేస్తామని చెప్పారు. త్వరలో ఆ కమిటీని వేయబోతున్నాము. ఆ కమిటీని వేస్తే యింకా యితోధికంగా దీనిని

ఉపయోగంలోకి తేవడానికి కావలసిన చర్యలు ఏమిటి అనేది ఆ కమిటీ సూచిస్తుంది. ముందే యింతవరకు తీసుకొన్న చర్యలు టేబుల్ మీద ఆన్సరులో పెట్టారు. కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నవి. అనతికాలంలో యిితోధికంగా దాని ప్రయోగం మన పరిపాలనా వ్యవహారంలో జరపడానికి అవకాశం ఉంటుందని ఆశిస్తున్నాను.

గవర్నరుగారి ఆఫీసు గురించి చెప్పారు. అది లెజిస్లేచరుకు సంబంధించి లేదు.

Second Chamber—అవసరమని చెప్పారు. అది stock criticism, stock argument అక్కడ రాజ్యసభవద్దని, ఇక్కడ లెజిస్లేటివ్ కౌన్సిల్ వద్దని, కౌన్సిల్ వారే చెప్పారు అక్కడ. అంటే అది consent decree లా తీసుకొనుటకు వీలు లేదు వారు చెప్పారని పెట్టడంగాని, చెప్పారని తీసివేయడంగాని జరగదు. అవి డెమాక్రసీలో అవసరం ఉన్నది. They are playing a role కాబట్టి అవసర మని అనుకున్నంతవరకు అవి ఉంటాయి, వాటి role తప్పక play చేస్తాయి. ప్రస్తుతానికి వాటిని scrap చేయవలసిన అవసరం కనబడుటలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి — కొన్ని స్టేట్సులో యివి లేవు. అయినా పని నడుస్తున్నది ఆంధ్రరాష్ట్రంలో యిక్కడికి వచ్చేవరకు కౌన్సిల్ లేదు. అయినా function చేశాము

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆంధ్రలో లేదు, హైదరాబాదులోను లేదు. ఇప్పుడు పెద్ద రాష్ట్రం కాబట్టి అవసరం వచ్చింది.

శ్రీ టి. నాగిరెడ్డి —పెద్ద రాష్ట్రం అయి, పెద్దగా ఖర్చు పెట్టుతూ ఏమి సాధించాము ?

శ్రీ పి. వి నరసింహారావు –ప్రతి పెద్ద స్టేటుకు—మహారాష్ట్ర, మద్రాసు, బెంగాల్, యు.పి.—అటువంటి ప్రతి స్టేటుకు Second Chamber ఉంది. అది లేకపోతే importance తగ్గడంతప్ప మనకు లాభించేది లేదు. దాని అవసరం గుర్తించరు. It is a recognised institution in a Parliamentary democracy So, it is there అందువల్ల దీనిగురించి కొందరు academic గా కావాలనిగాని, కొందరు వద్దని చెప్పడంగాని ప్రత్యేకంగా యీ చర్చలలో తేలవలసిన అవసరం లేదు.

శ్రీ కె. బుచ్చినాయుడు (కొవ్వూరు) :—లెజిస్లేటివ్ అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్—యీ రెండూ ఉన్నచోట్ల అసెంబ్లీలో ఒక పార్టీ అధికారంలోకి వస్తుంది, కౌన్సిల్‌లో ఇంకొక పార్టీకి మెజారిటీ వస్తుంది. ఈ విధంగా కొన్ని స్టేట్సులో చూస్తున్నాము—clash, troubles వస్తున్నవి. ఆ clash avoid చేయ డానికి వీలుంటుందికదా ?

శ్రీ పి వి. నరసింహారావు :—డెమాక్రసీలో అనేకచోట్ల అనేక clashes వస్తూంటాయి అది ప్రభుత్వాన్ని నడిపేవారి జీనియస్‌మీద ఆధారపడి ఉంటుంది మనం చూస్తున్నాము—అనేక శాసనసభలు ఉన్నవి— అన్నీ ఒకేరకంగా function చేస్తున్నవా అంటే లేదు. అక్కడ ఉండే గౌ సభ్యుల స్వభావాన్నిబట్టి ఉంటుంది—వారు develop చేసుకున్న traditions బట్టి ఉంటుంది డెమాక్రసీలో తప్పక clashes వస్తాయి. American constitution elaborate గా తయారు చేసినప్పటికి ప్రతి చిన్న విషయంలో clashes వస్తున్నవి , కోర్టుకు వెళ్లుతున్నారు—వారిచ్చే pronouncements ప్రకారం interpretation లో clashes వస్తున్నవి అందువల్ల యిది అనివార్యం. After all democracy is the substitute for lawlessness అంతకన్నా ఏమీలేదు. ఇది లేకపోతే ఏమి ఉంది? లా ఆఫ్ ది ఇంగిల్ తప్ప ఇంకొకటి ఎమీలేదు దానిని కావద్దు అనుకొన్నప్పుడు ఇక్కడకూడ ఆమాత్రం క్లేసస్ లేకుండా ఎట్లా జరుగుతాయి? అందువల్ల ఏ విధంగా మనం చూసినప్పటికి క్లేషస్ అక్కడక్కడ వస్తాయి వాటిని రిసాల్వ్ చేసేటటువంటి జీనియస్ మనలో ఉండాలి. ఉన్నదనే మనము నమ్ముతున్నాము భారతీయులు ఉంది అనే విషయం నిరూపించినారు. అటువంటి సందర్భం మనకు ఏమీ అవసరం లేదని మనవిచేస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గౌరవ సభ్యులు అందరూ—అన్ని పక్షాలవారు—తమరు, డిప్యూటీ స్పీకర్ గారు తమరిద్దరు లేనప్పుడు ప్రిసైడ్ చేసినటువంటి పేనల్ ఆఫ్ చైర్‌మెన్ అందరు ఎంతో శాంతియుతంగా, ఎంతో సక్రమంగా, ఎంతో హుందాగా మనయొక్క డిగ్నిటీకి ఏ విధమైన భంగము లేశమాత్రమైనా రాకుండా నడుపుతూ వచ్చినాము. ఆంధ్రప్రదేశ్‌లో సదాచారములను, సత్‌సాంప్రదాయములను మనం నిర్మించినాము. ఈ సత్ సాంప్రదాయములు, సదాచారములు ఎల్లకాలం ఇలాగే ఉంటాయని నేను ఆశిస్తున్నాను, అందరము ఆశిస్తున్నాము. దానికొరకు మనం అందరము ప్రయత్నం చేయటానికి ఇపుడుకూడ మనం ఒక సంకల్పం చేయాలని మనవి చేస్తున్నాను ఈ పద్దు సందర్భంలో ఆ సంకల్పాన్ని మనమందరం పునరుద్ఘాటించాలని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు . —తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టే సందర్భంలో తెలుగు పదాలను తెలుపుతూ ఒక పుస్తకం ముద్రించబడింది అన్నారు. ఇంకొకటి-తెలుగులో మాదిరి లేఖలు, మెమోలుకూడ-ఒక పుస్తకం ప్రచురించబడింది అని ఉన్నది ఈ రెండు పుస్తకాలుకూడ కొత్త సభ్యులకు అందజేయటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. వి నరసింహారావు·—ఇదివరకు కాశీశ్వరరావుగారి ఆధ్వర్యంలో తయారైన గ్లాసరీ పుస్తకం ఇచ్చారని అనుకొంటున్నాను. కొత్తగా ఎన్నికైన సభ్యులకు కాపీలు అందజేయబడతాయి.

శ్రీ బి. నరసింహారెడ్డి — తెలుగు అధికారభాషగా తీసుకువచ్చి చేసే ప్రయత్నం ప్రయోగదశలో ఉన్నట్లుగా—ఆ ప్రయోగ దశకూడ అనతికాలంలో

వస్తుందనే అర్థంలో మంత్రిగారి సమాధానం ఉన్నది. అధికారభాషగా తెలుగును-ప్రయోగదశగా కాకుండా, ఆచరణదశగా ఆంధ్ర ప్రభుత్వం ఎంత కాలంలో తీసుకు రాగలుగుతుంది ?

శ్రీ పి వి. నరసింహారావు —ఇందులో ప్రయోగదశ, ఆచరణదశ యీ రెండూ వేరే దశలుకావు, అంతా ఒకటేదశ. ప్రయోగం అంటే యూజ్ చేయటం అన్నమాట. ఆయా కార్యాలయాల్లో తెలుగును ప్రయోగిస్తున్నారు అంటే తెలుగును వాడుతున్నారు, ఉపయోగిస్తున్నారు—అనే మాటగాని వేరు కాదు ఒక శబ్దం తెలుగు శబ్దాన్ని ప్రయోగిస్తున్నారా, ఇంగ్లీషు శబ్దాన్ని ప్రయోగిస్తున్నారా అంటే—ఇంగ్లీషును క్రమేణా తగ్గించి తెలుగు ప్రయోగాన్ని మనం పెంచటం అనిగాని—ప్రయోగం అంటే ఎక్స్‌పెర్‌మెంట్ అన్న దృష్టి కాదండి

శ్రీ జి లచ్చన్న —సాధారణంగా వాడుకలో మనం ఉపయోగించేది—ఎక్స్‌పెర్‌మెంట్‌గా తీసుకొన్న కార్యక్రమానికే ప్రయోగదశ అని మనం ఆచరణలో అనుకొంటాము

శ్రీ పి వి. నరసింహారావు —అది ఎంతవరకు జరుగుతున్నది అని చూడటానికి ఒక కమిటీ వేస్తున్నాము ఆ కమిటీవారు చెప్పిన ప్రకారంగా ఇంకా ఇతోధికంగా జరగటానికి ప్రయత్నము చేస్తాము. కాని ఇది ఏదో ఎక్స్‌పెర్‌మెంటల్ దశలో ఉంది; దీనిని మళ్ళీ ఆచరణ దశకు తేవటానికి ఇంకొకదశ ఇందులో ఉంది, అనేమాట కాదు, ప్రయోగించటం అన్నమాట నేను ఎందుకు ప్రయోగించానంటే, శబ్ద ప్రయోగాన్ని గురించి మాత్రమే నేను చెప్పాను మన పార్‌లెన్స్‌లో ఇంగ్లీషు పదాలబదులు తెలుగుపదాలు వాడబడుతున్నాయా, ప్రయోగించబడుతున్నాయా అనేదానినిగురించి మాత్రమే-ఆ సందర్భంలో ప్రయోగం అనే శబ్దాన్ని నేను ప్రయోగించాను.

ఒక గౌ. సభ్యుడు —ఆల్‌రెడీ అఫీషియల్ లాంగ్వేజ్ తెలుగు అన్నారు. ఇపుడు తెలుగు అఫీషియల్ లాంగ్వేజ్‌గా ఉన్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు .— ఆ చట్టం వారు కాస్త పరిశీలిస్తే తెలుస్తుంది. ఆ చట్టం ప్రకారం ఏ ఏ మేరకు దానిని వాడుకలోకి తేవాలో ఆ మేరకు తప్పక తేవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీ పి సుబ్బయ్య — మంత్రిగారు చెబుతుంటే అంతా సక్రమంగా జరుగుతున్నట్లుగా ఉన్నది. నేను, కొంతమంది ఎం. ఎల్. ఏలము కలిసి న్యూ ఎం. ఎల్. ఏ క్వార్టర్స్ వార్డెన్‌గురించి ఒక కంప్లెయింట్ 19వ తేదీ మంత్రిగారికి చేశాము. వారు ఇంతవరకు దానినిగురించి విచారించి దాని పరిస్థితి ఏమిటి అన్నది ఆలోచన చేయలేదు. అక్కడ జరిగే పరిస్థితులు చాలా ఇదిగా ఉన్నవి అనుకోండి చెప్పనక్కరలేదు; తర్వాత మీరే తెలుసుకొంటారు.

ఇంకొక విషయం—ఫ్యాన్‌ను పిలిపించటానికి కొన్ని వేల రూ లు ఖర్చుపెట్టి ఒక బటన్ పెట్టారు ఆ బటన్ ఉపయోగంలేదు దానికి చేసిన ఖర్చు ఉపయోగం లేకుండా పోయింది

శ్రీ పి. వి నరసింహారావు :—ఫ్యాన్ లేదనా ? గంట మ్రోగదనా ?

శ్రీ పి. సుబ్బయ్య :—అసలు ఫ్యాను రావటంలేదు. గంట మ్రోగటం లేదు. ఫోన్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆ బటన్ బెల్ ఎందుకు మ్రోగటంలేదో, ఫ్యాను ఎందుకు రావటంలేదో తెలుసుకొందాము. ఒక పెద్ద ఆఫీసర్ గురించి చెప్పినపుడు ఒక వారం రోజులలోనే ఎట్లా......

ఒక గౌ. సభ్యుడు :—సభ్యులకు సర్వీసు స్టాంప్స్ అందజేసే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు.

శ్రీ ఎం. వి. రాజారావు (మడకసిర) :— అధ్యక్షా, ఇక్కడ జరిగే విమర్శలుగురించి, ఇక్కడ చేసే సూచనలు గురించి ప్రభుత్వంవారు ఏమి పరిశీలనచేసి ఏమి యాక్షన్ తీసుకొంటారో, ఆయా సభ్యులకు తెలియజేస్తే బాగుంటుంది ఇపుడు కాకపోయినా మీకు వీలున్నప్పుడు తర్వాత ఆయా సభ్యులకు, ఆయా విషయాలలో—"మీరు చేసిన సూచనలు, మీరు చేసిన విమర్శలు యీ విధంగా పరిశీలింపబడినవి, ఈ యాక్షన్ తీసుకోబోతున్నాము" —అని చెబితే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, లెజిస్లేచర్‌కు సంబంధించిన విషయాలు నా సహచరులు హెల్త్ మినిస్టర్‌గారు సమాధానం చెప్పారు. గౌ. సభ్యులు ఇంకా అనుమానాలు తీర్చుకొనేటప్పటికి నాకు అవకాశం లేకపోతుం దేమోనని అనుకొన్నాను. అయినప్పటికి మీరు దయతో పిల్చినారు. మన శాసనసభ (నేను ఇదివరకు చెప్పాను, ఇపుడు చెబుతున్నాను, ఇకముందు చెబుతానుకూడ) కార్యక్రమాలు చాలా హుందాతో, గౌరవప్రదంగా, గౌ. సభ్యులు సెల్ఫ్ రెస్ట్రెయిన్ట్ పెట్టుకొని—తమరు చక్కగా యీ కార్యక్రమములు నిర్వహించినందుకు తమకు, గౌరవసభ్యులందరికి, శాసనసభ మొత్తానికి నేను కృతజ్ఞతలు వెల్లడిస్తున్నాను. ఈ సమావేశాలు ఇన్ని రోజులు అయినప్పటికీ, ప్రతిరోజూ ఉదయం సాయంత్రం కూర్చోవటం అలవాటు అయినప్పటికీ, కొత్తగా ఎన్నికల్లో చాలామంది కొత్త సభ్యులు వచ్చినప్పటికీ—మంచి చక్కని ఉపన్యాసాలు చేసినారు నేను ఏదో వారిని పొగడటానికి చెప్పటంలేదు. వారు నూతనంగా వచ్చినప్పటికీ మంచిమంచి సలహాలు ఇవ్వటం జరిగింది. అవి మన ఎడ్మినిస్ట్రేషన్‌కుగాని, మంత్రులకుగాని ఉపయోగ పడతాయని నేను భావిస్తున్నాను. ఏదైతే మంత్రులు సమాధానం చెప్పారో, వాటికే సమాధానం ఉన్నది. కడమవాటికి సమాధానం లేదు అనే భావం ఉండవలసిన పనిలేదు.

ఇక్కడ చెప్పిన ప్రతి ఒక సలహా డిపార్టుమెంట్‌కు పోతుంది. డిపార్టుమెంట్స్ వారు కూడ దానిపైన నోట్స్ వ్రాసుకోవటం దానిపైన తగిన సమాధానాలు మంత్రులకు తెలియజేయటం జరుగుతుంది లచ్చన్నగారు మాట్లాడుతూ శాసన సభ్యులు వ్రాసిన ఉత్తరాలకు సమాధానాలు రావటం న్యాయం అని చెప్పినారు. తప్పకుండా అవసరమే. కాదు అని నేను అనటంలేదు. వారు చెప్పింది ఏమిటంటే—ఏదో గుమాస్తా పంపేదానికంటె మంత్రులే సమాధానం పంపిస్తే గౌరవంగా ఉంటుంది అన్నారు. ఆక్షేపణ ఏమీ లేదండి. నేను అదేమాదిరిగా వేయటానికి, నా సహచరులు కూడ అదేమాదిరి సమాధానాలు–మంత్రులే ఉత్తరాలు వ్రాయటానికి ఏమీ ఆక్షేపణ లేదు. మామూలుగా చాల వస్తూ ఉంటాయి కాబట్టి ordinary routine లో acknowledgements జరుగుతాయి. ప్రత్యేకమైన important letters ఉన్నప్పుడు మినిస్టరే సమాధానాలు చేయడం యిప్పుడు ఉన్నటువంటి అలవాటు. కాని అదికూడ అవసరం అని మీరు తలచే పక్షంలో దానికి పెద్ద ఆక్షేపణ ఏమిలేదు. అయితే ఈ సమాధానాలు చెప్పే టప్పుడు నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. వారుకూడ చెప్పినారు ఒక సమాధానం మొదలే కాకుండా పరిశీలన జరిగిన తరువాతకూడ ఆ విషయం గురించి చెప్పవలసినదని వారు చెప్పినారు అదికూడ చెప్పవలసిందే. కాని వాటిల్లో కొన్నిటికి వ్యవధి ఎక్కువ కావచ్చు, కొన్నిటికి తక్కువ కావచ్చు విషయాన్నిబట్టి ఉంటుంది. ఆ ఏర్పాటుకూడ చేస్తాము కాని ఒక exception ఉండాలి. Services విషయంలో వ్రాసినప్పుడుమట్టుకు సమాధానం expect చేయకూడదు. అది ఒకటి మినహా public విషయాలలో ప్రాజెక్టులు, health, roads, development కార్యక్రమం యిటువంటి సందర్భాలలో వ్రాసినప్పుడు మామూలు సమాధానం చెప్పడం కాకుండా దానికి తగిన ప్రత్యుత్తరంకూడ పంపించేటటువంటి ప్రయత్నం సాధ్యమైనంతవరకు త్వరగా చేస్తాము అని మనవి చేస్తున్నాను. Questions కు సమాధానాలు అప్పుడప్పుడు తమరుకూడ అన్నారు.

Information ఎక్కువగా లేకపోతోంది అనే మాట వారు చెప్పినారు. నా స్వానుభవంలో చూచినాను. నా సహచరులు సమాధానాలు చెప్పే టప్పుడు చూశాను. ఒక్కొక్కసారి least imagination ఉన్నప్పటికినీ ఆ సమాధానంలో ఉండవలసింది ఉండడంలేదు. దానికి నేను మళ్ళీ Secretariat కు ప్రత్యేకమైన instructions యిస్తున్నాను. ఈ questions departments కు పంపుతూ ఉంటే అక్కడ పంపించేటటువంటి ఆయన సూటిగా ఆ ఒక్క మాటకే సమాధానం చెప్పే పద్ధతి కాకుండా ఏమేమి supplementaries రావడానికి అవకాశం ఉన్నదని కొంత imagination excercise చేసి సమగ్రమైన information వచ్చేదానికి ప్రయత్నం చేయాలని instructions యిస్తాము. I felt very inconvenient sometimes, when possible supplementaries could not be answered for want of information I will instruct the Departments concerned Sir, to pay more attention so far as supplying of information is concerned Administrative Reforms Committee సంగతి చెప్పారు వచ్చినటువంటిది తమకు తెలుసు. గౌరవసభ్యులు కూడ చర్చ చేసినారు. మేము first week of August లో meeting పెట్టుకుంటున్నాము,

Heads of departments and Secretariat merger అనేది ఏ వేవో కొన్ని సామాన్యమైన సిఫార్సులు ఉన్నాయి. వాటిపైన నిర్ణయించేయడం చాల సులభం. Number చెప్పాలంటే 40, 50 పైన ఉన్నాయి. రెండురోజులు కూర్చోవచ్చు ఒక decision తీసుకోవచ్చు. That is not important, there are some matters..which are ఇదేదో అంత సులభంగా నిర్ణయం చేయగలిగిందికాదు అయినప్పటికి ప్రయత్నం చేస్తున్నాము దానికి ఒక note కూడ తయారు చేసుకున్నాము ఆలోచిస్తున్నాము లచ్చన్నగారు అన్నారు, రామనాథం గారు repeat చెసినారు. మమ్మల్ని consult చేస్తాము అంటారేగాని consult చేయడం లేదు అని. నేను ready గానే ఉన్నాను. 3rd నే పెట్టదలచుకొన్నాము first week లో. ఇదేదో నిర్ణయం చేయాలి అని అనుకుంటున్నాము దీనిలో సాధక బాధకాలు వారు కూడ తెలుసుకోవడము అవసరమే. మంచి చేస్తామనే దానిలో ఉండే మంచిచెడ్డలు ఆలోచించాలనే గాని దీనిలో యిదమిద్ధంగా యిదేఉండి తీరాలి. అదే ఉండి తీరాలి అనేఅభిప్రాయం ప్రభుత్వంలో సభ్యులకు గాని ఎవరికి లేదు. కొన్ని యిబ్బందులు ఉన్నాయి గౌరవసభ్యులకు, leaders of the opposition కు కూడ యిప్పుడే notice గా చెపుతున్నాను. August 3rd న evening న meet అవుతాము. కొంతమంది officers ను పిలుస్తాము. కొంతమంది మంత్రులము కూడ ఉంటాము.

వారుకూడా దానిలో మంచిఏమిటో చెడ్డ ఏమిటో. దానిలో ఉన్నయిబ్బంది ఏమిటో తెలుసుకోవడము మంచిది. వారి సలహాలను కూడ గౌరవవించడానికి ఏమీ అక్షేపణ లేదని నేను మనవి చేస్తున్నాను. Department of Information గురించి చెప్పారు. మొన్నవారు లేరుగాని గౌరవ సభ్యులు చాలమంది దానిని సమర్థించినారు. Democracy లో public కు ప్రభుత్వాలకు, ప్రభుత్వాలకు public కు ఒక విధమైన అవినాభావ సంబంధం ఉండాలి. వాళ్ళ అభిప్రాయాలు, వాళ్ళ criticism, legitimate in legitimate ప్రభుత్వం చేసే కార్యకలాపాలు వాటికి తెలియడం ఇవన్నీ అవసరమే. అనేక departments లో publicity కార్యక్రమం ఉన్నది. దానిని centralise చేసి ఒక department దగ్గర తీసుకు వచ్చి చేయడం. మేము ఉద్యోగాలు కూడ ఎక్కువ చేయ్యడంలేదు. వేయదల చుకోలేదు కూడ అయితే దానిలో కూడ ఒక యిబ్బంది వస్తుంది. దానికి ఫ్లైర్ ఉన్నటువంటి వాళ్ళను వేస్తే ఉపయోగంగాని ఏదో మనకు ఉద్యోగాలు surplus వస్తున్నాయి కాబట్టి దీనిలోకూడ నెట్ట నెట్టు అంటే కొన్ని యిబ్బందులు వస్తాయి.

శ్రీ జి లచ్చన్న —Publicity చేయడంలో ఒక source ద్వారా జరగాలి అనే దానిని గురించి భిన్నాభిప్రాయంకాదు. ఏ department కు ఆ department తాను publicity చేయవలసిన matter ఏదో ఆ department వ్రాసియిస్తుందా లేకపోతే Publicity చేయడానికి గాను ఏర్పడ్డ డిపార్టుమెంటువారు editing చేస్తారా? అది clarify చేయాలి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ·— ఆ department information యిస్తుంది. Information లేకుండా వీరు ఎట్లా చేస్తారు? దాని కంతా కథ కర్మకాండ చాల ఉన్నది ఇది చెప్పినంత సులభంగా జరిగేది కాదు. సాధక బాధకాలు చాలా

ఉన్నాయి. అందుకనే మనం experiment చేస్తున్నాము ఇదిబాగా కట్టుదిట్టంగా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. గౌరవసభ్యులు వారు లేరుగాని చాల మంచి సూచనలు చేయడం జరిగింది అవికూడ మనస్సులో పెట్టుకొని దీనిని strengthen చేసుకోవాలి. మనంకూడ అనుకోవాలి గదా? Government is not alive to public criticism అనేబాధ ఉండకుండా చూచుకోవాలి ఎంతవరకు legitimate ఎంతవరకు దానిని మనస్సులో పెట్టుకున్నాము, మనవిధానాలలో గాని, policy లలో గాని programmes లో గాని యిది చాల అవసరం But let us try, Sir It is the difficult job. In any case it is worth the trial మంత్రి వర్గవిస్తరణ సంగతి చెప్పారు కడమ రాష్ట్రాలలో మంత్రుల సంఖ్యను పోల్చి చూసుకుంటే మేము ఎక్కువలేము. కోటా ప్రకారం సభ్యులు 184 మందో 188 మందో ఉన్నారు. మీ దయ చక్కగా ఉంటే 200 అవుతుంది. దీనిలో ఎప్పుడూ ఒక dogmatic opinion నాకులేదు అవసరాలను బట్టి మంత్రి వర్గం ఎక్కువ ఉండడం అవసరం ఎంతవరకు మంత్రి control ను బాగా excercise చేసి department లో ఏమి జర్గుతున్నది, అనిగమనించి ఏమి correct చేసుకోవాలి అనేది ముఖ్యమైన విషయం. After all one or two this way, or that, way or 3 or 4 this way or that way may not matter మనకు అప్పగించిన పని సక్రమంగా చేసుకుంటున్నామా లేదా అనేది ముఖ్య విషయం. కావాలంటే విస్తరణ చేసుకుందాము. వద్దు అంటే మానుకుందాము.

శ్రీ టి. నాగిరెడ్డి :—మేము ఉండగానే చేస్తారా, మేము పోయిన తరువాత చేస్తారా? అంతే ప్రశ్న వేరేమీ లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —దీనికి dates ఏమీ fix చేసిలేవు. చేసుకొంటే చేసుకుందాము, వద్దు అనుకుంటే వద్దు అనుకుందాము. నా దగ్గర కొన్ని departments ఉన్నాయి. ఒకవిధంగా ఎక్కువగా ఉన్నాయనే భావన కలుగుతుంది. ఉన్నాయని నేను కూడ అనుకుంటున్నాను. వచ్చిన చిక్కు ఏమంటే- finance వచ్చినానెత్తిన పడ్డది, ఇది పెద్ద న్యూసెన్సు అంటే—చిన్న కాగితం పెద్దకాగితం files కు కొరతలేదు. ఎవరైన మంత్రి files కావాలను కుంటే finance లో ఉంటేచాలు. కావలసినన్ని వస్తాయి అది చూస్తాము అనుకొండి నా దగ్గర Major irrigation ఉన్నది అనుకొండి. Almost practically, irrigation అంతా యిరిగేషన్‌మంత్రి చూస్తారు. కేవలం నాగార్జునసాగర్, పోచంపాడు లాంటివి నా దగ్గరకు వస్తాయి దీనికి డబ్బువగైరా సంబంధం ఉన్నది. కాబట్టి ఉంచాము తప్ప యింకొకరు చేయలేరు అనికాదు. లేకపోతే నా దగ్గర ఉంటే సమర్థవంతంగా జరుగుతుంది అనే మాటకాదు. దానికి కొన్ని కొన్ని peculiar features ఉండడంవల్ల ఉంచుకోవడం జరిగింది. ఇంకాకొన్ని వున్నాయనుకోండి అవి కొత్తవారు వచ్చినప్పుడు వారికి యివ్వవచ్చు లేక వేరేపర్చుకోవచ్చు. అందువల్ల వారికేమీ యిందులోక్లూరాదు ఇంక లా అండ్ ఆర్డర్ విషయం లచ్చన్నగారు చెప్పారు. మద్రాసునుండి కూడా అది ముఖ్యమంత్రితోనేవుంటూవచ్చినది. బాక్‌వర్డ్ క్లాసెస్ విషయం చెప్పారు. మేము అప్పీలు ఫైల్ చేశాము. అది వచ్చేనెల 20 లోపల

hearing కు వస్తుంది. ఇందులో మేము honest గా చేయనిదేమీ లేదని మనవి చేస్తున్నాను ఈ లిస్టు తయారీకి సంబంధించి ఒక కమిటీని కూడా నియమించ వలయుననుకుంటున్నాం.

శ్రీ జి లచ్చన్న —అందులో experts, officials మాత్రమే వుంటారా, non-officials కూడా వుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది మనం తరువాత మాట్లాడుకుందాం. Industrial policy గురించి కట్టుదిట్టం చేశాము. వారేమీ భయం పెట్టుకో వలసిన అవసరం లేదు. నేను మొట్టమొదటనుండీ మనవి జేస్తున్నాను Industrial growth చాలా అవసరం State, Public సెక్టరే కాదు, private sector కూడా రావాలి encouragement దొరకడం లేదంటే నేను నమ్మలేకుండా వున్నాను వారికి తగు assistance యివ్వడం విషయంలో తగు శ్రద్ధ తీసు కుంటున్నాం. ఎవరైనాసరే ఆ విషయంలో మంత్రిగారివద్దకు గాని, డిపార్టు మెంటుగాని direct గా రావచ్చు ఆ ఎటువంటి యిబ్బంది వుండదు We went to promote industrial growth in our State. వారికి తప్పకుండా తగు assistance యివ్వబడుతుందని మనవి జేస్తున్నాను.

లాండ్ రెవిన్యూ విషయం తరువాత వస్తుంది. ఇందులో ఎవరిపైనా కక్షలేదు అసలు నాకు ప్రతి పక్షంపైనే కక్షలేదు. అయితే యిందులో మీరు ఒక విషయం గమనించండి—ఒక రాష్ట్రానికి 15 16 కోట్లు రావలసివున్న land revenue collect కాకపోతే ఆ రాష్ట్రం పరిస్థితి ఏమి అవుతుంది ? దివాలా అనవచ్చు, యింకేదైనా అనవచ్చువారు, కాని-ఆ రాష్ట్రం ఆర్థికంగా ఎలానిల బడాలి. దానిని మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న —Alternatives వున్నాయి. యిదే అనుసరించాలనేమి వున్నది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అవి వచ్చినప్పుడు వాటిని అనుసరిస్తాము. అయితే ప్రభుత్వం అన్యాయం చేయడానికి పూనుకున్నదనుకోవడం మాత్రం సరియైనదికాదు సుప్రీంకోర్టు వారు చెప్పిన ప్రకారం సరిదిద్దుకోవాలి తప్ప యింకేమీకాదు. మంచిదారిని పెట్టడానికి ప్రయత్నించడం తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక విషయం చెప్పదలచుకున్నాను. మన వాళ్లు లైసెన్సులు, పర్మిట్సు అని చెబుతూ వుంటారు. ముందు ఒక జిల్లా తీసు కుందాము. అక్కడ ఎంత మందికి ఏ విధంగా లైసెన్సులు, పర్మిట్సు వున్నాయో పరిశీలిద్దాము ఆ మనుష్యులు ఎవరో కూడ చూద్దాము ఏ పార్టీకి చెందిన వారో గమనిద్దాము. దీనిని నేను గుంటూరు జిల్లాతోనే ప్రారంభిద్దామను కుంటున్నాను.

Sri G. Latchanna : —We welcome it.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—మొత్తం రాష్ట్రమంతా చూడాలంటే ఒక సారి కష్టమవుతుంది కాబట్టి ఒక జిల్లాముందు తీసుకుందాము

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఈ సమావేశం ముగిసేలోపల ఆ లిస్టుయివ్వండి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అంత తొందరగా కాదు. కొంత వ్యవధి అవసరమవుతుంది. అసలు యిందులో ఎవరెవరున్నారో చూద్దాం.

శ్రీ జి లచ్చన్న :—ఎట్లాగో పూనుకొంటున్నారు కాబట్టి ఒక ట్రిబునల్ ని కూడా వేస్తే మంచిది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—అది తరువాత చూస్తాం. ముందు వారు ఎవరు, ఏమిటి అనేది experimental గా చేసి తెలుసుకుంటాం. గుంటూరు తోనే ప్రారంభించడం మంచిది.

భాస్కరరావు చాల చక్కని ఉపన్యాసం చేశారు మాతె వెంకట నారాయణగారు, యితర మిత్రులు చక్కని విషయాలు చెప్పారు. ఒక సంగతి మనవి చేస్తాను దేశంలో కొంత అభివృద్ధి జరుగుతున్నది అయినా మనకు కొంత అసంతృప్తి వుంది. లేదనడానికి వీల్లేదు. దానికి రకరకాలు కొన్ని వున్నాయి. మనం సాధించాలనుకున్నంత సాధించలేక పోవడం కూడా వుంటుంది పరిపాలనలో జాప్యంగాని కరప్షన్ గాని, యీ అసంతృప్తికి కొంత కారణం కావచ్చు. ఇది అందరూ ఒప్పుకున్నదే ఈ రకంగా నేను అంటున్నానంటే కరప్షన్ కి సంబంధించి తగు చర్యలు తీసుకోమని అర్థం కారు. దురదృష్ట వశాత్తు దీనికి కూడ కొండవీటి చాంతాడంత procedure వుంది. దానిని కుదింపు చేయడానికి మేము యిదివరకు సిఫార్సు చేశాము. కలెక్టరుగాని, డిప్యూటీ కలెక్టర్ గాని వారానికొక రోజు Public చెప్పేది వినడం. వారి రిప్రజెంటేషన్స్ కి సమాధానం యివ్వడం యిటువంటి పద్ధతి పని చేస్తుందేమో ఆలోచించ వలసిన అవసరంవుంది. ఈ శాసనసభా వేదిక నుంచి మనవి చేస్తున్నాను. యాంటి కరప్షన్ బ్యూరో పెట్టాము. వారికివున్న అనేకమైన ఇబ్బందులలో కూడ మంచి కార్యక్రమమే చేశారని మనవి చేస్తున్నాను. ఈ నాలుగైదు సంవత్సరాలనుంచి యిప్పటికి వచ్చిన వందల కేసులలో ఒక్క కేసులో కూడ ప్రభుత్వం ఒప్పుకోకుండా వున్నదనే మాట లేదని మనవిచేస్తున్నాను. ఇంటెరిమ్ సస్పెన్షన్ గాని, డిసిప్లినరీగాని, విజిలెన్స్ కమీషనరు సిఫార్సుగాని— ప్రభుత్వం ఒప్పుకోకుండా వున్న కేసు ఒక్కటికూడ లేనేలేదు We have made it an automatic procedure, Sir ఇంటీరింగా సస్పెండు చేయాలంటే సస్పెన్షన్, ట్రాన్సఫరు అంటే ట్రాన్సుఫరు, డిసిప్లినరీ ప్రొసిడింగ్సుకు పంపమంటే పంపడం, విజిలెన్సు కమీషనరు నుంచి వచ్చినవి ఏవైనా సరే మూడు, నాలుగు సంవత్సరాలనుంచీ In all these four or five years, there is not one single instance where the Government was compelled not to accept. If we did not accept, it is our duty to report to the Assembly also. తరువాత

రామనాథంగారు చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమీషను పర్వ్యూనుంచి తీసేస్తున్నామన్నారు If you want, by next time I will get further information also in how many cases if at all we have gone, beyond the scope of the Public Service Commission I will ask them to give a list ఎవరా దురదృష్టవంతురాలు, ఎవరికీ తెలియనామెను ఒకామెను పట్టుకొని మా ప్రాణాలు తీస్తుంటే—ఉన్న విషయమేమంటే—ఇట్ యీజ్ అన్ఫార్చునేట్. 8 సం.లు సర్వీసు వుంది. ప్రొటెక్టు చేయాలని డిపార్టుమెంటు చేసింది తప్ప పబ్లిక్ సర్వీసు కమీషను పర్వ్యూ నుంచి ఒక్కరికి సహాయం చేయడం కోసం ఎక్కడా తీసేయలేదు. ఇటువంటివి ముఖ్యమంత్రికి రాకుండా పోవడానికి లేదు. ఎక్కడైనా ఒకటి, అరా వుందేమో నేను చెప్పలేను There might be one or two, I do not know, like this Anyway I will get information and try to tell you that the Government is not interested in taking out from the purview of the Public Service Commission We want the Public Service Commission to be efficient, effective and honest and good We do not want to take anything away out of their purview ఇంకొకటి కూడ ఆలోచించవలసివుంది. యాంటి కరప్షన్ డిపార్టుమెంటును స్ట్రెంతెన్ చేయవలసిన అవసరం వుంది డిస్ట్రిక్ట్సులో కూడ ఏమైనా చేయాలనేది ఆలోచించవలసివుంది ఆఫ్కోర్సు—టెక్నికల్‌గా డిస్ట్రిక్టు కలెక్టర్ యీజ్ కాల్డ్ ది విజిలెన్స్ ఆఫీసర్ ఆఫ్ ది డిస్ట్రిక్టు అన్నాము అనుకోండి. అది చాలదు. జిల్లాలలో కూడ ఇంకా స్ట్రెంతెన్ చేసే అభిప్రాయం కూడ వుందని మనవిచేస్తున్నాను. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు కరప్షను పోవాలంటే—సైకలాజికల్‌గా మెంటల్‌గా మోరల్ ప్లేన్ ఇంప్రూవ్ కావాలి ఇది చూడవలసిన అవసరం వుంది, ఇదే ప్రభుత్వాన్నిగాని, పబ్లిక్ లైఫ్‌ను గాని కలుషితం చేసేది: మనం చూస్తున్నాము. ఇది చాల ప్రమాదమైనది. డెమోక్రసీకి డేంజర్. మనం అది గ్రహించవలసివుంది. సర్వీసెస్‌గాని, మేముగాని, ఇంకొకరుగాని గ్రహించవలసినది యిది. Public, if they lose faith in democracy it is very bad. సంఘం, ఉద్యోగస్తులు, మంత్రులు, శాసనసభ్యులు అందరూ ఇది గమనించవలసిన అవసరం వుందని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను Governor is an institution under the Constitution and in my opinion, Sir it is essential. గవర్నరుకు ఏమీ పనిలేదనుకుంటున్నారేమో గాని పనివుంది ఆయనకు కాన్‌స్టిట్యూషను ప్రకారం నడవ వలసిన బాధ్యతవుంది. మనమే చేశాము కాన్‌స్టిట్యూషను. ఆయన కాన్‌స్టిట్యూషను ప్రకారం నడవాలి. తప్పేదిలేదు ఖర్చు అంటున్నారు పిట్టిగారు చక్కగా మాట్లాడుతారు వారు ఎస్ ఎస్ పి. లో ఎట్లా వున్నారా అని నా అనుమానం. He is very good, effective and sober speaker, Sir

శ్రీ టి. నాగిరెడ్డి —మీరు ఎంత చెప్పినా వారు మీలోకి రారులెండి.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—వద్దులెండి.

I am not even trying to belittle the S. S. P As a sort of small humour, I said that. You need not take offence. గవర్నరుకు కారులు అన్నారు. అవన్నీ గవర్నరుగారికి కాదు. అనేకమైన గెస్టురూమ్స్ వుంటాయి.

సెంట్రలు మినిష్టర్సు గవర్నర్సు వస్తుంటారు ఇంకా, పెద్దవారు వస్తారు వారు వచ్చినప్పుడు కారులు కావాలి కాని అవన్నీ గవర్నరు కోసం కాదు. గవర్నరు గారికి ఒక్క కారువుంటే చాలు. శాసనసభ కలపడం—మనమే ఎక్కువసార్లు కలుస్తున్నాము. కొన్ని శాసన సభలు సంవత్సరానికి రెండుసార్లే—ఎండాకాలం, వానాకాలం. I think we are meeting roughly 90 to 100 days in the year I think it is a record for any Assembly. శివయ్యగారు మంచి సలహాలు యిచ్చారు. గున్నయ్యగారు వారు సాధారణ హ్యూమరస్ టోన్‌లో చెప్పారు. —లెజిస్లేటివ్ కౌన్సిలు సంగతి మావారు చెప్పారు. పాపిరెడ్డిగారు అన్నీ బాగానే చెప్పారు కాని—కోయంబత్తూరు నోట్స్ నెల్లూరులో ఏమైనావుంటే యిట్లా పడేయండి కోయబత్తూరు నోట్స్ క్వశ్చనులేదు అవి ఎందుకు? లక్షణంగా మనమే ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకోవచ్చు. ఇనేప్లేషను అనేది లెక్కలేకపోతే మనమే ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకోడానికి కేంద్ర పభుత్వాన్ని అడగవచ్చు, దట్ యీజ్ నాట్ ది పాయింట్. మనం అంత డిస్పరేటుగా వుండవలసిన పనిలేదు. లాండ్ రెవిన్యూ లేకపోవడం వల్ల యిబ్బందులు వచ్చి ప్రతిదానికి లేదనవలసిన పరిస్థితి ఏర్పడింది. కొద్దిరోజులలోనే వారంతా సహృదయంతో, విశాలహృదయంతో తప్పకుండా యిబ్బంది పెట్టకుండా, కేకలు వేయకుండా చేస్తారనుకోండి, ...ు తెలుసు, అదికూడ కొద్ది రోజులలో జరుగుతుంది ఇంకా కొన్ని విషయాలు మిత్రులు చెప్పారనుకోండి, ఇప్పుడు నాకు వ్యవధి లేదు. సాధ్యమైనంత వరకు గౌరవ సభ్యులు చేసిన సూచనలు ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించి కూడ గమనంలో పెట్టుకునే అవకాశం వుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కన్సల్టేటివ్ కమిటీస్ ప్రతి డిపార్టుమెంటుకు వేస్తామన్నారు......

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఇదివరకే కన్సల్టేటివ్ కమిటీలు వున్నాయి. మళ్లా తిరిగి కాన్‌స్టిట్యూట్ చేయాలనే అభిప్రాయములో వున్నాము

DEMAND No VIII—STATE LEGISLATURE — Rs. 50,97,200.

Mr Speaker :— The question is .

To reduce the allotment of Rs 50,97,200 for State Legislature by Rs 100

To criticise Government's policy of retrenchment on the ground of austerity measures

To reduce the allotment of Rs 50,97,200 for State Legislature by Rs 100

To urge upon the Government to abolish the posts of Governor.

The cut motions were negatived.

Mr. Speaker .— The question is

To reduce the allotment of Rs. 50,97,200 for State Legislature by Rs. 100.

To impress upon the Government to create a Research Section in the Legislature.

The cut motion was negatived.

Mr Speaker — The question

To reduce the allotment of Rs 50,97,200 for State Legislature by Rs. 100

To criticise the Government in not abolishing the Legislative Council

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs. 50,97,200 for State Legislature by Re 1

To recommend the abolition of the State Legislative Council as it is superfluous and to save resources of the State.

The cut motion was negatived.

Mr Speaker .— The question is

To reduce the allotment of Rs 50,97,200 for State Legislature by Rs. 100.

Legislative Council అవసరం. యిది పదవులకోసం దొడ్డిదారిన ప్రవేశించే సోపానం మాత్రమే దీన్ని రద్దు చేయడం ద్వారా 15 లక్షలు పొదుపు కలసివస్తుంది. దీన్ని రద్దుకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

The cut motion was negatived

DEMAND No IX HEADS OF STATE MINISTERS AND HEADQAURTERS STAFF Rs 2,98,71,200

Mr Speaker:— The question is

To reduce the allotment of Rs. 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

మంత్రులు అనవసరముగా ప్రయాణపు బత్తెముల క్రిందను టెలిఫోను బిల్లుల క్రిందను గృహ పరికరాల క్రిందను అమితముగా ఖర్చుపెడుతూ పొదుపును తమపట్ల అమలు చేయనందులకు ప్రభుత్వమును విమర్శించేందుకుగాను.

The cut motion was negatived

Mr Speaker .—The question is.

To reduce the allotment of Rs 2,98,71,200 for Head of State, Ministers and Head quartes staff by Rs 100

To urge upon the Government to establish Committees at the District level to renquire into the grievances of the public and to give relief

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Head quarters staff by Rs 100

To urge upon the Government to abolish Samithis and Zilla Parishads

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of States, Ministers add Headquarters staff by Rs. 100

To criticise the policy of the Government for not having taken any decision regarding the issue of licences to rice mills in the State.

To reduce the allotment of Rs 2 98,71,200 for Heads of State, Ministers and Head quarters staff by Rs 100

For frequent transfers of officials by the Heads of Departments and keeping some officials at one and the same place even after three years according to whims and fancies of the Heads of Departments

To reduce the allotment of Rs. 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

Failure on the part of the Government to root out corruption.

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers, and Headquarters staff by Rs 100

Failure on the part of the Government to provide drinking water wells to each village in the State.

The cut motions were negatived.

Mr Speaker — The question is :

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters Staff by Rs 100

ప్రభుత్వం ఒక వైపున పొదుపు అంటూ ఉద్యోగస్థులను రిట్రెంచుమెంటు చేయుచున్నారు. మంత్రులయొక్క వాహనములకు, ప్రయాణములకు యెక్కువగా డబ్బు దుర్వినియోగము చేయుచున్నారు.

The cut motion was negatived.

Mr Speaker :— The question is·

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State , Ministers and Headquarters staff by Re 1

That there should be check to any further increase in the number of the Council of Ministers and that the exhorbitant tour expenditure, phone expenditure etc , of the Ministers be drastically reduced.

The cut motion was negatived.

Mr. Speaker — The question is.

To reduce the allotment of Rs. 2,98,71 200 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To criticise the Government for non-abolition of Revenue Board

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State , Ministers and Headquarters staff by Rs 100

To criticise the Government for indiscriminate retrenchment in the Government.

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State Ministers and Headquarters staff by Rs. 10

To criticise the Government for not implementing the Telugu as official language in the State level and district level in all the offices.

The cut motions were negatived.

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

గవర్నరు పదవి అనవసరం. దీనివల్ల డబ్బుఖర్చుతప్ప వేరుకాదు. దీన్ని రద్దు చేయడం ద్వారా 10 లక్షలు ఆదా వస్తుంది యిందుకు చర్యలు తీసుకో నిరాకరిస్తున్నందున.

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

మంత్రుల జీతాలు తగ్గించుకోవాలి ప్రయాణ ఖర్చులు-టెలిఫోను ఖర్చులు తగ్గించాలి—యిందుకు సత్వర చర్యలు తీసుకోవడానికి నిరాకరిస్తున్నందున.

The cut motion were negatived.

Mr. Speaker :— The question is.

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

To criticise the Government in not minimising the expenditure on this head

The cut motion was negatived.

Mr. Speaker :— The question is

To reduce the allotment of Rs. 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

For the signal failure of the State Govt. in implementing the recommendations of the Estimates Committee, Public Accounts Committee, and the Audit Committee which go a long way in improving the budgeting of our State

To reduce the allotment of Rs 2,98,71,200 for Heads of State, Ministers and Headquarters staff by Rs 100

For causing the budget sanctioned amounts to lapse, just on the eve of the next budget year and thus making the funds useless for the year for which they are voted

To reduce the allotment of Rs. 2,98,71,200 for Heads of State, Ministers, and Headquarters staff by Rs. 100

For the failure of the Ministers in scrupulously adhering to the principle of legislature control over the expenditure and for resorting to sanction from the contingency funds without any regard for the State Legislature

The cut motions were negatived.

Mr Speaker —The question is

"That the Government be granted a sum not exceeding Rs. 50,97,200 under Demand No VIII—State Legislature" and

"That the Government be granted a sum not exceeding Rs. 2,39,74,400 under Demand No IX—Heads of State. Ministers and Headquarters staff (excluding item (u) relating to the Department of Information and Public Relations."

The motions were adopted

Mr Speaker —The question is

"That the Government be granted the respective sums not exceeding the amounts shown in the Third Column of the Notice paper dated 20th June, 1967, in respect of the following demands entered in the first column thereof

DEMAND NUMBERS ·

| | | |
|---|---|---|
| III | Taxes on Vehicles | Rs 20,90,000 |
| IV | Sales Tax Administration | Rs 91,55,000 |
| V | Other Taxes and Duties Administration | Rs 5,01,000 |
| VI | Stamps Administration | Rs 19,91,000 |
| VII | Registration Department | Rs 42,75,000 |
| XI | Administration of Justice | Rs 1,63,06,000 |
| XVI | Mines and Archaeology, etc. | Rs 26,75,300 |
| XXIX | Interest on Capital Outlay on Multipurpose River Schemes | Rs 6,84,50,000 |
| XXXII | Public Works | Rs 13,32,35,200 |
| XXXIV | Pensions | Rs 4,10,03,500 |
| XXXV | Territorial and Political Pensions | Rs. 6,09,000 |
| XXXVII | Stationery and Printing | Rs 1,62,47,000 |
| XXXIX | Miscellaneous | Rs 5,41,30,100 |
| XLI | Other Miscellaneous Compensations and Assignments | Rs 3,79,50,000 |
| XLII | Expenditure connected with the National Emergency | Rs 1,83,000 |
| XLIII | Compensation to Zamindars | Rs 28,11,000 |
| XLIV | Capital Outlay on improvement of Public Health | Rs 1,12,32,000 |
| XLV | Capital Outlay on Schemes of Agricultural Improvement and Research | Rs 1,38,26,000 |
| XLVI | Capital Outlay on Industrial and Economic Development | Rs 4,13,83,200 |
| XLVII | Capital Outlay on Multipurpose River Schemes | Rs. 19,15,10,900 |
| XLVIII | Capital Outlay on Irrigation | Rs 11,20,41,200 |

| | | |
|---|---|---|
| XLIX | Capital Outlay on Electricity Schemes | Rs 17,84,09,400 |
| L | Capital Outlay on Public Works | Rs. 4,36,90,200 |
| LI | Other works | Rs 20, 00,000 |
| LII | Capital Outlay on Forests | Rs 8,27,000 |
| LIII | Commuted Value of Pensions | Rs 24,02,000 |
| LIV | Capital Outlay on Schemes of Government Trading | Rs 27,35,300 |
| LV | Loans and Advances by the State Government | Rs 6,37,88,000 |

The motion as adopted

The House then adjourned for Lunch till 4 00 p m

(The House ressembled after Lunch at Four of the Clock)

(Mr. Deputy Speaker in the Chair)

## TWO HOUR DISCUSSION ON THE NAGARJUNASAGAR PROJECT.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, ఇప్పుడు మళ్లీన చరిత్రలో ఆంధ్రదేశ నదీ జలాల సమస్య ఒక ప్రధాన ఘట్టంలోకి వచ్చింది. ఇండియాకు ప్లానింగు అనేది వచ్చిన తరువాత—స్వతంత్రం వచ్చిన తరువాత ప్లానింగు ఆలోచన వచ్చింది—ప్లానింగు ఆలోచన వచ్చిన తరువాత నీళ్ల సమస్య వచ్చింది. 1951 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నదీజలాల సమస్య విషయం ఒక సమావేశం జరిపారు ఆ సమావేశంలో మదరాసు, మైసూరు, బొంబాయి యీ మూడు స్టేట్సు ప్రతినిధులు వచ్చారు. ఇక్కడ మాట్లాడుతున్నది కృష్ణా నదీజలాల సమస్య కాబట్టి, గోదావరి గురించి మాట్లాడను, మధ్యప్రదేశ్ కి ఒరిస్సాకి సంబంధంలేదు. ఈ మూడు రాష్ట్రాలు సమావేశం అయినప్పుడు వారు ఒక నిర్ణయానికి వచ్చారు ఏమిటంటే కృష్ణలో నీరు యెంత ఉందని లెక్క వేసుకుని బెజవాడ ఆనకట్ట దగ్గర వస్తున్న ప్రవాహాన్ని తీసుకుని దాని ప్రకారంగా లెక్కవేసినప్పుడు 1744 టీ యం. సీ. వాటరు ఉంటుందని అనుకున్నారు కాని వాటరు అప్పుడున్న రాష్ట్రాల అవసరాన్ని బట్టి నిర్ణయించారు అప్పుడు వాడుకున్నవి బొంబాయి, హైదరాబాదు, మైసూరు, మదరాసు యీ రాష్ట్రాలకు 744 5 టీ యం. సీ. అయిపోయింది దానిగురించి ప్రసక్తి లేదు అన్నారు. అక్కడ తీసిన వాటరుకు లెక్కవేసుకుని అపోర్షను చేశారు బొంబాయికి 24 % 240 హైదరాబాదుకి 23 % 230, మైసూర్లుకు 1% 10, మదరాసుకి47%47 అన్నారు అక్కడికి గాడ్గిలుగారు యిదివరకు గవర్నరు చేశారు, వారుకూడా వచ్చారు మహారాష్ట్రకు చాలా తక్కువగా ఉంది అంటే అదికూడా ఆలోచిస్తామన్నారు మైసూరుకు యింకొక పాయింటు కావాలంటే యిస్తామన్నారు. అప్పుడు మదరాసులో ఇంజనీరుగా ఉన్న వెంకటాచారిగారు చాలా వ్యతిరేకంగా ఉన్నారు ఉన్నప్పటికి ఆడ్జెస్టుమెంటు కోసము ఒప్పుకోవడం జరిగింది "The above allocations are subject to the condition that the diversion of supply across the western ghats for the

Koyna Project will be limited to 67.5 TMC " అని చెప్పారు. ఇది అసలు క్రూషియలు సమస్య 67 5 టి యం సి కంటె మహారాష్ట్ర అడిగిన దానిలో డైవర్షను యివ్వకూడదని చెప్పారు. వారు అంగీకరించారు. అంగీకరించారా లేదా అనేప్రశ్నవచ్చినప్పుడల్లా మైసూరు గవర్నమెంటు ఒప్పుకోవడం లేదని చెబుతున్నారు. దానివిషయం మనవిచేస్తున్నాను. త్రిలోక్ సింగు, ఐ. సీ. యస్. డిప్యూటీ శక్రటరీ, ప్లానింగు అన్ని స్టేట్సుకి వ్రాశారు మదరాసు గవర్నమెంటు యీ విధముగా జవాబు వ్రాసినది. Letter No 3433 dated 17-8-1951 "The Madras Government ratified the agreement " ఆ తరువాత బొంబాయి గవర్నమెంటు యీ విధముగా వ్రాశారు Letter No CMN/1051 J dated 30-8-1951, "I am directed to convey the ratification of the agreement by this Government as requestd therein." మైసూరు గవర్నమెంటు రెండు ఉత్తరాలు వ్రాసినది. మొదటిది యీ విధముగా ఉన్నది. "Letter No WPD 3559 dated 24-9-1951, The provisional allocation of 1 per cent from out of the balance flow of 1000 TMC and another 1 per cent from out of the balance flow in excess of 1000 TMC along with the conditional clause elaborated in C (i) (3) of the draft are accepted అగ్రిమెంటులో ఉంది. "The allocation to Mysore may have to be slightly adjusted to the extent of 1 per cent as a result of further engineering scrutiny The share will come out of the share of Madras" మదరాసు అంటే ఆంధ్ర అని జ్ఞాపకం ఉంచుకోవాలి. యెందుచేతనంటే అప్పటికింకా ఆంధ్ర యివతలకి రాలేదు 1% యివ్వడానికి ఒప్పుకున్న తరువాత లెటరు వచ్చింది (Letter No PWD 7761 dated 1-12-1951) "The basis of allocation of the balance of flow upto 1000 TMC and in excess of 1000 TMC on the lines now suggested is acccpted as already agreed to " అని వారు క్లియరుగా చెప్పారు మైసూరు గవర్నమెంటు అప్పుడు ఒప్పుకోలేదనిగాని మహారాష్ట్రగవర్నమెంటు అప్పుడు ఒప్పుకోలేదనిగాని అనడానికి వీలులేదు. వారు ఒప్పుకున్నతరువాతనే జరిగింది తరువాత స్టేట్సు రీఆర్గనైజేషను వచ్చింది. దానికి ముందు కోయినా ప్రాజెక్టు, బీజపూరు బొంబాయి రాష్ట్రంలో ఉండేవి. తరువాత బీజపూరు కన్నడప్రాంతానికి పోయింది. అంతకు పూర్వం యీలేకేటు అయిన వాటర్లు కోయినాకు సంబంధించినది బీజపూరికి సంబంధించినది బొంబాయి గవర్నమెంటు చేతిలో ఉంది కోయినా ప్రాజెక్టుకి 68 టి. యం సి. వాడారు ఈ వాటరు యెక్కడనుంచి రావాలనే క్వశ్చను వచ్చింది అప్పుడు ఒక సమావేశం జరిగింది. 30-7-58 తేదీన బొంబాయి, మైసూరు స్టేటు గవర్నమెంట్సు రిప్రజెంటేటివ్సు వచ్చారు. వారు దానిలో చెప్పిన విషయం ఏమిటంటే (30-7-58, Bombay and Mysore State Government representatives "Bombay engineers stated that water to be stored in Koyana Dam then will have to come out of the allocation of the Krishna waters to the Mysore State " అని అంటే మైసూరు ఇంజినీర్సు అంగీకరించారు. (Mysore Engineers agreed) ఇది వారి ఎగ్రిమెంటు మైసూరు ఇంజినీర్సు అగ్రీ అయిన తరువాత యేమయినదంటే తగాదా వచ్చింది.

యేమని ? "It was clarified by the Bombay Engineers that it has all along been assumed that cost would be shared between power and irrigation on a pro rata basis as indicated in Jan 1952 Report " ఇది అవునా కాదా అని మైసూరు గవర్నమెంటులో అనుమానం వచ్చింది దానిలో నులచి వారికి ఎప్పుడు కావాలంటే అప్పుడు water ఇస్తే కొయనా ప్రాజెక్టుకు ఒప్పుకొంటాము అన్నారు మైసూరు గవర్నమెంటు బిజాపూర్ ఏరియాకు ఇచ్చిన water అంతా వారికి ఇవ్వడానికి ఒప్పుకొన్నారు "The Mysore Engineers have referred to Bombay Government's letter No GKP-1151-K, dated 21-9-1951 printed in 1952 Report, Appendix I, and wanted evidence that the Planning Commission had allotted priority for the use of Krishna waters for power by diversion over irrigation" "They further contended that in case of 67 5 TMC water should be allocated in all the years not agreed to by the Mysore Engineers, for the present the pro rata charges on capital cost should be on the basis of the quantities of designed utilization. The Mysore Engineers also contended that in lean years the deficiencies should be shared by power and irrigation in the proportion of the designed storage " "The Mysore Engineers also mentioned that they had under consideration the UPPER KRISHNA IRRIGATION PROJECT with a storage at Sultanapur, they mentioned that if water could be stored at Koyana dam for this project, the storage at Sultanapur should be reduced proportionately " కాని అది ఒప్పుకోలేదు. "The Bombay Engineers pointed out that this proposal would put an entirely different aspect on the subject under discussion, as it has all along been thought that these waters are to be used entirely for the benefit of Bijapur district for which no other source was possible, and not elsewhere " "వున్న నీరంతా బిజాపూర్ కే ఉద్దేశించి వుంది కనుక మేము తరువాత ఇచ్చుకొంటాము. మేము ఇప్పుడు వాడుకొన్నా ఫరవాలేదు" అని వారు చెప్పారు. "for which no other source was possible, and not elsewhere " అందువల్ల బిజాపూర్ కి మరొక దారి లేదు "As such, the proposed storage at Sultanapur could hardly be considered by Bombay Government as entitled to share the storage at Koyana dam " మేము consider చేయడానికి వీలు లేదని అన్నారు. తగాదా అంతా ఎక్కడ వున్నది. బిజాపూర్ కి యిచ్చిన water ని కొయనా ప్రాజెక్టుకు divert చేసేటప్పటికి మైసూరు ప్రభుత్వ ఇంజనీర్లు వారి death warrant కి వారే సంతకము చేసుకొని మనలను ఇబ్బందిలో పెట్టడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఆ రోజు జరిగిన పరిస్థితి అది తరువాత మరల కమీషన్ వేస్తే ఆ కమీషన్ రిపోర్టు వచ్చినది ఇందాక చదివినది కూడ కొయనా ప్రాజెక్టుకు సంబంధించినది. Committee on plan projects అని నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీద రిపోర్టు వచ్చినది కొయనా ప్రాజెక్టు 3 stages లో పెట్టారు 1 65 t. m c 2.96 t m c. (3) 120 t m c ఇప్పుడు వారు ఏమి అంటున్నారు. వారి రిపోర్టు నుంచి చదువుతున్నాను. "Benefits from use of 152 TMC of Krishna waters in western ghats by westward diversion for generation of

power and irrigation in Maharashtra—WHY WESTWARD DIVERSION FROM KRISHNA'' రత్నగిరిలో నీరు పెడతామని 'Why Western diversion of waters from Krishna' అని మహారాష్ట్ర ప్రభుత్వము వారు ఒక పుస్తకము వ్రాశారు మహారాష్ట్ర గవర్నమెంటు, మైసూరు గవర్నమెంటు ఇద్దరూ ఏమి అడుగుతున్నారు అంటే నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీరు వాడుకోకూడదు. అది తప్పు అని చెప్పారు. States reorganization ప్రకారము ఏ ఏరియా ఎక్కడకు పోయినది అక్కడున్న catchment ఏరియా ఏమిటి వారికి అంతకుముందున్న ప్రాజెక్టులు ఏమిటి వాటి commitments లెఖ్ఖలోకి తీసుకుని సెంట్రల్ వాటర్ పవరు కమీషను వారు allocations ఇచ్చారు ఆ allocations ప్రకారము మనకు ఎక్కువ నీరు వచ్చింది. మనకు 960 t m c' Water వచ్చినది. అప్పుడు మైసూరు కళ్ళు తెరచుకొంది. ఇప్పుడు దాగుడుమూత ఆడుతున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి diversion కి కనుక ఒప్పుకొంటే ఆంధ్రప్రదేశ్ కి ఎంత నష్టము వున్నదో మైసూరుకు అంత నష్టము వున్నదని నిజలింగప్పగారు ఇక్కడకు వచ్చినప్పుడు చెప్పారు. "I am against the diversion to the Koyana Project'' అని చెప్పారు. Diversion కి వ్యతిరేకముగా మనము చేస్తున్నాము మైసూరు గవర్నమెంటు, మహారాష్ట్రగవర్నమెంటుతో పాటు 1951 అగ్రిమెంటును రద్దు చేయాలని అడుగుతున్నది. అప్పుడు కోయనా ప్రాజెక్టుకు water ఇచ్చినది మరల claim చేయాలంటే ఎటూరాదు ఆ అగ్రిమెంటుకన్న ఒక్కచుక్క నీరుకూడ ఎక్కువరాదు కనుక 1951 అగ్రిమెంటు రద్దు అయితే కొత్త అగ్రిమెంటు ప్రకారం ఎక్కువ water claim చేయవచ్చునని మైసూరు గవర్నమెంటు 51 అగ్రిమెంటును రద్దు చేయాలని అంటున్నారు ఎప్పుడైతే C W P C allocate చేసినదో అప్పుడు వారు తగాదా పెట్టారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ఎంత అన్నప్పుడు అనుమానము వచ్చి నేను కేంద్రప్రభుత్వానికి వ్రాశాను. నందాగారు ప్లానింగు కమీషన్ వైస్-చైర్మన్‌గా వున్నారు ఆ లెటరులో వ్రాసినది చదువుతాను. D O No 2419/56-DW-4 dated 12-9-1956 "The Control Board have suggested in the revised project report that the right bank canal should be designed to carry a discharge of 21,000 cusecs; but they have excluded the Pulichintala block from its scope'' పులిచింతల బ్లాకు ఏరియాకు సంబంధము లేకుండానే 21,000 cusecs నాగార్జునసాగర్ కి ఇవ్వాలని నందాగారు వ్రాసినది చదివి విన్పించాను. ఎప్పుడైతే మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు వత్తిడి చేశారో అప్పుడు గుల్హాటీ కమీషన్‌ను వేస్తాము అని అన్నారు మహారాష్ట్ర గవర్నమెంటు మొట్టమొదట ఒక పుస్తకము వేసినది. అది facts about Krishna and Godavari Waters అని దానిలో మనందరం ఆశ్చర్యపోయే ఒక మాట చెప్పారు "FACTS ABOUT KRISHNA-GODAVARI WATERS, Government of Maharashtra Publication-- National Perspective-- Legitimate interests of All Aimed at The dispute relates principally to the waters of the Krishna So far as the Godavari river is concerned, barring one or two sub-basins where the water resources might be slight, the

discharge is plentiful and no serious difficulties are expected to arise The Government of Maharashtra views the questions of fresh allocation of Krishna and Godavari waters in the national perspective including therein the legitimate interests not only of the Maharashtra, region but also of our sister States in the two basins '

2 basins ఎవరు అంటే మనము మైసూరువారు మైసూరువారిని కలుపుకోడానికి ప్రయత్నము చేశారు తగాదా అంతా కృష్ణా వాటర్‌కి సంబంధించే గోదావరి వాటర్‌కి లేదు మహారాష్ట్రకు గోదావరిపైనవున్న catchment area తక్కువ. మనకు catchment area ఎక్కువ వుంది. పోచంపాడు ఏరియాకు వచ్చేటప్పటికి వారికి catchment area ఏమీ వుండదు. కనుక వారు తీసుకొనిపోదామన్నా సాధ్యము కాదు National plan ప్రకారముగా కోయనా ప్రాజెక్టుకు 165 t m c నీరు వాడితేనేగాని లాభము లేదని పెద్ద రిపోర్టు వుంది. గుల్హాతీ కమీషన్‌ను వేసేముందు బార్వేగారి అధ్యక్షతన ఇరిగేషన్ కమిటీ ఒకటి మహారాష్ట్రగవర్నమెంటు వేసినది Dependability ఎంత అనేది 86 సంవత్సరాల మీద ఆధారపడదామా, 75 సంవత్సరాల మీద ఆధారపడదామా లేక 50 సంవత్సరాల మీద ఆధారపడదామా అనేది. నీరు తక్కువగా వుంది కాబట్టి 50 dependability మీద ఆధారపడదామని మహారాష్ట్రవారు అన్నారు Compromise గా 75 dependability తీసుకొందాము అని మైసూరు గవర్నమెంటు వారు అన్నారు అందువల్లనే గుల్హాతీ కమీషన్ dependability 86 సంవత్సరాలా, 75 సంవత్సరాలా లేకపోతే ఎంతఅని reference ఇచ్చారు 50 సంవత్సరాలు dependability అయితే water చాల వస్తుంది. ప్రతి సంవత్సరము పంట రాదు Alternative year పంట వస్తుంది. అందువల్ల 86 dependability లెక్కలు తప్పు అన్నారు. గుల్హాతీ కమీషన్ విచారణ చేసిన తరువాత సెంట్రల్ గవర్నమెంటు చేత చివరకు ఒకమాట అన్పించినారు. కొంచెము back ground చెప్పకపోతే లాభములేదని చెబుతున్నాను. మహారాష్ట్రగవర్నమెంటుకు ఒకమాట చెప్పారు ఇది హాఫీజు మహమ్మదుగారి స్టేటుమెంటులో "Such of the irrigation projects in Maharashtra as have been investigated as urgent works, they may be investigated in the near future provided they do not involve any further westward diversion of waters " అని ఉంది

అది కనుక ఒప్పుకొనపోతే అసలుపోతుంది. మనము కూడ ఒప్పుకోడానికి సిద్ధముగా వున్నాము మహారాష్ట్రగవర్నమెంటు western diversion లేకుండా 63 t. m c water తో ఎన్ని ప్రాజెక్టులు కట్టుకొన్నా మనకు అభ్యంతరం లేదు నాగార్జునసాగర్‌కు 800 t m c water ఇచ్చారు అనుకోండి. Nagarjunasagar Stage II should be cleared after investigations and the diversion of Godavari supplies are completed and the quantum of levels of diversion is known The project being a large irrigation project will have to be dovetailed into the Master Plan which takes into account the availability of supplies of diversion from Godavari "

21 thousand eusecs water ఇచ్చేది first stage కి గాని 2nd stage లేదని అన్నారు. గోదావరి నీరు తీసుకునివచ్చి పెట్టమన్నారు. గుల్హాతీ కమీషన్‌రిపోర్టు 590 పేజీలో It would appear from paragraph 1536-b-2-3 and 1536-39 that there would hardly be any surplus water available at Pochampad after meeting the requirements of areas which can be irrigated from the Godavari at and above Pochampad " అని చెప్పారు. గోదావరి నుంచి నీరు తీసుకోవాలిగాని నాగార్జునసాగర్ క్రింద ఒక్క చుక్క నీరు కూడ తీసుకోవద్దని చెబుతున్నారు. వారు చెబుతున్నది ఎట్లా సాధ్యమవుతుంది అందువల్ల ఇప్పుడున్న సమస్య ఏమిటి అనేది ఆలోచించాలి ఇప్పుడు ఉన్న సమస్య ఏమిటి? కృష్ణా బేసిన్‌ను 12 బేసిన్లక్రింద చేశారు అందులో కొయినా బేసిన్ ఒకటి దానిలో 1508 M M వర్షము కురుస్తుంది. అది 9.5 ఇంచిలు అవుతుంది. మాన్‌సూన్స్ వచ్చినప్పుడు ఎక్కువగా కృష్ణాలో మార్చి, మే నెలలలో 65 M M కురుస్తే, June, సెప్టెంబరులనాటికి 1256 M M కురుస్తుంది. అప్పుడు వచ్చిన వర్షాలే కృష్ణాలో ఆయకట్టుకు ఉపయోగ పడుతుంది. జూన్ ఒకటవతేదీకి నీరు అందువల్లనే యివ్వగలుగుతున్నాము. June, July నెలలలోనే కురుస్తుంది ఆ తరువాత కురవదు. ఇప్పుడు ఆ Basin water అపారు. 1st stage అయింది రెండవస్టేజి అయింది మూడవ స్టేజి వారు కడుతున్నారని, ఆ నీరు అపారు ఎప్పుడైతే కొయినా పైనీరు-అపుచేశారో దానితో dispute వచ్చింది కృష్ణ క్రింద 10 లక్షల ఎకరాల ఆయకట్ట ఉంది దానివల్ల మనం June, July లలో నీరు యివ్వలేక పోతున్నాము రెండు నెలలు మనం ఆలస్యంచేశాము దీనివల్ల 10 లక్షల ఎకరాలు మట్టిపాలు అయిపోతుంది. 3 నెలలు పంట పండదు. అందుకే next year కు నీరు యివ్వాలంటే storage ఎక్కువగా ఉండాలి. అందుకే 254 T M C నీరు వాడుకోవాలని అగ్రిమెంటు చేసుకొన్నాము. దానికి బొంబాయి ప్రభుత్వంవారు అభ్యంతరం చెప్పారు. మైసూరు ప్రభుత్వం అభ్యంతరం తెచ్చారు. అటువంటి పరిస్థితులలో మనం ఏమి చేయాలి? ఆంధ్ర సర్‌ప్లస్‌గా ఉండి, 5 లక్షల టన్నులు ధాన్యం తరుగు రాష్ట్రాలకు పంపుతూఉంటే, అమెరికానుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి మనం ప్రయత్నంచేస్తూఉంటే, మన దృక్పథం జాతీయ దృక్పథం కాదా? మనం national interest తో పని చేయడంలేదా? మన case చాలా clear case ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా మనకు అడ్డంవస్తే అది Parochical interest అవుతుంది జాతీయ దృక్పథం అది ఎన్నటికి కానేరదు మనం బాగుపడుతూంటే ఓర్వలేక చేస్తున్న చర్యలే అవుతుంది. మనబాగు, ఆ ప్రభుత్వాలకు యిష్టంలేదని- నేను అపాదించడంలేదు- అనుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వంకూడ మన అభివృద్ధిని చూడలేక పోతున్నదా. అని అనుకోవలసి ఉంటుంది ఈ రోజున రెండే సమస్యలు మన ఎదుట ఉన్నవి. అమెరికానుంచి బియ్యం తెప్పించుకోవడమా? లేక నాగార్జున సాగర్‌కు సహాయపడి దేశంలోనే పండించుకోవడమా? ఈ రెంటిలో దేనినో ఒకదానిని ఎంచుకోవలసిన సమయం ఆసన్నమైనది Highest Power కోయినా

వల్ల వస్తుందని అంటున్నారు. Power కావాలంటే ఎక్కడనుంచి అయినా తెప్పించుకోవచ్చు. మొదట ఆహార స్వయం సమృద్ధికి ప్రాధాన్యం యివ్వాలి. నేను ప్రభుత్వానికి, ఇందిరా గాంధీగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. Parochical interest తో మేము కోరడంలేదు. 60 లక్షల ఎకరాల భూమిని సాగుచేయ మంటారా? లేక ఆ నీటిని వృధాగా సముద్రంలోనికి పోనిస్తారా? కనీసం యిప్పుడు ఉన్న ఆయకట్టకు అయినా శాశ్వతంగా నీరు ఉండాలంటే కృష్ణమీద నాగార్జునసాగర్ 590 అడుగుల ఎత్తువరకు కట్టితీరాలి దీనికొరకు కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడిచేయాలి అవసరంవస్తే కేంద్రప్రభుత్వంతో "ఢీ అంటే ఢీ" అని. ఆ నిర్మాణం పూర్తి అగుటకు చర్యలు తీసుకోవాలి అలాచేస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉంటారు. ఏదైనా పొరబాటుచేశారా, కేంద్ర ప్రభుత్వంతోబాటు ఈ ప్రభుత్వాన్నికూడ మడతపెట్టకొడతారనిమనవిచేస్తున్నాను.

(శ్రీ) పి నరసారెడ్డి (నిర్మల్) :—అధ్యక్షా, మహారాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి ఒక call attention motion మీద మాట్లాడుతూ, legal notice యిచ్చుటకు నిశ్చయించినట్లుగా చెప్పారు. నాగార్జున సాగర్ రెండవ స్టేజికి అధనంగా గేట్లు పెడుతున్నారని, కేంద్రం వద్దన్నప్పటికి, ఆంధ్రచేస్తున్నదని చెప్పారు లీగల్ నోటీస్ అనేది ఒక మిస్‌కన్సీవ్డు నోషన్ మాత్రమే అని నేను మనవిచేస్తున్నాను రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 1-31 ప్రకారం ఒక ప్రొవిజన్ ఉన్నది. రాష్ట్రములమధ్య తగాదావస్తే the Supreme Court has got the exclusive jurisdiction to a trial of all cases దీనికి స్పెసిఫిక్‌గా ఆర్టికల్ 62 clause (2) క్రింద స్పష్టంగా చెప్పబడింది. River Water Dispute Act 1960 ఉంది. పార్లమెంటులో ఈ యాక్టు చేయబడింది. దీని ప్రకారం సుప్రీమ్‌కోర్టు ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి దానికి ఈ River Water Dispute ను refer చేయవచ్చు. ఏ స్టేటు అయినా తన వాదనను ఆ ట్రిబ్యునల్‌ముందు చెప్పుకోవచ్చు. ఆ యాక్టులో ఒక ప్రొఫార్మ ఉంది. దానిని పూర్తిచేసి, dispute ఉన్నట్లుగా మొదట యివ్వవలసి ఉంటుంది. తరువాతనే tribunal కు refer చేయబడుతుంది. అలా చేయక రాజ్యాంగానికి వ్యతిరేకంగా notice యిస్తామని అనడం ఆశ్చర్యంగా ఉంది. వారికి River Water Dispute Act గాని, రాజ్యాంగంగాని తెలియదని నేను అనడంలేదు తెలిసేవారు అంటున్నారు. రాజకీయంగాచూస్తే ఒక పదం ఉంది. "ఫిఫ్ డెమెగాగి" అని అంటారు కేంద్రప్రభుత్వానికి refer చేస్తామంటే అంత ఆకర్షణీయంగా ఉండదు. Legal notice యిస్తామంటే ప్రజలు ధైర్యంగా ఉంటారని, ఆ ఉద్దేశ్యంతో చెప్పి ఉండ వచ్చునని అభిప్రాయపడవచ్చు. ఇది Inter--state relations కు మంచిదికాదు. ఆంధ్రరాష్ట్ర వైఖరిని చూచి అలా అనడం మరీ పొరబాటు ఏ రాష్ట్రం అయినా తన natural resources ను అభివృద్ధిపరచుకోడానికి ప్రయత్నించడంలో తప్పు లేదు. అంతేగాని ఏదో బెదిరింపులతో బెదిరిస్తే మాత్రం నాగార్జునసాగర్ గాని, పోచంపాడుగాని వదలుకొనేవారులేరని, ఒకవేళ ఎవరైనా బెదురుతారని అను కొంటే అది పొరబాటని గ్రహించాలి. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని అని లాభంలేదు,

ఒక్కొక్కపుడు కేంద్రంయొక్క ప్రవర్తనే వారికి అటువంటి ధైర్యాన్ని యిస్తున్నదని చెప్పవలసి ఉంటున్నది. ఏ రాష్ట్రానికి waters due ఉన్నాయో ఏ రాష్ట్రానికి సహాయంచేస్తే ఎక్కువగా పండుతుందో, తద్వారా ఆహార సమస్య పరిష్కారమవుతుందో వారికి, కేంద్రం సహాయపడాలి. ఇది కేంద్రంయొక్క బాధ్యత. ప్రత్యేకంగా మహారాష్ట్ర, మైసూరులను నిందించి ప్రయోజనంలేదు. 1951 అగ్రిమెంటును, dispute యొక్క చరిత్రనంతా శ్రీ వావిలాల చెప్పారు. నేను ప్రత్యేకించి, దానిగురించి మరల చెప్పనక్కర్లేదు. Union మంత్రిగారు పార్లమెంటులో పెట్టిన statement చాల ఆశ్చర్యకరంగా ఉంది

As the country was then passing through a period of series of food shortage the first priority naturally will have to be given for increasing food production They convened a conference in New Delhi on 27th and 28th July 1951 to discuss the utilisation of supply on the two river basins and make a relative assessment of the projects proposed for inclusion in the 2nd part of the First Five-Year Plan అని 1951 లో food shortage ఉన్నందువల్ల meeting పిలిచారని పార్లమెంటులో మొన్న ఈ వ్యవహారంపై చర్చలో చెప్పడం— కేంద్రం వైఖరి జాతీయ క్షేమం దృష్ట్యా ఏమీ బాగాలేదని, మనవిచేస్తున్నాను. ప్రతిపక్షాల సభ్యులు నాగార్జున సాగర్‌ను జాతీయ ప్రాజెక్టుగా భావించి, కేంద్రమే తీసుకోవాలని సూచించడం జరిగింది. మనం విదేశాలకు food కు ఖర్చుపెట్టేదానిలో సగం నాగార్జునసాగర్ రెండవ స్టేజికి యిస్తే అది పూర్తి అవుతుంది. కాబట్టి ఎందుకు యివ్వరని అడగడం జరిగింది. 1951 అగ్రిమెంటును వారు Law Department కు refer చేస్తే, ఆ agreement చెల్లదని, it cannot be enforced, and it is not proper అన్నారని అన్నారు. కేంద్రమే ఆ agreement illegal అని declare చేసినప్పుడు, రాష్ట్రాల మంత్రులకు, వారి అడ్వకేటు జనరల్సుకు తెలియజేసి దానిమీద పూర్తి చర్చ జరిపించడం కేంద్రంయొక్క విధి. Law Department refer చేస్తే వారు illegal అని భావిస్తున్నారని అనడం State-Centre relationship కు మంచిది కాదు. 1950-51 లో జరిగిన Krishna water allocation సందర్భంలో "Existing works and those under construction ; Maharashtra 136 TMC, Mysore 242, Andhra Pradesh 366'' అన్నారు అప్పుడు పెట్టిన demand లో మహారాష్ట్రకు 285; మైసూరుకు 411, ఆంధ్రప్రదేశ్‌కు 1248 ఉంది. Realistic view తో ఆ అగ్రిమెంటును సరిదిద్దామనిగాక, యిప్పుడు fresh demands పెట్టారు. Present demand మహారాష్ట్రకు అదనంగా 588 T M C, మైసూరుకు అదనంగా 415 T. M C. యివ్వాలిట. మైసూరు 182 ను excess claim చేస్తున్నది.

(Dr T S. Murty in the Chair)

Capacity గురించి సరిగాలేదని, కేంద్రమే ఐదు సూత్రాలను నిర్వచించడంవల్ల inter-state relations బాగుండదు. 1951 agreement లో చెప్పినట్లుగా 1976 వరకు తమకు allot చేసిన period వరకు, తాము తమ ప్రాజక్టులను కట్టుకోవచ్చుననే ఒక passing reference చేస్తూ, ఆంధ్రప్రదేశ్ యొక్క join

demands ను త్రోసిపుచ్చడం బాగాలేదు మహారాష్ట్ర యొక్క కోయినా ప్రాజక్టు గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వివరంగా చెప్పారు. కృష్ణా Basin క్రింద rich soil ఉందని, మంచి రైతాంగం ఉన్నారని, నిపుణులు అంటే, ఆ national resourees divert చేసి Sea లోనికి పంపిస్తామనడంలో సబబు ఉన్నదా? 67.05 T M C లకు వారు అర్హులైతే 125 T M C లు కావాలని దానికొరకు ఏదో చేస్తామని బెదరించే వార్తలుకూడ వినవస్తున్నాయి. ఈ సందర్భంలో U S A లో ఒక జర్నలిస్టు వ్రాసినదానిని మనవిచేస్తాను

Even in the United States of America where agricultural production is in far excess of the country's requirements and electrical power is legally sought for industrial needs, the country's policy has been laid in the case of Colarado river The water of Colarado river system may be impounded and used for generation of electric power, but such impounding and use shall be subservient to the use and consumption of such water for agricultural and domestic purposes and shall not interfere with or prevent use for such dominant purpose i e, food production U S A లాంటి highly industrial వాళ్లే అలా అభిప్రాయిపడితే, మహారాష్ట్ర ప్రభుత్వం కృష్ణా వెస్టరన్ ఘాట్సులో, వాటర్ లెవెలు, ఎక్కువగా ఉందని, power shortage ఉందని, water availability ఉంది కాబట్టి దానిని divert చేస్తామని అనటం ఏమిబాగాలేదు. "మా ఇష్టం వచ్చినట్లు మేముచేసుకొంటాము" అని చెప్పడంకంటె మరొకటికాదు. కరెంటు కావాలంటె అనేక రకాలుగా తెచ్చుకోవచ్చు కరెంటుకొరకు అదనంగా బొగ్గు సప్లయి చేస్తామని చెప్పాము, కాని మొండిపట్టుతో వ్యవహరించడం జరుగుతోంది. 1951 నుండి మనం food production క్రింద nearly double the area తెచ్చాము. కేంద్రం ఆదేశంమేరకు ఎంత బియ్యం కావాలంటే అంతా తరుగు రాష్ట్రాలకు పంపుతున్నాం. అటువంటప్పుడు కేంద్రమే దీనిని తిరగతోడడం శోచనీయం. 1951 అగ్రిమెంటు ప్రకారం కేంద్రమే 1000 T.M.C. Water నాగార్జునసాగర్ కు యిచ్చుటకు ఒప్పుకొన్నది. నాగార్జునసాగర్ రెండవ స్టేజికి మంజూరు యివ్వడమంటే, దేశ ఆహార సమస్యను పరిష్కరించడమే. దేశం ఆహార స్వయం సమృద్ధిని సాధించాలంటే, నాగార్జునసాగర్ రెండవ స్టేజి నిర్మాణానికి కేంద్రం అనుమతించడం తప్ప మార్గంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద — అధ్యక్షా! నాగార్జునసాగర్ ప్రాజెక్టు వస్తుందని కలలు కంటూ వచ్చాము. మనరాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తుందని ఆశించాము. నాగార్జునసాగర్ రాకముందు, శిద్దేశ్వరం ప్రాజెక్టు, అదే కృష్ణమీద శ్రీశైలం దగ్గర పొత్తిక, చినమంతనాల, పెదమంతనాల దగ్గర ప్రాజెక్టులు కట్టి కర్నూలు. నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాల కొరకు ప్రయత్నించాము తరువాత నాగార్జునసాగర్ వచ్చింది. మొదట అనుకొన్న ప్రకారం ఈ స్టేజీలు ఏమీలేవు, ప్రాజెక్టు అంతా ఒక్కటే స్టేజి. అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్సు కొరకు పెట్టుకొన్నవి, ఈ మొదటిస్టేజి, రెండవస్టేజి. అందువల్ల ఫక్రుద్దీన్ అహ్మద్ యిచ్చిన ఒప్పందం ప్రకారం మనకు యిచ్చిన నీటిని సక్రమంగా

ఉపయోగించుకొంటున్నామా లేదా అనేదే చూడవలసి ఉంటుంది ఇప్పుడు గేట్సు పెట్టుకోనివ్వము అని చెప్పడానికి వారికి చట్టబద్ధంగా అధికారం లేదు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్ని విషయాలు చెప్పారు. నైతికంగా కూడా ఆ ఒప్పందాన్ని మార్చడానికి ఎవరికీ హక్కు లేదు. ఇప్పుడు ఈ తగాదా ఉన్న మూడు రాష్ట్రాలు కాంగ్రెస్ రాష్ట్రాలే. దేశంలో జరుగుతున్న అభివృద్ధిని అటకాయించడం, కాంగ్రెస్ ప్రభుత్వాల లక్ష్యమే అయితే, అది వారికి తీరని మచ్చ అని మనవిచేస్తున్నాను మన ముఖ్యమంత్రిగారిమీద చాల గురుతరమైన బాధ్యత ఉన్నది దేశంలో తరుగు రాష్ట్రాలకు తిండి పెడుతున్నారు ఇతర దేశాలనుంచి కోట్లరూపాయలు ఖర్చుపెట్టి ఆహార ధాన్యాలను తెచ్చుకొంటూ ఉన్న సమయంలో ఆంధ్ర ఆహార ధాన్యాలు సప్లయిచేయడం నిజంగా గర్వ కారణం. నిజంగా ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తున్నదీ అంటే ఆంధ్ర ముఖ్యమంత్రి సహకారంవల్లనే వారు యిచ్చిన నైతిక సహాయంవల్లనే ఎక్కువ మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఢిల్లీకి పంపినందువల్లనే ఆ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇందిరమ్మగారి ప్రభుత్వం ఉన్నదని మనవి చేస్తున్నాను. మనం న్యాయంగా అడుగుతున్నాం. న్యాయంగా మనకు రావలసిన వాటా నీటిని యివ్వవలసినదిగా కోరుతున్నాం. మనం సుఖిశంగా ఉండడానికి మన ప్రక్క ఉన్న పొరుగురాష్ట్రాలే మన అభివృద్ధికి అడ్డు తగులు తున్నాయి. కాంగ్రెస్ పెత్తనం ఉన్నదే ఈమూడు రాష్ట్రాలు, కేంద్రం కూడ ఈ సమస్యను సవ్యంగా పరిష్కరించడానికి, ముఖ్యమంత్రిగారిపై పెద్ద బాధ్యత ఉన్నదని మరొకసారి మనవిచేస్తున్నాను.

అన్నీ ఉన్నాయి అల్లుడి నోట్లో శని అనే సామెతలాగ ఉంది మా బ్రతుకు. Right Channel వినుకొండ, మార్కాపురం, దర్శి తాలూకాలలో లక్షా తొమ్మిదివేల ఎకరాలకు వస్తుందని చెప్పారు May నెలలో కొలతలు అవి వేసి, 20, 30 ఎకరాలు పోతుందని అన్నారు ఇప్పుడు 40 వేల ఎకరాలకు నష్టం వస్తుందని తెలుస్తున్నది. High level and Low level కాల్వలు అయితే నష్టం ఉండదు. High level రెండవ స్టేజిలో 150 క్యూ సెక్కులు ఎక్కువగా వస్తే Right Channel కు పోతుంది. Right Channel upto Pennar అనే ప్రశ్నే లేదు. మనకు ఇచ్చిన 800 పోగా, యింకో 200 అదనంగా యిస్తేనే పెన్నా వరకు పోవడానికి వీలుఉంటుంది ఇటువంటి పరిస్థితులలో Low level ఒంగోలుకు, అద్దంకి పోతుందిగాని దర్శికి రాదు, మార్కాపురానికి రాదు వస్తుందని ప్రజలను మభ్యపెట్టడం జరుగుతున్నది. మా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం మాకు దీనిలో నుండే సప్లయి చేయాలి. మనకు న్యాయంగా వచ్చేదానినే వారు అడ్డుతూంటే యింకో రెండవస్టేజికి నమ్మకం లేదు. మనకు వారు అదనంగా యిస్తారనే నమ్మకం ఏమీలేదు. మన వాటా ప్రకారం రావలసిన దానికి ముఖ్య మంత్రిగారు పూనుకోవాలి. అందుకు శ్రీ వావిలాలవారు చెప్పినట్లు ఎంతటి త్యాగానికైనా మేము సిదముగా ఉన్నాము. మా ప్రాంతంలో చిన్న చిన్న చెరువులు, వాగులు క్రింద 40, 50 ఎకరాలకంటె ఎక్కువ సాగుకావడంలేదు.

అది నిండినాగాని 40, 50 ఎకరాలకంటె సాగుకావు అందుచేత ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతటి మద్దత్తు అయినా యివ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రిగారు తమ goodwill ఉపయోగించి ఈ తగాదాను పరిష్కరించాలి. నాగార్జునసాగర్ రెండవస్టేజి వస్తుందో, చస్తుందోగాని ప్రస్తుత stage లోనే మాకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను జమీందారుల కాలంలో, జలగలలా మా రక్తాన్ని పీల్చేశారు ఇప్పటికైనా మీ ప్రాంతాల్లో మమ్మల్ని కలుపుకోవాలని కోరుతున్నాం ఆ మూడు తాలూకాలకు నష్టం రాకుండా చూడాలని కోరుతున్నాం. మా ప్రాంతంలో మొదటిసారి గోతులు త్రవ్వారు రెండవసారి త్రవ్వారు. ఇప్పటివరకు ఏమీ జరగలేదు. అక్కడ ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పోతున్నది. ఆ ప్రజలకు న్యాయం కలుగ చేయాలని కోరుతున్నాను ఇప్పుడు ఉండేదానిలోనే మా ప్రాంతానికి provide చేయాలని కోరుతున్నాను. ఎన్నో వాగ్దాలు లోగడ చేశారు ఈసారి అయినా ఈ వాగ్దానాన్ని నిలబెట్టుకొని 2, 3 లక్షల జనాభాకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

డాక్టర్ టి ఎస్. మూర్తి :— అధ్యక్షా! మొట్టమొదట ఈ అసెంబ్లీలో కాలు పెట్టినప్పుడే చెప్పాను నాగార్జునసాగర్ చరిత్ర ఒక పెద్ద విషాధగాధ యని మనవిచేసిఉన్నాను చిన్నప్పుడు షేక్సుపియర్ నాటకంలో చదువుకొన్నది జ్ఞాపకం వస్తున్నది. "What great expectations and what crumbling down" అని వావిలాల గోపాలకృష్ణయ్యగారు లెక్కలు అన్ని చెప్పారు. నా ఉద్దేశ్యంలో మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలకు ఈ లెక్కలు ఏమీ తెలియవా? వారికి అన్నీ తెలుసును. రాజకీయంగా ఈ సమస్యను చేయాలని చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగా ఆహార సమస్యను పరిష్కరించదలచు కొంటే నాగార్జునసాగర్ నిర్మాణాన్ని కొనసాగించడానికి ఉత్తర్వులు యివ్వాలి. ఒకవిధమైన అసూయతో ప్రక్క రాష్ట్రాలు బాధపడుతూన్నట్లు కనుపిస్తున్నది. అందుకే అడ్డుపుల్లలు వేస్తూ నాగార్జునసాగర్ నిర్మాణాన్ని ఆపుచేస్తున్నారని అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. అయితే యిందులో ఒక చిత్రం కనిపిస్తున్నది ఆంధ్రప్రదేశ్‌లో వున్నది కాంగ్రెసు ప్రభుత్వం, మైసూరులో వున్నది కాంగ్రెసు ప్రభుత్వం, మహారాష్ట్రలో వున్నది కాంగ్రెసు ప్రభుత్వం, Centre లో వున్నది కాంగ్రెసు ప్రభుత్వం. మేమే దేశానికి స్వాతంత్ర్యం సంపాదించాం, కాంగ్రెసు ప్రభుత్వం లేకపోతే దేశానికి stability యే లేదు, మేము వుండబట్టే దేశం యింత సుభిక్షంగా వుందని, రోజురోజుకు platform మీద చెప్పే కాంగ్రెసు ప్రభుత్వాలన్నీ కలిసి, ఈ రోజున ఈ విధంగా అసలు దేశాన్ని ముక్కలు ముక్కలు చేసే పరిస్థితికి ఎందుకోసం దారితీస్తున్నారో ఆలోచిస్తే చాలా బాధకలుగుతుంది కాంగ్రెసు ప్రభుత్వాలు లేకపోతే దేశమే లేదంటారు. కాని కాంగ్రెసు ప్రభుత్వాలున్న రెండు రాష్ట్రాలు, రెండు దేశాలకన్నా ఎక్కువగా పోట్లాడుకుంటున్నాయి Inter state water dispute పాకిస్తానుకు ఇండియాకు వస్తే అది settle అయింది. కాని మైసూరుకు

మహారాష్ట్రకు settle కాలేదు. అసలు lower leacher లో వున్న States కు rights వున్నవా, లేదా అనే ఆలోచనే లేదు. ఆ పరిస్థితికి పోయాయి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు. ఏమైనాసరే మేము పట్టిన కుందేటికి మూడే కాళ్ళు మా మనిషి పెద్దవాడు అక్కడ వున్నాడు కనుక ఆయన చెప్పినట్లే ప్రభుత్వం నడుస్తుంది కాని దీనికి principles కు సంబంధం లేదనే దుమారంలో బయలుదేరింది మొదటి నుంచి. అసలు ఈ ప్రభుత్వాలు నడిచే పద్ధతే అట్లా అయిపోయింది మొదటినుంచి ఆంధ్రకు అన్యాయం జరుగుతున్నది. అన్యాయం జరుగుతున్నదని మొత్తుకుంటే మనకు తగినటువంటి పలుకుబడి Centre లో లేకపోవడం, ఎవరైతే గట్టిగా మాట్లాడగల శక్తిగల వ్యక్తి, దబాయించగల వ్యక్తి Centre లో మంత్రిగా వుంటే ఆయనచెప్పినట్లు పరిస్థితులు నడవవలసిందేగాని ఈ విషయంలో న్యాయం ఏమిటో, అన్యాయం ఏమిటో అని ఆలోచించే పరిస్థితిమాత్రం Centre లో బొత్తిగా శూన్యం అయిపోయింది అది ప్రారంభించినప్పటినుంచి ఈరోజువరకు అట్లాగే నడుస్తున్నది అదే నాగార్జున సాగరుకు ఈగతి పట్టడానికి కారణం ఇందులో ఎంతమాత్రం సందేహం లేదు. మొట్టమొదట మనకు 1050 T M C యిస్తామని చెప్పినతరువాత, తిరిగి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో తిరగతోడ ప్రయత్నం చేయడం, గుల్హాతీ కమిషను వేయడం ఆ తరువాత హాఫిజ్ మహామద్ యిబ్రహింగారు ఒక award యివ్వడం, యివి అన్ని ఎందుకు వచ్చాయి? ఒక state ఒక agreement చేసుకున్న తరువాత దానిని గౌరవవించవలసిన బాధ్యత లేదా? Revolutionary Governments వచ్చి, వున్నటువంటి గవర్నమెంట్సును పడగొట్టి, రక్తపాతంచేసి వచ్చినటువంటి ప్రభుత్వాలే యితర దేశాలతో చేసుకున్నటువంటి agreements ను అట్లాగే పట్టుకుంటూవుంటే, States reorganisation లో రెండు జిల్లాలు అక్కడో రెండుజిల్లాలు ఇక్కడో కలసినంతమాత్రాన అంతకు ముందు చేసినటువంటి agreements కు sanctity లేదని చెప్పడం, ఎంత అప్రతిష్టగా కనిపిస్తుందో మీరు కొంచెం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇదీ పరిస్థితి ఈరోజు. పైగామొన్న మైసూరు అసెంబ్లీలో ఒక ప్రబుద్ధుడు లేచి Dr K L Rao గారు Centre లో irrigation మంత్రిగా వున్నంతవరకు మైసూరుకు న్యాయం జరగదని అన్నారు. అది అప్పటికప్పుడే national integrity కి తారాపథం అంటింది కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నచోట national integrety కి యిది ఒక sample నేను కూడా అనవచ్చు పునాచాగారు రైల్వేమంత్రిగా వున్నంత కాలం, మాకు అన్యాయం జరుగుతుంది కనుక ఆయన్ను తీసివేస్తేగాని మాకు సరిగా జరగదు మమ్మల్ని second class Zone క్రింద కట్టారని మేము అనవచ్చు, కాని మనం అనలేదు, అనడంలేదు, బహుశః అనం అనికూడా నేను అనుకుంటున్నాను కాని మనకు ఉన్న దౌర్బల్యమే అది అని నాకు ఒక్కొక్కప్పుడు బాధ కలిగిస్తూ వుంటుంది. మనం ఆంధ్రప్రదేశ్ లో ఒక విధమైన జాతీయభావం అలవాటు చేసుకుని, national integrity ఎవరికీ పట్టకపోయినా, మనకే పట్టిందని మనం బాధపడడంవల్ల, మనకు ఈ అన్యాయం జరుగుతున్నదేమోనని నాకు బాధ కలుగుతూవుంటుంది. మనంకూడా ఒక D. M K. ను పెట్టమని, secession,

secession అని అంటే తొందరగా మనకుకూడా అవి. యివి వస్తాయేమో. ఎప్పటికీ జాతీయ భావం అని మొత్తుకుంటూవుంటే, వీరు చెబుతే వినేవారు. బుజ కొడితే ఊరు కుంటారు అనే mentality Centre లో బయలుదేరింది అది పోగొట్టడానికి మనం ఏమి చేయాలో నాకు అర్థంకావడంలేదు ఈ national integrity ని వదులుకుని. మనంకూడా secession movement ప్రారంభం చేయాలి. అంతవరకు ఈ నాగార్జునసాగర్ గాని, యే విషయంలో నైనాగాని న్యాయం జరగదా అనేటటువంటి, నిస్పృహ పనస్సులో బయలుదేరుతూ వుంటుంది ఈ జాతీయ భావం పోగొట్టుకుంటేగాని న్యాయం జరిగే పద్ధతి ఎక్కడా కనిపించడంలేదు మహారాష్ట్ర కొయినా water ను తీసుకుపోయి అరేబియా సముద్రంలో కలుపుతానంటుంది ఇవతల తిండిలేక మల మల మాడుతూవుంటే రాజేశ్వరరావుగారు చెప్పినట్లు 1951 లో 100 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకొంటే ఇప్పుడు 300 కోట్ల రూపాయల ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకొంటున్నాం. ఆహార కొరత పెరిగిపోతూ వుంటే, మనకు కావలసిన development కు కావలసిన foreign exchange ఈ విధంగా food కోసం అయిపోతూ వుంటే, అవతల industrial development పూర్తిగా నిద్రపోతూవుంటే, electricity కోసం, కోయినా project నుంచి నీటిని తీసుకుపోయి అరేబియా సముద్రంలో కలుపుతామంటూరు వారు ఎక్కడైనా కొంచం ఆలోచనవున్నదా వారికి అని అడుగుతున్నాను. అసలు Hydro Electricity అనేది firm power కాదు, సరిగా వర్షాలు పడకపోతే దెబ్బ తింటాయనే ఉద్దేశంతో, అందరు Thermal power కావాలని, automic power కావాలని అందరూ మొత్తుకుంటూ వుంటే, వున్న నీరును భూములకు పంటలు పండించటానికి యివ్వకుండా, తీసుకుపోయి అరేబియా సముద్రంలో కోపడం ఏమి న్యాయమో నాకు అర్థం కావడం లేదు. అసలు centre ఎందుకు tale allot చేస్తున్నదో అంతకన్నా అర్థం కావడం లేదు, ఇటువంటి పరిస్థితుల్లో ఈ నాగార్జున సాగర్ పడింది. దీని గురించి నేను ఒకటే మనవి చేయదలచుకొన్నాను. ఏమైనప్పటికీకూడా ఒక విధమైన strength మనము ఆంధ్రప్రదేశ్ లో కనపరచనంత వరకు. యేదో లెక్కలు పట్టుకుని వెళ్ళి, మీరు అప్పుడు వాగ్దానం చేసారు, ఇప్పుడు వాగ్దానం చేశారు. అని అంటే, అది ఎంత మాత్రం రాదు, రాదు అనేటటువంటిది నిశ్చయం అయిపోయింది. వాగ్దాలకు ఏ విధమైన విలువ లేదు. Centre లో అంతకంటెలేదు సమయానికి ఎవరు గట్టిగా అరవగలిగితే వాళ్లకు తప్ప యింకొకరికి న్యాయంలేదు. ఈ centre లో అనేటటువంటిది పూర్తిగా తేలిపోయింది అందుచేత ఒక విధమైనటువంటి గట్టి agitation గవర్నమెంటునుంచి లేచినట్లయితే ఆ విషయంలో యిక్కడ వున్నటువంటి 287 మంది సభ్యులు గవర్నమెంటు వెనుకాల నిలడతారు అనేటటువంటిదాంట్లో నాకు ఎంత మాత్రం సందేహంలేదు అనేక విషయాల్లో ఆంధ్రాకు అన్యాయం జరిగింది, అన్నిటికంటే పెద్ద అన్యాయం నాగార్జనసాగర్ విషయంలో జరుగుతున్నది. ఈ అన్యాయాన్ని మనం అరికట్టాలంటే మనం అంతా ఒక్క త్రాటిమీద నిలబడి, మనం ఎంతవీలయితే అంత అల్లరి దీని విషయంలో చేయవలసిన అవసరం వున్నదని

మనవి చేస్తున్నాను. నేను ఆమధ్య Readers' Digest చదువుతూవుంటే ఒక ఇంగ్లీషు నెమరిక ఒకటి కనిపించింది అది సరిగా మన నాగార్జునసాగర్‌కు సరిపోయినట్లుగా కనిపించింది. అదిexact గా సరిపోతుంది మనకు. మనకు వున్నటువంటిchancesఅన్నీ మనంపాడుచేసుకుంటున్నాం. Sinning వల్ల, short sightedness వల్ల, small minded wrangling వల్ల వీటితో మనకువున్నటువంటిchanceఅన్నీ పొగొట్టుకొంటున్నాము మనకు వున్నటువంటి hunger ను complete గా abolish చేసి, chances ను, మనం sinning వల్ల పోగొట్టుకొంటున్నాం. మన mother land కు వచ్చే glory ని మనం పాడుచేసుకుంటున్నాం. ఆఖరికి నాగార్జునసాగర్‌ను వదిలి, ఆ దేశానికి, ఈ దేశానికి పోయి humiliating doles కోసం మనం చేతులు జాచి, మనయొక్క గౌరవాన్ని పాడుచేసుకునేటటువంటి పరిస్థితికి వచ్చాం. ఈ విషయంలో కనుక మేలుకోకపోతే భావితరాలవారు మాత్రం, యింతచేతకాని వారు పరిపాలనచేసారా అనేటటువంటి మాటకు అప్రష్టపాలవక వప్పదని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :—అధ్యక్షా! యిప్పుడు మిత్రులు వావిలాల గోపాలకృష్ణయ్యగారు, మూర్తిగారు మాట్లాడారు నీటి పంపకం విషయంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వివరాలు చెప్పారు యివిఅన్ని మైసూరు రాష్ట్రానికి, మహారాష్ట్రాకు తెలియనటువంటివికావు తెలిసి జరుగుతున్నటువంటి వ్యవహారం యిది. ఇప్పుడు నాగార్జునసాగరేకాదు. ఈ కృష్ణ నీటితో ముడిపడివున్నది తుంగభద్ర కూడా వున్నది ఈ కృష్ణ, తుంగభద్ర నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కేవలం కరువుకాటకాలతో నిలువవుండే ప్రాంతాలను రక్షించడానికి అవకాశంవుండే మార్గం యిది ఒక్కటే, అది అందరికీ తెలుసు. దానిని బట్టే తుంగభద్ర project నిర్మాణం చేయడం, 1951 Agreement ప్రకారం ఈ కృష్ణ నీటి పంపకం జరిగిన తరువాత, కృష్ణా పెన్నారు project ఆందోళన వచ్చినప్పుడు, ఈ కృష్ణ నీటికి, తుంగభద్ర నీటికి సంబంధం వుంది. అది వుపనది గనుక ఈ నీటిని ఆంధ్ర ప్రాంతంలో యే విధంగా ఉపయోగించితే ఎక్కువ లాభసాటిగా వుంటుంది అనే ఉద్దేశ్యంతో ఖోస్లా కమిటీని వేయటం జరిగింది మద్రాసుకు కృష్ణ నీటిని తరలించడానికి ప్రయత్నం జరిగినప్పుడు, ఆ committee నివేదిక ప్రకారం వారు కొన్ని సూచనలు చేశారు. ఆంధ్రకు వచ్చిన వాటాలో optimum utilisation యే విధంగా జరుగుతుంది, ఏ point నుంచి అది సరఫరా చేస్తే ఎక్కువ ఉప గంగా వుంటుంది అనే ఉద్దేశంతో ఖోస్లా కమిటీ report యిచ్చారు. అప్పుడే సిద్దేశ్వరం, నాగార్జునసాగరు, సోమశిల, ఇవి అన్ని integrated scheme గా develop చేయాలని వారు చెప్పారు. అప్పుడు ఏ basis మీద చేసారంటే, మనకు 1951 agreement ప్రకారం మనకువచ్చే కోటాను దృష్టిలో పెట్టుకుని సిద్దేశ్వరంనుంచి water ను తరలించి, అది కడప, కర్నూలు జిల్లాలే కాకుండా, నెల్లూరు, సోమశిలకు supply చేసి, ఇంకా మిగిలినట్లయితే దక్షిణాదికి యివ్వమని చెప్పారు. ఈ నాడు యిది అంతా చూస్తే--నేను ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంనుంచి వస్తున్నాను. మేము మా పెద్దల కాలంనుంచి.

నిత్యం కరువుకాటకాలతో ఏ విధంగా బాధలు పడుతున్నారో అందరికి తెలుసు— యిప్పుడు 4, 5 రోజులనుంచి వర్షాలు పడుతున్నాయి. ఒక ప్రశ్న అడుగు తున్నాను. ఈ సభద్వారా Central Government ను ఈ కరువుకాటకాలకు నిలయమైన ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్‌లో కానీయండి, మైసూరు రాష్ట్రంలో కానీయండి, మహారాష్ట్రలో కానీయండి, వారికి ఈ కరువు కాటకాలనుంచి బయట పడడానికి, విముక్తి మార్గమేమైనా వున్నదా అని, వారిని రక్షించడానికి అవకాశాలు వున్నాయా అని ప్రశ్నిస్తున్నాను దేశంమొత్తంమీద కోటానుకోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ప్రకృతి అనుకూలంగా వున్నప్పటికీ ఉపయోగించకుండా వున్నారంటే చాలా బాధ కలుగుతున్నది. కృష్ణ నీరు యే విధంగా ఉపయోగించుతున్నామనే దానినిగురించి ఒక పథకం తయారుచేశారా? రాయల సీమలో శాశ్వత కరువు నివారణకుగాను తీసుకొన్న చర్యలగురించి కేంద్ర ప్రభుత్వానికి వివరంగా తెలియజేశారా? కృష్ణ, తుంగభద్రల నీటిని ఏ పాయింట్ దగ్గర యే విధంగా ఉపయోగించుట గురించి వేసిన పథకమును తెలియ జేయాలి రాయలసీమలో నీటి పారుదల సౌకర్యాలు లేనందున కరువు పరిస్థితులు యేర్పడుతున్నాయి. కృష్ణ, తుంగభద్రల నీటిని ఆ ప్రాంతాలకు పారునట్లు చేసినప్పుడే శాశ్వత కరువు నివారణ సాధ్యపడగలదు, కాని వేరు మార్గం లేదని మనవి చేస్తున్నాను కనుక ముఖ్యమంత్రిగారుకూడా యీ విషయంలో శ్రద్ధ తీసుకొని కేంద్రంపై వొత్తిడి తీసుకొనిరావాలి ఇదొక్కటే రాయలసీమకు సంబంధించిన విషయమనిచెప్పి సాధించవలసిన అవసరమెంతయినా వుంది. శాశ్వత కరువు నివారణకుగాను నాలుగవ ప్రణాళికలో 40, 50 కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్ కేటాయించినట్లుగా వింటున్నాము. అందువలన మన ప్రభుత్వం యీ శాశ్వత కరువు నివారణకోసం, కృష్ణ, తుంగభద్ర నీటిని యే విధంగా ఆ ప్రాంతాలకు ఉపయోగించే విషయం గురించి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేయాలనీ, మనకు రావలసిన నీటిని సాధించుటకు సర్వశక్తులా కృషి చేయాలనీ దానికి అన్ని పార్టీలవారు అండగా వుంటారని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, 1952 సంవత్సరంనుండి యీనాటి వరకు నాగార్జునసాగర్ అనేది ఆంధ్ర దేశంలో ఒక జాతీయ సమస్యగా మనముందు నిలబడుతూ వుంది. నీటి పారుదల విషయంలోగాని, విద్యుచ్ఛక్తి విషయంలో గాని, పరిశ్రమలకు సంబంధించిగాని, నాగార్జునసాగర్ విషయంలోనే కాకుండా మరితర విషయాలలోకూడా కేంద్రం ఆంధ్ర దేశానికి అడ్డంవస్తున్నది. అది స్పష్టంగా కనబడుతూనే వుంది నీటి పారుదల సౌకర్యాలలో అన్నింటికన్నా ఆంధ్ర ప్రదేశ్ ముందడుగు వేసినది కాబట్టి, ఆంధ్ర దేశంలో అది ఒక ప్రధాన సమస్యగా వుంది. అది వాస్తవమే అయితే యీ ముందడుగు వేయడమనేది పంచవర్ష ప్రణాళికవల్ల మాత్రం కాదు. నూరు సంవత్సరాల క్రితం యిప్పుడు కోస్తా జిల్లాలనబడే జిల్లాలలో బ్రహ్మాండమయిన కరువువచ్చిన కారణంగా, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంవారు, వివిధ కారణాలచేత ఆ ప్రాంతాన్ని పూర్తిగా సర్వే చేయించి ఆ రెండు ప్రాజెక్టులు నిర్మించారు. మూడవ ప్రణాళిక వరకు

ఆంధ్రలో మరొక పెద్ద ప్రాజెక్టులేదు. మూడు ప్రణాళికా కాలంలోనూ ఆంధ్ర దేశానికి విద్యుచ్ఛక్తి విషయంలో తగినంత ప్రాధాన్యం యివ్వలేదు. పరిశ్రమలలో తగిన ప్రాధాన్యం యివ్వలేదని అనుకొంటూ వుంటే, కనీసం వ్యవసాయంలో అయినప్పటికి యిక్కడున్నటువంటి పొటెన్షియాలిటీస్‌ను పూర్తిగా వినియోగించుకోడానికి అవకాశం చిక్కనివ్వలేదు. మూడు పంచవర్ష ప్రణాళికలలోను మనం తీసుకొన్న ప్రాజెక్టు ఒక్కటే ఒక్కటి. అది పూర్తి అయ్యేదశలో, యీనాడు దానికికూడా స్పోక్సు అడ్డం పెట్టడానికి కొంత ప్రయత్నం జరుగుతున్నది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సౌకర్యాలను కలుగజేయనిచో, ఆంధ్ర ప్రదేశ్ భారత్ యూనియన్‌లో వుండవలసిన అవసరమేమిటనే పరిస్థితి గురించి ఆలోచించవలసి వస్తుంది. ఆ విషయం కేంద్ర ప్రభుత్వం, మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తగా ఆలోచించివలసిన విషయం పవర్ పొటెన్షియాలిటీస్‌ను రెండు ప్రణాళికా కాలంలో స్కోర్ ఆఫ్ ది స్కీమ్సు నుండి కొట్టివేశారు కనుక మనం వెనుకబడిపోయాము. ఇండస్ట్రియల్ పొటెన్షియల్ విషయంలో కేంద్రంలో స్కీమ్సు తయారు చేశారు కాని ఆచరణలో అవెక్కడకు పోయాయో నాకు తెలియదు. ఇంక మిగిలింది ఇర్రిగేషన్. ఈ విషయంలో కూడా యెంతో కష్టపడి, ఎన్నో కమిటీలు వేసిన తరువాత నాగార్జునసాగర్ అనే ప్రాజెక్టు గురించి అనుకూలమైన నిర్ణయాలను రెండు సార్లు చేశారు. దానిని ఆచరణలో పెట్టడం ప్రారంభమై, పూర్తి కావచ్చేప్పటికి తిరిగి దానికి అడ్డంపెట్టడం ప్రారంభమైనది, దీనివలన ఆంధ్ర దేశంలోని అన్ని రంగాలకు తీవ్రమైన అగాధమన్న విషయం ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఆంధ్రులలో నేషనల్ చవనిజం వుందని సాధారణంగా అనుకొంటున్నారేమోగాని, భాషా ప్రయుక్త రాష్ట్రాలకొరకు పోరాడినవారిలో మనము ముందున్నాము. ఆంధ్రులు యెప్పుడూ యితర రాష్ట్రాలఅభివృద్ధికి ఆటంకం కలిగించినవారు కాదు మద్రాసు మనదే అయినప్పటికీ, రెండు సార్లు మాదే అన్నప్పటికీ, జాతీయదృక్పథం దృష్టిలో పెట్టుకొని, పోతేపోయిందిలే అన్నాం. ఒరిస్సాలో వున్న ప్రాంతాలు మనవే అయినప్పటికీ. ఆంధ్ర రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకొని. అది అత్యవసరం కనుక యితర రాష్ట్రాలతో సఖ్యత అవసరం కనుక ఆ ప్రాంతాలతో పెట్టుకోలేదు. ఆంధ్ర రాష్ట్రం వచ్చినతరువాత బళ్లారిలోని కొంతమంది ప్రజలు, అది ఆంధ్రలో చేరితీరవలసిందేనని సత్యాగ్రహం చేస్తే. ప్రధానమైన పార్టీలవారు దేశ సమైక్యతను దృష్టిలో పెట్టుకొని దానికి ప్రోత్సాహమివ్వలేదు. అంతరాష్ట్రీయ తగాదాలను సృష్టించడానికి పూనుకొన్న వారికి నేను ఒక విషయం చెప్పదలచుకొన్నాను ఆంధ్ర రాష్ట్రంలోని యే పార్టీ అయినప్పటికీ, సహజంగా అంతరాష్ట్రీయ తగాదాలకు పూనుకొనేవారు కాదు. జాతీయ సమైక్యతను దృష్టిలో పెట్టుకొని మొత్తందేశానికే ఉపయోగపడే కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దీని దృష్ట్యానే మా సమస్యలను చూడాలని కోరుతున్నాం తప్ప ఒక్క ఆంధ్రదేశం దృష్ట్యానే చూస్తున్నాము కాబట్టి యితర రాష్ట్రాలకునష్టం వచ్చినప్పటికి మాకు యిచ్చి తీరవలసిందనేటటువంటి దృక్పథంతోనే యిది ఆలోచిస్తున్నామనేది వాస్తవం కాదు.

ప్రప్రథమంలో మనము దీనిని కేంద్రానికి గాని, మహారాష్ట్రలో ఉన్నటువంటి జాతీయ దురహంకారులకుగాని తెలియజెప్పవలసినటువంటి ఒక విషయము. ఎవరో మాట్లాడితే నాకు చింతలేదు గాని, అధికారంలో ఉన్నటువంటి మంత్రులు కొంచెము responsibility అధిగమించి మాట్లాడితే కష్టము. అందుకనే వారికి కూడా నేను చెప్పదలచుకొన్నాను. వారు ఈనాడు తీసుకొనేటటువంటి ఈ దృక్పథం, ఒక మహారాష్ట్రకు న్యాయం జరుగుతున్నదంటారా కాదు- మహారాష్ట్రకు, మొత్తం దేశానికి కూడా న్యాయం కలిగించడంలేదు అని చెప్పదలచుకొన్నాను. ఎట్లా, దీనికి ఒక విషయం తీసుకొందాము ఎదో అక్కడ క్వోయినా దగ్గర మేము అంతా విద్యుచ్ఛక్తి తయారుచేసి మహారాష్ట్రను సస్యశ్యామలం చేయబోతున్నామని వారు అనుకొంటూ ఉండవచ్చు. ఒక పిచ్చి తుగ్లక్ చెప్పితే ఎవరూ ఆ పనిచేయరు, చేయకూడదు. దేనికి? రెండు వస్తువులు మన దగ్గర ఉంటే, ఒక దేశానికి సంబంధించినటువంటి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడం గాని, లేక అవసరమైనటువంటి తిండి ఉత్పత్తికి గాను ఉపయోగపడేటటువంటి మొత్తం విషయాన్ని మొత్తంగా ఆలోచించాలి గాని విద్యుచ్ఛక్తిని వినియోగించడానికి ఎన్నో పథకాలు ఉన్నాయి. Coal based industries లో విద్యుచ్ఛక్తి కలుగజేసుకోవచ్చు. ఇప్పుడు నూతనమైటువంటి Atom based విద్యుచ్ఛక్తిని తయారు చేసుకోవచ్చు. Diesel తో విద్యుచ్ఛక్తి తయారు చేసుకోవచ్చు రకరకాలుగా విద్యుచ్ఛక్తిని తయారు చేయడానికి అవకాశం ఉంటే, పిచ్చివాడు కాకపోతే ఈనీళ్లను అన్నీ తీసుకొనిపోయి నేను సముద్రంలో పోసి నేను విద్యుచ్ఛక్తిని తయారు చేస్తాను అంటాడా! ఇది జాతీయ దృక్పథమా అని అడుగుతున్నాను? జవాహర్‌లాల్ నెహ్రూ 1952 లో మద్రాసుకు వచ్చినప్పుడు, ప్రతిపక్షం తరఫున మా పార్టీ తరఫున నేను ఆయన దగ్గరకు వెళ్ళి మాకు ఆంధ్ర రాష్ట్రము కావాలని అడిగితే, ఆయన ఆంధ్రరాష్ట్రంవల్ల అంత రాష్ట్రవిబేధాలు ఏర్పడవా, మద్రాసు గురించి నీవు ఏమంటావు అన్నారు, అంతర్రాష్ట్ర అభిప్రాయ బేధాలు తొలగించడానికే గాని ఇతరాత్ర కాదు అని చెప్పాను. మీ పార్టీ మా పార్టీ ఏకమైతే మద్రాసుపైన తగాదా ఉండదు, ఆంధ్ర రాష్ట్రములో ఉన్నవి రెండే పార్టీలు. మా పార్టీ తరఫున నేను హామీ ఇస్తున్నాను, మీ పార్టీ తరఫున మీరు హామీ యిస్తారా? అన్నాను అట్లాగే, ఈనాడు ఆంధ్ర రాష్ట్రం తరఫున మేము మహారాష్ట్రకు చెప్పదలచుకొన్నది భారతదేశము యొక్క మొత్తము ఆహార సమస్యను పరిష్కరించడానికి ఈనాడు ఆంధ్ర దేశము కోరుతున్నటువంటి ఈ కోరిక తప్ప మరొక కోరిక ఏదైనా ఒకటి వున్నదా? జాతీయ దృక్పథంతో ఆలోచించు. మీకు అవసరమైనటువంటి విద్యుచ్ఛక్తి సంపాదనకు ఇదిగాక వేరే ప్రాత్యామ్నాయ మార్గాలు ఉన్నాయా లేవా! నీటిని వాడుకోడానికి వేరే ప్రత్యామ్నాయ మార్గము ఏదైనా ఉన్నదా లేదా. నీరు అనేటటువంటిది మనకు దొరికితే, under ground water అయినా కావాలి, లేకపోతే పెద్ద నదులలో ప్రవహించేవైనా కావాలి. కనుకనే మహారాష్ట్ర ప్రభుత్వము ఈనాడు మహారాష్ట్రులందరిని రెచ్చగొట్టి ఒక జాతీయ దురంహాకారాన్ని పెంచి, అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధంగా

జాతీయ సమైక్యతకు విరుద్ధంగా ఈనాడు పెడుతున్నటువంటి పేచి జాతికి చాలా నష్టము, దేశానికి చాలా నష్టము అనేటటువంటిది మొదట్లో చెప్పాలి. అయితే నేను ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి జనాన్ని దీనిమీద రెచ్చగొట్టదలచుకోలేదు. మనకు ఒక reasoning ఉన్నది Reasoning లేకపోతె గదా రెచ్చగొట్టాలి reasoning ఉన్నవాడు రెచ్చగొట్టవలసిన పని లేదు దానిలో ఉన్నటువంటి ఆ reasoning యొక్క బలముతోనే మనము దీనిని సాధించుకోడానికి సాధ్యం అవుతుందని చెప్పుతున్నాను ఇక, రెండవది ఇలాంటి పేచీలవల్లనే, సంవత్సరానికి 500 కోట్లు రూపాయలు విదేశ currency ఖర్చుపెడుతున్నాము తిండికి గత సంవత్సరం, 1966–67 లో మొన్న కేంద్ర ప్రభుత్వము ఇచ్చినటువంటి లెక్కల ప్రకారం చూచినట్లయితే దాదాపు 500 కోట్లు రూపాయలు మనము విదేశాలనుంచి తిండి తెచ్చుకోడానికి ఖర్చుపెట్టాము త్వరలో తప్పించుకోవాలని చూస్తున్నమా ఒక vicious circle లో మనము పడకుండా ఉండడానికి? నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులు దేశంలో ఇంకా 1, 2 ఉంటే ఉండవచ్చు వాటిని తక్షణమే పూర్తిచేసి, తక్షణమే ఈ potential ను మనము utilisation లోకి తీసుకువస్తేనే మొత్తం దేశానికి భవిష్యత్తు అలాంటి పరిస్థితులలో ఈనాడు అడ్డుపెట్టడం ఎందుకు అనేది రెండవ ప్రశ్న. ఇక మూడవది. దీనివల్ల వారికి పెద్ద నష్టం కలుగుతుందని ఏమినష్టం కలుగుతుంది? అసలు మీరు project అంత ఎత్తు ఎందుకు కడతారు? అక్కడ crest gates ఎందుకు పెడతారు? బాగానే ఉన్నవి. మన Engineering technique తెలిసినటువంటి వాళ్ళు ఆ technicians ఇద్దరు కూర్చొని మాట్లాడుకోవచ్చు. ఇప్పుడు ఉన్నదాన్నిబట్టి, అందులో ఉన్నటువంటి వాస్తవాన్నిబట్టి, crest gates ఎందుకు పెడుతున్నారు, నిజంగా అది మహారాష్ట్రకు చాలా నష్టం కలిగించేది అవుతుందేమో అనేటటువంటి దానిమీద నాకు కొంచెము అప్పుడప్పుడు అనుమానాలు ఉంటె, ఆ అనుమానాలను మొన్న technical personnel తీసివేశారు ఏమిటి crest gates యొక్క ఉద్దేశము? Height పెంచడంలో ఉదేశం ఏమిటి? వారు అక్కడ ఎప్పుడైనాఒక Project కట్టుకొంటె, వారికి ఇచ్చినటువంటి నీరు ఉన్నది కదా. ఆ నీరును అంతా వారు సంపూర్ణంగా వినియోగించుకొంటె మనకు the flow of water ఆలస్యంగా వచ్చినప్పుడు, June, July లో నీళ్ళు రాకపోవచ్చు అయితే నీళ్ళు మాకు అంది తీరాలి, ఉండకపోయినట్లయితే మనకు ఆ నీళ్ళు వచ్చి నిరుపయోగము. వచ్చినటువంటి. ఆ నీరంతా ఆగస్టులో రానీ సెప్టెంబరులో రానీ, దానిని store చేసుకొని దానిని సక్రమంగా June నుంచి వినియోగించుకోడానికి తోడ్పడేటటువంటి height వారు ఇచ్చినటువంటి 800 కాదు, దానికంటె ఎక్కువ వినియోగించుకోడానికి కాదు వారు పెట్టినటువంటి స్కీము సక్రమంగా వినియోగించుకోడానికి ఏర్పరచుకొన్నటువండి ఎత్తుగాపోసీ మేము ఎత్తుగానే కట్టాము. నీళ్ళన్నీ మీ quota ప్రకారం వినియోగించుకొన్న తరువాత ఎత్తుగా కట్టితేవచ్చే నష్టము మాకు తప్ప మీకేమి ఉన్నది? అయితే మాకు కూడాలేదు. మీకు కూడా లేదు ఇక్కడ స్పష్టంగా కన్పడు తుంది. అట్లాగే ఈ దినం నేను వారిని కోరుతున్నది. వాళ్ళ ఇంకొక మాట కూడ అంటున్నది. గోదావరి నీళ్ళన్నీ

మీకే కదా, మీరు దానికి కాల్వత్రవ్వుకొని అట్లా తీసుకొనిపోయి, ఇంకా క్రిందికి తీసుకొని పోండి అని మంచిదే. ఇంకా schemes చేస్తే చాలా ఉన్నాయి గంగా నదికి క్రిందికి తెచ్చి అక్కడ నుంచి క్రిందికి తెచ్చి. అక్కడనుంచి కృష్ణానదికి క్రిందికి తీసుకొని పోయి కావేరిలో కూడా కలపవచ్చు అది అసాధ్యమైన విషయం కాదు. ఈనాడు ఉన్నటువంటి techinical capacity లో అది ఒక పెద్ద స్కీముకు సంబంధించింది అది వచ్చినప్పుడు రాగలిగితే, కేంద్ర ప్రభుత్వం చేతిలో డబ్బు ఉంటె. మనమందరము సమైక్యంగా దానిమీద ఈ అనవసర పేచీలు లేకుండా పనిచేయగలిగితే, అలాంటివి మున్ముందు ఎప్పుడో 50 ఏళ్ళకో, 60 ఏళ్ళకో సాధ్యం కావచ్చు, అప్పటివరకు ఏమి చేయాలి? కనుక నే ఏ రూపములో చూచిన నీటిని వృధాకానివ్వకుండా సముద్రములోకి పోనివ్వకుండా తక్షణమే irrigation లోకి తీసుకురావడానికి గాను మనము చేయవలసిన పని ఏమిటి? నేను ప్రభుత్వానికి చెప్పగలిగింది ఒకటే ఈ పేచీల దృష్ట్యా ఇప్పుడు వేసుకొన్నటువంటి ఈ కార్యక్రమాన్ని మనము ఏ మాత్రము వెనుకంజ వేయకుండా...ఈ నాడు నేను చెప్పదలచుకొన్నది మనము ఒకరికి అన్యాయం చేయదలచుకో లేదు మనము చేయదలచు కొన్నది దేశం యొక్క పురోభివృద్ధి ఆ సందర్భంలోనే ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి. ఇది మహారాష్ట్రకు నష్టంకాదు అయినప్పుడు ఈనాడు మనకు ఉన్నటువంటి ఒక కార్యక్రమం ప్రకారం, మనము ఈనాడు తీసుకొనేటటువంటి చర్యలవల్ల దేశం మొత్తం మీద ఉపయోగపడే టప్పుడు మనము వెనుకంజ వేయవలసిన అవసరంలేదు కేంద్ర ప్రభుత్వము అడ్డురాకు డదు వచ్చినాసరే, మన height కు సంబంధించి గాని, మన West gates కు సంబంధించిగాని మనము వెనుకంజ వేయవలసిన అవసరం లేదు.- ఆ మాత్రం అధికారము ఆంధ్రదేశానికి ఆంధ్రప్రభుత్వానికి ఉన్నవి. ఆ మాత్రం State కు ఉన్నటువంటి అధికారం మనము సర్వేసర్వత్ర వినియోగించు కోకపోతే మనకు అన్నిటిలో జరిగిన అన్యాయం దీంట్లో కూడా జరుగుతుందేమో అని అప్పుడబ్బుడు భయము. కాబట్టి నేను ఆంధ్ర ప్రభుత్వానికి చెప్పదలచు కొన్నది కేంద్ర ప్రభుత్వానికి కూడా చెప్పదలచుకొన్నది. ఈ విషయంలో మాత్రం ఆంధ్ర దేశానికి మీరు అడ్డు వచ్చినట్లయితే అది చాలా ప్రమాదాలకు దారితీస్తుంది అని చెప్పాలి అలాంటి ప్రమాదాలకు దారి తీయకూడదు అని నా వాంఛ, అలాంటి రాజకీయ ఉద్రిక్తత వచ్చినందువల్ల దేశానికి లాభము బదులు నష్టము జరుగుతుందని నా అభిప్రాయము. అందుచేత అలాంటివి రాకుండా చేయడానికి ఈనాడు సక్రమమైనటువంటి పద్ధతి అది కడపటి ఒక విషయం చెప్పి ముగించి వేస్తాను. ఎవరో ఒక మిత్రులు అన్నారు ఇప్పుడు ఆంధ్రలోను కాంగ్రెసు ప్రభుత్వము ఉన్నది. మహారాష్ట్రలోను కాంగ్రెసు ప్రభుత్వము ఉన్నది; కేంద్రంలోను కాంగ్రెసు ప్రభుత్వము ఉన్నది. మైసూరు లోను కాంగ్రెసు ప్రభుత్వము ఉన్నది అన్నిచోట్ల కాంగ్రెసు ప్రభుత్వాలకు కొంచెము పునాది కదిలితే ఇక్కడ మాత్రము కదలకుండా బద్రంగానే ఉన్నాయి, ఈ పునాదులు కదిలించేంతవరకు ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు నాలుగు కలిసి మొత్తము జాతీయ సమైక్యతను నాశనం చేయడానికి పూనుకొంటాయా లేకుంటే

భారత దేశంయుక్క totality of benefit కు గాను 1960 లో మనము తీసు కొన్నటువంటి ఈ నిర్ణయాన్ని తప్పని సరిగా ఈనాడు ఆచరణలో పెట్టి రానున్న కొద్ది కాలములోనె దీని మొత్తము భారత దేశములో food Production ను అభివృద్ధి చేసి మనం కొంచెము స్వయం సమృద్ధిన్ని సాధించడానికి తోడ్పడతారా లేకపోతె ఈ కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేస్తారా అనేటటువంటి విషయాన్ని ఈ కాంగ్రెసు ప్రభుత్వాలు తేల్చుకోవలసిన అవసరం కూడా ఉన్నది అనేటటువంటి విషయము ఆ మహారాష్ట్రలో ఉన్నటువంట ఆ చవన్ గారు కొంచెము దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే మంచిది లేకపోతె వారు అనుకొంటున్నారేమో చవని జమ్ రెచ్చగొట్టేటట్లుయితే, చవన్ ఎల్లకాలము అధికారము ఉంటాడని. Chavanism is one of the greatest dangers, Sir. It is capable of eating its very product There is ns greater danger than that కాబట్టి నేను వారికి చెప్పదలచు కొన్నాను, చాలా dangerous situation అని నేను ఇలాంటి situations వల్లనే ఇప్పడు మహారాష్ట్రలో జరుగుతున్నటువంటి మరొక సంఘటన ఎంత ప్రమాదకరమైనదో చెప్పదలచుకోలేదు. శివసేన్ అని వింటు న్నాము. ఆలాంటి శివసేనలు, ఇలాంటి చవన్లు కలిసి దేశానికి చాలా ప్రమాద మని నేను ఒక హెచ్చరిక చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ నారాయణరెడ్డి (దేవరకొండ) — అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాలలో 5 వేల కుటుంబాలవారు ఉన్నారు. మొత్తం భారత దేశము యొక్క ఆహార సమస్యను తీర్చటానికి సెంట్రల్ గవర్న మెంటు ఆనాడు తలపెట్టి దాదాపు 120 కోట్ల రు లతో ఆ ప్రాజెక్టు కట్టటానికి పర్మిషను ఇచ్చింది. ఆ ప్రాజెక్టు నిర్మాణం మొదటి దశ దాదాపు పూర్తికా వస్తున్నది. ఇంకా 37 కోట్ల రు.ల తో దీని నిర్మాణం పూర్తి చేసినచో మనదేశం యొక్క ఆహారకొరత చాలా వరకు తీరిపోతుంది కాని, కేంద్రప్రభుత్వం సకా లంలో డబ్బు ఇవ్వకపోవటంవల్ల యీనాడు ఆ ప్రాజెక్టు క్రింద పనిచేసే ఉద్యో గులు ఇంజనీర్లు నిరుద్యోగులయ్యే పరిస్థితి ఏర్పడుతోంది ఈ సంవత్సరం కనీసం 7 కోట్ల రు.లు ఇచ్చినప్పటికీ ఇవుడు రిట్రెంచ్ మెంటు అనే ప్రాబ్లమ్ లేకుండా, తాత్కాలికంగా పనిజరిగే అవకాశం ఉంటుందని యీమధ్య డిప్యూటీ ప్రయిమ్ మినిష్టర్ గారు వచ్చినపుడు, అక్కడ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీర్సు మన ముఖ్యమంత్రిగారు మనవి చేసినప్పటికీ, ఇంతవరకు సెంట్రల్ గవర్నమెంటునుండి దానికి అనుకూలమైన సమాధానంగాని, లేక ఆ డబ్బు ఇస్తున్నటు వినికిడిగాని లేకపోవటం చాలా విచారకరమైన విషయం ఇప్పటికి 110 కోట్లు ఖర్చు అయి నది. ఇంకా 21 కోట్లు ఖర్చుపెడితే దాదాపు 22 లక్షల ఎకరాలు సాగు కావ టానికి అవకాశం ఉంది. కాని, మధ్యలో డబ్బు కేంద్రప్రభుత్వం నుండి రాక పోవటమేగాక మహారాష్ట్ర మైసూరు గవర్నమెంట్సు యీ కృష్ణానదీజలాలను గురించి నేనేక అడ్డంకులు పెడుతున్నారు. ఇటువంటి అడ్డంకులులేకుండా ముఖ్యమంత్రిగారు పైవారికి నచ్చచెప్పి మనకు ఎటువంటి అన్యాయం జరగకుండా మొదట అనుకొన్నప్రకారం ప్రాజెక్టు నిర్మాణము పూర్తి చేయటానికి కృషి చేయ గలరని ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఇపుడు మహారాష్ట్రవారు మనకు నీరు

రాకుండా ఆటంకపర్చటానికి చేస్తున్న ప్రయత్నం సహించరాని విషయం ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక్క ఆంధ్రదేశానికే గాక మొత్తం భారతదేశానికి ఉపయోగపడే ప్రాజెక్టు అనేది వేరే చెప్పవలసిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం మనలను ఆ రాష్ట్రానికి బియ్యం పంపండి, యీ రాష్ట్రానికి బియ్యం పంపండి అని చెబుతారేగాని, డబ్బు ఇవ్వకపోవటం, ప్రాజెక్టు పని మధ్యన ఆపి పెట్టటం విచారకరమైన విషయము ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటుపై వత్తిడి తెచ్చి, సాధ్యమైనంత త్వరలో డబ్బును తెచ్చి పని సాగించి రిట్రెంచ్‌మెంటు సమస్య లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను.

ఆ ప్రాజెక్టు క్రింద మునిగిపోయే దాదాపు 16 గ్రామాలలో 5 వేలకుటుంబాలవారు ఉన్నారు. వారిని ఇంకొకచోటికి తరలించటానికి ముఖ్యమంత్రిగారు తోడ్పడుతున్నారు. కాని యీ సందర్భములో, అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నవి. మునిగిపోయే గ్రామాలలో 100, 200 ఎకరాల పట్టాదారులు కూడ ఉన్నారు. ఇటువంటివారికి కాంపెన్‌సేషన్ ఇవ్వటం జనుగుతోంది కొత్తగా ఇచ్చే గ్రామాలలో ఒకొక్కక్కరికి ఎక్కువలో ఎక్కువ 5 ఎకరాలు మాత్రమే ఇవ్వటం జరుగుతోంది. కాని దాంతో వారి జీవనం జరగటం కష్టం. ఇదిగాక లేబర్ సమస్య కూడ ఉంది. వీరు పట్టాదార్లువద్ద జీతాలకు ఉండి. కూలీకి పోతూ జీవనం గడుపుకొంటూఉండేవారు కాని, వారు ఇకనుండి ఎట్లా జీవనం గడుపుకోవాలో కూడ ఆలోచించవలసిఉంది. కాబట్టి వ్యవసాయం అనుభవం ఉన్న లేబర్‌కు కూడా వసతులు కల్పించే ప్రయత్నం చేయాలి వీరిని కూడతీసుకుపోయి వేరే గ్రామాలకు చేర్చుతున్నారు. అటువంటప్పుడు 5 ఎకరాలు చొప్పున భూవసతని కూడ కల్పించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాల నాయకులు ప్రముఖులు కొంతమంది యీ మధ్య యీ నదీజలాల సమస్యను దేశంలోని రాజకీయ సమస్యలలో ఒక భాగంగా తయారుచేయటానికి పూనుకొంటున్నారు. ఈ సమస్య యొక్క పూర్వాపరాలు, ఆ చరిత్రకు సంబంధించిన వివరాలు, లీగల్‌గా ఉన్న సాధక బాధకాలు గురించి మిత్రులు చాలా మంది చెప్పారు. కాని, 1951 లో వివిధ రాష్ట్రాలమధ్య నదీజలాల పంపకం గురించి ఒకసారి ఒప్పందం జరిగినపుడు, దానిలో ఇబ్బందులు ఉన్నవని మరల మార్పుచేయటం జరిగింది కాలమానపరిస్థితులను బట్టి, నీటి ప్రవాహాన్నిబట్టి ఏమైనా మార్పులు అవసరమైతే 20, 30 సం.లకు ఒకసారి తిరిగి ఆలోచించుకొని మార్పు చేసుకోవచ్చును. కాని యీ సమస్యను 1961 లోనే రచ్చకెక్కించి, గుల్హాతీకమీషన్‌ను ఎపాయింటు చేయటం, పార్లమెంటులో అపుడు నీటిపారుదల మంత్రిగారు ఉన్నవారు ఒక ఎవార్డును ప్రవేశపెట్టటం, దాని ప్రకారం పంపకం చేయటం జరిగింది. లీగల్‌గా వాదించాలంటే, 1951 ఒప్పందానికి కట్టుబడిఉన్న మనము అప్పటి ప్రభుత్వమునకు వారసులుగా ఉన్న మనము తర్వాత జరిగిన నిర్ణయాలకు ముద్రలు వేశామని బాధ్యతలను తు.చ తప్పకుండా పాటించవలసిన

బాధ్యతలు ఉన్నవని అది తరతరాలవరకు ఉంటుందని అనుకొనటం పొరపాటే అవుతుంది అది ఏమీ జరగదు. తప్పనిసరిగా ప్రజల బాధ్యతలను కూడ గమనించిన వారము కాబట్టి, ఇదివరకు ఏ ఒప్పందము చేసుకొన్నామో, ఆ ఒప్పందము దాదాపు ఒక వెయ్యి టి ఎం. సి. నీరుకు మనకు అధికారం ఉన్నది మహారాష్ట్ర, మైసూరు అందరము భారతదేశము అంగాలుగా ఉన్నాము కాబట్టి అందరము కేంద్రములో ఒక ప్రభుత్వం క్రింద ఉన్నాముకాబట్టి, మనము భారత జాతీయ సంపదను అభివృద్ధిచేసుకోవలసిన అవసరం ఉన్నది కాబట్టి. మనము అనేక ఒకప్పందములు చేసుకోవచ్చును, మార్పు చేసుకోవచ్చుమ అనేది మనమం గమనిస్తున్నాము. కాని దురదృష్టవశాత్తు యీ జాతీయసమైక్యతా భావమునకు ప్రతిదినము మనమందరము మన వంతు కర్తవ్యాన్ని నిర్వహించవలసిన సమయంలో ఆ జాతీయ సమైక్యతాభావాన్ని విచ్చిన్నం చేయటానికి లోడ్ప దే పద్ధతులు అవలంబించటం చాలా విచారకరమైన విషయము. ఈ సమస్యను కేవలం అంకెలలోకాకుండా, లీగల్ బాధ్యతలు, సాధకబాధకాలు దృష్టితోకాకుండా దేశీయ సమస్యగా భావించవలసిన అవసరం ఉన్నది. భారత దేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు గాని, నైవేలీ ప్రాజెక్టుగాని, భక్రానంగల్ ప్రాజెక్టుగాని, బుకారో స్టీల్ ప్రాజెక్టుగాని-ఇవి కేవలం ఆ జిల్లా ఆ రాష్ట్రం అభివృద్ధి చేసే ప్రాజెక్టులు కావు. ఇట్లాంటి భారీ ఉక్కు ఫ్యాక్టరీలు, విద్యుత్ పరిశ్రమలు యావత్ భారతదేశాన్ని అభివృద్ధి చేయటానికి నెలకొల్పబడుతున్న ప్రాజెక్టులు ఇన్ని కులాలు, ఇన్ని మతాలు, ఇన్ని జాతులతో కూడుకొన్నటువంటి యావత్ భారతావనియొక్క ప్రతిబింబాలుగా అవతరిస్తున్నటువంటి నాగార్జునసాగర్ ప్రాజెక్టులాంటివి-నిజంగా వాటిని పవిత్రమైన పుణ్యక్షేత్రాలుగా భావించవలసిన కర్తవ్యం మన ప్రజలపైన ఉన్నది, ప్రజలను నడిపించే నాయకులపైన ఉన్నది దానికి బదులు భారతదేశం యొక్క నూతన రూపురేఖలతో అవతరించే యీ పద్ధతిని అడ్డుకాలుపెట్టి అడ్డగించి ముక్కలు చెక్కలుచేసి. భారతీయ సంస్కృతికే విఘాతం కలిగించే ధోరణిలో పోతున్న నాయకుల యొక్క కార్యక్రమాలను ఖండించవలసిన సమయం వచ్చిందని మనవి చేస్తున్నాను. అమెరికా నిన్నమొన్న వెళ్ళివచ్చినవారు చెబుతున్నారు. అమెరికాలో భారతీయులు కనపడగానే "అయ్యో, మీ భారతదేశంలో తిండికి లేదా, నీవు బక్క-చిక్కిపోయినావే, మీ దేశంలో తిండి లేదు. మాకు తెలుసును, మేము ఇక్కడ నుంచి గోధుమలు పంపిస్తున్నాము, మిల్లెట్స్ పంపిస్తున్నాము; మొక్కజొన్నలు పంపిస్తున్నాము, మీకు దొరకటంలేదా ? తినటంలేదా ? చాలా బాధపడుతున్నావే-" అని సానుభూతి చూపిస్తున్నారు. వారికి అంత దయ భారతదేశంపైన ఉంది. మన భారతీయులకు సిగ్గు రావటంలేదా ? భారతదేశానికి ప్రతిబింబాలుగా ఉన్నామని, ప్రముఖులుగా ఉన్నామని చెప్పి, ప్రజలను నడిపించే నాయకులు కొంతమంది యీ సమస్యపై ఆలోచించకుండా పోతున్నారంటే-మనం ఏమి చెప్పాలో నాకు అర్థంకాకుండా ఉంది. ఈనాటి సమస్య ఏమిటి ? ఇది భారతదేశం యొక్క ఆహార సమస్య. ఇది నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్యకాదు. అంధ్రదేశానికి రావలసింది 800 టి. ఎం సి నీళ్లా-1000 టి. యం. సి నీళ్ళా-అన్న సమస్య కాదు ఇది

మహారాష్ట్ర సమస్య, కర్ణాటక సమస్య కాదు మనకు అనేక పుణ్యనదులు ఉన్నవి. ఈ పుణ్య నదుల నుండి ప్రవహించే నీటిని ఎక్కడికక్కడ ఆపుకొని, ఆనకట్టలు కట్టుకొని మనం ముందుకు రావాలని అనుకొన్నప్పుడు-ఆంధ్రదేశంలో సహజసంపద ఉండి,వ్యవసాయాభివృద్ధికి రైతాంగానికిఅనుకూలమైన పరిస్థితిఉన్నది. కాబట్టి—నాగార్జునసాగర్ ప్రాజెక్టు నెలకొల్పుకొని యీ రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి చేసుకొందాము అనుకొన్నాము. కలకత్తా నుండి అనేక సంవత్సరాలుగా బి. సి. రాయ్‌గారు ఉన్నప్పుడు.ఢిల్లీకివచ్చి అప్పటికప్పుడే ప్రైమ్ మినిస్టర్ గారితో ఆర్డరువేయించుకొని కోటానుకోట్ల రు. ఎత్తుకుపోయి బ్రహ్మాండమైన పరిశ్రమలు నెలకొల్పు కొన్నప్పుడు ఆంధ్రరాష్ట్రము అడగలేము-బొంబాయిలో ప్రకృతి సంపద ఉన్నదని-పెద్ద పరిశ్రమలు కడుతున్నప్పుడు ఢిల్లీ నుండి యావత్ భారత దేశం యొక్క ఆదాయం నుండి కోట్ల రు లు తరలించినపుడు ఆంధ్రప్రదేశం వెళ్ళి అక్కడ అడ్డుపడలేదేమిటి? అటువంటి అవకాశాలు చాలా వచ్చాయి. అపుడు ఆంధ్రదేశం ఏదో పద్ధతులలోపోయింది ఈ విధంగా మనదేశం అభివృద్ధి అవుతూ వచ్చింది ఆంధ్రదేశం వ్యవసాయకంగా అభివృద్ధిఅవుతున్న పరిస్థితిలో ఇంతవరకు మనకు ప్రత్యేకంగా పెద్ద ప్రాజెక్టు ఏమీ రాలేదు. ఇవాళ నాగార్జునసాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టుకొని మనం అభివృద్ధి అవుదామని ఆలోచన చేస్తున్న పరిస్థితిలో-ఇపుడు దీనికి కూడ అఘాయిత్యం కల్పించి, వ్యతిరేకత తీసుకువచ్చి, కోర్టుకు వెడతామంటున్నారు. వ్యక్తులకు, పార్టీలకు సంబంధించిన చిన్న చిన్న కేసులు గురించి మాట్లాడినట్లు-మంత్రులు కూడ నోటీసులు కేసులు అని మాట్లాడుతూ ఉండటం ఆశ్చర్యకరమైన విషయము ఈ మూడున్నరకోట్ల ఆంధ్రదేశజనం 45 కోట్ల భారతప్రజలతో అవినాభావ సంబంధం కలిగి, ప్రజాస్వామ్య సాంప్రదాయాలలో మునిగితేలుతూ భారతీయ సంస్కృతిని అర్థం చేసుకొని, భారత జాతీయ సమైక్యతను అభివృద్ధి చేద్దామనే చిత్తశుద్ధితో ముందుకు పోతున్న యీ సందర్భంలో-యీ మూడున్నరకోట్ల ప్రజలకు యీ నోటీసు ఒక నోటీసా? అది వేస్ట్ పేపర్ బాస్కెట్‌లో పడవలసిన కాగితంతప్ప, దానికేమీ విలువలేదు. మన ఆంధ్రప్రభుత్వానికి ఒకటే సలహా ఇస్తున్నాను గో-హెడ్ మనకు నోటీసులు, లిటిగేషన్ కార్యక్రమం లేదు. ఇది వ్యక్తులకు సంబంధించిన చిన్న కార్యక్రమం కాదు భారతదేశానికి సంబంధించిన కార్యక్రమం, భారతదేశం ఆహారసమస్య-వ్యవసాయం సమస్య పరిష్కారం చేయవలసిన బాధ్యత మనపై ఉన్నది. ఆకార్యక్రమాన్ని మనం చేపడుతున్నాము మన ప్రభుత్వం ఆ కార్యక్రమంలో ముందుకు పోతున్నారు. తప్పకుండా అట్లాగే ముందుకుపొండి మనకు టెక్నిషియన్స్ సాంకేతిక విజ్ఞానంతో ఎన్ని అడుగులు కట్టాలో ఎన్ని గేట్స్ కట్టాలో సలహాలు ఇస్తున్నారు ఆ సలహాలు తీసుకొని మన నీరు కాపాడాలి. వ్యవసాయ అభివృద్ధి చేయాలి నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 22 లక్షలఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చి ఆహారపంట అభివృద్ధిచేసి 300 కోట్ల రు 400 కోట్ల రూ, మన విదేశ మారకాన్ని ఖర్చుపెట్టి బిచ్చమెత్తుకొనే పరిస్థితి తొలగించటానికి మహత్తరమైన పుణ్యకార్యక్రమాన్ని మనం చేపట్టినాము ఇది భారతజాతీయ కార్యక్రమం, భారతదేశకార్యక్రమం. దీనిని ధైర్యంగా ముందుకు తీసుకుపోవాలని కోరు

తున్నాను. ఎలాంటి అధైర్యాన్ని ప్రకటించినా, ఏమాత్రం వెనుకంజవేసినా మొత్తం దేశానికే అపచారం చేసినవారము అవుతాము మరింత ధైర్యంతో ఉత్సాహంతో ముందుకు పోవాలని ఆంధ్రప్రభుత్వానికి జ్ఞాపకం చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) — ఈనాడు మన ఎదుట ఉన్న సమస్య చాలా పెద్ద కఠినమైన సమస్య-ఆహారసమస్య. ఈ సమస్య ఎలా పరిష్కరించాలని ప్రతి ఒక్కరికీ చాలా ఆందోళనగా ఉంది. ఈ సమస్య పరిష్కారం చేయాలంటే-నాగార్జునసాగర్ ప్రాజెక్టు వెంటనే పూర్తిచేయాలి మనకు ఉన్న పెద్ద ప్రాజెక్టు ఆ సాగార్జునసాగర్ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు పూర్తిచేసినట్లయితే మనకు ఆహార ధాన్యాల కొరతలేకుండాపోతుంది మనం ప్రజలందరకు ఆహారం ఇచ్చే శక్తిలో ఉంటాము. ఈనాడు కేంద్రప్రభుత్వం మిలియన్స్ ఆఫ్ డాలర్స్ యీ ఫుడ్ ప్రాబ్లెమ్‌పైన ఖర్చుపెడుతున్నది ఆ డబ్బు యీ ప్రాజెక్టుపైన ఖర్చు పెట్టిఉంటే, యీనాడు మనకు యీ కఠిన సమస్య ఉండేది కాదని మనవి చేస్తున్నాను 16 జులైన మొరార్జిదేశాయిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే-కేంద్ర ప్రభుత్వం ఇన్నికోట్ల డబ్బు ఖర్చుపెట్టి యీనాడు వెనకకుపోవటానికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. ఆయన చెప్పిన స్టేట్‌మెంట్‌లో మేము డబ్బు ఇవ్వము, మీరే కలెక్ట్ చేసుకొని ఆ ప్రాజెక్టు పూర్తిచేసుకోవాలి అన్నారు. ఆ విధంగా మనమే డబ్బు కలెక్ట్‌చేసుకొని పూర్తిచేయాలంటే కష్టము. అసలు యీ ప్రాజెక్టు నిర్మాణం ఇంత డిలే చేయటంవల్ల ఇపుడు అన్ని వస్తువుల ధరలు పెరగటంవల్ల యీ ప్రాజెక్టు నిర్మాణం విలువకూడ దినదినం పెరిగిపోతున్నది డబ్బులేకపోవటంవల్ల ఒకటి, సిమెంట్, ఐరన్ అండ్ స్టీల్, ధరలు పెరిగిపోతున్నవి. డెయిలీవేజెస్-కూలీ-రేట్స్ కూడ పెరిగిపోయాయి. దానివల్ల ఆ ప్రాజెక్టు ముందుకు రావటంలేదు. ప్రాజెక్టు విలువ దినదినము పెరిగిపోతున్నది. దేశాయ్ గారు యీ స్టేట్‌మెంట్ ఇచ్చారంటే-ఏవిధంగా ఒక కత్తితో వెనకనుండి వీపులో పొడుస్తారో-అట్లాగే ఇది ఉన్నది. ఇది రెండవ కత్తిపోటు అని మనవి చేస్తున్నాను మొదట స్టీల్‌ప్లాంట్ మీకు ఇస్తామనిచెప్పి, తర్వాత ఆ మాట నిలబెట్టుకోలేకపోయింది. ఇపుడు యీ ప్రాజెక్టు పూర్తి చేస్తామనే మాట నిలబెట్టుకోలేకుండా ఉంది-అంటే, ఇది ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రతి మానవుడికికూడ ఒక కత్తిపోటు అని-ఇది మరవకూడదు అని చెబుతున్నాను. కేంద్రప్రభుత్వం యీ ప్రాజెక్టును తీసుకోవాలని మనమందరం ప్రభుత్వం కలిసి వారిని గట్టిగా వత్తిడి చేయాలి, బాధించాలి వారు వినకపోతే వారికి బాగా తెలియజెప్పాలి. మూడున్నరకోట్ల ప్రజలు యీనాడు దేశాయ్‌గారి మాటమీద ఊరుకొనేవారము కాదు. మేము ఏదైనా ఒక పెద్ద విప్లవము, ఆందోళన లేవదీస్తాము ఈ ప్రాజెక్టు ఎపుడు పూర్తి అవుతుంది. ఏనాడు నీరు వదలతారు; ఏనాడు మేము పంటలు పండిస్తాము-అని ప్రతిమానవుడు కోట్ల కళ్ళతో చూస్తున్నాడు ఈ విషయంలో ప్రభుత్వం ఏదో ప్రతిపక్షంవారు చెబుతున్నారు అని చూడకూడదు. ఇది మీద

మాది అనికాదు ఇది మొత్తం మూడున్నరకోట్ల ప్రజలకు సంబంధించిన సమస్య. అందరము కలిసి దీనిమీద ఒక పెద్ద యాజిటేషన్ తీసుకువచ్చిననాడే యీ సమస్య పరిష్కారం అవుతుందని నేను మీతో మనవి చేస్తున్నాను.

శ్రీ సి వి కె రావు.— అధ్యక్షా గతవారంలో ఉదయాన పత్రికలు తెరచిన తోడనే కనిపించింది మహారాష్ట్ర ప్రభుత్వం మనకు legal notice యిస్తామని బెదిరించినదనే ప్రకటన. ఇది చాల ఆందోళనకరంగా వుండి రెండు రాష్ట్రాల మధ్య తీవ్రమైన గందరగోళం ఏర్పడినట్లు వచ్చిన మీదట మన శాసన సభలో పాల్గొనే సమయంలో నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. రాష్ట్రాల మధ్య ఈ గందరగోళం, యిలా జరిగిందని, ఏమిటి మహారాష్ట్ర ప్రభుత్వం యిటువంటి పిడుగు పడవేసింది ఇప్పుడు యుద్ధపు వార్తలు వింటున్నాము యుద్ధంలాగా ఉన్నదే అని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. మన ముఖ్యమంత్రి గారు అసలు నాగార్జునసాగర్ యొక్క నిర్మాణం. దాని దశలు, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఉన్న వైరుధ్యాలు కేంద్ర ప్రభుత్వమునకు మనకు మధ్యన ఉన్నటువంటి సహాయసహకారాలు ఈ సందర్భంలో వివరిస్తారని ఆశించాను. వివరిస్తే సబబుగా ఉండేది అయితే అది జరగలేదు తమరు యీ చర్చకు అవకాశం యిచ్చారు ముఖ్యమంత్రి గారు మాకు చెప్పవలసింది పోయి ఆయనకు మేమే చెప్పేపరిస్థితి వచ్చినదన్నమాట. చెపుతాము దీనిలో ఒకే ఒక సమస్య 3 రాష్ట్రాల మధ్య తగవు కేంద్రంతో వ్యవహారం మన బహుజన రైతాంగం యొక్క కష్టాన్ని తీర్చడం. ఇది సమస్య ఈ సమస్య విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్నంతటిని చేతిలో పెట్టుకొని పరిపాలిస్తున్న మన ముఖ్యమంత్రి గారు మాకు సహాయకారిగా ఉండవలసింది, ఇంక వేరొక చోట ప్రభుత్వ యంత్రాగాన్ని చేతిలో పెట్టుకొన్నటువంటి మహారాష్ట్రప్రభుత్వం, మైసూరు ప్రభుత్వం వారు సహాయకారిగా ఉండాలి. అయితే యీ ముగ్గురు కలిసి, శాసన సభ్యులను రెచ్చగొడుతున్నారా అనిపిస్తున్నది మన మెవరము అంత ఆలోచన చేయలేనటువంటి శాసన సభా సభ్యులము కానేకాము మన మందరము శాంతస్వభావములము ఈ సందర్భంలో చేయవలసింది యేమిటి? ఈ రాష్ట్రాల మధ్య తగవును వెంటనే పరిష్కారం చేయాలి ఈనాడు మనం రెండో దశలోకి వచ్చామా ? రెండో దశలోకి రాలేదు నేను study చేసినంతవరకు మొదటి దశలోనే ఉన్నాము రెండవదశలోకి రానేలేదు. 1960 ఒప్పందం గాని 63 ఒప్పందం గాని హాఫీజ్ అహమ్మద్ ఇబ్రహీం 1963 లో ఇచ్చిన award ను దాటి పోలేదు Dam ఎత్తు 590 అడుగులు ఉండాలి. 22½ లక్షల ఎకరాలు సాగుకావాలి. మనం దీనిని సాధించడానికి పూనుకుంటూ ఉన్నాము. ఇప్పుడు మామీద ముఖ్యమంత్రి గారు సవారి చేస్తారు గాని మహారాష్ట్ర ప్రభుత్వం మీద మైసూరు ప్రభుత్వం మీద సవారి చేస్తే ఎంత బాగా ఉండేది అయ్యా, మేము మొదటి దశలోనే ఉన్నాము. రెండవ దశలో లేము. ఎందుకు మా సభ్యులను రెచ్చగొడుతున్నారు. ఎందుకు దేశాన్ని రెచ్చగొడుతున్నారు అని చెపితే ఎంత సంతోషించేవాళ్ళము మనం రెండో

దశలో ఉన్నట్లు, 40 లక్షల ఎకరాల భూమికి నీరు యివ్వటానికి రేపో మాపో తయారు అవుతున్నట్లు వారు చిత్రిస్తున్నారు. మొదటి దశలోనే dam పూర్తి చేస్తే సరిపోతుంది. 22½ లక్షల ఎకరాలకు రాలేదు. 10 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు పారుతుంది ఇది యిట్లా ఉండగా అవతల క్రైనా ప్రాజెక్టు కట్టుకోవద్దు అనడం లేదు. ఆ ప్రాజెక్టులు కడుతున్నారు నీళ్ళు అరేబియా సముద్రం లోకి పోతున్నాయి దానిని గురించి మనకేమి తగువు లేదు. అందరుబాగుపడాలనే మనం కోరేది మహారాష్ట్రకు రెండు మూడుప్రాజెక్టులు ఉన్నాయి దానితో మనం ఏమి తగువు పెట్టుకోవడం లేదు. ఘటప్రభా ప్రాజెక్టు ఎగువ కృష్ణ ప్రాజెక్టు. అయితే ఇప్పుడు మనం ప్రాథమిక దశలో ఉండగానే యిది చెశారు ఈ శాసన సభావేదిక నుండి బహుజనానికి, మహారాష్ట్రలో ఉన్న శాసన సభ్యులకు, మైసూరులో ఉన్న శాసన సభ్యులకు మీద్వారా నేను విన్నవించే విషయం గమనించమని కోరుతున్నాను మొదటి దశలోనే ఉన్నాము అనుకున్న ప్రకారం మా ప్రభుత్వం అమలు చేస్తున్నది. దీనిలో మా ప్రభుత్వాన్ని రెచ్చగొట్టాలని మేము ఏమీ ప్రయత్నం చేయడంలేదు. సంకుచిత భావానికి పోవడం లేదు కాకపోతే ఎక్కువ ఆర్థిక యిబ్బందులలో అణగి ఉన్నాము. అదే కాకుండా మైసూరు రాష్ట్రానికి, మహారాష్ట్రానికి ఆహార గింజలను మన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం పంపిస్తూ ఉన్నది ఇటువంటి సందర్భంలో మీద్వారా మైసూరు రాష్ట్రంలో ఉన్న శాసన సభ్యులకు, ప్రభుత్వానికి, మహారాష్ట్ర రాష్ట్రంలో ఉన్న శాసన సభ్యులకు ప్రభుత్వానికి నేను appeal చేసేది. ఆ ప్రభుత్వ నాయకులు చెప్పేది ఒకసారి పరిశీలించమని నేను కోరుతున్నాను. మేము మొదటి దశలోనే ఉన్నాము ఆహారం supply చేస్తున్నాము చాల క్లిష్ట పరిస్థితిలో ఉన్నాను. అందుచేత సోదర రాష్ట్రాలలో ఉన్నటువంటి వాళ్ళను ఏ పార్టీలకు ఏ ప్రభుత్వాలకు చెందిన సమస్య కానే కాదు. రాజకీయాల సమస్య కానేకాదు. ప్రప్రథమంగా ఐక్యతతో ఈ ప్రాజెక్టును నిర్మించుకోవాలి అని మనం హెచ్చరించాలి.

శ్రీ సి జంగారెడ్డి (పర్కాల) —అధ్యక్షా, కృష్ణానది నీటిసమస్య కేవలం ఆంధ్ర ప్రజల 3½ కోట్లదే కాదు. భారతదేశంలో ఉన్న 40 కోట్ల ప్రజలకు సంబంధించిన విషయం. ఇప్పుడే సి. హెచ్. రాజేశ్వరరావు గారు చెప్పినారు. ఒక కార్టూన్‌లో అమెరికా వాళ్ళు ఏ విధంగా మనలను హెచ్చరిస్తున్నారు. మనం ఎందుకు వాళ్ళపైన ఆధారపడి ఉన్నాము. అనే విషయాన్ని నేను కూడ పేపరులో చదివాను అక్కడ చిన్న పిల్లలు కూడ కొంత డబ్బు ప్రోగుచేసి భారత దేశంలో ఆకలిమంటలకు చస్తున్నారు అని ఇక్కడి పిల్లలకు పంపుతున్నట్లుగా అక్కడి వారు పిల్లలలో కూడ భారతదేశం అంటే ఒక హీనమైన పరిస్థితి అమెరికా ప్రజలు కలిగిస్తూ ఉన్నది. అటువంటప్పుడు ఇక్కడ భారతదేశంలో ఉన్న మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రం ఆహార సమస్యను తీర్చడానికి భారతదేశంలో ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మించడానికి, అడ్డగించుతూవస్తున్నది వాళ్ళు అన్నదానికి మనం కాదనలేము. S R C. Report ప్రకారం 56 లో

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తరువాత గుల్హాతి కమిషన్ వేసినారు గుల్హాతి కమిషన్ వారు మనకు అన్యాయం చేసిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకొని award యిచ్చినది. దానిని ఒప్పుకున్న తరువాత ఆయొక్క ఒప్పందానికి ఈనాడు మహారాష్ట్రప్రజలు, మహారాష్ట్ర శాసనసభ, మైసూరు శాసనసభ సభ్యులు యిది ఒక ఆంధ్ర ప్రజలకు సంబంధించినదని భావించడం చాల శోచనీయము ఇది ఒక అజాతీయమైన విషయం ఇది జాతీయప్రాజెక్టుగా కావాలని మనం ప్రభుత్వంతో కోరుతున్నాము. ఇక్కడ ఒకవిషయం మనం గమనించవలసి ఉంటుంది 1951 లో, 1960 లో, 1963 లో ఆనాడు ఈనాడు ఆంధ్రప్రదేశ్, మైసూరు, మహారాష్ట్ర కేంద్రంలో కూడ కాంగ్రెసే పరిపాలన చేస్తున్నది. ఒకవేళ మహారాష్ట్రలో వేరే ప్రభుత్వం వస్తే అప్పుడు వేరే ప్రభుత్వం ఉన్నది కాబట్టి ఏదో ఒప్పందం చేసుకున్నారు. అది పొరపాటు జరిగింది అనడానికి అవకాశం ఉండేది అదే విధంగా ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం లేక ఏదో ప్రతిపక్ష ప్రభుత్వం వచ్చినది. వీళ్ళను ఏదో విధంగా పరేశాన్ చేయాలని చేసింది అనుకోవచ్చు. అలా కాకుండా 1951 లో, 1960 లో, 1963 లో, 1967 లో అక్కడ ఒకటే ప్రభుత్వం. ఇక్కడ ఒకటేప్రభుత్వం కేంద్రంలోను ఒకటేప్రభుత్వం ఉన్నప్పుడు ఈ సమస్యలు ఉద్భవిస్తున్నాయి అంటే కేవలం కేంద్రం యొక్క పక్షపాత వైఖరి, కేంద్రం యొక్క సవతితల్లి ప్రేమ అని మనం ఘంటాపథంగా చెప్పుకోవచ్చు. అయితే యీనాడు యీలాంటికావాలు ప్రజలలో రేకెత్తించి విప్లవం తీసుకు రావాలని అభిప్రాయంకాదు. మహారాష్ట్రంలో 14 T. M C వారు ఉపయోగించుకొంటున్నారు ఈ గేట్ల నిర్మాణం తరువాత అందులో సగం మాత్రమే మనం వుపయోగించుకొనే పరిస్థితి యుండగా వారెందుకని యీ విధంగా మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదు. మొన్న మొరార్జీగారు మావద్ద డబ్బు లేదు. రైతులనుండి వసూలు చేసుకోమన్నారు. డబ్బు ఇవ్వలేకపోయినా నిర్మాణంలో వచ్చేయిబ్బందులను కూడా సరిచేసేవిధంగా కేంద్రం ఆలోచించడం లేదు, ఇది కేవలం ఆంధ్రులకొరకే నిర్మించబడుతున్న ప్రాజెక్టుకాదు ఇది జాతీయ ప్రాజెక్టు. డాక్టర్ టి. యస్. మూర్తిగారు అన్నారు ఆంధ్రలోకూడా D M K ప్రభుత్వం వుంటే కేంద్రం భయపడేదని. ఆ పరిస్థితులకు దిగేట్లుగా కేంద్రం చెస్తున్నదని నేను యీ సభద్వారా వారికి మనవి చేస్తున్నాను. ప్రకృతి సిద్ధమైన దీన్ని గూర్చి వారి వైఖరి ఏమిలభించడంలేదు. మైసూరు మహారాష్ట్ర శాసన సభ్యులు. ప్రభుత్వాలు 1951-60 సంవత్సరాల ఒడంబడికలను, దేశప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తారని ఆశిస్తు; యీ అవకాశం కలుగజేసి నందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్ రాములు (చిలకుర్తి)—అధ్యక్షా, నాగార్జునసాగర్ సమస్య యావద్భారతదేశ సమస్య, ఏ ఒక్క రాష్ట్రానిదికాదు. దీనిపై ప్రాజెక్టు నిర్మాణం కవాలన్నప్పుడు—నందికొండవద్దతక్కువఖర్చుతో ఎక్కువలాభం జరగాలనే వుద్దేశ్యంతో 1955 లో ప్రారంభోత్సవం చెయడం జరిగింది. నిపుణులు,

ప్లానింగ్ కమీషన్ వీరంతా అంగీకరించిన మీదటనే, 590 అడుగుల ఎత్తువరకూ ప్రాజెక్టు నిర్మాణం చెయాలన్నది అంగీకరించిన మీదటనే, ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైనది 600 అడుగుల level లో రోడ్డు నిర్మాణం, దానికిగాను 22 లక్షల ఎకరాలు 420 అడుగుల లెవెల్‌లో ఎలక్ట్రిసిటీకి నిర్మాణందానికి సంబంధించి సబ్‌స్టేషన్ యివన్నీ 590 అడుగుల ఎత్తును ఆ level నుదృష్టిలో పెట్టుకునే నిర్మాణం చెయడం జరిగింది. ఇప్పుడు మైసూరు, మహారాష్ట్రుల అభ్యంతరములవల్ల వీటన్నింటికీ చాలా ద్రోహం జరగడానికి అవకాశం వున్నది. కేంద్రం యీ విషయంలో శ్రద్ధతీసుకోవడం లేదు. కేంద్రం సత్వరమే దీనిపై తగుచర్య తీసుకొనేవిధంగా ముఖ్యమంత్రిగారు శ్రద్ధవహించాలని మనవిచేస్తున్నాను నాగార్జునసాగర్ కల్వకుర్తి నియోజక వర్గంలో వున్నది కాబట్టి కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను నాగార్జునసాగర్ వలన ఎన్నోగ్రామములు మునిగిపోయినవి. ఇంతవరకూ వారికి సరియైన వునరావాసం కల్పించలేదు నా నియోజక వర్గంలో పరివేదుల అను గ్రామం వుండిపోయింది. 40 మంది లంబాడీవారు వున్నారు, వానికి వునరావాసం కలుగజేయవలసిందిగా సబ్‌కలెక్టర్‌గారికి కలెక్టరుగారికి చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి దృష్టికికూడా తీసుకురావడం జరిగింది. రెండు సంవత్సరములు అయిపోయింది. వారు ఎన్నో బాధలకు గురిఅవుతున్నారు అతిత్వరలో వారి సమస్యను పరిష్కరించ వలసినదిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను తరువాత, నాగార్జునసాగర్ సమీపములో చిలకుర్తినుండి అహల్యవరకు కాలువ త్రవ్వడానికి, అక్కడ electricity line వేసుకున్నారు. ఆ తరువాత దీనిని తీసివేయవలయుననుకుంటున్నట్లు తెలిసినది ఆ విధంగా కాకుండా ఆపరిసరప్రాంతాలకు electricity supply చేసినందువల్ల రైతులు అధికాహారోత్పత్తిని సాధించడానికి అవకాశమేర్పడుతుంది కాబట్టి ఆవిధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. లోగడ ముఖ్యమంత్రిగారి దృష్టికి దీనిని తీసుకరావడం జరిగింది. వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. నాగార్జునసాగర్ విషయంలో ఆంధ్రప్రదేశ్ అంతా ముఖ్యమంత్రిగారి వెనుక ఉన్నదని, దాని సత్వర నిర్మాణానికి తగు శ్రద్ధతీసుకోవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న.—అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలు లేవతీస్తున్న అభ్యంతరాలు, చరిత్ర అంతా దృష్టిలో పెట్టుకుంటే అసలు యీ ప్రాజెక్టు కేంద్రప్రభుత్వం తీసుకోవడం వల్లనే యిటువంటివన్నీ వస్తున్నాయని తెలుస్తుంది ఆనాడు నందికొండ ప్రాజెక్టుగా ఆంధ్రదేశం యావత్తూ చాలాతీవ్రమైన ఆందోళన చేసినసంగతి తమకందరికీ తెలిసినదే. అప్పుడు కేంద్రం సవతితల్లిప్రేమతో దీనినిమూడవప్రణాళికలో చేర్చడమా, మానడమా, అనే అనుమానంలో వున్నప్పుడు ఆనాడు ఆంధ్రప్రభుత్వం, హైదరాబాదు ప్రభుత్వం దీనిని నేషనల్ ప్రాజెక్టుగా పట్టబట్టినట్లయితే అసలు ప్రాజెక్టేలేకుండా పోతుందేమోననే భయంకలిగి రాష్ట్రప్రభుత్వచే నిర్వహింపజేసే ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది హీరాకుడ్, బాక్రానంగల్ వీటిని కేంద్రమే

నిర్మించినది. అంతకంటే ఏమాత్రం తక్కువఖర్చుకాని, పెద్ద ప్రాజెక్టు నాగార్జునసాగర్. దీనిని కేంద్రంగాక రాష్ట్రమే నిర్మాణానికి పూనుకోవడం వల్ల యీనాడు యిలాంటి పరిణామాలన్నీ ఏర్పడడం జరుగుతున్నదని మనవి జేస్తున్నాను. ఇటీవల యీ ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి స్థాయికి అందవలసిన డబ్బుకూడ-కేంద్రప్రభుత్వం అభ్యంతరాలు పెట్టి కేటాయించకుండా వుండడం గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరాట పడుతూవుంటే ఆ ఆరాటానికితోడు ఇది ఒకరూపంగా మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలవలన అభ్యంతరాలు వస్తున్నాయంటే ఇందులో కేంద్రప్రభుత్వానికికూడ పరోక్షంగా ఏమైనా చేయి కలిగి వుందేమోననే సందేహం నా వంటివానికి కలగడంలో ఏమీ పొరపాటు వుండదని నేను ఆశిస్తున్నాను మిత్రులు చాలామంది చెప్పారు. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఏదో సంకుచితమైన, రీజినియల్ దృక్పధాలతో వ్యవహరిస్తున్నట్లుగా వున్నదని చెప్పారు నిజంగా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల దృక్పధాలుగానే యీ అలజడి, ఆందోళన సాగుతూవుంటే కేంద్ర ప్రభుత్వం తటస్థవైఖరి, మూకీవైఖరి ఎందుకు వహించాలనేది నాకు అర్థం కావడంలేదు అనేకమంది సభ్యులు లెక్కలు యిచ్చారు రోజురోజుకు ఆహార పదార్థాలు దిగుమతి చేసుకోవలసినవిలువ మనకు పెరుగుతున్నది గాని-పంచవర్ష ప్రణాళికలో పాపం పెరిగినట్లుగా ఆహారపదార్థాలు దిగుమతి విలువకూడ పెరుగుతూవస్తున్నది మూడు పంచవర్షప్రణాళికలు అయినాయి వేలకోట్ల రూపాయలు యీ ప్రణాళికల క్రింద తగలబెట్టాము నాగిరెడ్డిగారు ఆ విషయం చెప్పారు, నేను దానిని గురించిపునరుద్ధరణ చేయవలసిన పనిలేదు ఈ ప్రణాళికలవల్ల ఆంధ్రప్రదేశ్‌కు గాని, ఆంధ్రప్రజలకుగాని ఏమి అభివృద్ధి సాధించామనేది చూస్తే అభివృద్ధి లేదుకదా, ఉన్నవి వూడగొట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈనాడు చవన్‌గారు దేశరక్షణ శాఖకు మంత్రిగా వున్నారు. జాతీయ ఐక్యతను, జాతీయ దృక్పధాన్ని కాపాడి, రక్షించవలసిన ప్రధానమైన పోర్టుపోలియోలో బాధ్యత వహిస్తున్న చవాన్‌గారి సలహా లేనిదే మహారాష్ట్రంలో యీ కేకలు ఎవరో వేస్తున్నారంటే చాలా నవ్వుతాలుగా చెప్పుకోవలసిన మాటే అవుతుంది గాని అందులో నిజం మాత్రం వుండదని మనవిచేయవలసివున్నది. మహారాష్ట్రకు యీ నాడు ఏకైక నాయకుడు అనిపించుకున్న చవన్‌గారు, దేశరక్షణ శాఖకు మంత్రిగావుండి యీనాడు మహారాష్ట్రలో కోయినా ప్రాజెక్టు-క్వైన్ యీనాడు మలేరియా జబ్బుకు పనికిరాకుండా ఏ విధంగా మారిపోతున్నదో అట్లాగే యీ దేశ ఆహారసమస్యా పరిష్కారానికి కోయినా ప్రాజెక్టు అనేది విషరూపంతో యీ నాడు తలెత్తుతోందంటే ఇది చాలా విషాదకరమైన సంఘటన. ఇది కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అయిన పరిస్థితి అని నేను చెబుతున్నాను. ఆంధ్ర ప్రజలు కోరినది ఏమిటి? ఇందులో పేరాశగాని, ఇందులో అవసరమైన, వారి హక్కులను మించిన విషయంగాని ఏమివున్నదని పరిశీలింపజేసుకుంటే ఇదంతా కేవలం కేంద్రప్రభుత్వంలోవున్న సంకుచిత దృష్టి అని నేను మొట్టమొదట చెప్పవలసి వుంటుంది. మైసూరుగురించి, మహారాష్ట్ర గురించి చెప్పడం కంటె అసలు ముందు యిది కేంద్ర ప్రభుత్వ బాధ్యత. ఈ ప్రాజెక్టు వాస్తవానికి

అనుకున్న ప్రకారం, అనుకున్న కాలంలో పూర్తి అయినట్లయితే. కేంద్రప్రభుత్వం యీ రాష్ట్రప్రభుత్వానికి సరిగా డబ్బు అందజేసివున్నట్లయితే ఇంత ఖర్చుకూడ అయ్యేదికాదు. ఈనాడు 20 శాతం ఎస్టిమేటు—వ్యయం పెరిగే పరిస్థితికూడ వచ్చిందంటే ఇది కేవలం కేంద్రప్రభుత్వం యొక్క జాప్యం; అలసత్వం, ఉదాసీనత వల్ల నేనని చెప్పాలి. ఈనాడు మన సోదర—మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జరుగుతున్న ఆందోళనకు ప్రధానమైన నాంది కేంద్రప్రభుత్వ రాజకీయ నాయకత్వములో, మురాతత్వములో యిమిడి వున్నదని చెప్పాలి నేను గట్టిగా మరొకమాట చెబితే అది ఏమాత్రంకూడ అతిశయోక్తి కానేరదనే నా విశ్వాసం. ఈనాడు దేశంలో పరిశ్రమల అభివృద్ధికి సంబంధించినంతవరకు బీహారు, యు పి. లను అధిగమించేటట్లుగా మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు అనేకమైన భారీ పరిశ్రమలు తమతమ రాష్ట్రాలలో నెలకొల్పాలని ప్రయత్నం సాగించే పరిస్థితి కలిగిందంటే మనకు కనీసంగా ప్రారంభమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకూడ పూర్తి చేసుకోడానికి సరైన ఆస్కారం లేకుండాపోయే పరిస్థితులు వస్తున్నాయంటే ఇక్కడవున్న ఆంధ్రప్రదేశ ప్రభుత్వం, దీనిని పరిశీలిస్తున్న పాలకవర్గం కేంద్రప్రభుత్వం యొక్క క్రీగంటిచూపుల క్రింద, వారి దయాదాక్షిణ్యాలక్రింద బ్రతకవలసిందేమోననే భయంతో ఏమైనా అంటే మనం ఏమి అవుతామోననే ఒకవిధమైన ఆందోళనో, అలజడో, భయమో వున్నందువల్ల నే జరుగుతున్న పరిణామాలు యివి అని చెప్పుకుంటే అతిశయోక్తి వుండదని నేను మనవి చేస్తున్నాను ఇప్పుడు మైసూరు, మహారాష్ట్రములలో అక్కడవున్న పాలక వర్గములో, పరిపాలించే రాజకీయపార్టీలో మురాలు లేవనుకుంటే అది పొరపాటు; కేంద్రములోనే వున్నప్పుడు మరొకచోట లేకపోతే ప్రమాదం. అది సాధ్యంకాని పని. యథారాజా తథా ప్రజా. కేంద్రంలో మురాలు వస్తే రాష్ట్రాలలో వుండకపోతే పాపం అందువల్ల మురాలు ప్రతి రాష్ట్రములో కూడ వున్నాయి ప్రతి రాష్ట్ర పాలకవర్గములోకూడ వున్నాయి. మైసూరులో హనుమంతప్పగారు, నిజలింగప్పగారు—వారిదొక మురా, వీరిదొక మురా వుండి నాయకత్వం వహిస్తున్నప్పటికీ, మైసూరులో గాని, మహారాష్ట్రలోగాని ఆయా ప్రభుత్వాలు చెబుతున్నమాటలకు, యిస్తున్న సలహాలకు కేంద్ర ప్రభుత్వములో తొందరగా వస్తున్న అనుకూలత, సమ్మతికి మన రాష్ట్రములో జరుగుతున్న వ్యవహారాలకు పోల్చి చూచుకుంటే తూర్పుకు పడమరకు వున్న వ్యత్యాసం వున్నదని తమరు గమనిస్తూనే వున్నారని నా విశ్వాసం. ఈ పరిస్థితి ఎందుకు రావాలి ? ఎన్ని మురాలు వున్నప్పటికీ—నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి దేశంయొక్క ఆహారసమస్యను పరిష్కరించగలిగిన ప్రధాన ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం అంగీకరించి, ప్రకటించినదాని విషయంలో యీ అలసత్వం ఎందువల్ల వచ్చింది ? ఈనాడు దేశంలో వున్న పెద్దలంతాకూడ ఆహారసమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలని చెబుతున్న విషయం అందరికీ తెలిసినదే నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ఆంధ్రప్రభుత్వం ఒకమాట చెబితే ఆమాటకు కాస్త అయినా వెయిట్ లేకుండా, చూద్దాము తరువాత ఆలోచిద్దాము, ఇప్పుడు కాదు అనే ధోరణి ఎందువల్ల వచ్చింది ? మొన్న మన ఉపప్రధానిగారు

ఇక్కడకు వచ్చినప్పుడు మనకు ఏదో ఒలుకుతుందని ప్రజానీకం—మనమంతా ఆశించాము. వారు అంత దూరంనుంచి వచ్చినందుకు ఖర్చు ఎంత అయినదో నాకు తెలియదు కాని మొండిచెయ్యి ప్రదర్శనమాత్రం చక్కగా చూడగలిగామని చెప్పవలసి వస్తున్నందుకు బాధపడుతున్నాను. ప్రత్యేకంగా వారిని ఆహ్వానించుకొని, యీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్య వారి దృష్టికి తీసుకువచ్చినా ఫలితం కలుగలేదు ఈ నాడు కేంద్రప్రభుత్వం కోటానుకోట్ల రూపాయలు వ్యయంచేసి దిగుమతి చేసుకుంటున్న ఆహారపదార్థాలు నూటికి పది వంతులు సముద్రంలో పారేసుకుంటున్నాము అది ఎందుకూ పనికిరాని సరుకు. మురిగపోయి, పురుగులు పట్టిన సరుకు, అది మనుషులు ఉపయోగించుకోడానికి వీలులేని సరుకు అని మనందరికీ తెలిసినదే. ఒకప్రక్క అటువంటి చర్యకు మనం తలొగ్గుతూ రెండవ ప్రక్క అవసరమైన ప్రాజెక్టు నిర్మాణానికి దోహదం చేయడం లేదు. నేను క్రిందటిసారి మనవిచేసినట్లుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి కాకపోతే ఆంధ్రప్రజానీకానికి సంబంధించినంతవరకు ఆహారసమస్యా పరిష్కారానికి మనకు సంబంధించినంతవరకు ఏమాత్రంకూడ ఆటంకం వుండదని సగర్వంగా చెప్పగలను. మనకు ఇబ్బందిలేదు. ఈనాడు కేంద్రప్రభుత్వానికి దానిమీద ఏమాత్రం శ్రద్ధలేనప్పుడు యీ క్షణంనుంచే దాని నిర్మాణ ప్రసక్తి మేము పెట్టుకోము, మీరు ఎట్లా తగులబడితే అట్లా తగులబడండి, మా ఆహారసమస్య సంగతి మేము చూచుకోగలము అని చెప్పగలిగిన ధీమా మన ప్రభుత్వానికి వుంటే 24 గంటలలో వచ్చి పని ప్రారంభమవుతుందని చెప్పడానికి నేను సాహసిస్తున్నందుకు మీరు నన్ను క్షమించాలి. మన అలసత్వం, మన బలహీనత వారు చూస్తున్నారు కాని యీ నాగార్జునసాగర్ సమస్య కేవలం ఒక్క ఆంధ్ర ప్రజలదే కాదు. యావద్భారతజాతికి సంబంధించిన సమస్య. ఈ సమస్యవట్ల ఈ విధంగా సంకుచితమైన మనస్తత్వాలు, పైకి శ్రీరంగనీతులు మనం చూస్తున్నాము. కేంద్రం చివరకు మొండిచెయ్యి చూపుతోంది. డాక్టరు మూర్తిగారు చక్కగా చెప్పారు, కాంగ్రెసు ప్రభుత్వాలు జాతీయ ఐక్యతగురించి సోషలిజం గురించి పగలు రాత్రి, అడిగినా అడుగకపోయినా నాలుక ఎండిపోయేట్లు ఉపన్యాసాలు చేసి అక్కడా ఇక్కడా ఉన్నవి కాంగ్రెసు ప్రభుత్వాలే అయినప్పటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి ఒకరిపై ఒకరు దావాలు వేసుకుంటాము అంటున్నారంటే ఇది పల్లెటూరి కక్షలమాదిరి వ్యవహారిస్తూ మంత్రులు ఉపన్యాసాలు శాసనసభలో చేస్తున్నారంటే మన ప్రజాస్వామిక సాంప్రదాయం, గౌరవం ఎంత దిగజారిపోయిందో ఆలోచన చేయవలసిఉంది ఈనాడు దానిని తోటిసోదరులైన మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన సమస్యగా చూడడంకంటె కేంద్రప్రభుత్వం తెరచాటున ఉండి ఆడుతున్న నాటకంగా మనం గ్రహించవలసి ఉంది. ఆ దృక్పథంతో చూస్తేనే ఈ సమస్యకు సత్వర పరిష్కారం చేసుకోగలమని మనవిచేస్తూ విరమిస్తున్నాను

Mr Deputy Speaker·—The House stands adjourned to 8 30 A.M. tomorow.

The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 27 th July, 1967

# అనుబంధం

## 1967–'68 బడ్జెటు డిమాండులపై వివరణ

డిమాండు నెం. IX రాష్ట్రాధిపతులు, మంత్రులు ప్రధాన కార్యస్థానపు సిబ్బంది శాసనసభలో IX వ నెంబరు డిమాండును ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి చేసిన వివరణ

సభాపతి మహాశయా !

సభవారి పరిశీలన నిమిత్తం IXవ నెంబరు డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

గవర్నరుకు, వారి సిబ్బందికి, మంత్రులకు సచివాలయ శాఖలకు, శాఖాధిపతుల క్రింద వున్న కొన్ని శాఖలకు, రాష్ట్ర రాజధానిలోని అనుబంధ కార్యాలయాలకు చెందిన ఖర్చుకు సంబంధించినట్టిది ఈ IX వ నెంబరు డిమాండు

సమస్త ప్రభుత్వ కార్యకలాపాలకూ సచివాలయమే ప్రధాన కేంద్రం. ముఖ్య అధికార స్థానంకూడా ఇదే శాసనమండలి ఆమోదించిన ప్రకారం విధానాలను వివరించడం, ఆ విధానాల అమలును గమనిస్తూవుండడం రాష్ట్ర ప్రభుత్వంక్రింద గల కార్యనిర్వాహక శాఖలపై పరిపాలక నియంత్రణ వహించడం సచివాలయం బాధ్యత. ప్రభుత్వ అంతిమ అధికారవర్గంకూడా ఇదే. రాష్ట్ర ఆర్థిక వనర్ల సక్రమ వినియోగానికి ప్రణాళికాపథకాల అమలుకు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టుల సత్వరాభివృద్ధికి ఇదే బాధ్యత వహిస్తుంది. వివిధ శాఖలకు చెందిన విధానాలను ఆయా శాఖల మంత్రులు తమ డిమాండులను ప్రతిపాదించేటప్పుడు వివరించగలరు. ప్రధాన కార్యదర్శి తయారుచేసిన 1966 రాష్ట్ర పరిపాలనా నివేదిక శాసనమండలి సభ్యులకు విడిగా అందజేయబడింది. అందులో 1966 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలకు, సాధించిన అభివృద్ధికి సంబంధించిన సంగ్రహ సమీక్ష ఇవ్వబడింది. 1967–68 సంవత్సరానికి గ్రాంట్ల కోసం శాసనసభలో ఇప్పుడు ప్రతిపాదిస్తున్న డిమాండులకు ప్రాతిపదికగా ఈ నివేదిక పరోక్షంగా ఉపకరించింది.

సాధారణ పరిపాలనశాఖ ఈ క్రింది శాఖల నిర్వహణకు ప్రధాన బాధ్యత వహిస్తుంది:—

(1) ఆంధ్రప్రదేశ పబ్లిక్ సర్వీసు కమీషను.
(2) ఆంధ్రప్రదేశ్ విజిలెన్సు కమీషను.
(3) క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు.
(4) అవినీతి నిరోధకశాఖ.
(5) పౌర రక్షణ, శిక్షణ సంస్థ
(6) సమాచార పౌర సంబంధాలు
(7) ప్రభుత్వ గృహాలశాఖ
(8) కొత్త ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రతినిధి

## పెద్ద పద్దు నెం 19

రాష్ట్రాధిపతి :

గవర్నరు పదవి భారత సంవిధానంలోని 153, 158 పరిచ్ఛేదాలననుసరించి ఏర్పాటుచేయబడింది. గవర్నరు అద్దెలేకుండా తమ అధికార నివాసాన్ని వినియోగించుకోడానికి పార్లమెంటు శాసనంద్వారా నిర్ణయించే జీత. భత్యాలకు. విశేష అధికారాలకు హక్కు కలిగివుండునని అందు నిబంధించబడి వున్నది.

1956 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 73వ విభాగంక్రింద రాష్ట్రపతి జారీచేసిన 1957 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ (గవర్నరు భత్యాలు, విశేష అధికారాలు) ఉత్తరువు గవర్నరుకు, ఆయన సిబ్బందికి సమకూర్చవలసిన ఖర్చుపద్దులను, నిర్దేశిస్తున్నది. వాటికోసం 1967-68 బడ్జెటు అంచనాలలో ఈ క్రిందివిధంగా కేటాయింపులు చేయబడినాయి.—

| | | రూ. |
|---|---|---|
| గవర్నరు జీతం | | 59,400 (స్వచ్ఛందంగా తగ్గించుకొన్న మొత్తంపోను) |
| గవర్నరు సచివాలయ సిబ్బంది | .. | 92,200 |
| గవర్నరు సిబ్బంది ఆయన ఇంటి సిబ్బంది | ... | 1,48,100 |
| కాంట్రాక్టు భత్యంనుంచి ఖర్చు | .... | 68,200 |
| పర్యటన ఖర్చులు లేక సైడింగులు | .... | 72,000 |
| గవర్నరుకు ఆయన కుటుంబానికీ, సిబ్బందికి వైద్య సదుపాయాలు | . . | 29,700 |
| వినోద అతిథి సత్కారాల ఖర్చులు | ... | 18,000 |
| | మొత్తం | 4.92,600 |

1957 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ (గవర్నరు భత్యాలు, విశేషాధికారాలు) ఉత్తరువును భారత సంవిధానంలోని 202(3)(ఎ) పరిచ్ఛేదమును, పురస్కరించుకొని గత సంవత్సరం అంటే 1966-67 లో అయిన ఖర్చును దృష్టిలోకి తీసుకొని పై కేటాయింపు చేయబడింది. ప్రతి రాష్ట్రపు విస్తీర్ణం, జనాభా మొదలయిన వాటిని దృష్టిలోకి తీసుకొని గవర్నరు భత్యాల, విశేషాధికారాల ఉత్తరువుక్రింద రాష్ట్రపతి ఈ కేటాయింపులను నిర్ణయించి ఉండటంచేత రాష్ట్ర ప్రభుత్వం వాటిని మార్చడానికి వీల్లేదు. 1967 జనవరి 1 నుంచీ, ఏప్రిల్ 1 నుంచీ సిబ్బంది కరువు భత్యం పెంచినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాజభవన్ విషయంలో చేసిన కేటాయింపులు గవర్నరు భత్యాల విశేషాధికారాల ఉత్తరువులో నిర్ణయించిన పరిమితులకులోబడే వున్నాయి. గవర్నరు తమజీతంనుంచి రూ. 6,600 ల మొత్తాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకొన్నారు.

(ఐ) మంత్రులు

*( ఓటు వేసినది .... రూ 11,21,000 )*

ఈ పద్దు క్రింద కేటాయింపులో మంత్రులకు వారి క్రింద పనిచేసే సిబ్బందికి జీతభత్యాల క్రింద అయ్యే ఖర్చు కంటింజెంటు ఖర్చు ఉంటాయి

మంత్రుల జీతభత్యాలు రాష్ట్ర శాసనమండలి అప్పుడప్పుడూ నిర్ణయించే విధంగా వుండాలని భారత సంవిధానంలోని 164వ పరిచ్ఛేదం నిబంధిస్తున్నది సవరణ పొందిన ఆంధ్ర జీతాల చెల్లింపు, అనర్హతల తొలగింపు చట్టంలో మంత్రులకు జీత భత్యాల చెల్లింపులు విషయమై నిబంధన వున్నది. ప్రతి మంత్రికి (సెక్షను ఆఫీసరు లేక తహసీల్దారు గ్రేడులో) ఒక పరసనల్ అసిస్టెంటు, ఒక స్టెనోగ్రాఫరు, ఒక అసిస్టెంటు వుండవచ్చును కొంతరు మంత్రుల విషయంలో పరసనల్ అసిస్టెంటుకు బదులు గెజిటెడ్ ప్రయివేటు సెక్రెటరీని నియమించుకోడానికి అనుమతించడం జరిగింది.

## సివిల్ సచివాలయం

ఎ. 1. సాధారణ పరిపాలన శాఖ

*( ఓటు చేసినది రూ. 15,16,600 )*

సాధారణ పరిపాలన శాఖకు చెందిన అధికారుల సిబ్బంది జీత భత్యాలు, కంటింజెన్సీలు, టెలిఫోను ఖర్చులు ఇతర కంటింజెంటు ఖర్చులు ఈ పద్దుక్రింద కేటాయింపులో చేరివున్నాయి. రక్షణ చర్యలు, సర్వీసు విషయాలు, ఎన్నికలు, వ్యవస్థీకరణకు, కార్య విధానాలకు సంబంధించిన పని, రాష్ట్రంలోని న్యాయమూర్తులు, కలెక్టర్లు, ఐ. ఎ ఎస్, ఐ సి ఎస్. అధికార్ల ఉద్యోగ విషయాలు, శాంతిభద్రతలు, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ, దక్షిణ రాష్ట్రాల మండలి, జాతీయ సమైక్యత, ప్రాంతీయ సంఘం, విజిలెన్సు కమిషను, అధికార భాషకు సంబంధించిన పనులు, రాష్ట్రంలోని అల్పసంఖ్యాక భాషా వర్గాలవారికి రక్షణలు—ఇవి సాధారణ పరిపాలన శాఖ ముఖ్యంగా నిర్వహించే పనులు

పరిపాలనా సంస్కరణల విభాగం

సాధారణ పరిపాలన శాఖలోని పరిపాలనా సంస్కరణల విభాగం కార్య పరిశీలక బృందంలో సహా పనిచేస్తుంది 1966-67 లో వారు నిర్వహించిన ముఖ్యమైన పనులు, వారి భవిష్యత్ కార్యక్రమం యీ దిగువ సూచించడమైనది .—

1. పరిపాలనా సంస్కరణల సంఘం .

1964-65 లో ఏర్పాటుచేసిన పరిపాలనా సంస్కరణల సంఘం పరిపాలనలో వివిధ సంస్కరణ చర్యలను సూచిస్తూ అనేక సిఫార్సులు (మొత్తం 123 సిఫార్సులు) చేసింది. ప్రభుత్వ కార్యదర్శులు ఇటీవలే వాటిని పరిశీలించి వాటిపై తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. గౌరవ శాసన మండలి సభ్యులు ఆ నివేదికను

చర్చించకుండా జరిగింది ఈ సిఫార్సులపై నిర్ణయాలు తీసుకొనేటప్పుడు గౌరవ సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో వుంచుకోవడం జరుగుతుంది.

2 కార్య పరిశీలక బృందం

సహకారశాఖ (సహకార సంఘాల రిజిస్ట్రారుకు కార్యాలయంవారి ప్రాంతీయ అధీన కార్యాలయాలు) పరిశ్రమల శాఖ (పరిశ్రమల డైరెక్టరు కార్యాలయం, ప్రాంతీయ అధీన కార్యాలయాలు), వీటి కార్య పరిశీలన పూర్తయింది. ముసాయిదా నివేదికలు సహకార సంఘాల రిజిస్ట్రారు, పరిశ్రమ డైరెక్టరుల అభిప్రాయాలకోసం వారికి పంపబడినవి

3. సూచన విభాగం·

విశిష్ట సేవలకు ప్రత్యేక ప్రోత్సాహం కల్పించేందుకు అత్యంత ఉపయుక్తమైన సూచనలకు బహుమతులు యిచ్చేందుకు 1965 జనవరిలో ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టించి ఈ ప్రోత్సాహక బహుమతుల ప్రధానంకోసం వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించేందుకు పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక పబ్లికు వర్క్సు శాఖల కార్యదర్శులతో కూడుకొన్న సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. పై సంఘం చేసిన సిఫార్సులను పురస్కరించుకొని పథకం ప్రారంభమైననాటినుంచి 45 మందికి నగదు బహుమతులు, 54 మందికి అడ్వాన్సు ఇంక్రిమెంటులు, ప్రమోషను లేక వేతనాల రూపంలో బహుమతులు మంజూరు చేయబడినాయి.

పై పథకాన్ని పురస్కరించుకొని ఇప్పటికి ప్రభుత్వానికి 102 సూచనలు అందాయి. వాటిలో 74 సూచనలు స్వీకార యోగ్యం కావని కనుగొనబడి, నిరాకరించబడినాయి మిగిలిన 28 సూచనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

4. పరిశీలనా విభాగం.

సాధారణ పరిపాలన శాఖలోని పరిశీలనా విభాగం ఈ క్రింది పనులను చేపట్టింది :

ఎ. విస్తృతాధికారాల అప్పగింత —పత్రాలను శీఘ్రంగా పరిష్కరించడానికి సీనియరు అధికారులు క్షేత్ర కృషికోట్ల అధికసమయం వినియోగించడానికి వీలుగా ఆర్థిక, పరిపాలక, కార్య నిర్వాహక మొదలైన విషయాలకు సంబంధించి శాఖాధిపతులకు ప్రాంతీయ, జిల్లా డివిజనల్, తాలూకా అధికార్లకు సాధ్యమైనంత మేరకు ఎక్కువ అధికారాలను అప్పగించవలసినదని సచివాలయ శాఖలన్నింటికి ఆదేశాలు యివ్వబడ్డాయి దాదాపు శాఖాధిపతులందరి విషయంలోను, వారి క్రింది అధికార్ల విషయంలోను యీ పని పూర్తయింది. ఈ పద్ధతి బాగా ఉపకరిస్తున్నది.

*బి. సచివాలయశాఖలలో పనిచేసే అసిస్టెంట్లకు లోయరు డివిజను గుమాస్తాలకు శాఖాధిపతుల,వారి క్రింది అధికారుల కార్యాలయాల్లో పనిచేసే అప్పర్ డివిజను, లోయర్ డివిజను గుమాస్తాలకు పని ప్రమాణాలను నిర్ణయించడం.—* ఈ పని చురుకుగా

సాగుతున్నది ఇది పూర్తయిననాడు పై తరగతులవారికి క్రమబద్ధమైన పని ప్రమాణాలు ఏర్పడతాయి. తత్ఫలితంగా పని పరిమాణంగాని, స్థాయిగాని దెబ్బతినకుండానే ప్రభుత్వ వ్యయంలో కొంత పొదుపుకూడా జరుగుతుంది.

సి ఫారాల, ప్రమాణీకరణ, సరళీకరణ .— రాష్ట్ర ప్రభుత్వం క్రింద కొన్ని వేల ఫారాలు, రిజిష్టర్లు వున్నాయి అవి కొన్ని దశాబ్దాలక్రితం నిర్ణయించి నట్టివి. అవన్నీ యిపుడు వాడుకలో లేవు వాటిలో చాలా వరకు నిరుప యోగము, అనవసరమూ అయిపోయాయి. వాటన్నిటిని పరిశీలించె పని చురుకుగా సాగుతున్నది. కొన్ని ఫారాలను రద్దుచేయాలని, మరికొన్ని ఫారాలలో కొన్ని గళ్లను తీసివేయాలని కొన్ని సచివాలయ శాఖలు ఉత్తరువులు జారీచేశాయి. బృహత్తరమైనటువంటి ఈ కార్యక్రమం పూర్తయినప్పుడు ఏటా ప్రభుత్వానికి కొన్ని లక్షల రూపాయలు ఆదా అవుతాయి.

డి పీరియాడికల్సు తగ్గించడం :—వివిధ సచివాలయ శాఖలు నిర్ణయించిన పీరియాడికల్సు నిజంగా అవసరమో కాదో తెలుసుకొనేందుకు వాటిని పరిశీలించడం జరిగింది. అనవసరంగా కనిపించిన వాటిని తీసివేయడం జరిగింది.

ఇ. కొన్ని సచివాలయశాఖల్లో ఆర్థిక సలహాదార్ల విధులకు కర్తవ్యాలకు సంబంధించిన విషయాలు :— ధనం అధికంగా ఖర్చుచేసే కొన్ని సచివాలయశాఖల్లో, ఆర్థిక సలహాదారులు వున్నారు. వారు విధులను కర్తవ్యాలను పురస్కరించుకొని వారు చేస్తున్న పనిని గురించి ఈ శాఖ పరిశీలన జరిపింది, త్వరలో ఒక నిర్ణయం గైకొనబడుతుంది.

ఎఫ్ కార్యాలయాల్లో టాటెన్‌హామ్ పద్ధతి .— కార్యాలయ వ్యవహారాలకు టాటెన్‌హామ్ పద్ధతి అనుకూలమయిందని రుజువయింది. కొన్ని డైరెక్టరేటులలో ఆ పద్ధతి అమలులో లేనందున వ్యవస్థీకరణ కార్యవిధానాలకు సంబంధించిన అధికార్లు ఆ కార్యాలయాలను తనిఖీచేసి వాటిలో జరుగుతున్న పని స్వభావాన్ని జాగ్రత్తగా పరిశీలించినమీదట అవి కూడా టాటెన్‌హామ్ పద్ధతిని అనుసరించడం కష్టమేమీ కాదని కనుగొన్నారు. తదనుగుణంగా వాటికి ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఇప్పుడు అన్ని డైరెక్టరేటులలోనూ ఒకేవిధమైన కార్యవిధానం అమల్లో వున్నది.

జి హౌస్ కీపింగ్ పనులు — సిబ్బంది వ్యవహారాలకు సంబంధించి సచివాలయశాఖలలో కార్యాలయ ఆంతరిక పరిపాలన అంటే వేతనం తీసుకోడం. జనరల్ ప్రావిడెంట్ ఫండు, పింఛను, కంటింజెన్సీ మొదలయిన వాటిని కార్యవిధానాలను సులభతరంచేసి పత్రాలు మొదలైన వాటిని సమర్పించవలసిన దశలను తగ్గించేనిమిత్తం పరిశీలించడం జరుగుతున్నది. దీనివల్ల సిబ్బందికి, అధికారికి కూడా శ్రమ తగ్గుతుంది. సమయంకూడ కలిసొస్తుంది. ఈ పని పూర్తి కాస్తున్నది.

హెచ్. ఢిల్లీలో వ్యవస్థీకరణ, కార్యావిధానాల శిక్షణ కోర్సులు :— భారత ప్రభుత్వం వ్యవస్థీకరణ కార్యవిధానాలలో రెండురకాల శిక్షణ కోర్సులను నిర్వహిస్తున్నది అవి—

(I) పరిపాలనా సంస్కరణలలో విషయ పరిచయ కోర్సు.

(II) కార్యపరిశీలనా విధానల్లో కోర్సులు.

ఏదో ఒక రూపంలో పరిపాలనా సంస్కరణ కార్యక్రమాలను నిర్వహించవలసిన అధికార్లకోసం మొదటిరకం కోర్సు ఉద్దేశించబడింది. కార్య పరిశీలనలో పరిపాలక విభజన వాటిని పరిపాలనలోని ప్రత్యేక సమస్యలకు వర్తింపజేయడం వంటి విషయాల్లో శిక్షణ యివ్వబడుతుంది ఈ కోర్సు ఎనిమిదివారాలపాటు వుంటుంది అధీన కార్యదర్శి స్థాయి అధికార్లు ఆపై అధికార్లు సీనియర్ డిప్యూటీ కలెక్టర్లు, శాఖల ఉప-అధిపతులు మొదలైన వారికోసం ఈ కోర్సు ఉద్దేశించబడింది. ఇప్పటికి ఒక ప్రభుత్వ ఉపకార్యదర్శి, ఐదుగురు సహాయ కార్యదర్శులు, ఢిల్లీలో ఈ శిక్షణ పొందారు. వ్యవస్థీకరణ కార్యవిధాల్లో సిబ్బందికి సలహాలు యిచ్చేందుకు పరిపాలనలో సంస్కరణ ప్రవేశపెట్టేందుకు తగు శిక్షణ పొందిన అధికార్లుండేదుకు వీలుగా ముమ్ముందు ఈ కోర్సులకు మరికొందరధికార్లను పంపడం జరుగుతుంది. కొందరధికార్లు వాస్తవంగా సాధారణ పరిపాలన శాఖలోని వ్యవస్థీకరణ కార్య విధానాల విభాగంలో పనిచేస్తున్నారు.

రెండవ రకం శిక్షణ ప్రత్యేకంగా వివిధ కార్యాయాలలో కార్యపరిశీలన జరపవలసిన అధికార్లకు ఉపకరించేది, జూనియరు అధికార్లు సెక్షను హెడ్డులు మొదలైన వారికోసం ఉద్దేశించిన కోర్సు పన్నెండు వారాల పాటు వుంటుంది. ఇప్పటికి ఇద్దరు అధికార్లు ఢిల్లీలో ఈ శిక్షణ పొందారు ప్రస్తుతం ఒక సహాయ కార్యదర్శి ఈ శిక్షణ పొందుతున్నారు. ఇప్పటికి ఈ రెండు రకాల శిక్షణ పొందిన అధికార్ల మార్గదర్శకత్వం క్రింద రాష్ట్రరాజధానిలో వ్యవస్థీకరణ కార్యవిధానాల శిక్షణ పాఠశాలను నడిపే ప్రతిపాదన ఒకటి వుంది. దీనివలన ఢిల్లీకి పంపే అవసరం లేకుండా ఇక్కడే తగినంత మంది అధికార్లకు, సిబ్బందికి శిక్షణ యివ్వవచ్చు.

5 పరిపాలక విభాగం :

సాధార పరిపాలకశాఖలోని పరిపాలనా సంస్కరణల విభాగం 1-4-1966 తరువాత పూర్తి చేసిన ముఖ్యమైన పనులు, ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు ఈ దిగువ వివరించబడ్డాయి —

1. శాఖలలో వ్యవస్థీకరణ కార్యవిధానాల పరిశీలన :—

రెవెన్యూ, పబ్లికు వర్క్సు శాఖల నిర్వహణకు సంబంధించి పై పరిశీలన పూర్తయింది. తగు చర్యకోసం వారికి నివేదికలు పంపబడ్డాయి ?

2. కార్యాలయ విధానంలో శిక్షణ .—

1-4-1966 తర్వాత సచివాలయ కార్యవిధానంలో 337 మంది ఉద్యోగులకు పునశ్చరణ శిక్షణ లేక ప్రాథమిక శిక్షణ ఇవ్వబడింది.

3. సచివాలయేతర కార్యాలయాల్లో సిబ్బంది పర్సనల్ ఫైళ్లు —

సూపరింటెంటులు, సెక్షను హెడ్డులు తమ క్రింద పనిచేసే గుమాస్తాల సాంకేతికేతర ఉద్యోగుల శక్తిసామర్థ్యాలను నిర్ణయించగల స్థితిలో వుంటారు కనుక ఆలాంటి ఉద్యోగుల పర్సనల్ ఫైళ్ళను నోటు రూపంలో సూపరింటెంటు/ సెక్షను హెడ్డు మొదట ప్రారంభించాలని నిర్ణయించబడింది ఆ నోటు సహాయంతో సంబంధించిన గెజిటెడ్ అధికారి తన నిర్ణయాన్ని శాశ్వత రికార్డులో నమోదు చేస్తారు.

4. పింఛను విధానం, సరళీకరణ —

పింఛను విధానాన్ని సరళీకరించి పింఛను కేసుల పరిష్కారంలో జాప్యాలను నివారించే నిమిత్తం సాధారణ పరిపాలన (వ్యవస్థీకరణ, కార్యవిధానాలు) శాఖ పింఛను కేసులలో అనుసరించబడుతున్న కార్యకాధానాలను గురించి పరిశీలన జరిపి నివేదికను సమర్పించింది. ఆర్థిక శాఖవారు ఆ కార్యపరిశీలన నివేదికను పరిశీలించి వివిధ సరళీకృత పద్ధతులను ప్రవేశపెట్టడం, పింఛనుకు అర్హతనిచ్చే సర్వీసులోని లోటుపాట్లుకు మినహాయింపు మంజూరు చేసేందుకు విస్తృత అధికారాలు అప్పగించడం మొదలైనవాటికోసం 20-1-1967 తేదీగల మిస్ నెం. 14/పింఛను-1 జి. ఓ.లో) తుది ఉత్తరువును జారీచేసింది.

5. వ్యవస్థీకరణ కార్యవిధానాల విభాగం (ఇటీవలే సాధారణ పరిపాలన శాఖలో పరిపాలన సంస్కరణల విభాగంగా దీని పేరు మార్చబడింది) నిర్వహిస్తున్న కార్యకలాపాలనుగురించీ, 1959 లో అది ఏర్పాటయిననాటినుంచీ 1966 జూన్ ఆఖరువరకు అది సాధించిన ఫలితాలను గురించీ వివరణాత్మకమైన నివేదిక ఒకటి తయారు చేయబడింది. ప్రస్తుతం అది అచ్చులో వున్నది. దాని అచ్చుప్రతులు ఆంధ్రప్రదేశ ప్రభుత్వ శాఖలన్నింటికీ భారత ప్రభుత్వం మొదలైన వారికి పంపబడతాయి

6 క్రమశిక్షణ వ్యవహారాల్లో అనుసరించబడుతున్న కార్యవిధానాలను సరళీకరించే ఉద్దేశంతో ముఖ్య శాఖాధిపతులు మొదలయినవారితో సంప్రదించి వివరణాత్మకంగా పరిశీలన జరుపబడుతున్నది

7 వ్యవస్థీకరణ కార్యవిధానాల ప్రధాన సూత్రాలను, ఆశయాలనూ, లక్ష్యాలనూ వివరిస్తూ కరపుస్తకం ఒకటి తయారు చేయబడుతున్నది ప్రభుత్వ శాఖలన్నిటికీ అది రిఫరెన్సు పుస్తకంగా ఉపకరిస్తుంది.

## అధికార భాష

తెలుగును అధికార భాషగా ప్రవేశ పెట్టాలన్న తమ విధానాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకొన్నది —

(1) తెలుగు పార్టుహాండు మాన్యులు ఒకటి కీతో సహా ముద్రించబడింది. ప్రభుత్వ ప్రచురణల విభాగం ద్వారా అది అమ్మకానికి విడుదల చేయబడింది.

(2) సర్వసాధారణంగా వచ్చే అధికారిక పదజాలాలకు తెలుగు పదాలను తెలుపుతూ పుస్తకమొకటి ముద్రించబడింది. ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే భాషగా తెలుగు ప్రవేశ పెట్టబడిన కార్యాలయాలన్నిటికీ దాని ప్రతులు అందజేయబడ్డాయి.

(3) తెలుగులో మాదిరి లేఖలు, మెమోలు, మొదలైనవాటితో మరొక పుస్తకాన్ని ముద్రించి వివిధ శాఖలకు లభ్యం చేయడం జరిగింది.

(4) పూర్వపు శాసనసభ సభాపతి (కీ. శే. శ్రీ ఎ. కాశేశ్వరరావు) అధ్యక్షతన శాసన, న్యాయ, పరిపాలనా సంబంధమైన పదాలకోసం తయారు చేయబడ్డ తెలుగు పారిభాషిక పదకోశంలో వివిధ శాఖలకు సంబంధించిన ప్రత్యేక పదాలు లేనందున వాటికోసం ఒక అనుబంధ పదకోశం తయారు చేయబడుతున్నది.

(5) న్యాయశాఖ (అనువాద విభాగం) వారు రాష్ట్ర శాసనాలకు తెలుగులో అధికారిక పాఠాలను రూపొందిస్తున్నారు.

(6) ప్రభుత్వ కార్యాలలో తెలుగు టైపురైటింగు అవసరాలను తీర్చే ఉద్దేశంతో ఆమోదిత కీబోర్డుగల టైపురైటర్లపై టైపిస్టులకు శిక్షణ నీయడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి

(7) 26-1-1967 లగాయతు కొన్ని శాసనేతర విషయాల నిమిత్తం 1966 ఆంధ్రప్రదేశ అధికారభాష చట్టంలోని 3 (1) వ విభాగం క్రింద తాలూకా స్థాయిలో 23 శాఖలలో తెలుగు అధికారబాషగా ప్రవేశ పెట్టబడింది.

అధికార కార్యాల నిమిత్తం ఉర్దూ, ఇతర అల్ప సంఖ్యాకుల భాషల వాడకానికి సంబంధించి 1966, ఆంధ్రప్రదేశ అధికారభాష చట్టంలోని 7వ విభాగం క్రింద ఒక ప్రకటన జారీ చేయబడుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు నివాస వసతి :

జంటనగరాలలోని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వ గృహాలను కేటాయించేందుకు సంయుక్త కార్యదర్శి (సాధారణ) నియంత్రణాధికారిగా ఉన్నారు హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాల్లోని ప్రభుత్వోద్యోగులు ఆక్రమించుకున్న ప్రభుత్వ గృహాల వివరాలు ఈ క్రింద తెలుపబడినాయి ;

| కాలనీ పేరు | సీనియరు అధికార్ల పి డబ్ల్యు డి భవనాలు | జూనియరు అధికార్ల 4 గదుల ఇళ్లు | సూపర్నెంట్ల 3 గదుల ఇళ్లు | గుమాస్తాల 2 గదుల ఇళ్లు | బంట్రోతుల ఇళ్లు | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| సంజీవరెడ్డి నగర్ | 6 | — | — | — | — | 6 |
| కుందన్ బాగ్ | 5 | — | — | — | — | 5 |
| జంటనగరాల్లోని ఇతర భవనాలు | 29 | — | — | — | — | 29 |
| మలక్ పేట | — | — | 172 | 644 | 215 | 1031 |
| ఇర్రం మంజిల్ | — | 39 | 64 | 272 | 86 | 461 |
| పంజగుట్ట | — | 70 | 40 | 52 | 70 | 232 |
| కాలా డేరా | — | — | 12 | 80 | — | 92 |
| సైఫాబాద్ | — | — | 16 | — | — | 16 |
| ఏసి. గార్డ్సు | — | — | — | — | 91 | 91 |
| దోమలగూడ (అద్దె ప్రాతిపదికపై తాత్కాలికంగా గృహ నిర్మాణ సంస్థ నుండి తీసికొన్నవి) | — | — | — | — | 48 | 48 |

మురికివాడల నిర్మూలన పథకంక్రింద యాకుత్ పురాలో గృహ నిర్మాణ సంస్థ నిర్మించిన మరో 40 ఒకగది ఇళ్లను ప్రభుత్వం అద్దె ప్రాతిపదికపై స్వాధీన పరచుకొని రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేటాయించింది.

అంతేకాక, 504 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సనత్ నగరు ఇళ్ళల్లో నివసిస్తున్నారు. అర్హులైన పారిశ్రామిక కార్మికులకు కేటాయించడంకోసం ఈ గృహాలు ఉద్దేశించబడినాయి. అయితే ప్రభుత్వ వసతి కొరతగా వున్నందున ప్రభుత్వోద్యోగులకు కేటాయించడం కోసం ఈ గృహాలను తాత్కాలికంగా ప్రభుత్వంచే ఉంచుకోవడం జరిగింది.

చాంద్రాయణగుట్టలో అద్దె ప్రాతిపదికపై మాజీ సైనికులకోసం పబ్లికు వర్క్సు శాఖ ఉప్పుగూడాలో 100 గృహాలను నిర్మించింది. మాజీ సైనికులెవరూ ఈ గృహాలలో చేరడానికి ముందుకు రాకపోవడంతో హైదరాబాదు కలెక్టరు కోరికపై ప్రభుత్వం వాటిని స్వాధీనపరచుకొని రాష్ట్ర ప్రభుత్వ 4 వ తరగతి ఉద్యోగులకు కేటాయించింది

బేగంపేటలో సుమారు 108 రెండు గదుల ఇళ్లు, 36 మూడు గదుల ఇళ్లు, 20 నాలుగు గదుల ఇళ్లు, 60 ఒక గది ఇళ్లు రెండేళ్ళకాలంపాటు అణుశక్తి సంఘం ఆధీనంలో ఉంచబడినాయి.

1966 డిసెంబరు 31 వ తేదీనాటికి వెయిటింగు లిస్టులో ఉన్న ప్రభుత్వోద్యోగుల సంఖ్య ఈ క్రింద తెలుపబడింది

| | | |
|---|---|---|
| (1) | రూ. 1000 లకు మించి వేతనం తీసుకునే సీనియర్ అధికార్లు | 40 |
| (2) | రూ. 500 లు రూ. 1000 మధ్య వేతనం తీసుకునే జూనియర్ అధికార్లు . | 175 |
| (3) | 400 ల కంటే తక్కువ వేతనం తీసుకునే జూనియర్ అధికార్లు, నెలకు రూ. 250 లకు మించి వేతనం తీసుకునే ఎన్ జి ఓ. లు .... | 560 |
| (4) | నెలకు రూ. 250 లకు లోపు వేతనం తీసుకునే ఎన్. జి. ఒ. లు .... | 4853 |
| (5) | ఆఖరుగ్రేడు ఉద్యోగులు . . . | 1550 |

ఎస్టేటు అధికారి, అతని సిబ్బంది పబ్లికువర్క్సుశాఖ నియంత్రణ క్రింద భవనాల విభాగంలో లోగడ పని చేయడం జరిగింది ప్రభుత్వ గృహాలను ఆక్రమించుకొన్న ప్రభుత్వోద్యోగులు మున్నగువారినుండి అనేక లక్షల రూపాయలు ప్రభుత్వానికి అద్దె బకాయిలుగా రావలసివున్నట్లు అద్దె రిజిస్టర్లను నిర్వహించడానికి సంబంధించి పబ్లికువర్క్సుశాఖ భవనాలు విభాగంలో జరిగిన పని పూర్తికానట్లు కనుగొనబడింది. కనుక ప్రభుత్వ గృహాల అద్దె వసూలు వాటినుండి తొలగింపులకు సంబంధించిన పని చూసే ఎస్టేటు అధికారి, అతని సిబ్బంది వున్న విభాగం సాధారణ పరిపాలనశాఖ నియంత్రణక్రిందికి తేబడింది. అద్దె బకాయీలను వసూలు చేయటానికి, అద్దె రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించడానికి సంబంధించి ఎస్టేటు అధికారిని బాధ్యుడిని చేయటం జరిగింది.

1965 కు పూర్వం అద్దెరిజిస్టర్లు సక్రమంగా నిర్వహించబడలేదు. 1965 నుండి కూడ అవి అవకతవకగా నిర్వహించబడినాయి. అద్దెరిజిస్టర్లను సమగ్రంగా తయారు చేయడంకోసం తీవ్రకృషి జరపాలని ఎస్టేటు అధికారిని కోరడం జరిగింది. 1965 కు పూర్వకాలానికి సంబంధించి వివరాలను సేకరించడంకోసం అదనపుసిబ్బంది సహాయం కూడ ఆయనకు అందజేయబడింది. ఆ రిజిస్టర్లను నేటివరకు పూర్తిచేయవలసిందిగా ఆయనను ఆదేశించడం జరిగింది. అద్దె రిజిస్టర్లను స్టేషనరీ డైరెక్టరు 1966 నవంబర్లో మాత్రమే ముద్రించి,సరఫరా చేసినందువల్ల ఆశించినలోగా పనిజరగలేదు అయితే ఇదివరకే లభించిన సమాచారంతో రిజిస్టర్లు 1966 సెప్టెంబరు వరకు తయారు చేయబడినాయి. అద్దె బకాయిలు, ప్రస్తుత డిమాండు, బకాయిల వసూళ్లు, ప్రస్తుత డిమాండ్లు, మిగులు మరియు మొత్తాలను తెలుపుతూ ప్రతి నెలకు ఏకీకృత ప్రగతి నివేదికను ప్రభుత్వానికి పంపవలసిందిగా కూడ ఎస్టేటు అధికారిని కోరడం జరిగింది.

అద్దెల వసూలు విషయంలో ఎస్టేటు అధికారికి తమ పూర్తి సహకారాలన్నీ అందజేయవలసిందని అన్ని సచివాలయ శాఖలు, శాఖాధిపతులను మొదలగు వారిని కూడ ముద్రిత అచ్చు సర్క్యులరు పంపబడింది. అట్టి సహకారాన్ని నిరాకరించిన లేక తగినంత అందజేయలేకపోయిన సందర్భాలలో ప్రభుత్వం తీవ్రమైన చర్య తీసుకోవలసి వుంటుందని కూడ అందులో పేర్కొనబడింది. అందువల్ల ఎస్టేటు అధికారి అద్దె రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రభుత్వానికి రావలసిన అన్ని అద్దె బకాయిలు పూర్తిగా వసూలు చేయడానికి సంపూర్ణ కృషి జరుపుతారని ఆసించబడుతున్నది.

## (౩) ఆంధ్రప్రదేశ పబ్లికు సర్విస్ కమీషను

(చార్జి చేసినది రూ 9,65,100)

ఆంధ్రప్రదేశ పబ్లికు సర్వీసుకమీషను భారత సంవిధానంలోని నిబంధనలను పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది. ఇందులో ఒక అధ్యక్షుడు, ముగ్గురికి మించకుండా సభ్యులు, సిబ్బంది ఉంటారు. ఈ కమీషను ముఖ్యకర్తవ్యాలు

(I) ఉద్యోగుల నియామకం కోసం పరీక్షలను జరపడం.

(II) సివిలు సర్వీసులలో నియామక పద్ధతులకు నియామకాలుచేయడంలో పాటించవలసిన సూత్రాలకు సంబంధించిన అన్ని విషయాలను గురించి ప్రమోషన్లకు బదిలీలకు అభ్యర్థుల అర్హతలను గురించి సలహా యివ్వడం, సంవిధానం క్రింద చేసిన నిబంధనల ద్వారా కమీషను యొక్క పరిధి నుంచి మినహాయించిన మేరకు తప్ప ప్రభుత్వోద్యోగికి సంబంధించిన క్రమ శిక్షణ విషయాలన్నింటిపైన వాటికి సంబంధించిన విజ్ఞప్తులు లేక అర్జీలు మొదలైన వాటి పైన సలహా లివ్వడం.

ఈ కమీషనుకొన్ని సందర్భాలలో యూనియను పబ్లికు సర్వీసు కమీషనుకు, రాష్ట్రంలోని యితర ఎంపిక సంస్థలకు కూడ తోడ్పడుతుంది. పబ్లికు సర్వీసుల ప్రమాణాన్ని నైతిక స్థాయిని కాపాడడానికి గాను అది న్యాయంగాను, నిష్పక్షపాతంగాను వ్యవహరిస్తుంది. ఈ కమీషను ఉండడం ఎంతో అవసరమన్నది నిర్వివాదాంశం.

## ఆంధ్రప్రదేశ విజిలెన్సు కమీషను

(ఓటు చేసినది...రూ. 1,18,400)

భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్ర విజిలెన్సు కమీషను మోస్తరుగనే రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య విజిలెన్సు కమీషను ఏర్పాటు చేసింది. మొదటి విజిలెన్సు కమీషనరుగా ఆంధ్రప్రదేశ హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తిని నియమించడం జరిగింది. విజిలెన్సు కమీషనరు 27-6-1964 వ తేదీన తమ పదవిని స్వీకరించారు.

ఈ పథకం క్రింద, రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం వర్తించేవిషయాలకు సంబంధించి యీ కమీషనుకు విచారణాధికారం, అధికారాలు ఉంటాయి. అఖిల భారత సర్వీసు లోని సభ్యులతో సహా ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి, దుష్ప్రవర్తన లేక నిజాయితీ లేకపోవడం లేక ఇతర విధాలైన అక్రమాలు లేక అపరాధాలకు సంబంధించిన ఏదేని లావాదేవీని గాని లేక ఫిర్యాదులు గాని విచారించడానికి లేక తగు ఏజెన్సీ ద్వారా జరిపించడానికి విజిలెన్సు కమీషనుకు అధికారాలుంటాయి. విచారణకు తాలూకు నివేదికలు అందిన మీదట, తీసుకోవలసిన తదుపరి చర్య విషయంలో ఈ కమీషను సంబంధించిన అధికార వర్గానికి సలహా యిస్తుంది. క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు విచారణ జరిపిన అన్ని కేసులలోను, సంబంధించిన ప్రభుత్వోద్యోగిపై విధించబడు దండనకు సంబంధించి తాత్కాలికంగాను, అంతిమంగాను కూడా ఒక అభిప్రాయానికి రాకముందు ఈ కమీషను ప్రభుత్వానికి సలహా యిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ విజిలెన్సు కమీషను పథకం క్రింద కోరిన విధంగా, ప్రతి సచివాలయ శాఖకు ప్రభుత్వ ఉపకార్యదర్శి హోదా కంటే తక్కువ హోదా కాని ఒక చీఫ్ విజిలెన్సు ఆఫీసరును నియమించడం జరిగింది చీఫ్ విజిలెన్సు ఆఫీసరు, వ్యవస్థీకరణ, కార్య విధానాలు అధికారి విధులు సచివాలయ శాఖలలో ఒకే ఒక అధికారికి అప్పగించవలసిందిగా ఉత్తరువు చేయడం జరిగింది. విజిలెన్సు ఆఫీసర్లు దాదాపు అన్ని శాఖాధిపతుల కార్యాలయాల్లోను, సంస్థలలోను నియమించ బడినారు.

విజిలెన్సు కమీషను తన విధులను, బాధ్యతలను నిర్వర్తించు నిమిత్తం అవసరమైన సిబ్బంది సమకూర్చబడింది, ఇంతే కాక అక్కడికక్కడే విచారణ జరపడం కోసం ఒక ఫ్లయింగు స్క్వాడు సేవలు కూడ లభ్యం చేయబడినాయి. ఈ స్క్వాడులో ఒక పోలీసు డెప్యూటీ సూపరింటెంటు, ఇద్దరు ఇనస్పెక్టర్లు వగైరా ఉంటారు. ఈ స్క్వాడు అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు పరిపాలక నియంత్రణ క్రింద ఉంచబడింది.

1964 జూన్ 27 వ తేదీ నుండి 1966 మార్చి 31 వ తేదీ వరకు గల కాల పరిమితికి కమీషను కార్య కలాపాలకు సంబంధించిన ప్రథమ వార్షిక నివేదిక 1966 జులై రెండో వారంలో రాష్ట్ర శాసన మండలి ఉభయ సమక్షంలో ఉంచబడింది.

1-4-1966 నుండి 31-1-1967 వరకు గల కాలంలో, కమీషనుకు 364 ఫిర్యాదులు అందాయి. ఇందులో పేరులేకుండాను, తప్పుడుపేరుతోను, పంపిన అర్జీలు, స్వీయ విచారణలు చేరి ఉన్నాయి. వీటిలో, వివిధవ్యక్తులు కమీషనుకు ఇది వరకే దాఖలు పరచిన ఫిర్యాదులకు సంబంధించినవి 106. మిగతా 258 కేసులలోను (178 సంతకం చేసి పంపినవి. 44 పేరు లేనివి. 33 తప్పుడుపేరు గలవి. 3 స్వయంగా ప్రారంభించినవి )

63 అవినీతి నిరోధక శాఖకు నివేదించబడినాయి. తాత్కాలిక విచారణ జరపడం కోసం 72 ఫిర్యాదులు సంబంధించిన శాఖలకు చీఫ్ విజిలెన్సు ఆఫీసర్లకు పంపబడినాయి. 37 ఫిర్యాదులు కమీషను అధికార క్షేత్రంలో లేనందున,

పరిష్కారం నిమిత్తం సంబంధించిన శాఖలకు పంపబడినాయి. అసందిగ్ధంగాను, దర్యాప్తు జరపడానికి వీలులేనివి గాను ఉన్నందువల్ల 63 ఫిర్యాదులు ఎట్టి చర్యను తీసికోకుండానే ఉంచివేయ బడినాయి. మిగతావి 1967 ఫిబ్రవరి 1 వ తేదీ నాటికి పరిశీలనలో ఉన్నాయి.

పై వాటికి అదనంగా 1-4-1966 తేదీ నాటికి అవినీతి నిరోధక శాఖతో 44 ప్రాథమిక విచారణలు, 33 నియత విచారణలు, శాఖలు చీఫ్ విజిలెన్సు ఆఫీసర్లతో 96 ప్రాథమిక విచారణలు, పెండింగులో ఉన్నాయి. ఇవి వారికి లోగడ కాలంలో నివేదించబడినాయి.

అవినీతి నిరోధక శాఖ, ఇతర శాఖల నుండి 87 ప్రాథమిక విచారణ నివేదికలు కమీషనుకు అందాయి. 29 కేసులలో నియత విచారణలు, జరప వలసిందిగా అవినీతి నిరోధకశాఖను ఆదేశించడం జరిగింది. 12 కేసులలో శాఖా పరంగా చర్య తీసుకోవలసిందని, 29 కేసులలో తదుపరి చర్య మానవలసిందని శాఖకు సలహా ఈయడం జరిగింది.

అవినీతి నిరోధక శాఖ పన్నుగడలపై అంతిమ నివేదికలు పంపిన 83 కేసుల లోను, 3 కేసులలో క్రిమినలు ప్రాసిక్యూషను మంజూరు చేయవలసింది గాను, ఒక కేసులో క్రమశిక్షణ ట్రిబ్యునలుచే విచారింప బడవలసింది గాను, ఒక కేసులో చర్య విరమించవలసిందిగా గాను కమీషను సలహా ఇచ్చింది.

1-4-1966 నాటికి కమీషను వద్ద పెండింగులో ఉన్న 16 కేసులకు తోడు క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు తాలూకు 37 నివేదికలు సలహా కోసం కమీషనరుకు పంపబడినాయి. కమీషను 36 కేసులలో సలహా ఇచ్చింది. ప్రభుత్వం వాటిలో ఒకటితప్ప మిగతా అన్ని కేసుల విషయంలోను వారి సలహాలను అంగీకరించింది.

ఈ కమీషను ప్రజలలో తమ ఫిర్యాదులపై చర్య తీసుకునే సంస్థ ఒకటి ఉన్నదనే అభిప్రాయాన్ని కలుగజేసింది. లంచగొండితనానికి సంబంధించిన కేసులను పరిశీలించడానికే కాకుండా కొన్ని శాసనాలు, కార్య విధానాలు, సంబంధించిన ఇతర విషయాలలోకూడ కమీషను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నది.

## (ఎస్.) క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు

( ఓటు చేసినది రూ. 1,13,100 )

1947 అవినీతి నిరోధక చట్టము లోని 5(1) వ విభాగములో నిర్వచింప బడిన విధముగా ప్రభుత్వోద్యోగులపై 'నేర సంబంధమైన దుష్ప్రవర్తన' ఆరోపణలను గురించి 1964, ఆంధ్రప్రదేశ సివిల్ సర్వీసుల (ప్రవర్తన) నియమావళియొక్క బుద్ధిపూర్వక ఉల్లంఘనను గురించి విచారించేందుకు 1960. ఆంధ్రప్రదేశ సివిల్ సర్వీసుల (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు) చట్టం క్రింద క్రమశిక్షణ

వ్యవహారాల ట్రిబ్యునలు ఏర్పాటు చేయబడింది. ఈ ట్రిబ్యునలులో ప్రస్తుతం జిల్లా మరియు సెషన్సు జడ్జి హోదా గల ఒక అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులు ఉన్నారు. ట్రిబ్యునలు ఈ క్రింది కేసుల విషయంలో చర్య తీసుకుంటుంది.

(1) దుష్ప్రవర్తనతో కూడుకున్న విషయాలకు సంబంధించి నెలకు రూ. 180 అంతకు మించిన వేతనం తీసుకునే ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన కేసులు.

(2) ట్రిబ్యునలు విచారణ చేయాలని ప్రభుత్వం భావించే ఏదైనా ఇతర దుష్ప్రవర్తన కేసు లేక కేసుల తరగతి.

ట్రిబ్యునలు ప్రభుత్వం తనకు పంపిన కేసులలో విచారణ జరిపి పై చట్టం క్రింద రూపొందించబడిన 1961 ఆంధ్ర ప్రదేశ సివిలు సర్వీసుల (క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలు) నియమావళిలో నిర్ణయించిన విధంగా తదుపరి చర్యకోసం ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తుంది.

జ్యుడీషియలు శాఖలో వచ్చే కేసులు మాత్రం ఈ ట్రిబ్యునలుకు పంపబడవు.

ఈ ట్రిబ్యునలు వల్ల శాఖలు అధిపతులు ఈ కేసులలో విచారణ జరపవలసిన అవసరం తీరిపోయింది. దీనివల్ల విచారణ నిష్పక్షపాతంగా జరగడమే కాకుండా కార్య విధానంలో సమగ్రత, సమరూపత ఉండడానికి కూడ వీలుంది. 1966 లో ట్రిబ్యునలు 55 కేసులలో విచారణ పూర్తి చేసి అవసరమగు తదుపరి చర్య కోసం తన నివేదికను ప్రభుత్వానికి పంపింది. ట్రిబ్యునలులో గల భారీ పెండెన్సీని తగ్గించేందుకు గాను 1966 లో ట్రిబ్యునలుకు మరోసభ్యుని మంజూరు చేయడం జరిగింది. అవినీతి నిరోధక శాఖ విస్తృతం చేయబడి, జిల్లాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసినందు వల్ల ట్రిబ్యునలుకు పంపబడుతున్న కేసుల సంఖ్య పెరుగుతున్నది. కాబట్టి ఈ ట్రిబునలును కొనసాగించే అవసరం ఎంతైనా ఉంది.

## (ఎం) అవినీతి నిరోధక శాఖ

(ఓటు చేసినది. రూ. 11,84,000)

అవినీతి నిరోధక శాఖ 1961 జనవరి 2 వ తేదీ లగాయతు స్వతంత్ర శాఖగా ఏర్పడింది జ్యుడీషియరీ మినహా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అవినీతి కేసులను ఈ శాఖ చూస్తుంది. ప్రభుత్వం విజిలెన్సు కమీషనరు, మొదలైన వారు తనకు పంపిన కేసులనే కాకుండా ఈ శాఖ తానే స్వయంగా ప్రాథమిక విచారణలు జరపడానికి అధికారం కలిగి వున్నది. ఈశాఖ తనచే లేక ఇతర విధంగా దర్యాప్తు చేయబడిన అన్ని కేసుల లోను విజిలెన్సు కమీషను ఆదేశాల ననుసరించి నియత విచారణలను చేపట్టుతుంది.

2. అవినీతి నిరోధక చట్టంలోని 5 (ఏ) విభాగం క్రింద ఈ శాఖ డైరెక్టరు, జాయింటు డైరెక్టరు పోలీసు డెప్యూటీ సూపరెన్డెంటు మొదటి తరగతి మేజిస్ట్రేటు సాధారణ అధికారాలను కలిగి ఉంటారు.

3 దర్యాప్తు చేయడంలో పూర్తయి బహిరంగ లేక నియత విచారణ జరపబడిన మీదట, ఈ శాఖ విజలెన్సు కమీషను ద్వారా అంతిమ నివేదికను పంపు తుంది. విపరీతంగా లంచాలు తీసుకునే అధికార్ల విషయంలో ఈ శాఖ పన్ను గడలు కూడ పన్నుతుంది.

4. 1966 లో, వివిధ రకాలకు. వివిధ ప్రమాణాలకు చెందిన అవినీతికర విధానాలు తెలియ వచ్చాయి. అవి అక్రమ ప్రతిఫలానికి గాను ప్రయత్నాలు, దుష్ప్రేరణలతో పాటు దానిని కోరడం, స్వీకరించడం, దామాషాకు మించిన ఆస్తులను కలిగి వుండడం, కాంట్రాక్టర్లకు సరఫరాదార్లకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడం, రాష్ట్రం లోని వివిధ శాఖలలోని ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన శాఖ పరమైన దుష్ప్రవర్తన మొదలైన రూపాలలో ఉన్నాయి. లంచాలు, మామూళ్లు, సరఫరాల రూపేణా, క్రింది స్థాయిలలోను, పై స్థాయిలలోను కూడ లంచగొండితనం ప్రబలుతున్నదని విచారణల ద్వారా విదితమైనది.

5. ఈ దిగువ తెలిపిన వాటివల్ల లంచగొండితనాన్ని పూర్తిగా రూపు మాపటం కష్ట సాధ్యమౌతున్నది

(1) ప్రజలలో వ్యావహారిక జ్ఞానం లోపించండం, తత్ఫలితంగా సహకారం లోపించడం,

(2) పట్టుబడిన అధికారులపట్ల ప్రజల (ఎక్కువగా సాతుల) అర్థంలేని సానుభూతి,

(3) లంచం తీసుకుంటుండగా ఉద్యోగులను పట్టుకొనడానికి ఈ శాఖ చేసే కృషిని విఫలం చేయడానికి వారు వక్ర పద్ధతులు అవలంభించడం.

6. 1966 లో, 105 కేసులలో (55 గెజిటెడు, 50 నాన్ గెజిటెడు) నివేదికలు పంపబడ్డాయి. వాటిలో 81 కేసులలో లంచగొండితనానికి లేక తీవ్రమైన అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు రుజువై క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలుచే విచారించబడడానికి లేక క్రిమినలు ప్రాసిక్యూషను లేదా శాఖపరంగా చర్యతీసుకొనడానికి సిఫారసుచేయడం జరిగింది. ఇంతేకాకుండా, ఒక నాన్ గెజిటెడు ఆఫీసరు కేసు విషయంలో దర్యాప్తు జరపబడుతున్న కాలంలో ఆయన మరణించిన కారణంగా ఆ కేసును వదలివేయడం జరిగింది.

7. 1966 జనవరి 1 వ తేదీనాటికి పెండింగులోవున్న 1965 వ సంవత్సరానికి సంబంధించిన 72 ప్రాథమిక విచారణలు కాక, 1966 లో 123 క్రొత్తగా చేపట్టడం జరిగింది. వీటిలో 33 తమంతకుతాము జరిపినది తక్కినవి ప్రభుత్వం

విజిలెన్సు కమిషను, లేక శాఖాధిపతులు మున్నగు వారి ప్రోద్బలంపైనను చేపట్టబడ్డాయి. 81 కేసులలో నియత విచారణ జరపాల్సిందిగా ఉత్తరువులు కోరడం జరిగింది. 10 కేసులలో తదుపరి చర్యకు పూనుకోవాల్సిందిగా ఆయా శాఖలను కోరడం జరిగింది.

*8. పన్నుగడలు* :—అవినీతి నిరోధకశాఖ 27 పన్నుగడలు (8 గజిటెడు అధికార్లకు, 19 నాన్‌గజిటెడు అధికార్లకు) పన్నింది. వీటిలో 26 జయప్రదమైనాయి. 9 కేసులలో దర్యాప్తు పూర్తయింది 6 కేసులలో క్రిమినలు ప్రాసిక్యూషను తేవాలని, ఒక కేసులో క్రమశిక్షణ వ్యవహారాల ట్రిబ్యునలుచే నియత విచారణ జరపాలని సూచించబడింది మిగిలిన కేసులు సంవత్సరం ఆఖరునాటికి పూర్తి కావలసివున్నాయి. ఒక నాన్‌గజిటెడు అధికారి కి సంబంధించి పన్నిన పన్నుగడ విఫలమైనది. మరో నాన్‌గజిటెడ్ కల్పించుకున్నందువల్లనే ఇది విఫలమయింది, వారిద్దరిపైన శాఖపరంగా చర్యతీసికోవాల్సిందని సూచించడం జరిగింది

*9. శిక్షలు* :—1966 లో, ఈ క్రింద తెలిపిన విధంగా శిక్షలకు ఉత్తరువు లీయబడినాయి.

| శిక్ష పేరు | | శిక్షించబడిన అధికార్ల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | గజిటెడు | నాన్‌గజిటెడు | మొత్తం |
| 1. | బర్తరఫు | 1 | 7 | 8 |
| 2. | సర్వీసు నుండి తొలగింపు | | 1 | 1 |
| 3. | నిర్బంధ పదవీ విరమణ | | 1 | 1 |
| 4. | హోదా తగ్గింపు | | 1 | 1 |
| 5. | వేతనపుస్కేలులో తగ్గింపు | 1 | 2 | 3 |
| 6. | ఇంక్రిమెంటు నిలుపుదల లేక వాయిదా | 3 | 6 | 9 |
| 7 | పింఛనులో కోత | 2 | | 2 |
| 8. | న్యాయస్థానాలు విధించిన జరిమానా, శిక్షలు | | 2 | 2 |
| 9. | అభిశంసనలు, ఇతర శిక్షలు | 4 | 4 | 9 |
| | మొత్తం | 11 | 24 | 35 |

ఈ శాఖ గట్టి కృషిసల్పినప్పటికి, పెండింగులోవున్న నియత విచారణలను తగ్గించ వీలులేకపోయింది. 1966 డిశెంబరు 31 వ తేదీనాటికి 252 నియత విచారణలు పెండింగులో ఉన్నాయి. లోగడ అలాంటి పెండింగు కేసుల సంఖ్య

ఏ సంవత్సరంలోను యింతగా లేదు. చాల మాసాలలో పరిష్కరింపబడిన కేసుల కంటె అంటే నియత విచారణల సంఖ్య అధికంగా ఉండడమే ఇందుకు కారణం ప్రస్తుత సిబ్బంది పెరుగుతున్న పనికి ఎంత మాత్రం సరిపోవడం లేదని కనుగొనబడింది. అధనపు సిబ్బంది మంజూరుకోసం అవినీతి నిరోధకశాఖ డైరెక్టరు ప్రతిపాదనలు సమర్పించారు. అవి ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఈ శాఖ యిప్పుడు తనకున్న సిబ్బందితోనే చాలకాలంగా పెండింగులోవున్న కేసుల సంఖ్యను సాధ్యమైనంత వరకు తగ్గించడానికి కృషి చేస్తున్నది.

## పౌర రక్షణ, పౌర రక్షణశిక్షణ సంస్థ, హైదరాబాదు

(*ఓటు చేసినది రూ. 1,80,400*)

పౌర రక్షణ—1965 లో పాకిస్తాన్ చేసిన దురాక్రమణ మూలంగా ప్రత్యేకించి విశాఖ పట్నంలోనూ సాధారణంగా రాష్ట్రంలోనూ పూర్తి పౌర శిక్షణ చర్యలు తీసుకోవలసివచ్చింది ప్రజలలో పౌర రక్షణ దృక్పథాన్ని అమలుపరచి వారి ధైర్య స్థయిర్యాలను పెంపొందింప జేయడానికి పత్రికలు, రేడియో ద్వారా తీవ్రమైన ప్రచార కార్యక్రమం సాగించడమే కాకుండా పౌర రక్షణ స్వచ్ఛంద సేవకులకు శిక్షణ ఇవ్వడానికి కూడా సర్వవిధాల ప్రయత్నాలు జరిగాయి. పౌర రక్షణ చర్యలను అమలు జరపడానికి సంబంధించి వారి క్రింద సంవత్సరంలో వాస్తవంగా ఎంత ఖర్చు పెట్టవలసిందీ తెల్సుకోవటానికి వీలు లేని కారణంగా విమాన దాడుల ముందు చర్యలకు, పనులకు ఒక్కొక్కదానికి 100 రూ ల నామ మాత్రపు మొత్తాలు కేటాయించడం జరిగింది. పౌర రక్షణ వ్యవస్థలోని వివిధ సేవలకు తగిన వ్యక్తులను నియమించడం అత్యంత ఆవశ్యకమైన విషయం. ఏవో కొన్ని సందర్భాలలో తప్ప ఇందుకు స్వచ్ఛంద సేవకులపైనే ఆధారపడటం జరిగింది. పౌరరక్షణలోని వివిధ శాఖలలో ఉద్యోగులు, సచ్ఛంద సేవకులు శిక్షణ పొందుతున్నారు. పౌరరక్షణ స్వచ్ఛంది సేవకులకు, వారి శిక్షణ కాలంలో జేబుఖర్చుల క్రింద రోజుకు ఒక రూపాయి చొప్పున చెల్లించవలసివుంది. ఇంతేకాకుండా పౌర రక్షణ పరికరాల కొనుగోలుకు, పౌర రక్షణ చర్యలు అమలు పరచడానికి సంబంధించి ముందుగా తెలుసుకోవడానికి వీలులేని ఇతర ఖర్చులు భరించడానికి మరికొంత మొత్తం కేటాయించవలసి వచ్చింది.

## పౌర రక్షణ శిక్షణ సంస్థ, హైదరాబాదు

అత్యవసర పరిస్థితులలో పౌర రక్షణ సర్వీసులలో నియమించడానికి కావలసినంత సిబ్బందికి శిక్షణ ఇవడం' శాంతికాలంలో వరదలు, అగ్ని ప్రమాదాలు తుఫానులు, భూకంపాలు, అంటువ్యాధుల వంటి ప్రకృతి పై పరీత్యాల వల్ల ఏర్పడే తీవ్రపరిస్థితులలో అత్యవసర సహాయచర్యలు తీసికోవడంలో ప్రభుత్వ అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం——అనే జంటలక్ష్యాలతో హైదరాబాదులోని పౌర రక్షణ శిక్షణ సంస్థ 1963 జూన్ నుంచి పనిచేస్తున్నది. ఈ సంస్థ ఇంతవరకు సుమారు 705 గురు అధికారులకు 28 జట్లలో శిక్షణ ఇచ్చింది. ఈ శిక్షణ 30

రోజుల పాటు ఉంటుంది. ఒక్కొక్క జట్టులో సుమారు 30 మంది అధికారులు శిక్షణ పొందుతారు పౌర రక్షణలో పౌరులకు శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల్లో మూడు శిక్షణ కేంద్రాలు, విజయవాడలో ఒకటి నెల కొల్పడానికి ఉత్తరువులు చేయడం జరిగింది ఈ శిక్షణ కేంద్రాల్లో స్వచ్ఛంద సేవకులకు శిక్షణ ఇవ్వడంకోసం నియమించవలచిన ఇన్‌స్ట్రక్టరులకు రాష్ట్రి పౌర రక్షణ శిక్షణ సంస్థలో పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేయబడు తున్నాయి. సంస్థలోని ఫిలిం లైబ్రరీకి ఫిల్ములను కొనే ప్రతిపాదన కూడ ఒకటి ఉన్నది. ఈ ప్రతిపాదనలన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి

## హెచ్. బి. గవర్నమెంటు హౌసు, గవర్నమెంటు గ్యారేజి

*(ఓటుచేసినది రూ. 5,37,000)*

గవర్నమెంటు హౌసు శాఖ నియంత్రణ క్రింద హైదరాబాదులో రెండు అతిథి గృహాలున్నాయి, అవి,-(1) లేక్ వ్యూ అతిథి గృహం, (2) గ్రీన్‌లాండ్స్ అతిథి గృహం

రాష్ట్రం సందర్శించే అత్యంత ప్రముఖ వ్యక్తులకు, ప్రభుత్వ అతిధులకు ఇక్కడ ఉన్నంతకాలం, వసతి, రాకపోకల సౌకర్యాల క్రింద అయ్యే ఖర్చు. పైన పేర్కొన్న పద్దుక్రింద వ్రాయబడుతుంది. మంత్రుల నివాస గృహాల్లో సరంజామా ఏర్పాటుకు, ప్రభుత్వ ఉత్సవాల ఏర్పాటుకు అయ్యే వ్యయం కూడ ఈ పద్దు క్రిందే ఖర్చు వ్రాయబడుతుంది

## ఎ. II క్రొత్త ఢిల్లీలో ఆంధ్రప్రదేశ ప్రభుత్వ ప్రతినిధి

*(ఓటు చేసినది.. రూ. 72, 800)*

